ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

5-7-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 154 పేజీలు: 16 వెల: 6.50

చర్చలూ ఆగలేదు..
యుద్ధమూ ఆపలేదు
సిఎం కావాలనే కోరిక
అలాగే ఉంది: డికె
5లో

## ఆగస్టు నుంచి కొత్త
# పట్టాదారు పాస్ పుస్తకాలు

పేదలకు ఇళ్ల స్థలాలపై రెవెన్యూ, మునిసిపల్, హౌసింగ్ మంత్రులతో సబ్ కమిటీ

2027 డిసెంబర్‌కు రీ సర్వే 2.0

ప్రొటోకాల్ విధుల నుంచి రెవెన్యూ సిబ్బందికి మినహాయింపు

రెవెన్యూ శాఖ రివ్యూలో సిఎం చంద్రబాబు



**విజయవాడ,జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ప్రజల సమస్యల పరిష్కారం ప్రధాన లక్ష్యంగా రెవెన్యూ శాఖ అనునిత్యం పనిచేయాలి, శాఖ పరిధిలో తెచ్చే ప్రతి కార్య క్రమం కూడా ఆ దిశగానే ఉండాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రెవెన్యూ శాఖ లో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపితే ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందని గత ప్రభుత్వం కారణంగా తలెత్తిన సమస్యలను వేగంగా పరిష్కరించి ప్రజలకు సాంత్వన చేకూర్చాలని సిఎం అన్నారు. ఈ విషయంలో గ్రామ స్థాయి ఉద్యోగి నుంచి రాష్ట్ర స్థాయి అధికారి వరకు సాంకేతికతను ఉపయోగించుకుని క్షేత్ర స్థాయిలో ఫలితాలు వచ్చేలా చూడాలని సిఎం సూచించారు. శుక్ర వారం సచివాయంలో రెవెన్యూ శాఖపై సిఎం చంద్రబాబు నాయుడు రెండు గంటల పాటు సమీక్ష చేశారు. భూ సమస్యలు, ప్రజల అర్జీలు, రెవెన్యూ శాఖలో సేవలు సులభతరం చేసేందుకు తీసుకుంటున్న చర్యలతో పాటు వివిధ అంశాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ"అక్టోబర్ నాటికి ప్రతి ఒక్కరికీ శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందించాలి. ప్రభుత్వం వచ్చిన తరువాత 43.89 లక్షల మందికి కుల ధ్రువీకరణ ప్రతాల అందేజేశారు. మిగిలిన వారికి కూడా వీటిని అందించాలి. ఒకసారి ధృవీకరణ పత్రం పొందితే, వారి కుటుంబ సభ్యులకు ఆటోమేటిక్ గా ఆ డాటా ఆధారంగా కుల ధృవీకరణ పత్రం వచ్చేలా చూడాలి. ఎస్సీలకు స్మశాన వాటికల స్థలాల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేయాలి. 363 హేబిటేషన్స్ కు స్మశాన వాటికలకు స్థలాలు ఇవ్వాలి. దీనికి భూసేకరణ కోసం రూ. 137 కోట్లు అవసరం. వచ్చే రెండు మూడేళ్లలో పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమం పూర్తి చేయాలి అన్నారు.

**జర్నలిస్ట్‌లకు ఇళ్ల స్థలాలు:** 'జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం గ్రాంట్స్ కింద ఇచ్చే అంశాన్ని పరిశీలించండి. ఈ విషయంలో సుప్రీం కోర్టు తీర్పు ఉండ డంతో ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశంలో న్యాయ పరమైన సలహాలు తీసుకోండి. రాష్ట్రంలో ఇల్లు, ఇంటి స్థలంలేని వాళ్లు ఉండకూడదు. రెండేళ్లలో అందరికీ ఇంటి స్థలం ఇవ్వాలి. అలాగే మరో రెండేళ్లలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి. అంటే వచ్చే 4 ఏళ్లలో ప్రతి ఒక్కరికి ఇల్లు అనే లక్ష్యాన్ని చేరుకోవాలి. ఇళ్ల స్థలాలకు ఈ ఏడాది కాలంలో ఇప్పటి వరకు 99,390 మంది అప్లై చేశారు. దీని కోసం 2,051 ఎకరాలు అవసరం. మ్యానిఫెస్టో చెప్పినట్లు పట్టణాల్లో 2 సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్ల కోసం భూ సేకరణ సేకరణ చేసి ఇద్దాం. అర్బన్ లో టిడ్కో ఇళ్ల ఇస్తాం, రూరల్‌లో మూడు సెంట్లతో స్థలాలు ఇద్దాం. దీనిపై క్యాబినెట్ రెవెన్యూ, హౌసింగ్, మునిసి పల్ మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేద్దాం' అని సిఎం అన్నారు. రెవెన్యూ శాఖలో ప్రజల అర్జీపై అధికారులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ వచ్చిన తరువాత నిర్వహించిన 17600 రెవెన్యూ సదస్సుల్లో 1.85 లక్షల దరఖాస్తులు ప్రజల నుంచి వస్తే వీటిలో 1,85,049 పరిష్కారం అయ్యాయి. ఇంకా 668 మాత్ర మే పెండింగ్‌లో ఉన్నాయి. అలాగే ఏడాదిలో రెవెన్యూ శాఖలకు సంబంధించి 4,50,603 గ్రీవియన్స్ వచ్చాయి. వీటిలో 3,99,645 పరిష్కారం చూపాం. ఆటో మ్యూటేషన్స్‌లో 1.93 లక్షలు ధరఖాస్తులు వస్తే వాటిలో 1.77 లక్షలు పరిష్కరించాం. ప్రజల అర్జీల పరిష్కారం విషయంలో ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహి స్తున్నాం. అధి కారుల స్థాయిలో పరిష్కరించలేని సమస్యలు, న్యాయ పరమైన చిక్కులు ఉన్న సందర్భాల్లో ప్రజలకు వాటిపై వాస్తవాలు వివరిస్తున్నాం. గత ప్రభుత్వ అక్రమాలకు వేదికగా చేసుకున్న భూముల ఫ్రీ హోల్డ్ వ్యవహారంపై జీవోఎం 10 రకాల సూచనలు చేసింది. దీనిపై ఈ నెల 9వ తేదీన మరో మారు మంత్రుల సబ్ కమిటీ సమావేశం ఉంది అని అధికారులు వివరించారు. >>2




శుక్రవారం మార్కాపురంలో డి.సిఎం పవన్‌ను సన్మానిస్తున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తదితరులు

## ఎన్డీయేలో భాగస్వామ్యం
# రాష్ట్రానికి వరం

ప్రకాశం జిల్లాలో అతిపెద్ద మంచినీటి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన డి.సిఎం పవన్

తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు

**ఒంగోలు-ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలకు తాగు నీరు కూడా ఇవ్వని వైసీపీ మాత్రం '2029లో మళ్లీ అధికారంలోకి వస్తాం, గొంతులు కోస్తాం, కుత్తుకలు కోస్తాం' అంటూ ఇష్టానుసారం మాట్లాడు తున్నారన్నారని అసలు వాళ్ళు మళ్లీ అధికారంలోకి వస్తే కదా.. మేం రానిస్తే కదా... అంటూ డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యానించారు. వైసీపీ పాలకులు నిజంగా అద్భుతంగా పాలన అందిస్తే వైసీపీ 2024 సార్వత్రిక ఎన్నికల్లో 11 సీట్లకే పరిమితమై ఉండేది కాదని చెప్పారు. అధికారం >>2

## పెద్దిరెడ్డి భూ ఆక్రమణలపై
# తాజాగా విచారణ



దేవాదాయ అధికారులకు హైకోర్టు ఆదేశం

**విజయవాడ,జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:** బుగ్గ మఠానికి చెందిన 3.88 ఎకరాల భూమిని ఆక్ర మించిన వ్యవహారంలో మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై తాజాగా విచారణ జరపాలని దేవాదాయశాఖ అధికారులను హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. బుగ్గమఠానికి చెందిన 3.88 ఎకరా భూమిని ఖాళీ చేయాలని, అందులో నిర్మాణాలను తొలగిం చాలంటూ మఠం ఈవో/అసిస్టెంట్ కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వులపై అభ్యంతరం ఉంటే దేవా దాయ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించాలని ఇటీవల హైకోర్టు సింగిల్ జడ్జి గతంలో ఉత్తర్వులిచ్చారు. ఈ ఉత్తర్వులను సవాలుచేస్తూ పెద్దిరెడ్డి ధర్మా సనం ముందు అప్పీల్ వేశారు. ఆయన తరఫున సీనియర్ న్యాయవాది సీవీ మోహన్‌రెడ్డి వాద నలు వినిపించారు. తమ వాదనలు వినకుండా, కోరిన దస్త్రాలు ఇవ్వకుండా మఠం ఈవో ఉత్తర్వులిచ్చారన్నారు. వాటిని రద్దు చేయాలని కోరారు. రాష్ట్రప్రభుత్వం, మఠం తరఫున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మఠం భూములను ఆక్రమించారన్నారు. 3.88 ఎకరాల విషయంలో ఆయన వద్ద ఎలాంటి దస్త్రాలు లేవన్నారు. మఠం వద్ద ఉన్న దస్త్రాలను మీరే ఇవ్వండి అంటూ వ్యవహారాన్ని సంక్లిష్టం చేస్తున్నారన్నారు. అధికారులపై నిరాధార ఆరోపణలు చేస్తున్నా రన్నారు. దస్త్రాలు ఇచ్చేందుకు అభ్యంతరం లేదన్నారు. తిరుపతి పట్టణం, ఎంఆర్ పల్లి పరిధి సర్వే నంబరు 261/1లో 1.50 ఎకరాలు, 261/2లో 2.38 ఎకరాల(మొత్తం 3.88)కు సం బంధించిన దస్త్రాలను వారం రోజుల్లో పెద్దిరెడ్డికి ఇవ్వాలని, తర్వాత వివరణ తీసుకోని మొత్తం నాలుగు వారాల్లో విచారణ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేసింది.

అందుకు ముందు విచారణ జరిపిన మఠం ఈవో/అసిస్టెంట్ కమిషనర్‌తో కాకుండా మరో అధికారితో విచారణ జరిపించాలని పెద్దిరెడ్డి తరఫు సీనియర్ న్యాయవాది అభ్యర్థిస్తున్న నేప థ్యంలో మరో అధికారితో విచారణ జరిపించాలని ఆదేశించింది. 3.88 ఎకరాలను ఖాళీచేయా లంటూ మఠం ఈవో ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది. తాజాగా విచారణ జరిపాక ప్రతికూల ప్రభావం చూపేలా ఉత్తర్వులుంటే వాటిపై పెద్దిరెడ్డి అప్పీల్ వేసుకోవడానికి >>2



విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

## కలుషితాహారంతో విద్యార్థులకు అస్వస్థత

పాఠశాలలో 265 మంది విద్యార్థులు

ప్రభుత్వాసుపత్రిలో చికిత్స

**గోరంట్ల (సోమందేపల్లి), జులై 4 ప్రభాతవార్త:** సోమందేపల్లి మండలంలోని పాపిరెడ్డిపల్లి గ్రామం వద్ద వున్న కెజిబివి పాఠశాలలో కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థ తకు గురయ్యారు. కెజిబివి పాఠశాలలో 265 మంది విద్యార్థులు చదువుతున్నారు. గురువారం మధ్యాహ్నం విద్యార్థులు భోజనం చేసిన తర్వాత ఐరన్ టాబ్లెట్లు వేసుకున్నారని, సాయంత్రం పలువురు విద్యార్థులు వాంతులు చేసుకోవడంతో అస్వస్థతకు గురయ్యారని మరికొందరు విద్యార్థులు జ్వరంతో బాధపడుతూ ఉండడంతో పరిస్థితి గమనించిన >>2

# 10న పండుగలా మెగా పిటిఎం

**విజయవాడ.జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 10వతేదీన ప్రభుత్వ పాఠ శాలలు, జూనియర్ కళాశాలల్లో నిర్వహించే మెగా పిటిఎం కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్య, సమగ్ర శిక్ష, ఉన్నత విద్యాశాఖల ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యా యులందరినీ మెగా పిటిఎంలో భాగస్వాములను చేయాలని అన్నారు. ప్రతి విద్యార్థికి పర్యావ రణంపై అవగాహన కల్పిస్తూ పాఠశాలల్లో ఎకో క్లబ్‌లను ఏర్పాటు చేసి, మొక్కల పెంపకంపై విద్యార్థులను చైతన్యపర్చి, పరిరక్షించేలా ప్రతి విద్యార్థికి గ్రీన్ పాస్ పోర్టు అందించాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని హైస్కూళ్లలో ఇంటర్నెట్, కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి. రాష్ట్రానికి మంజూరైన 125 ఆటిజం సెంటర్ల ఏర్పాటు, భవిత సెంటర్ల మరమ్మతులకు చర్యలు తీసుకోండి. అగస్త్య ఫౌండేషన్ భాగస్వామ్యంతో రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన 5 అధునాతన రీజనల్ సైన్స్ సెంట ర్లను విద్యార్థులకు ఉపకరించేలా హబ్ అండ్ స్పోక్ మోడల్ లో నిర్వహించండి. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు కెరీర్ కౌన్సిలింగ్, ఒకేషనల్ విద్య, వ్యక్తిగత భద్రతపై శిక్షణా కార్యక్రమాల నిర్వహణకు చర్యలు చేపట్టండి.

**విద్యాప్రమాణాల మెరుగుదలకు కృషిచేయండి:** గిరిజన ప్రాంతాల్లోని మారుమూల స్కూళ్లకు మొబైల్ నెట్ వర్క్ ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. గిరి జన ప్రాంతాల్లోని విద్యార్థులు స్కూళ్లకు చేరుకునే క్రమంలో ఎదురవుతున్న ఇబ్బందులను అధ్య యనం చేసి, అవసరమైన చోట నూతన భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో 1నుంచి 10వతరగతి వరకు అడ్మిషన్ల పురోగతిపై మంత్రి సమీక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగు దలకు కేంద్రం విడుదల చేసిన పరాక్ రాష్ట్రీయ సర్వేక్షన్ -2024 (నాస్) లోని అంశాలను పరిశీ లించి, రాష్ట్రంలో విద్యాప్రమాణాల మెరుగుదలకు నిర్మాణాత్మక చర్యలు చేపట్టండి. వైసిపికి చెందిన వారు 32 కేసులు వేసినప్పటికీ వాటన్నింటినీ అధిగమించి విజయవంతంగా మెగా డిఎస్సీని నిర్వహించిన తీరుపై మంత్రి సమీక్షించారు. ఆగస్టునాటికి ఎంపికైన టీచర్లకు నియామక ఉత్తర్వులు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశిం చారు. హైస్కూలు ప్లస్ స్కూళ్లలో అధ్యాపకుల నియామకంపై చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ సూచించారు.

డిగ్రీ విద్యార్థుల సబ్జెక్టుల ఎంపికకు సంబంధించి ఉన్నత విద్యామండలి ప్రతిపాదనలు, దేశంలోని ప్రముఖ ప్రభుత్వ, ప్రైవేటు విశ్వవిద్యాలయాల క్రెడిట్ ఫ్రేమ్ వర్క్ ను సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం విద్యార్థులపై భారం తగ్గేవిధంగా యుజిసి నిబంధనలకు అనుగుణంగా ఉండాలని సూచించారు. డిగ్రీ అడ్మిషన్లపై మంత్రి సమీక్షిస్తూ విద్యార్థులతోపాటు కళాశాలలకు కూడా ఆన్ లైన్, ఆఫ్ లైన్ దరఖాస్తులకు అవకాశం కల్పించాలని సూచించారు. కళాశాలలు భర్తీచేసే సందర్భంలో విద్యార్థుల అంగీకారాన్ని ఆధార్ అథెం టికేషన్‌తో అనుసంధానించాలని సూచిం >>2



శుక్రవారం ఉన్నత, పాఠశాల విద్య ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్న మంత్రి లోకేష్

డిగ్రీ విద్యార్థులపై భారం తగ్గేలా సబ్జెక్టుల ఎంపిక

కొత్త వర్సిటీల ఏర్పాటుకు చర్యలు


గిరిజన ప్రాంతాల్లో స్కూలు భవనాలు: మంత్రి లోకేష్



## తొక్కిసలాట ఘటనపై
# నేడే నివేదిక

క్యూలైన్ల క్రమబద్ధీకరణపై సూచనలు

**తిరుపతి,జూలై 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో ఈ ఏడాది జనవరిలో తిరుమలేశుని దర్శనాల టోకెన్లకోసం జరిగిన తొక్కిసలాట ఘటనపై న్యాయ విచారణ కమిషన్ ఛైర్మన్,విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సత్య నారాయణమూర్తి నివేదించనున్న 200పేజీల రిపోర్టు కీలకంగా మార నుంది. ఈ రిపోర్టులో జనవరి 8వతేదీ తిరుపతిలోని పలు చోట్ల భారీగా భక్తులు చేరుకున్నా క్యూలైన్ల నిర్వహణ, భక్తుల రద్దీ నియం త్రణ, సౌకర్యాలు లేమి, భద్రత వైఫల్యాలు, అదికారుల నిర్లక్ష్యం వంటి కీలక అంశాలను పొందుపరిచినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో గత నాలుగునెలలుగా క్షేత్రస్థాయిలో పర్యటించి, పలువురు బాధితులైన సాక్షులను, విదుల్లో నిమగ్నమైన కీలక అధికారులను పిలిపించుకుని సమాచారం రాబట్టారు. ఈ మొత్తం సాక్ష్యాలను నిదేదిక రూపంలో, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన అంశాలు, రద్దీ నియంత్రణ పై సూచనలు చేయడం ఉందనేది సమాచారం. జనవరి 10నుండి 19వరకు తిరుమల ఆలయంలో పవిత్రమైన వైకుంఠ ద్వారదర్శనాలకు రమ్మని పిలవడం, తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో టోకెన్ల జారీకి ముందు తగిన జాగ్రత్తలు, ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించలేకపోవ డమే తొక్కిసలాటకు కారణమని పలువురు బాధితులు ఇచ్చిన సమా చారం. ఆధారాలను జస్టిస్ సత్యనారాయణమూర్తి నమోదు చేశారు. అంతేగాక ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కారణమని పేర్కొన్నట్లు విశ్వసనీయ సమాచారం. టిటిడి, పోలీసు ,రెవన్యూ జిల్లా యంత్రాం గం అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ ఘటన జరిగిందని, ఆరుగురు మృతిచెందారని బాధితకుటుంబాలకు చెందిన >>2



5-7pg2exHMNWJQE.qxd:5-7pg2exHMNWJQE.qxd 1/1/02 7:00 AM Page 1



# పట్టాదారు పాస్ పుస్తకాలు

>> జీవోఎం ఇచ్చిన 10 సూచనల్లో 8 సూచనలకు సిఎం కూడా అంగీకారం తెలిపారు. దీనిపై మంత్రుల కమిటీలో మరింత చర్చించి ప్రభుత్వం ముందుకు వెళ్లనుంది. అక్టోబర్ నాటికి ఫ్రీ హోల్డ్ అంశానికి పూర్తి పరిష్కారం చూపాలని, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సిఎం అధికారులకు స్పష్టం చేశారు.

**సర్వే రాళ్లపై బొమ్మల తొలగింపు పూర్తి :** ముఖ్యమంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జగన్ సర్వే రాళ్లపై తన బొమ్మలు ముద్రించుకున్నాడు. వీటికి సంబంధించి 77.9 లక్షల సర్వే రాళ్లపై పేర్లు, బొమ్మల తొలగింపు పూర్తి చేశారు. అలాగే సర్వే పూర్తయిన భూ యజమానులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను ఆగస్టు నాటికి అందచేయండి. ముద్రణ పూర్తి చేసి 21.86 లక్షల మందికి తొలివిడతగా పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వండి. ప్రతి పట్టా దారు పాసు పుస్తకంపై క్యూఆర్ కోడ్ తో పాటు ఆధార్ కార్డు ఆధారంగా ప్రతి భూ యజమాని తమ భూమి వివరాలు వ్యక్తి గతంగా తెలుసుకునే వెసులుబాటు కల్పించాలి. ఆధార్ కార్డు తో సమగ్ర భూ వివరాలు రావాలి. తమ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో తెలియాలి. అదే విధంగా ప్రభుత్వం తెచ్చిన కొత్త జీవోలు, పాలసీలకు అనుసరించి....అన్ని ఉత్తర్వులతో కలిపి కొత్త రెవెన్యూ మాన్యువల్ ఆగస్టు నాటికి తేవాలి. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ధరఖాస్తుల పరిష్కారంపై ప్రైవేటు టీంతో ఆడిటింగ్ చేయాలి. అప్పుడు సమస్యల పరిష్కారం పై ఒక అంచనా వస్తుంది. అలాగే ప్రజలు అనధికారికంగా ఉంటున్న అభ్యంతరం లేని ప్రాంతాల్లో రెగ్యులరైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలి. ప్రతి నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలి. డిసెంబర్ లోపు ఈ తరహా అన్ని ధరఖాస్తులు పరిశీలించి రెగ్యులరైజేషన్ పూర్తి చేయాలి. వాట్సాప్ గవర్నెన్స్ లో 56 సర్వీసులు ఉన్నాయి. వాడుకలో లేని సర్వీసులను తొలగించాలి. మన మిత్రలో 9 లక్షల మంది సర్వీసులు కోసం రిక్వెస్టులు పెట్టారు. అయితే సర్వీసులు పొందిన వారు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారా లేదా అనేది కూడా చూడాలని అన్నారు. రెవెన్యూ అధికారులపై తీవ్రమైన పని ఒత్తిడి ఉంటుందని..దీని కారణంగా కూడా సేవల విషయంలో పూర్తి స్థాయి ఫలితాలు రావడం లేదని అధికారులు తెలిపారు. జిల్లాలకు, తమ ప్రాంతానికి ఏ మంత్రి వచ్చినా, మరే అధికారి వచ్చినా ప్రోటోకాల్ విధులు తాసీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులు చూస్తున్నారని.. దీని కారణంగా వారి అసలు పని మరుగున పడుతుందని సిఎం దృష్టికి తెచ్చారు. దీనిపై సిఎం మాట్లాడుతూ రెవెన్యూ అధికారులకు ప్రోటోకాల్ డ్యూటీల నుంచి మినహాయింపు ఇవ్వాలని చెప్పారు. జిల్లాల్లో కూడా జిఎడి తరుపున ప్రోటోకాల్ నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని అన్నారు. దీని కోసం జిల్లా స్థాయిలో అవసరమైన విధంగా ప్రోటోకాల్ విభాగాన్ని ఏర్పాటు చేసుకోవాలని సిఎం సూచించారు.

**భూ వివరాలు కనిపించేలా పోర్టల్:** రెవెన్యూ శాఖ తీసుకువస్తున్న కొత్త పోర్టల్ గురించి రివ్యూ లో అధికారులు సిఎంకు వివరించారు. రాష్ట్ర పరిధిలో ఏరకమైన ల్యాండ్ ను అయినా ఆ పోర్టల్ ద్వారా ఫిజికల్ గా చూడవచ్చు. పోర్టల్ లో సదరు ల్యాండ్ ను మార్క్ చేయగానే ఆ ల్యాండ్ యజమాని నుంచి సమస్త వివరాలు అక్కడ కనిపిస్తాయి. హద్దులతో సహా ఆ ల్యాండ్ వివరాలు తెలుసుకోవచ్చు.

ఆ ప్రాంతంలో ఉన్న అడవులు, ప్రభుత్వ భూములు, రోడ్లు, నీటి ప్రాంతాలు, చెరువులు, ఆక్రమణల్లో ఉన్న స్థలాలు, వివాదాల్లో ఉన్న స్థలాల వివరాలు కూడా స్క్రీన్ మీద కనిపిస్తాయి. ఎవరైనా భూమి అమ్మాలన్నా కొనాలన్నా కూడా పక్కాగా ల్యాండ్ ఎవరి పేరుతో ఉందో చూడా చూడవచ్చు అని అధికారులు సూచించారు. ఇతర శాఖలతో కూడా సమన్వయం చేసుకుని ఈ పోర్టల్ ను సమగ్రంగా తీసుకురావాలని సిఎం సూచించారు. దీనికి ఆలోచించి మంచి పేరు పెట్టాలని అధికారులకు సిఎం సూచించారు. గతంతో పోల్చుకుంటే రెవెన్యూ శాఖ పనితీరు కొంత గాడిన పడిందని సిఎం పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో, పూర్తి స్థాయి సంతృప్తి సాధించడంలో మరింత ఎఫెక్టివ్‌గా పనిచేయాలని సూచించారు. సమీక్షలో మంత్రి అనగాని సత్య ప్రసాద్, సిసిఎల్ జి. జయలక్ష్మితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కుమారులు అకీరానందన్, మార్క్ శంకర్‌తో పవన్ కల్యాణ్



**విజయవాడ, జులై 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తన కుమారులతో ఉన్న ఫోటో వైరల్‌గా మారింది. పెద్దకుమారుడు అకీరా నందన్ చిన్న కుమారుడు మార్క్‌శంకర్‌లతో కలిసి శుక్రవారం ఆయన మంగళగిరిలోని తన నివాసానికి చేరుకున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోను అభిమానులు షేర్ చేస్తున్నారు.తండ్రీ తనయులు అనే క్యా ప్షన్‌తో ఫ్యాన్స్ దీన్ని పంచుకుంటున్నారు. మంగళగిరి చేరుకున్న పవన్ అధికారులతో పార్టీ ప్రతినిధులతో కలిసి ముఖ్యమైన విషయాలపై చర్చించారు.

# ఎన్డీయేలో భాగస్వామ్యం రాష్ట్రానికి వరం

>> లేనప్పుడే వైసీపీ గూండాగిరి, రౌడీయిజాన్ని ఎదుర్కొని పోరాటం చేసిన వాళ్లమని. ఇప్పుడు వైసీపీ నాయకుల తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదన్నారు. కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు ప్రభుత్వం కాదు తప్పులు చేసే వారిని శిక్షించే ప్రభుత్వం అని డిప్యూటీ సిఎం స్పష్టం చేశారు.

శుక్రవారం మార్కాపురం నియోజకవర్గం నరసింహాపురంలో జల్ జీవన్ మిషన్ కింద రూ.1290 కోట్లతో చేపట్టిన అమృతధార తాగు నీటి పథకానికి డిప్యూటీ సిఎం శంకుస్థాపన చేశారు. ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతానికి తాగు నీరు అందించే ప్రాజెక్టు ఇది. 1290 కోట్ల రూపాయలతో 18 మండలాలకు 500 నాలపై గ్రామాలకు త్రాగునీరు అందించే త్రాగునీటి పథకానికి సభాస్థలి పైన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి సభలో ఆయన మాట్లాడారు. ముందు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి అంజలి ఘటించారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా అంటే గుర్తుకొచ్చేది ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా ఉద్యమంలో పాల్గొని కాల్చుకోండి అని ధైర్యంగా గుండెలు చూపించిన ధీశాలి, ధైర్యం లేని సమాజంలో ధైర్యాన్ని నింపారన్నారు. అలాంటి మహానుభావులు పుట్టిన నేలఇది. ఇలాంటి నేల చాలా నిర్లక్ష్యానికి గురయిందని ఇక్కడ యువతలో ఆవేదన ఉంది. దశాబ్దాలుగా వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాలేదని, చుక్క తాగునీరు లేక ఊళ్లకు ఊళ్లు ఖాళీ అయిపోయాయని, ఉపాధి కోసం లక్షలాది మంది వలసలు వెళ్లిపోవల్సి వస్తుందని యువత ఆవేదన చెందుతున్నారు. మీ ఆవేదన అర్థం చేసుకున్నాం కనుకే ప్రకాశం జిల్లాలో స్వాతంత్రం వచ్చిన తరువాత అతి భారీ మంచినీటి ప్రాజెక్టు రూ. 1290 కోట్లతో జల్ జీవన్ పనులు ప్రారంభిస్తున్నామని. ఇది కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. పశు సంపదకు కూడా నీరు లేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. వాటికి కూడా పంచాయతీరాజ్ శాఖ ద్వారా గ్రామాల్లో నీటి తొట్టెలు నిర్మించే కార్యక్రమం చేపట్టామని తెలిపారు.

**వైకాపా దెబ్బకు నిలిచిపోయిన జల్‌జీవన్ మిషన్:** జల్ జీవన్ మిషన్ పథకం గౌరవ ప్రధా నరేంద్ర మోడీ కలల ప్రాజెక్ట్. దేశంలో ప్రతి ఒక్కరి గొంతు తడపాలన్నదే ఆయన ఆకాంక్ష అన్నారు. ఈ పథకం కింద గత ప్రభుత్వానికి 2019 24 మధ్య రూ. 26 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తే... కేవలం రూ. 4 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. కనీసం మ్యాచింగ్ గ్రాంట్ కూడా ఇవ్వలేదు. ఖర్చు చేసిన సొమ్ముతో ఏ ఒక్కరి దాహం తీర్చలేదు. కేవలం పైపులు వేసి చేతులు దులుపుకొన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జల్ జీవన్ మిషన్ మీద పథకం మీద సమీక్షించినప్పుడు పథకం గడుపు తీరిపోతుందని, కేంద్రం కూడా పథకం అమలు తీరుపై అసంతృప్తిగా ఉందని తెలిసిందని, అద్భుతమైన ఈ పథకం ఉపయోగించుకుంటే రాష్ట్రంలో తాగునీటి కొరత లేకుండా చూడవచ్చనే అభిప్రాయంతో జలజీవన్ మిషన్ పథకం గురించి కేంద్ర జలశక్తి మంత్రి శ్రీ సీఆర్ పాటిల్ గారితో పలుమార్లు నేను, ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించామనాననరు. . ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి కూడా విన్నవించామన్నారు. జల్ జీవన్ మిషన్ పథకానికి రాష్ట్రంలో రూ. 84 వేల కోట్లు అవసరం అవుతుందని, పథకం గడువు పెంచాలని విన్నవించామని పేర్కొన్నారు.

**కూటమి ప్రభుత్వం అంటే పిడికిలికి ఉన్న శక్తి:** ఇంట్లో తల్లిదండ్రులు తిట్టుకొని నిద్రలేస్తే పిల్లలు కొట్టుకొని నిద్రలేస్తారు.అంటూ అంటుంటారని, అయితే కూటమిలోని మూడు పార్టీల నాయకులు నిరంతరం సమన్వయంగా పని చేయాల్సి న అవసరం ఉందన్నారు. వైసీపీ మన మధ్య ఎల్లప్పుడు ఏదో ఒక ఘర్షణ నింపాలని చూస్తోందని, చిన్న విషయాలను పెద్దవి చేసి చూడకండన్నారు. పంచాయతీ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిరంతరం ఒకరిని ఒకరు గౌరవించుకోవాలని ఒకరి అభిప్రాయాలకు ఒకరు విలువ ఇవ్వాలన్నారు. మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ నాయకులు తెలుగుదేశం ప్రభుత్వం పై బురద జల్లుతున్నారని కానీ గత పాలకులు పథకాలకు రెండు లక్షల పదివేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని మిగతా 7 లక్షల 60 వేల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి? అంటూ ప్రశ్నించారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ప్రకాశం జిల్లాకి చెందిన శాసన సభ్యులు,కందుల నారాయణరెడ్డి,బి.ఎన్. విజయ్ కుమార్, దామచర్ల జనార్ధనరావు, ముత్తుమల అశోక్ రెడ్డి, డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి , ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ , మాల వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డా.పెదపూడి విజయ్ కుమార్, ఏపీ అగ్రి మిషన్ ఛైర్మన్ మారెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, జనసేన పార్టీ జిల్లా ఇంఛార్జ్ షేక్ రియాజ్, మార్కాపురం జనసేన ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణతేజ , జిల్లా ఉన్నతాధికారులు, మార్కాపురం ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

# 140 మీటర్ల వెడల్పుతో ఓఆర్ఆర్

### కేంద్ర ప్రభుత్వం ఆమోదం, అమరావతి అభివృద్ధికి కీలకం

**విజయవాడ,జులై4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ ప్రణాళికలకు అనుగుణంగానే అమరావతి రూపురేఖలు మారనున్నాయి.నగరాన్ని అత్యంత సుందరంగా,అన్ని ప్రాంతాలనుంచి రహదారులు అనుసంధానం చేయాలన్న ప్రభుత్వం లక్ష్యం నెరవేరనున్నది.అమరావతి ఔటర్ రింగ్ రోడ్డును 140 మీటర్ల వెడల్పుతో చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. గతంలో 70 మీటర్ల వెడల్పుతో 189 కి.మీ. ఓఆర్ఆర్ నిర్మాణానికి అంగీకారం తెలపగా, ఇది సరిపోదంటూ సీఎం చంద్రబాబు నాయుడు కేంద్రంపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తెచ్చారు. దేశంలోనే మోడల్ నగరంగా అమరావతిని నిర్మిస్తుండటం, 50 ఏళ్లలో ఓఆర్ఆర్‌పై పెరుగుతున్న ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని ఓఆర్ఆర్ ను 150 మీటర్ల వెడల్పుతో నిర్మించాలని చంద్రబాబు పట్టుబట్టారు. దీనితో కేంద్రం 140 మీటర్ల వెడల్పుకు అంగీకరించింది. మార్చి 5న ఢిల్లీలో జరిగిన సమావేశంలో సీఎం చంద్రబాబు, కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ ఓఆర్ఆర్‌తో పాటు రాష్ట్రంలోని అనేక జాతీయ రహదారుల ప్రాజెక్టులపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వీటిని మినిట్స్ రూపంలో పేర్కొంటూ అధికారికంగా వివరాలను ఇక్కడి అధికారులకు వచ్చాయి.

**భూసేకరణకు రాష్ట్రం రూ.1000 కోట్లు :** ఓఆర్ఆర్‌కు 70 మీటర్ల వెడల్పు చాలంటూ కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ(మోర్త్)



ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ గత డిసెంబరులో నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు అదనంగా 70 మీటర్ల వెడల్పునకు అవసరమయ్యే భూసేకరణ వ్యయంలో రూ.1,000 కోట్లు రాష్ట్రం వెచ్చించేందుకు చంద్రబాబు అంగీకరించారు. చంద్రబాబు, గడ్కరీల నడుమ సమావేశం మార్చిలో జరిగినప్పటికీ, అందులో తీసుకున్న నిర్ణయాల వివరాలు అధికారికంగా విడుదల కాకపోవడంతో కొంత అస్పష్టత నెలకొంది. దీంతో ఇక్కడి ఎన్‌హెచ్ఏఐ అధికారులు, 70 మీటర్ల వెడల్పుతోనే ఓఆర్ఆర్‌కు 5 జిల్లాల్లో భూసే కరణను ఇటీవల ప్రారంభించారు.ఇ క ఇప్పుడు 140 మీటర్ల వెడల్పుతో ప్రాజెక్టు ఖరారు చేస్తూ నిర్ణయం రావడంతో దానికి తదనుగుణంగా చర్యలు చేపట్టనున్నారు.

# ముగిసిన చెవిరెడ్డి పోలీసు కస్టడీ

### మరో కేసు నమోదు చేసే దిశలో సిట్

**విజయవాడ, జులై 4 ప్రభాతవార్త ప్రతినిధి:** చెవిరెడ్డి మూడు రోజుల పోలీసు కస్టడీ ముగిసింది.మూడు రోజుల పాటు రిమాండ్ నుంచి సిట్ కస్టడీకి వెళ్ళి,తిరిగి వచ్చే సమయంలో తీవ్ర అసహనంతో అధికారులపైన సిబ్బంది పడ్డారు.ఈ అంశం కీలకంగా ఆయనపై విధి నిర్వహణకు అడ్డంకి కలిగించారనే అభియోగంపై మరో నమోదు చేసే దిశలో సిట్ ఆలోచిస్తున్నారు. చెవిరెడ్డి సిట్ విచారణలోకి వెళ్ళిన సందర్భంలో సిట్‌లో ఎవరెవరు పని చేస్తున్నారో మీ చరిత్రలేంటో నాకు అన్నీ తెలుసు. మీ అందరి అంతు తేలుస్తా అంటూ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి సిట్ అధికారులను బెదిరించినట్లు సిట్ అధికారుల అభియోగం త్వరలోనే జైలు నుంచి బయటకొస్తా. సిట్ కార్యాలయం ఎదుటే అద్దెకు ఇల్లు తీసుకుంటా. ఇక్కడే ఉండి మీ లెక్కలు చూస్తా అంటూ హెచ్చరించినట్లు తెలిసింది. దర్యాప్తు బృందాలు మూడు రోజుల్లో 200 కు పైగా ప్రశ్నలు అడగ్గా ఆయన ఏ ఒక్కదానికీ సరైన సమాధానమివ్వలేదు. పైగా దర్యాప్తు అధికారులను బెదిరించి హెచ్చరించినట్లుగా సమాచారం. విచారణకు సహకరించకుండా పెద్దపెద్దగా కేకలు వేసినట్లు దర్యాప్తు అధికారులను శాపనార్థాలు పెట్టినట్లు తెలిసింది.

ఆయన దురుసు ప్రవర్తనంతా సీసీ కెమెరాల్లో రికార్డైంది.ఈ ఫుటేజ్‌ను న్యాయస్థానానికి సమర్పించనున్నారు. సిట్‌అధికారులు ఎంతఓపిగ్గా ప్రశ్నించినా మీరడిగిన దానికి నేను సమాధానం చెప్పను నేను చెప్పేదే మీరు రాసుకోండి అంటూ చెవిరెడ్డి రంకెలు వేశారు.



శుక్రవారం అమరవీరుడు అల్లూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిఎం చంద్రబాబు

## మహనీయుల సేవలను స్మరించుకుందాం: సిఎం చంద్రబాబు

### అల్లూరి, పింగళి, వివేకానంద, మాజీ సిఎం రోశయ్యకు సిఎం నివాళి

**విజయవాడ,జులై4,ప్రభాతవార్తప్రతినిధి:** మన్యం ప్రజల మాన,ప్రాణ రక్షణ కోసం తెల్లదొరలను ఎదిరించి తన ప్రాణాలనే అర్పించిన త్యాగమూర్తి, భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని విప్లవం వైపు నడిపించే స్ఫూర్తిని అందించిన తెలుగు వీరుడు అల్లూరి సీతారామరాజు అని ఏపీ సీఎం చంద్రబాబు కొనియాడారు. ఆయన జయంతి సందర్భంగా ఆ వీరుని దేశభక్తిని,ప్రజా పోరాటాన్ని స్మరించుకుందామని చెప్పారు.ఆయన చిత్రపటానికి సీఎం చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు. మన్యం ప్రజల మాన,ప్రాణ రక్షణ కోసం తెల్లదొరలను ఎదిరించి తన ప్రాణాలనే అర్పించిన త్యాగమూర్తి అని కొని యాడారు. ఆయన 125వ జయంతి సం దర్భంగా ఆ వీరుని దేశభక్తిని,ప్రజా పోరాటాన్ని స్మరించుకుందామని చెప్పారు.జీవితంలో ప్రతి నిముషాన్ని సద్వినియోగం చేసుకుంటే ఏదైనా సాధించగలమని వివేకానంద చరిత్ర చెబుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కేవలం తన మూడు పదుల జీవితకాలం లోనే భారతీయ సంస్కృతిని,ఆధ్యాత్మిక విశిష్టతను ప్రపం చవ్యాప్తం చేయడంతో పాటు యువతను కార్యశూరులుగా తయారుచేసే స్ఫూర్తిదాయక భోధనలను అందించిన స్వామి వివేకానంద వర్థంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళులర్పిస్తున్నట్లు చెప్పారు. దేశ ఆత్మ గౌరవ ప్రతీక అయిన జాతీయ పతాకాన్ని రూపొందించిన ౧ పింగళి వెంకయ్య వర్థంతి సందర్భంగా ఆ మహానుభావుని నిస్వార్థ దేశసేవను స్మరించుకుందామని పిలుపునిచ్చారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత కొణిజేటి రోశయ్యకు చంద్రబాబు నివాళిని అర్పించారు.రాజకీయ చతురత తెలిసిన రాజకీయనేత కె.రోశయ్య అని చంద్రబాబు శ్లాఘించారు. విలువలకు లోబడి రోశయ్య పని చేసారన్నారు.ఆయన తమిళనాడు గవర్నర్‌గాను రాణించారని ప్రశంసించారు.

## 10న పండుగలా మెగా పిటిఎం

>> చారు. నిర్ణీత కటాఫ్ తేదీ తర్వాత ప్రతిభ ఆధారంగా కన్వీనర్ కోటా సీట్లు కేటాయించాలని అన్నారు. 202425 సంవత్సరానికి సంబంధించి ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు.

**ఆర్‌జెయుకెటిల్లో కంప్యూటర్ ల్యాబ్‌లకు చర్యలు:** రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలను ఒకే గొడుగు కిందకు తెచ్చే యూనిఫైడ్ యాక్ట్, ప్రైవేట్ యూనివర్సిటీల్లో జాయింట్ సర్టిఫికేషన్ విధివిధానాలపై చర్చించారు. నిర్ణీత క్యాలెండర్ ప్రకారం అన్ని సెట్ లను పూర్తిచేసి, సకాలంలో అడ్మిషన్లు పూర్తిచేయాలని అన్నారు. ఆర్ జెయు కెటిల్లో అధునాతన కంప్యూటర్ ల్యాబ్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో నూతన యూనివర్సిటీల పురోగతిపై మంత్రి సమీక్షించారు. రాష్ట్రంలో వర్సిటీల ఏర్పాటుకు ముందుకువచ్చిన యాజమాన్యాలతో మాట్లాడాలని, యూనివర్సిటీల ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఉన్నత విద్యాశాఖ డైరక్టర్ నారాయణ్ భరత్ గుప్త, పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ మధుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి భూ ఆక్రమణలపై తాజాగా విచారణ

>> వెసులుబాటు ఇచ్చింది. ఆ ఉత్తర్వుల ఆధారంగా మూడు వారాలపాటు చర్యలు తీసుకోవద్దని అధికారులను ఆదేశించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఈమేరకు ఉత్తర్వులిచ్చింది.

## తొక్కిసలాట ఘటనపై నేడే నివేదిక

>> ప్రత్యక్షసాక్షులు కమిషన్‌కు తమ వాంగ్మూలం ఇచ్చారు. 50మందివరకు తీవ్ర క్షతగాత్రులవడం విదితమే. జడ్జి విచారణ చేయడంతో బాధితులు దీనివెనుక అధికారుల నిర్లక్ష్యమే కారణమని తేల్చారు. అక్కడ పోలీసులు సరిగా పట్టించుకుని భద్రత కల్పించలేకపోవడంతో విశాఖకు చెందిన శాంతి మృతి చెందిందని వెంకటేశ్ ఇప్పటికే కమిషన్ దృష్టికి తీసుకువెళ్ళారు. పాలకొల్లుకు చెందిన ధనకుమార్ అనే ప్రత్యక్షసాక్షి తిరుపతి ఘటనపై కొన్ని విషయాలు వెల్లడించారు. పూర్తిగా పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా తొక్కిసలాట కారణమన్నారు. భారీగా వచ్చిన భక్తులకు భద్రత కల్పించలేకపోవడం ఏమిటనే అంశంపై కమిషన్ ఇప్పుడు నివేదిక ఇవ్వనుంది. ఈ నివేదిక ఆధారంగా ఆ రోజు విధుల్లో ఉన్న కొందరు సిఐలు, ఎస్ఐలపై చర్యలు తీసుకునే అవకాశం ఉందనేది సంచలనంగా మారింది. భక్తుల భద్రతలో, రద్దీని నియంత్రించడంలో టిటిడి అధికారులు, బందోబస్తుకు వచ్చిన పోలీసులు, రెవెన్యూ విభాగం కూడా పూర్తిగా విఫలమైందనేది ప్రధాన ఆరోపణ.



శుక్రవారం ట్రినిడాడ్-టొబాగో గౌరవ పురస్కారం అందుకుంటున్న ప్రధాని మోడీ

# ప్రధానిమోడీకి ట్రినిడాడ్ టొబాగో అత్యున్నత పురస్కారం

**పోర్టాఫ్ స్పెయిన్, జులై 4:** ఐదుదేశాలపర్యటనలోభాగంగా ట్రినిడాడ్ టుబాగో దేశ పర్యటనలో ఉన్న ప్రధానిమోడీకి ఆదేశ అత్యున్నత పురస్కారంతో గౌరవించింది. ప్రధానిమోడీ కి 'ఆర్డర్ ఆఫ్‌ది రిపబ్లిక్ ఆఫ్‌ట్రినిడాడ్ అండ్ టొబాగో' పురస్కారం లభించింది. కారికోమ్ భాగస్వామి మాత్రమేకాకుండా ట్రినిడాడ్ టొబాగో భారత్‌తో దశాబ్దాల తరబడి సంస్కృతి సాంప్రదాయాలను పంచుకుంటున్నదని, 140 కోట్లమంది భారతీయుల తరపున తనకు ఈ దేశం అత్యున్నత పురస్కారం ఇవ్వడం తనకు లభించిన అరుదైన గౌరవమని ప్రధానిమోడీ అన్నారు. ట్రినిడాడ్‌టొబాగో ప్రధాని కమ్లా పెర్సాద్ బిస్సెసర్, అద్యక్షుడు కంగాలూల చేతులమీదుగా ఈపురస్కారం అందుకున్నారు. గ్లోబల్ సౌత్ అభ్యున్నతికి ఆదేశాలమధ్య సంబంధాలను మరింతపెంపొందించడంలో భారత ప్రధాని మోడీచేసిన అవిరళ కృషికి నిదర్శనంగా ఈ పురస్కారం ప్రధానంచేస్తున్నట్లు ట్రినిడాడ్‌ప్రధాని కమ్లా పెర్సాద్ పేర్కొన్నారు.

## ట్రినిడాడ్ టొబాగో ప్రధానికి మోడీ స్పెషల్ గిఫ్ట్!

**పోర్ట్‌ఆఫ్‌స్పెయిన్, జులై 4:** భారత ప్రధాని నరేంద్ర మోడీ, కరేబియన్ దేశమైన ట్రినిడాడ్ అండ్ టొబాగోతో మన దేశానికి ఉన్న బలమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక బంధాలను చాటిచెప్పారు. తన పర్యటనలో భాగంగా ఆ దేశ ప్రధాని కమలా ప్రసాద్ బిస్సేస్సర్ కు అయోధ్య రామ మందిర నమూనాను ప్రత్యేక కానుకగా అందజేశారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ట్రినిడాడ్ వెళ్లిన ప్రధాని మోదీ గౌరవార్థం ప్రధాని కమలా ప్రసాద్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మోదీ, అయోధ్య రామాలయ నమూనాతో పాటు పవిత్ర సరయూ నదీ జలాన్ని, ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహాకుంభమేళా తీర్థాన్ని కూడా వారికి బహూకరించారు.

## విద్యార్థులకు అస్వస్థత

>> కెజిబివి ప్రత్యేక అధికారి అనిత వారిని హుటాహుటిన ప్రభుత్వాసుపత్రులకు తీసుకెళ్లి చికిత్సలు చేయించారు. అయితే తిరిగి వచ్చిన విద్యార్థులు రాత్రి మరోసారి వాంతులు చేసుకోవడంతో విషయాన్ని మండల వైద్యాధికారి ఓంకార్‌కు సమాచారం ఇవ్వడంతో ఆయన హుటాహుటిన సిబ్బందితో కలిసి వాంతులు చేసుకొన్న 19మంది, జ్వరంతో బాధపడుతున్న 14 మంది విద్యార్థినిలను పరీక్షించి చికిత్సలు నిర్వహించారు. పరిస్థితి గమనించిన మండల విద్యాధికారి ఆంజనేయులునాయక్ ఉన్నతాధికారులకు సమాచారమిచ్చారు. దీంతో వెంటనే పెనుకొండ ఆర్డీఓ ఆనంద్‌కుమార్ జిల్లా ఉపవైద్యాధికారి మంజువాణిలు అక్కడికి చేరుకుని అస్వస్థతకు గల కారణాలను ప్రత్యేక అధికారి అనితను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయం విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియడంతో వారు హుటాహుటిన పాఠశాల వద్దకు చేరుకొని ఆందోళన చెందారు. అయితే లోపల విద్యార్థులకు వైద్య పరీక్షలు జరుగుతున్నాయని లోనికి వెళితే ఇన్ఫెక్షన్ అయ్యే అవకాశం వుందని చెప్పి వారిని అక్కడే వుంచడంతో వారు చాలా సేపు ఆందోళన చెందారు.

**విద్యార్థులను పరామర్శించిన వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ :** విషయం తెలుసుకున్న సత్యసాయి జిల్లా వైసిపి అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గం సమన్వయ కర్త ఉషశ్రీచరణ్ అక్కడకు చేరుకుని విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థినులు నీరసంగా వుండడంతో వైద్యాధికారి ఓంకార్‌ను పిలిచి వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు అందించాలని చెప్పడంతో ఇప్పటికే వైద్య పరీక్షలు చేశామని ఒక గంట తరువాత వారి పరిస్థితి అలాగా వుంటే తప్పక తరలిస్తామని చెప్పారు. అయితే విద్యార్థుల పరిస్థితి చూసిన ఉషశ్రీచరణ్ మాత్రం వెంటనే వారికి మంచి వైద్యం అందించాలని అక్కడే వున్న జిల్లా వైద్యాధికారికి చెప్పారు. ఇదే విషయంపై మాట్లాడుతుండగా అక్కడకు వచ్చిన పెనుకొండ సిఐ రాఘవన్ అందరూ బయటకు వెళ్లాలని, పిల్లలకు ఇబ్బంది లేకుండా దయచేసి సహకరించాలని కోరారు. మంత్రి వస్తున్నారని బయటకు వెళ్లాలని ఉషశ్రీచరణ్‌కు తెలిపారు. వైద్యులు అవసరమైతే విద్యార్థులను తప్పక ఆసుపత్రికి పంపిస్తారని మీరు బయటకు వెళ్లాలని చెప్పడంతో అగ్రహం చెందిన ఉషశ్రీ చరణ్ మండల వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పాఠశాల ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మంత్రి వచ్చేంతవరకు విద్యార్థులను ఆసుపత్రికి పంపమని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పాఠశాలలో రాజకీయాలు అవసరం లేదని ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతసేపైన ఆమె కదలకపోవడంతో ఆసుపత్రికి తరలించడానికి వచ్చిన అంబులెన్స్‌కు దారి వదలకపోవడంతో అక్కడే వున్న కొందరు టిడిపి నాయకులు వైసిపి నాయకులతో వాదోపవాదానికి దిగారు. ఇక్కడ ఆందోళన చేయాల్సి న అవసరం లేదని టిడిపి నాయకులు చెప్పడంతో ఇద్దరి మధ్య మాటల యుద్ధం జరిగింది. దీంతో విషయం చేయి దాటిపోతుందని భావించిన పోలీసులు వెంటనే అక్కడ నుండి ఉషశ్రీచరణ్‌తో పాటు వైసిపి నాయకులను పంపించి వేశారు.

## వారం - వర్జ్యం

తేది : 05-07-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
దశమి సా.6.59
స్వాతి రా.7.50
వర్జ్యం రా.2.06-3.53
దు.తె.5.40-7.20
శుభసమయం:ఉ.7.50-8.30,సా.6.30-7.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** బంధువుల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆనందం కలిగిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**వృషభం:** వివాహయత్నాలు ఫలిస్తాయి. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. వస్తు,వస్త్రాలాభాలు.

**మిథునం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి.వాటిని సద్వినియోగం చేసుకోండి. పోటీపరీక్షలలో అనుకూలంగా వుండును.

**కర్కాటకం:** అందరిని మాటలతో ఆకట్టుకొని ముందుకు సాగుతారు. పారిశ్రామిక రంగాల వారికి విజయ వంతమైన కాలం.

**సింహం:** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఉద్యోగులు ఆశ్చర్యకరంగా ఇంక్రిమెంట్లు పొందుతారు.

**కన్య :** సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**తుల :** ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. శత్రువులను సైతం మిత్రులుగా మార్చుకుంటారు.

**వృశ్చికం:** సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ఇంటా బయటా ప్రోత్సాహం లభిస్తుంది.

**ధనుస్సు:** క్రయ విక్రయాలలో ప్రోత్సాహం పొందుతారు. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**మకరం:** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:** జీవిత భాగస్వామి నుండి ఆస్తి లాభం పొందుతారు. ఉద్యోగులకు బాధ్యతలు పెరిగిన సమర్థ వంతంగా నిర్వహిస్తారు.

**మీనం :** శ్రమ ఫలించే సమయం. సంతానం ఉద్యోగయత్నాలు ఫలిస్తాయి. పట్టుదలతో ముందుకు సాగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

05-07Pg3exHMNWJQEKCRP.qxdo/pp:05-07Pg3exHMNWJQEKCRP.qxd 1/1/02 6:08 AM Page 1





**అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన డిజిపి హరీష్ కుమార్ గుప్తా**

**విజయవాడ, జూన్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు, విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ పోలీసు రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా.రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని విప్లవపథం వైపు నడిపి, భరతమాత దాస్యశృంఖలాలను తెంచడానికి సాగిన సమరంలో ప్రాణత్యాగం చేసిన అసమానశూరుడు అల్లూరి సీతారామరాజు అని డీజీపీ కొనియాడారు. ఆ మహనీయుని వ్యక్తిత్వం, నాయకత్వ లక్షణాలు నేటి యువతకి స్ఫూర్తిగా నిలుస్తాయని, భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో అజరామరంగా నిలిచిపోతుందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పేర్కొంటూ ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులర్పించారు.

# టిడిపిలో భగ్గుమన్న వర్గ విభేదాలు!



సామరస్యంగా సర్దిచెపుతున్న డిఎస్పీ రామాంజి నాయక్

**ఆత్మకూరు,జూలై04,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలన తొలిఅడుగు అంటూ అసెంబ్లీ స్థానాలలో ఎంఎల్ఏలు జోరుగా ఇంటింటికి తిరుగుతూ ప్రతి రోజు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆదేశాలను పాటించే విదంగా పరిపాలన కొనసాగుతుంది. ఒక్కసారిగా శ్రీశైలం నియోజకవర్గంలో వర్గ విబేదాలు తెలుగు తమ్ముల మధ్య భగ్గుమన్నాయి. స్థానిక ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే సుపరిపాలన తొలిఅడుగు అంటూ ఆత్మకూరు పట్టణంలో ప్రచారం చేయడంతో తెలుగు తమ్ములు ఒక్కసారి అగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి నివాసంలో నంద్యాల పార్లమెంట్ ఎంపి బైరెడ్డి శబరి రావడంతో ఇక్కడ వర్గా విబేదాలు మరోసారి భగ్గుమన్నాయి. అసలకు ఎందుకు ఈ వర్గా విబేదాలు వచ్చాయి అనే విషయాలు పూర్తి తెలుసుకుందాం. పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో వికలాంగులకు సైకిల్ పంపిణి కార్యక్రమానికి నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి హాజరుకానున్నారు. ఈ విషయాని గమనించిన మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, స్థానిక ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ఇద్దరు కలసి మరో కొత్త రాజకీయం చేయాలనే ఆలోచన ఉండడంతో పట్టణంలో సుపరిపాలన తొలిఅడుగు అనే కార్యక్రమం ఇంటింటికి తిరిగి బైరెడ్డ శబరి ప్రచారం చేసిన విషయం గమనించిన ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి వర్గీయులు అక్కడికి వెల్లి

**ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డికి ఎలాంటి సమాచారం ఇవ్వలేదు**

**సుపరిపాలన తొలిఅడుగు ఇంటింటికి ప్రచారం**

**ఎంపి బైరెడ్డి శబరిని అడ్డుకున్న బుడ్డా రాజశేఖరరెడ్డి వర్గీయులు**

**మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి నివాసంలో బైరెడ్డి శబరి**

**ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ రాకతో సద్దుమణిగిన సమస్య**

**పార్టీలో ఎలాంటి వర్గవిబేదాలు లేవని మీడియా సమక్షంలో తెలిపిన ఎంపి**

మా ఎంఎల్ఏ లేకుండా ఎలా ప్రచారం చేస్తారని ప్రశ్నించారు. వెంటనే బైరెడ్డి శబరి అక్కడి నుంచి వెళ్లిపోయింది. తర్వాత మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి తన నివాసంలోకి ఎందుకు రానివ్వడం జరిగిందని టిడిపి నాయకులు ప్రశ్నించారు. దానికి సరైన సమాదానం చెప్పకపోవడంతో టిడిపి వర్గీయుల మధ్య ఒక్కసారిగా విబేదాలు భగ్గుమన్నాయి. మాజీ న్యాయశాఖ మంత్రి ఎన్నికల ముందు నుంచి ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి వ్యతిరేకంగానే తన అనుచర వర్గంతో కక్షసాధింపు రాజకీయాలు కొనసాగిస్తునే ఉన్నారు. ఎన్నికలు ముగిసన తర్వాత మళ్లీ తన నివాసం కోసం రావడం బైరెడ్డి శబరితో రాజకీయాలు చేస్తున్నారనే అనుమానాలు రేకేతించి ప్రశాంతంగా ఉన్న ఆత్మకూరు పట్టణంలో వర్గా విబేదాలతో చిచ్చు రేపారు. ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్, అర్బన్ సిఐ రాము, రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి అక్కడికి చేరుకోని తెలుగు తమ్ములను అక్కడి నుంచి తరమి పంపడంతో పట్టణంలో ప్రశాంతమైన వాతవరణం నెలకొంది.

తెలుగుదేశం పార్టీలో ఎలాంటి వర్గవిబేదాలు లేవు... ఎంపి బైరెడ్డి శబరి

తెలుగుదేశం పార్టీలో అందరం కలసికట్టుగా ఉన్నామని ఎలాంటి వర్గ విబేదాలు లేకుండా ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాలను పాటిస్తూ సుపరిపాలన తొలిఅడుగు అనే కార్యక్రమం స్వాగతించే విదంగా పరిపాలన కొనసాగిస్తామని నంద్యాల పార్లమెంట్ ఎంపి బైరెడ్డి శబరి శుక్రవారం ఆత్మకూరు పట్టణంలో మీడియా సమక్షంలో తెలిపారు.

# తిరుమల సమాచారం

## రేపు అలిపిరి గోశాలలో 12గంటలు అఖండ విష్ణుసహస్రనామ పారాయణం

**తిరుమల,జూలై 4ప్రభాతవార్తప్రతి నిధి:** ఆషాడ శుద్ధ ఏకాదశి తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా తిరుపతి అలిపిరిలోని గోశాలలో ఆదివారం ఉదయం 12గంటలు పాటు నిరవధింకంగా అఖండ విష్ణుసహస్రనామాపారాయణం జరుగుతుంది. సర్వ జనసంరక్షణకు, ప్రపంచ మానవాళి ఆయురారోగ్యాలకు



తిరుపతి పారాయణభక్త బృందాల సంయుక్త నిర్వహణలో మొదటిసారి తిరుపతిలో 12గంటలు విష్ణుసహస్రనామ అఖండ పారాయణంకు అందరూ ఆహ్వానితులేనని హనుమత్సేవాసమితి తెలిపింది. విష్ణుభగవానుడు యోగనిద్రలో సృష్టి రచనకు ఉపక్రమించిన శుభదినం కావడంతో విష్ణుసహస్రనామ స్తోత్ర సామూహిక పారాయణం మొదలగు సత్కర్మలు అత్యంత శుభఫలితాలనిస్తుందని తెలిపారు. ఆదివారం ఉదయం 6గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు ఈ అఖండపారాయణంలో తిరుపతి వాసులు, భక్తులు పాల్గోనవచ్చని తెలిపారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ శుభాలు - శ్రీవారి సేవలో ప్రముఖులు



**తిరుమల,జూలై 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుబాలు కలగాలని, అంతా మంచి జరగాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్‌లో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్‌కుమార్ కుటుంబం, రాష్ట్రమంత్రి సవిత కుటుంబం, మాజీ కేంద్రమంత్రి సర్వేసత్యనారాయణ, బిఆర్ఎస్ ఎంఎల్ఎ కాలేరువెంకటేశ్,చమ్మక్‌చంద్ర వేంకటేశ్వరస్వామిని దర్శించు కున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కృత్రిమమేధ(ఎఐ) సహకారంతో భూ వివాదాలు, సమస్యలకు పరిష్కారం

## మంత్రి అనగాని సత్య ప్రసాద్



మీడియా సమావేశంలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్,రెవిన్యూ శాఖ స్పెషల్ సి.ఎస్. సిసిఎల్ఏ జి.జయలక్ష్మి అదనపు సిసిఎల్ఏ ప్రభారకర రెడ్డి

**విజయవాడ, జూలై 4,ప్రభాతవార్తప్రతినిధి:** అత్యాధునిక సాంకేతికత, కృత్రిమ మేథ సహకారంలో ఆధార్, సర్వే నంబర్లను లింక్ చేయడం ద్వారా భూ వివాదాలు, సమస్యలను శాశ్వత పరిష్కరించే దిశగా పటిష్టమైన చర్యలను ప్రభుత్వం చేపడుతున్నట్లు రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. శుక్రవారంరాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఎక్కడ కూడా మోస పూరితమైన రిజిస్ట్రేషన్లు, ఎంట్రీలకు ఏమాత్రం అవకాశం లేకుండా సర్వే, రిజిస్ట్రేషన్ మరియు రెవిన్యూ శాఖలను బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా ఇంటిగ్రేట్ చేయడం జరుగుతుందన్నారు. రెవిన్యూ శాఖకు చెందిన పది కీలక అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలు ఆదేశాలను జారీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు, అటవీ మరియు నీటి వనరుల భూములకు పలు రకాల రంగులను నిర్ధేశిస్తూ వాటన్నింటినీ మ్యాపింగ్ చేసే అద్భుత కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టబోతుందని మంత్రి తెలిపారు. 200 నుండి 250 ఎకరాల భూమిని ఒక బ్లాక్ గా నిర్ధేశిస్తూ భూముల రీ సర్వే కార్యక్రమం ఎంతో పారదర్శకంగాను, విజయవంతంగా జరుగుచున్నదన్నారు. అన్ని భూ సమస్యలను పరిష్కరిస్తూ 2027 డిశంబరు నాటికి ఈ రీ సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయడమే కాకుండా అద్భుత మైన రెవిన్యూ వ్యవస్థను రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో దాదాపు 1.85 లక్షల దరఖాస్తులురాగా, వాటిలో ఇప్పటికి కేవలం 687 మాత్రమే పెండింగ్ లో ఉన్నట్లు తెలిపారు. గత ఏడాది కాలంలో ప్రభుత్వానికి అందిన 4.63 లక్షల గ్రీవెన్సుల్లో ఇప్పటి వరకూ 3.99 లక్షల గ్రీవెన్సులను పరిష్కరించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో క్రమబద్దీకరణ చేయని ఇల్లు ఉండకూడదు అనే లక్ష్యంతో అభ్యంతరం లేని నివాస యూనిట్లను జి.ఓ.నెం.30 ద్వారా ఉచితంగా క్రమ బద్దీకరించడం జరిగిందని, ప్రస్తుతం నిర్వహిస్తున్న సుపరిపాలనతొలిఅడుగు కార్యక్రమంలో కూడా ఇందుకు సంబందించి అందే దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకుని ఇళ్లను క్రమబద్దీకరిస్తామన్నారు.

నాలా రద్దు అంశంపై మంత్రుల మంత్రివర్గ ఉప సంఘం ఇప్పటికే దాదాపు మూడు సార్లు సమావేశమై సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ అంశానికి సంబందించి పంచాయితీరాజ్, పట్టణాభివృద్ది మరియు రెవిన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అంశంపై అద్యయనం చేయాల్సి ఉందన్నారు. వచ్చే క్యాబినెట్ లో ఈ అంశంపై ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు.

అన్ని రకాల భూముల కన్వర్షన్ కు నాలుగు శాతం ప్లాట్ రేటును ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరిగిందన్నారు.

## ఎన్.ఎస్.ఎస్. అధికారిగా డా.మద్దినేని సుధాకర్

**విజయవాడ, జూలై 4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్.ఎస్.ఎస్. అధికారిగా డా.మద్దినేని సుధాకర్ నియమితులయ్యారు.



ఆర్.వి.ఆర్. జె.సి. ఇంజనీరింగ్ కళాశాల, గుంటూరులో గత 30 సంవత్సరములుగా మేథమెటిక్స్ విభాగంలో ఆచార్యునిగా సేవలందించారు గత 23 సంవత్సరాల నుండి కళాశాల ఎన్.ఎస్.ఎస్. అధికారిగా, జిల్లా అధికారిగా ఎన్.ఎస్.ఎస్. ద్వారా విశిష్ట సేవలు అందించారు. ఎన్.ఎస్.ఎస్. ద్వారా చేసిన సేవలకు గుర్తింపుగా జిల్లా, రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు, పురస్కారాలు అందుకోవడంతో పాటు యూనివర్సిటీ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఎన్.ఎస్.ఎస్. అధికారిగా, జాతీయ స్థాయిలో "నేషనల్ బెస్టు ఇందిరా గాంధి ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్" గా భారత రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ గారి నుండి అందుకున్నారు. వీరు అంతర్జాతీయ స్థాయిలో గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డు రికార్డు ను కూడా సాధించారు. వీరి విద్యాభ్యాసం జె.కె.సి. కళాశాల, ఐఐటి బోంబే మరియు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో పూర్తి చేశారు.

## ప్రపంచ పోలీస్ క్రీడల్లో టిటిడి విజిలెన్స్ అధికారులకు కాంస్య, స్వర్ణ పతకాలు

### - ఇది అద్భుత విజయమన్న టిటిడి

**తిరుమల,జూలై 4ప్రభాతవార్తప్రతినిధి:** అమెరికా బర్మింగ్‌హామ్ నగరంలో జరిగిన ప్రపంచ పోలీస్, ఫైర్ గేమ్స్-2025 పోటీల్లో టిటిడి సెక్యూరిటీ విజిలెన్స్ విభాగం అధికారులు కాంస్య,స్వర్ణ పతకాలు అందుకున్నారు. ఈ అద్భుత విజయాలు సాధించి జాతీయ మువ్వెన్నల పతాకాన్ని అమెరికాలోనూ రెపరెపలాడించారు. ఇద్దరు విజిలెన్స్ సెక్యూరిటీ విభాగం అధికారులు విఎస్ఒ (వింగ్)నెట్టెం తులసీవెంకట రామ్‌కుమార్, విఎస్ఒ అల్లంసురేంద్ర సింగిల్ టెన్నీస్ పోటీల్లో



అద్భుతంగా ఆడి సత్తా చాటారు. ప్రపంచవ్యాప్తంగా 80దేశాల నుండి పోలీస్,ఫైర్ విభాగాల నుండి 9వేలమంది అథ్లెట్లు పాల్గొన్న ఈ ద్వైవార్షిక పోటీల్లో టిటిడి విజిలెన్స్ అధికారులు ఎన్టీవి రామ్‌కుమార్ 55 సంవత్సరాల పైబడిన విభాగం సింగిల్స్‌టెన్నీస్ పోటీల్లో కాంస్యపతకాన్ని సాధించారు. 45 సంవత్సరాలుపైబడిన సింగిల్స్ టెన్నీస్ పోటీల్లో విఎస్ఒ సురేంద్ర స్వర్ణపతకం గెలుచుకున్నారు. ప్రపంచ దేశాల క్రీడల్లో భారతదేశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి టిటిడి తరపున పాల్గోని విజయకేతనం సాధించిన ఇద్దరు విఎస్ఒలను ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మాం, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయాలు దేశానికి, టిటిడికి గర్వకారణమని తెలిపారు. ప్రత్యేకంగా టిటిడికి ఇది ఒక గొప్పగౌరవమని హర్షం వ్యక్తం చేశారు. విజేతలైన విఎస్ఒలకు టిటిడి ఉద్యోగులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. జాతీయస్థాయి విజయం టిటిడి విజిలెన్స్‌సెక్యూరిటీ విభాగంలో అధికారుల నైపుణ్యాన్ని, నిబద్ధతను చాటిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా టిటిడి ప్రతిష్టను మరింత పెంచేలా ఈ విజయం గుర్తింపు తోడ్పడిందని పేర్కొన్నారు.

## గన్నవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చోరీ

**విజయవాడ,జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చోరీ జరిగింది. వందల రూపాయలు విలువ చేసే స్టాంపు పేపర్లతో పాటుగా విలువైన ఇతర సామాగ్రిని దొంగలించారు. ఈ ఘటన కృష్ణా జిల్లా గన్నవరంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. గన్నవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ చోరీ జరిగింది. శుక్రవారం ఉదయం కార్యాలయం తెరిచేందుకు సిబ్బంది రాగా, అప్పటికే ప్రధాన ద్వారం గడి, బయటి గదిలోని బీరువా పగులగొట్టి కనిపించాయి. రూ. వంద విలువైన స్టాంపు పేపర్ల కట్టతోపాటు, సాధారణ స్టాంపులు, ఇతర సామగ్రి చోరీకి గురైనట్లు గుర్తించారు. ఎలాంటి ఆధారాలు దొరికేందుకు వీలు లేకుండా, వేలి ముద్రలు పడకుండా వేసుకున్న గ్లౌజులను సైతం నిందితులు అక్కడే పడేసి వెళ్లారు. 13,56,300 రూపాయల విలువైన స్టాంపు పేపర్లు చోరీ అయినట్లు జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసర్ గోపాలకృష్ణమూర్తి తెలిపారు. పోలీసులు క్లూస్ టీమ్ సాయంతో దర్యాప్తు చేస్తున్నారు.

## మెగా డిఎస్సీ ప్రాథమిక 'కీ' విడుదల

**విజయవాడ,జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:** మెగా డిఎస్సీ పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక 'కీ' రెస్పాన్స్ షీట్లను నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు కన్వీనర్ వెంకట కృష్ణారెడ్డి తెలిపారు.జూన్ 6 నుంచి జూన్ 28 వరకు నిర్వహించిన పరీక్షలకు సైంబంధించిన 'కీ'ని విడుదల చేసామని,ఇందులో పీజీటీ కామర్స్,ఆంగ్లం,హిందీ,భౌతికశాస్త్రం,సంస్కృతం,సాంఘిక శాస్త్రం,తెలుగు,స్కూలు అసిస్టెంట్ల విభాగంలో ఆంగ్లం,భౌతికశాస్త్రం పరీక్షలక 'కీ'లు ఉన్నాయని వెల్లడించారు. అలాగే ఎస్జీటీ జనరల్,స్పెషల్ పోస్టులు,టీజీటీలో ఆంగ్లం, హిందీ,భౌతికశాస్త్రం,తెలుగు,ఆంగ్ల భాష ప్రావీణ్య పరీక్ష,స్పెషల్ పీఈటీ,జనరల్ పీఈటీకి సంబంధించిన అన్ని మాధ్యమాల ప్రాథమిక 'కీ'రెస్పాన్స్ షీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు.

# మనిషి ప్రాణం ఖరీదు రూ. 3 లక్షలా?

## వైద్యం వికటించి వ్యక్తి మృతి - ఆస్పత్రి వద్ద బంధువుల ఆందోళన మౌలిక సదుపాయాలు లేకున్నా చికిత్సలు

పులివెందుల,జూలై 4, ప్రభాత వార్త: మనిషి ప్రాణాన్ని డబ్బుతో ఒక ప్రైవేట్ ఆసుపత్రి డాక్టర్ లెక్క కట్టిన సంఘటన పులివెందులలో చోటు చూసుకుంది. వివరాలలోకి వెళితే పులివెందుల పట్టణంలో శుక్రవారం వైద్యం వికటించి వ్యక్తి మృతి చెందాడంతో బంధువులు ఆందోళన చేయడంతో ప్రాణానికి మూడు లక్షలు ఇచ్చి పెద్ద మనుషులు పంచాయతీ చేసారు.రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై ప్రైవేట్ ఆసుపత్రికి వస్తే మౌలిక సదుపాయాలు లేకపోయిన చికిత్స షురూ చేయడంతో ఆయన ఇచ్చిన వైద్యం వికటించి వ్యక్తి మృతి చెందినట్టు బంధువులు ఆరోపించారు. . గురువారం సాయంత్రం తొండూరు మండలం సైదాపురం గ్రామానికి చెందిన సండడి లక్ష్మీనారాయణ రెడ్డి, అనిల్ కుమార్ తో కలిసి ద్విచక్ర వాహనం లో పులివెందులకు వస్తుండగా మార్గమధ్యంలో బైకు అదుపుతప్పి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో లక్ష్మీనారాయణ రెడ్డికి తీవ్ర గాయాలు కాగా అనిల్ కుమార్ కు స్వల్ప గాయాలయ్యాయి. అయితే తీవ్రంగా గాయపడ్డ లక్ష్మి నారాయణరెడ్డిని పులివెందుల పట్టణంలోని స్థానిక బైపాస్ రోడ్డులో గల ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రైవేట్ ఆస్పత్రిలో తీవ్రంగా గాయపడ్డ వ్యక్తికి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందడం జరిగింది. చికిత్స కోసం ఆసుపత్రి సిబ్బంది కీ వేల రూపాయలు కట్టామని పరిస్థితి విషమంగా ఉన్న పెద్ద ఆస్పత్రులకు పంపించకుండా చికిత్స చేయడం వలనే లక్ష్మీనారాయణ రెడ్డి మృతి



డాక్టర్ వద్ద పంచాయతీ చేస్తున్న పెద్ద మనుషులు

చెందినట్లు బంధువులు ఆరోపించారు. మృతుని బంధువులు ప్రైవేట్ ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. దీంతో పెద్దమనుషులు పంచాయతీ చేసి మూడు లక్షల రూపాయలు ఇప్పించి ఆందోళన వివరింప చేసినట్లు తెలుస్తుంది. ఈ సంఘటనపై డాక్టర్ వెంకటేష్ నాయక్ ను వివరణ కోరగా సరైన వైద్యం చేయడం జరిగిందని తీవ్ర గాయాలు కావడం వల్ల అప్పటి ఆసుపత్రికి చేరే సమయానికే పరిస్థితి విషమంగా ఉన్నదని బంధువులకు తెలియజేయడం జరిగిందని వివరణ ఇచ్చారు. ఏది ఏమైనప్పటికీ మనిషి ప్రాణానికి విలువ కట్టడంపై పలువురు విమర్శిస్తున్నారు.

## మెప్మా రిసోర్స్ పర్సన్స్‌ఆదాయం మెరుగ్గా ఉంది : మంత్రి నారాయణ



మంత్రి నారాయణను సత్కరిస్తున్న మెప్మా రిసోర్స్ పర్సన్స్

**విజయవాడ,జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:** పేదలు, నిరుపేదల ఆదాయాన్ని డబుల్ చేయాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పమని పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. రాష్ట్రవ్యాప్త రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీలు) సీఆర్డీఏ ఆఫీసు వద్ద మంత్రి పొంగూరు నారాయణను గురువారం రాత్రి మెమో అబియెన్స్ చేయడంపై కలిసి తమ సంతోసాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో గల మెప్మా రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీ) ఆదాయం ఎంతో మెరుగ్గా ఉందన్నారు. ఆర్పీల ఆదాయం రెట్టింపు అయ్యేలా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా వారు వ్యాపార వేత్తలుగా ఎదిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందుకే ప్రభుత్వం ఇసుక రీచ్ లను కూడా వారికి అందించిందన్నారు. సాంకేతిక ఇబ్బందులు వల్ల కొద్ది రోజులే అమలు చేయగలిగామన్నారు. గత ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా వీరిని ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ఆర్పీలు ఎవరైనా మూడేళ్ల వరకే పనిచేయాలనే గత ప్రభుత్వం విధించిన అత్యంత ప్రమాదకరమైన ఉత్తర్వులను కూటమి ప్రభుత్వం అబియెన్స్ లో పెట్టిందన్నారు. ఈ మేరకు ప్రభుత్వం మూడేళ్ల కాలపరిమితి ఉత్తర్వులను అబియెన్స్ లో పెడుతూ పట్టణాభివృద్ధి శాఖ మెమో ను జారీ చేసిందన్నారు.. ఇప్పటి వరకూ పని భద్రత లేదన్న భయంతో గడిపిన ఆర్పీలు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులతో ఆనందోత్సాహాలకు గురయ్యారన్నారు.

## కొత్త రైల్వే జోన్‌లో ఆర్ఆర్‌బి ఏర్పాటు చేయాలి

### రాష్ట్ర అభ్యర్థులతోనే ఖాళీలను భర్తీ చేయాలి : నిరుద్యోగులు

**గుంతకల్లు రైల్వే, జూలై 4,ప్రభాతవార్త** రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రాతిపాదికన ఏర్పడిన ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ఆర్ఆర్‌బిను విజయవాడలో ఏర్పాటు చేసి, విభజిత ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగులతోనే ఖాళీలను భర్తీ చేసినప్పుడే, దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేసినప్పుడే ఆంధ్రప్రదేశ్‌కు సముచిత న్యాయం, సార్ధకత జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ వాసులు అభిప్రాయ పడుతున్నారు. అంతేగానీ కేవలం దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేసి ఏపికి చెందిన నిరుద్యోగులతో కాకుండ ఇతర రాష్ట్రాల అభ్యర్థులతో ఖాళీలను భర్తీ చేస్తే ఇక అర్థం ఏముంటుందని విభజిత ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. అసలే వెనుకబడిన రాయలసీమ ప్రాంతవాసులు ఉపాధి అవకాశాలకై ఎక్కడ వెళ్లాలని యువత పాలకులను సూటిగా ప్రశ్నిస్తోంది. ఈ విషయంలో కేంద్ర,రాష్ట్రాలలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం, ఏపికి చెందిన రాజకీయ పార్టీలు పకడ్బందీగా వ్యవహరించాలన్నారు. ఒక్క పోస్టు కూడా ఆంధ్రప్రదేశ్ అభ్యర్థులతో కాకుండ ఇతర రాష్ట్రాల అభ్యర్థులతో భర్తీ చేస్తే ఏపి నిరుద్యోగుల కడుపుకొట్టి కాకులకు వేయడమేనని పలువురు అభ్యర్దులు గద్గదస్వరంతో పేర్కొనా న్నరు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధిలో అతిపెద్దదైన డివిజన్, అభివృద్దిలో వెనుకబడిన రాయలసీమలోని గుంతకల్లు డివిజన్‌తో పాటు విజయవాడ, గుంటూరు,వాల్తేరు డివిజన్‌లలో కీలకమైన విభాగాలలో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు.


**నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**

(పూర్వపు) ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం : యూనిట్ నెం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ, అంధేరి ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరి (ఈస్ట్), ముంబై-400093
ఇ-మెయిల్: -connect@niwashfc.com CIN నంబర్: U65990MH2016PTC271587 సంప్రదించు నం.: కాగిత కిషోర్-9966111777

**[అనుబంధం-IV-A] స్థిరాస్తుల యొక్క అమ్మకానికి విక్రయ ప్రకటన 8(6) నిబంధనకు ఏర్పాటు చూడండి]**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002 సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)కు ఏర్పాటుతో చదువబడే దాని క్రింద స్థిరాస్తుల యొక్క అమ్మకానికి ఇ-వేలం విక్రయ ప్రకటన. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002 క్రింద NHFPL అధీకృత అధికారిచే రుణగ్రహీత(లు) నుండి రుణబకాయి మొత్తం వసూలు కొరకు ఇక్కడ క్రింద పేర్కొనబడిన సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనంలోకి తీసుకొనుట విషయమై సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు)కు ఇందుమూలముగా ప్రకటన జారీచేయడమైనది. దిగువ సంతకందారునిచే క్రింద ఇక్కడ వివరింపబడిన విధంగా స్థిరాస్తి కొనుగోలు నిమిత్తం మా సేల్స్ & మార్కెటింగ్ మరియు ఇ-వేలం సర్వీస్ భాగస్వామి M/s ఇన్వెంటన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (INVENTON) అనగా https://auctions.inventon.in యొక్క వెబ్ పోర్టల్ పైన ఆన్లైన్ దాఖలుకు ఆఫర్లు కోరబడుతున్నవి.
సెక్యూర్డ్ ఆస్తులు తిరిగి పొందడానికి సమయ లభ్యతకు సంబంధించి చట్టం యొక్క 13 సెక్షన్ యొక్క ఉప-సెక్షన్ (8) యొక్క ఏర్పాటు విషయం రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది. 'ఏది ఎక్కడ ఉన్నదీ అక్కడ అలా', ప్రాతిపదికన 'ఏది ఎలా ఉన్నవీ అలా ప్రతిపాదికన అక్కడ ఉన్నది అలా' ప్రాతిపదికన, సహాయంపై ఆధారపడకుండా ప్రాతిపదికన సదరు ఆస్తి భౌతికంగా స్వాధీనం చేసుకోబడింది. దాని వివరాలు ఇక్కడ క్రింద పేర్కొనబడిన విధంగా.

| రుణగ్రహీత(లు) వివరాలు | డిమాండ్ నోటీసు 13(2) యొక్క మొత్తం మరియు తేదీ | రిజర్వ్ ధర బయానా బిడ్ పెంపు మొత్తం | ఇ-వేలం తేది & సమయం |
|---|---|---|---|
| LNANDLAP-06210017171<br>బ్రాంచి : ఆంధ్రప్రదేశ్ - విజయనగరం<br>రుణగ్రహీత: జగదీష్ తాప<br>సహ-రుణగ్రహీత(లు): టాకె తాప | 24/02/2023 రూ.5,13,631/- (రూపాయలు ఐదు లక్షల పదమూడు వేల ఆరు వందల ముప్పై ఒక్కటి మాత్రమే) 10/02/2023 నాటికి తిరిగి చెల్లింపు వరకు ఆపై తదుపరి వడ్డీ మరియు చార్జీలతోసహా | రూ.8,00,000/-<br>రూ.80,000/-<br>రూ.10,000/- | 24/07/2025 సమయం: ఉ.10.30 నుండి మ.12.30 గం.కు 5 నిమిషాల యొక్క అపరిమిత పొడిగింపుతో |

**అస్తి కలిగి ఉన్నది:** విజయనగరం-535101, గరివిడి మండలం, కొండపాలెం, Adm 429 చ.అ", ఇ.నం.4-67, TS. నం.153-2, 48 చ.గజాల విస్తీర్ణంలో నివాస భవనం, RCC స్లాబ్ భవనం, వార్డ్ 4 బ్లాక్, ఇ.నం.4-4-67 ఆస్తి యొక్క మొత్తం అదంతా. నాలుగు సరిహద్దులు: ఉత్తరం: C.C రోడ్, దక్షిణం: మంచు సూర్యారావు యొక్క ఒక ఇల్లు, తూర్పు: బొత్సా రాములు యొక్క ఒక ఇల్లు, పడమర: కెల్లా సూర్యారావు యొక్క ఒక ఇల్లు.

**ఇ-వేలం యొక్క నియమాలు మరియు నిబంధనలు :**
1. విక్రయం యొక్క సవివరమైన నియమాలు మరియు నిబంధనలకు దయచేసి www.niwashfc.com పై ఏర్పాటు చేయబడిన లింక్‌కు రిఫర్ చేయండి మరియు మా సేల్స్ & మార్కెటింగ్ మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్, Credauction.com యొక్క వెబ్‌సైట్‌కు.
2. మా పోర్టల్స్ https://www.niwashfc.com/Auction-Notices లింక్ క్రింద అవన్నీ ప్రచురింపబడినవి.
3. కాగోరు బిడ్డర్లు ఇ-వేలానికి సంబంధించి ఏ విచారణకైనా, ఆస్తి యొక్క సమాచారం & తనిఖీకి, సపోర్ట్, విధానం మరియు ఆన్‌లైన్ శిక్షణకు మా సేల్స్ & మార్కెటింగ్ విభాగం మరియు ఇ-వేలం సర్వీస్ భాగస్వామి యొక్క క్లైంట్ సర్వీస్ డెలివరీ (CSD) విభాగాన్ని సంప్రదించవచ్చును. **Credresolution ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సెల్. నం.: +91 9137100020 & 9819167197 మరియు ఇ-మెయిల్ ID: balram@credsolv.com లేదా amit@credsolv.com NHFPL యొక్క అధీకృత అధికారి కాగిత కిషోర్- 9966111777 ద్వారా.**
* గమనిక :- NHFPL విక్రయ ప్రకటనను రుణగ్రహీత(లు) అందరికీ స్పీడ్/రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా జారీ చేస్తున్నారని దయచేసి గమనించ కోరుతున్నాము. ఎవరైనా పార్టీలకు అవి అందని పక్షంలో ఈ విక్రయ ప్రకటన యొక్క ప్రచురణ సర్వీస్ యొక్క పద్ధతికి ప్రత్యామ్నాయంగా పరిగణించబడుతుందని ఇందు మూలముగా ప్రకటించడమైనది.

ప్రదేశం : విజయనగరం, ఆంధ్రప్రదేశ్ — సం/ అధీకృత అధికారి
తేదీ : 05.07.2025 — నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

05-07pg6exHMNWJQE.qxd:05-07pg6exHMNWJQE.qxd 1/1/02 6:46 AM Page 1



# ఘాట్‌లో భక్తులను భయపెడుతున్న ఏనుగులు!

## - తరచూ మొదటిఘాట్‌రోడ్డుపై సంచారం - ద్విచక్రవాహనాలపై వెళ్లవద్దని హెచ్చరిక

**తిరుమల,జూలై 4ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం రిజర్వుఅటవీప్రాంతంలో మొన్నటి వరకు చిరుతపులుల సంచారంతో భయపడిన భక్తులు ఇప్పుడు తాజాగా తిరుమల నుండి తిరుపతికెళ్ళే మొదటిఘాట్‌లో ఏనుగుల భయంతో వణికిపోతున్నారు. ఏనుగులు గుంపులుగా అటవీప్రాంతంలో రోడ్డును దాటుతుండటంతో ఎప్పుడు ఎలా వచ్చి దాడిచేస్తాయనే భయపడుతున్నారు. తాజాగా గురూవారం రాత్రి 9.30గంటల ప్రాంతంలో తిరుమల మొదటిఘాట్‌లో ఏనుగుల ఆర్చి సమీపంలో గుంపుగా ఏనుగులు రోడ్డుదాటుతుండటంతో అటుగా వచ్చిన ద్విచక్రవాహనదారులు, వాహనదారులు భయపడిపోయారు. గుంపునుండి ఓ ఏనుగు ఘాట్‌రోడ్డుమీదికి రావడంతో మరింత వణికిపోయారు. సమాచారాన్ని టిటిడి విజిలెన్స్‌కు, అటవీశాఖకు తెలియజేయడంతో ఏడవమైలు,మోకాళ్ళపర్వతం వద్దఉన్న సెక్యూరిటీ సిబ్బంది అక్కడకు చేరుకుని ఏనుగులను అడవిలోకి తరిమేందుకు వాహనాల హారన్లు, గట్టిగా కేకలు, వాహనాల హెడ్‌లైట్ల వెలుగును ప్రసరింపజేయడంతో అవి వెనక్కివెళ్ళాయి. అయితే తిరుమల ఘాట్‌లో ఇప్పటి వరకు ఏనుగులు యాత్రికులపై దాడిచేసిన సందర్భాలు లేవనే తెలుస్తుంది. తిరుమల-తిరుపతి ఘాట్‌రోడ్డులో ఏనుగులు సంచారం మొదలవడంతో టిటిడి అధికారులు కూడా వాహనదారులకు తగిన జాగ్రత్తలు తెలియజేస్తున్నారు. ఎవరూ కూడా వాహనాల్లో ఒకరుగా వెళ్ళొద్దని, గుంపులుగా వెళ్ళాలని హెచ్చరిస్తున్నారు. మొన్నటివరకు ఘాట్‌లో,కాలినడక మార్గాల్లో చిరుతల సంచారంతో బెంబేలెత్తిపోయిన భక్తులకు ఇప్పుడు ఏనుగులు రాకతో భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. వేసవిలో అడవిలో ఆహారం దొరకని సమయంలో ఏనుగులు దారిమళ్ళి ఇలా ఘాట్‌రోడ్డుపైకి వచ్చేస్తున్నాయనేది టిటిడి అటవీశాఖ వర్గాల సమాచారం. ఈ సమయంలో ఏనుగులను ఏమీ అనకపోతే వాటిదారిన అవి వెళ్ళిపోతాయని, ఏనుగులకు మనుషులు కూడా కనిపించరాదని చెబుతున్నారు. ఏనుగులు నాలుగైదుపైగా గుంపులుగా సంచరిస్తున్నట్లు తెలుస్తోంది. శేషాచలంలో మామండూరు నుండి పాపవినాశనం, శిలాతోరణం, శ్రీవారి పాదాలు, భాకరాపేట, చంద్రగిరి, రంగంపేట, బీమవరం, యర్రావారిపాళెం ప్రాంతాల్లోని అడవుల్లో ఏనుగులు సంచారం ఉంది. ఈ ఏనుగులు ఆహారం వెదుక్కుంటూ దారితప్పి ఇలా పంటపొలాలపై, నీటికోసం సమీపంలోని మడుగులు, చెరువుల వద్దకు వస్తున్నాయి. టిటిడి అటవీశాఖ, విజిలెన్స్ విభాగాలు ఘాట్‌రోడ్డులో పెట్రోలింగ్ నిర్వహిస్తూ భక్తులకు భద్రత కల్పించేలా చూస్తున్నారు. ఇదేగాక శేషాచలం అటవీప్రాంతంలో తిరుమలకొండకు ఉన్న కాలినడకమార్గాల్లో క్రూరమృగాల బారి నుండి భక్తులను కాపాడటానికి టిటిడి చర్యలు చేపట్టింది. ఘాట్‌లో ఏనుగులు, చిరుతలు సంచారం ఉన్నచోట్ల "ఫోకస్‌టలైట్లు "ఏర్పాటు చేస్తే వన్యప్రాణుల సంచారం తగ్గుముఖం పట్టే సూచనలు ఉన్నాయి. భక్తుల భద్రతకు అటవీశాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నారు. తరచూ ఏటా మే,జూన్,జూలై నెలల్లో ఏనుగులు తిరుమలలోని పానవినాశనం, శ్రీవారి పాదాలు ప్రాంతాల్లో ఆహారం కోసం సంచారం ఉంటుంది. దారితప్పి ఇలా ఘాట్‌లో వచ్చేస్తుండటం జరుగుతుంది.



# ఘనంగా జెఎన్టీయూ 11వ స్నాతకోత్సవం

## : ముఖ్యఅతిథిగా పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 4(ప్రభాతవార్త):** కాకినాడ జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ పదకొండవ స్నాతకోత్సవనికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ విచ్చేశారు. కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్ హెలిపాడ్ వద్ద జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ బిందు మాధవ్, ఎంపీ సానా సతీష్ బాబు, శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు, పంతం నానాజీ పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం కాకినాడ జేఎన్టీయూకు చేరుకున్న గవర్నర్ పోలీసులు అతిథి గృహం వద్ద గౌరవ వందనం స్వీకరించారు. జేఎన్టీయూ పదకొండవ స్నాతకోత్సవం శుక్రవారం యూనివర్సిటీలోని అల్యూమినియం ఆడిటోరియంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ కులపతి ఎస్ అబ్దుల్ నజీర్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు అమెరికాలోని బోస్టన్ గ్రూపు చైర్మన్ కోట సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా విచ్చేయగా ఆయనకు గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. స్నాతకోత్సవంలో ఉప కులపతి సి ఎస్ఆర్ కే ప్రసాద్, రెక్టార్ కె.వి రమణ, ఇంచార్జ్ రిజిస్టర్ వి రవీంద్రనాథ్, ఓ ఎస్ డి కోటేశ్వరరావు, డైరెక్టర్లు కళాశాల ప్రిన్సిపాల్ లు వేదికపై ఆసీనులయ్యారు. పిహెచ్డీ అవార్డు గ్రహీతలు, బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను గవర్నర్ ప్రత్యేకంగా అభినందించారు. గవర్నర్ మాట్లాడుతూ యువత ధైర్యంగా విభిన్నంగా ఆలోచించాలని, సమస్యలను ఎదుర్కొని విజయ బావుటా ఎగురువేయాలన్నారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయాలు క్వాంటమ్ కంప్యూటింగ్ టెక్నాలజీస్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, బయో టెక్నాలజీ, నానో టెక్నాలజీ ,అన్వేషణ ,పరిశోధన తాత్విక ఆలోచనలతో సాంకేతికతను ముందుకు తీసుకువెళ్లాలన్నారు. సరికొత్త బోధన పద్ధతులతో డిజిటల్ ప్లాట్ ఫామ్ ను ఏర్పరచవలసి ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. క్వాంటమ్ మిషన్ వలన 2026 కల్లా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని , పరిశోధకులు మరిన్ని ఆవిష్కరణలు చేపట్టాలని గవర్నర్ సూచించారు. ఉప కులపతి సి ఎస్ ఆర్ కే ప్రసాద్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలను ప్రపంచవ్యాప్తంగా పోటీ తత్వంతో తీర్చిదిద్దాలని సాంకేతిక కార్యకలాపాలలో లోతైన పరివర్తనకు ధైర్యం అవసరమని పట్టభద్రులకు సూచించారు. అనంతరం ఉపకులపతి ప్రసాద్ గవర్నర్ను సాలువాతో సత్కరించి మెమెంటోను బహుకరించగా సెక్టార్ కె.వి రమణ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, రాజ్ భవన్ అధికారులు, జేఎన్టీయూకే పాలకమండలి సభ్యులు, మాజీ ఉప కులపతులు, కళాశాల ప్రిన్సిపాల్ ,వైస్ ప్రిన్సిపాల్, విద్యావేత్తలు జిల్లా ఉన్నతాధికారులు ,అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్ ,పీహెచ్ అవార్డు గ్రహీతలు ,విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ విధులు తీసివేయడంపై సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు: విఆర్ఓ అసోసియేషన్

**విజయవాడ, జూలై 4, ప్రభాతవార్త :** రెవెన్యూ అధికారులకు ప్రోటోకాల్ విధులు తీసివేస్తూ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఏపి గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు కృతజ్ఞతలు తెలిపారు. రేషనలైజేషన్లో విఆర్ఓలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశాలివ్వడంపై కూడా భూపతిరాజు హర్షం వ్యక్తం చేశారు. అలాగే విఆర్ఓల సమస్యలపట్ల సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్న రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర రెవెన్యూ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ, సిసిఎల్ఎ జి విజయలక్ష్మిలకు కూడా భూపతిరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై విఆర్ఓ లు అందరూ చిత్తశుద్ధితో రెవెన్యూ సమస్యలపై రైతులకు ప్రజలకు సేవలందించి ప్రభుత్వానికి మంచి పేరు తెస్తామని భూపతిరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు తెలిపారు.

# బిటిపి కాలువ పనులు పునఃప్రారంభం..

## ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**అనంతపురం, జులై 4 ప్రభాతవార్తబ్యూరో** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం ప్రాంత రైతులు, ప్రజల జీవనాడి బీటీపీ కాలువ పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు, ఎంపీ అంబికా లక్ష్మినారాయణతో కలసి బ్రహ్మసముద్రం మండలం పొబ్బర్లపల్లి గ్రామ సమీపంలో శనివారం సాయంత్రం 4.00 గంటలకు పునఃప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తెలిపారు. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకారం తెలిపిందని, విడతల వారిగా నగదు రైతుల ఖాతలకు జమ అవుతాయన్నారు. రైతులు కాలువ తవ్వడానికి సంతోషంగా ఒప్పుకుంటున్నారని, కళ్యాణదుర్గం ప్రాంతంలో 90 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని, ఇక్కడ ఇంత మంది ఆధారపడి ఉన్నారని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళాం. వెంటనే ఆర్థిక శాఖ మంత్రికి చెప్పి పనులు ప్రారంభించాలని చెప్పారన్నారు. గత పాలకులు ఐదేళ్లు ఒక్క పైసా కూడా రైతులకు పరిహారం ఇవ్వకుండా, పనులు చేయకుండా నిర్వీర్యం చేశారని, ఇప్పుడు తిరిగి బీటీపీ పథకాన్ని గాడిలో పెడుతున్నామని, వచ్చే 16 నుంచి 20 నెలల్లో కాలువ పూర్తి చేసి నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీళ్ల తీసుకువస్తామన్నారు. జగన్ మీద వచ్చిన వ్యతిరేకతతో ప్రజలు,



మహిళలు స్వచ్ఛందంగా బయటకు వచ్చి పెద్ద విజయాన్ని అందించారు.

నేడు సుపరి పాలనలో తొలి ఏడాది పురస్కరించుకొని గ్రామాల్లోకి వెళ్తుంటే నేడు కూడా సంతోషంతో మహిళలు, ప్రజలు బ్రహ్మరథం పడుతు న్నారన్నారు. పీ4 విధానం ద్వారా నియోజకవర్గంలో 10 వేల కుటుంబాలను అధికారులు గుర్తించారని అందులో 1500 నుంచి 2000 కుటుంబాలను పూర్తి స్థాయిలో నిరుపేదలుగా గుర్తించామని వారిని పీ4 విధానంలో దాతలను తీసుకువచ్చి వారిని బంగారు కుటుంబంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

# అర్జున తపస్సుకు తరలి వచ్చిన భక్త జనం - భక్తి పారవశ్యంతో పూజలు

**శ్రీకాళహస్తి, జూలై 4 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహించబడుతున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అర్జునతపసు కన్నులపండువగా నిర్వహించారు. పట్టణంలో 12 రోజుల పాటు నిర్వహించే ఉత్సవాల్లో అర్జున తపస్సు నుంచి జనం కార్యక్రమాలుగా మారాయి. శుక్రవారం ఉదయం నుంచి ఆలయం వద్ద ఆదివారం అగ్నిగుండం ప్రవేశించే భక్తులు కంకణాలు ధరిస్తున్నారు.దాంతో పట్టణంలో ఎటు చూసినా పసుపు మయంగా మారింది.జయరామారావు కోనేరు వద్ద అప్పడే పసుపు బట్టలు ధరించి స్నానమాచరిస్తున్న భక్తుల సందడి చోటు చేసుకుంది.అయితే కోనేరులో నీరు లేకపోవటంతో దేవస్థానం ప్రత్యామ్నాయంగా ట్యాంకర్లకు కోళాయిలు ఏర్పాటు చేశారు. సాయంత్రం ఆలయం మైదానంలో నిర్వహించిన అర్జున తపస్సు ఉత్సవానికి తండోపతండాలుగా చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్త జనం తరలివచ్చారు.అంతేకాక పట్టణానికి చెందిన వారుకూడా తరలి రావటంతో తిరునాళ్ళ సందడి చోటు చేసుకుంది. అర్జున తపస్సు సందర్భంగా చల్లే నిమ్మకాయల కోసం భక్తులు ప్రతి ఏడాది తిప్పల పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం కూడా నిమ్మకాయల కోసం తిప్పలు [illegible] తోసులాడుకున్నారు.ఉదయం ఆలయం నుంచి అర్చకులు వైష్ణవ కోనేరు నుంచి కలశాన్ని తీసుకొచ్చారు. ముందు పోతు రాజు వెళుతుంటే పంబ వాయిద్యాలు,మేళ తాళాలతో ఈ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.అనంతరం అర్జునుడు పట్టణంలో ఊరేగింపు జరిపారు.భారత పఠనంలో శుక్రవారం అర్జున తపస్సు ప్రధానాంశంగా వచ్చింది. ఈ అంశాన్ని భారతాన్ని సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో ఏర్పాట్లు చేశారు.ధర్మరాజుల ఆలయ ఆవరణలో అర్జున తపస్సు కార్యక్రమాల్ని ఏర్పాటు చేశారు అర్జునుని విగ్రహాన్ని చక్కగా అలంకరించి అర్జున తపస్సు వద్దకు తీసుకువచ్చారు. శివార్జునుల పోరాటాన్ని చక్కగా రంగస్థల కళాకారులు ప్రదర్శించారు. అర్జునుని పూర్వజన్మ వృత్తాంతాన్ని భక్తులకు అర్థమయ్యేరీతిలో ప్రదర్శించారు. శివార్జునుల పోరాటాన్ని ప్రదర్శించిన తరువాత



.ధర్మరాజుల బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అర్జున తపస్సు దృశ్యం

అర్జునుడు తపస్సు కోసం తాటిమానుపై ఎక్కటం అక్కడ శివయ్య కోసం తపస్సు చేయటం జరిగింది. అక్కడ అర్జునుడు తపస్సు చేసిన నిమ్మకాయల్ని భక్తుల మీదకు విసరటం జరిగింది. వీటి కోసం భక్తులు తిప్పలు పడ్డారు.కొందరు గొడుగుల్ని పట్టారు. విభూదితో కలిపిన ఈ నిమ్మకాయల్ని తింటే దీర్ఘకాలంగా సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కల్గుతుందని నమ్మకం ఉంది. గతంలో వీటిని బ్లాక్‌లో కూడా విక్రయించే వారు. మారుతున్న కాలానుగుణంగా జనంలో మార్పు వచ్చింది.

## అన్ని అడ్డంకులు దాటుకుని మెగా డిఎస్సీని సజావుగా నిర్వహించాం : మంత్రి లోకేష్



**విజయవాడ,జులై 4,ప్రభాత వార్త ప్రతినిధి:** అన్ని అడ్డంకులు దాటుకొని మెగా డిఎస్సీని 23 రోజుల్లో సజావుగా నిర్వహించామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. మెగా డిఎస్సీ నిర్వహించిన అధికారులందరికీ అభినందనలు తెలిపారు. ఇప్పటికే డీఎస్సీ ప్రాథమిక 'కీ' విడుదల చేసామని,అభ్యర్థనలు పరిశీలించాక తుది 'కీ' విడుదల చేస్తామన్నారు. కోర్టు కేసులతో డీఎస్సీని అడ్డుకునేందుకు వైకాపా కుట్ర చేసిందని మండిపడ్డారు. కోర్టులో 31 కేసులు వేసినప్పటికీ పరీక్షలు నిష్పాక్షికంగా పారదర్శకంగా జరిగాయన్నారు. ఎస్సీ ఉప వర్గీకరణ,స్పోర్ట్స్ కోటా వంటి నిబంధనలు పాటించామని తెలిపారు..ఏడు సంవత్సరాల తర్వాత, మెగా డీఎస్సీ 23 రోజుల్లో సజావుగా నిర్వహించి 16,347 మంది ఉపాధ్యాయులను నియమించిందని అన్నారు. 3.36 లక్షల మంది అభ్యర్థులు 5.77 లక్షల దరఖాస్తులను సమర్పించారని, 92.9శాతం మంది హాజరయ్యారని లోకేష్ వెల్లడించారు. ఇకపై ప్రతీ సంవత్సరం డీఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు.

# తిరుపతి ఐఐటిలో సినర్జి ఆఫ్ మెటీరియల్స్ అండ్ స్ట్రక్చర్స్ సమావేశాలు

**శ్రీకాళహస్తి,జులై 4 ప్రభాతవార్త** తిరుపతి ఐఐటిలో మూడు రోజుల సినర్జీ ఆఫ్ మెటీరియల్స్ అండ్ స్ట్రక్చర్స్ అనే ఇతివృత్తంతో కూడిన అంతర్జాతీయ నిర్మాణ సామగ్రి మరియు నిర్మాణాల సమావేశం ప్రారంభం అయ్యింది.శుక్రవారం జరిగిన సదస్సులో డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ అధ్యక్షత వహించగా నిర్వాహకులుగా ప్రొఫెసర్ బిజిలి బాలకృష్ణన్ పర్యవేక్షించారు. ప్రొఫెసర్ సురేష్‌జైన్ పోషకుడిగా వ్యవహరించారు.



తిరుపతి ఐఐటిలో నిర్వహిస్తున్న జాతీయ సదస్సులో మాట్లాడుతున్న డైరెక్టర్ సత్యనారాయణ

మొదటి సెషన్‌లో అంతర్జాతీయగా విశిష్ట పండితుల మూడు స్థాయిల్లో ప్లీనరీ ఉపన్యాసాలు అందించారు. ఆస్ట్రేలియాలోని సిడ్ని విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ జియాన్కులకారాంజీ కాంక్రీట్ మరియు కాంపోజిట్ నిర్మాణాలలో సర్వీస్ బిలిటి డిజైన్ కోసం ఆధునాతన విశ్లేషణ పద్ధతులను వివరించారు. సంప్రదాయ మాడ్యూలస్-ఆధారిత నమూనాల నుండి శుద్ధి చేయబడిన మెకానిక్స్ ఆధారిత విధానాలకు మారాలని సూచించారు. రాంజీ ప్రముఖ బ్రిడ్జి కేస్ స్టడీస్ ద్వారా వాస్తవ-ప్రపంచ అనువర్తానాలను ప్రదర్శించారు. ప్రయత్నించకపోవటం వల్ల కలిగే ఖర్చు ఏమిటి? అనే సభకు ఓ సవాలు విసిరారు. చెన్నై ఐఐటి విశిష్ట ప్రొఫెసర్ రవీంద్రగెట్టు మాట్లాడుతూ భారతీయ నిర్మాణంలో వినూత్న పదార్థాలను స్వీకరించటంలో కీలకమైన సవాళ్ళను ప్రస్తావించారు. జీరో-కార్బన్,జీరో-వేస్ట్ నిర్మాణ నమూనాల కోసం ఆయన చేసిన పిలుపు వ్యర్థ జలాలను తిరిగి ఉపయోగించడం,పాలిప్రోపైలిన్ ఫైబర్ల ద్వారా పగుళ్ళను తగ్గించటం మరియు ఎనర్జీ ఇండెక్స్ ఆపాతి ఇండెక్కస వంటి స్థిరత్వ కొలమానాలను డిజూన్ నిర్ణయం తీసుకోవంలో సమగ్రపరచటం యొక్క ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఆచరనాణాత్మక క్షేత్ర సవాళ్ళను ప్రతిబింబిస్తూ ఉపరితల సమ్మతి కంటే నిర్మాణ నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ప్రేక్షకులను కోరారు. 'మీరు మీ తప్పులను కప్పిపుచ్చుకుంటున్నారని' వివరించారు.యుయస్ఏలోని మిచిగాన్ స్టేట్ యూనివర్శిటి ప్రొఫెసర్ వెంకటేష్ కోడూర్ మాట్లాడుతూ'అధిక పని తీరు మరియు స్థిరమైన నిర్మాణ సామగ్రి యుగంలో అగ్నిభద్రతా సవాళ్లు అనే అంశంపై ఒకశక్తివంతమైన ప్రసంగాన్ని అందించారు.ఇది ఆధునిక సన్నని నిర్మాణాలు మరియు అల్ట్-హై-పెర్ఫార్మెన్స్ కాంక్రీటుల అగ్ని ప్రమాదలను ఎహైలెట్ చేసారు.

# పోలవరం బనకచర్ల పథకంపై లోతైన అధ్యయనం చేయండి

## - ప్రభుత్వానికి ఆలోచనపరుల వేదిక తరపున టి.లక్ష్మినారాయణ విజ్ఞప్తి

**అనంతపురం, జులై 4 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ప్రయత్నాలు చేస్తున్న పోలవరం బనకచర్ల పథకం విషయంలో నేను పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్న చందంగా వ్యవహారించకుండా విజ్ఞతతో పునరాలోచించి నీటిపారుదల రంగానికి చెందిన నిపుణులు, జలవనరుల అధ్యయనకారులతో లోతుగా చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలని ఆలోచన పరుల వేదిక తరపున నీటిపారుదల నిపుణులు టి.లక్ష్మినారాయణ ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేశారు. పోలవరం బనకచర్ల పథకంపై రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన ప్రీ ఫిజిబులిటీ రిపోర్ట్‌ను కేంద్ర పర్యావరణ అధ్యయన కమిటీ తిరుగుతపాలలో వెనక్కు పంపిన విషయాన్ని గుర్తు చేశారు.. కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని వెనక్కి పంపడం ద్వారా మాకు ఆశ్చర్యం కలిగించలేదని, అది అత్యంత లోపాఇష్టంగా ఉండడమే కారణమని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ ప్రస్తావించిన అంశాలను పరిశీలిస్తే.. గోదావరిలో వరద నీటి లభ్యతపై కేంద్ర జలవనరుల సంఘం అభిప్రాయాన్ని ముందుగా ఆంధ్రప్రదేశ్ తీసుకోవాలి, పోలవారం ప్రాజెక్టుకు 2005లో పర్యావరణ అనుమతులు మంజూరు చేశామని, ఒడిస్సా, చత్తీష్‌ఘడ్ రాష్ట్రాలు దాఖలు చేసిన వ్యాజ్యాలు న్యాస్థానంలో విచారణలో ఉన్నాయన్నారు. అంతరాష్ట్ర అంశాలు, గోదావరి ట్రిబ్యూనల్ తీర్పుతో కూడా ముడిపడి ఉన్నదన, పెద్ద ఎత్తున అటవీ భూముల సేకరణ, టైగర్ పారెస్ట్ అయిన నల్లమల అడవుల గుండా నిర్మించబడే పథకంగా రూపొందించబడిందన్నారు. ఈ పూర్వ రంగంలో పర్యావరణ అనుమతుల ప్రక్రియను చేపట్టలేవన్న అభిప్రాయాన్ని వెల్లడించిందన్నారు. వాస్తవిక దృష్టితో పరిశీలిస్తే ఇవన్నీ సంక్లిష్టమైన సమస్యలే అని పేర్కొన్నారు. ఈ



అంశాలను మేము గత మీడియా సమావేశంలోనే స్థూలంగా ప్రస్తావించినట్లు గుర్తు చేశారు. ఒడిస్సా, ఛత్తీష్‌ఘడ్ రాష్ట్రాల్లో బిజెపి, ఆంధ్రప్రదేశ్‌లో కూటమి, కేంద్రంలో మోడీ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉన్నాయి. కావున పోలవరంపైన, వంశధార ట్రిబ్యూనల్ తీర్పుపైన సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్న వ్యాజ్యాలపై చర్చల ద్వారా పరిష్కరించుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవ తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. నేడు మళ్లీ ఇంకోసారి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. నదీ జలాల హక్కులపై మన రాష్ట్ర ముఖ్యమంత్రి.. తెలంగాణ నిర్మించుకుంటున్న ప్రాజెక్టులను నేనెప్పుడూ వ్యతిరేకించలేదని, గోదావరిలో 3వేల టీఎంసీలు సముద్రంలో కలిసిపోతున్నాయని, మేము ప్రాజెక్టును నిర్మించుకుంటాం, మీరు కూడా ప్రాజెక్టులు నిర్మించుకోండి అటూ చేసిన వ్యాఖ్యలపై గతంలోనే స్పందించి, సద్విమర్శ చేశామన్నారు. 1980లో గోదావరి ట్రిబ్యూనల్ ఇచ్చిన తీర్పుకు, ఆంధ్రప్రదేశ్ పునర్వవస్తీకరణ చట్టం-2014కు లోబడి మాత్రమే ప్రాజెక్టులను రెండు రాష్ట్రాలు నిర్మించుకోవాలని, అపెక్స్ కౌన్సిల్ ఆమోదం లేకుండా నిర్మిస్తున్న ప్రాజెక్టులను వ్యతిరేకించాలన్న అభిప్రాయాన్ని నాడు చెప్పామని.. నేడు పునరుద్ఘాటిస్తున్నామన్నారు. రాష్ట్ర విభజన తర్వాత రెండు రాష్ట్రాల మధ్య గోదావరి జలాల పంపిణీకి సంబంధించి అస్పష్టత కొనసాగుతోందని, రెండవ అపెక్స్ కౌన్సిల్ సమావేశం మినిట్స్‌లో కూడా రికార్డు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పూర్వరంగంలో తెలంగాణ వాటా 968 టీఎంసీలంటూ ఓ కాకిలెక్క చెబుతూ వెయ్యి టీఎంసీలు తమకు కేటాయిస్తూ రాత పూర్వకంగా ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ 485 టీఎంసీలకు మించి వాడుకునే హక్కు లేదని జులై 1న తెలంగాణ శాసనసభ్యుల సమావేశంలో రాష్ట్ర జలవనరుల శాఖ ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి సమక్షంలోనే పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేస్తూ వ్యాఖ్యానించడం అత్యంత గర్హనీయం అన్నారు.

కృష్ణా నది జలాలపై మాట్లాడుతూ.. తెలంగాణలో 68శాతం కృష్ణా బేసిన్ ఉన్నదని, 555 టీఎంసీలు తెలంగాణకు కేటాయించాలని రేవంత్‌రెడ్డి డిమాండ్-చేసనడ్తున్నారు.

# పేదరికంపై యుద్ధం చేయాలి... చరిత్ర సృష్టించాలి :సిఎం చంద్రబాబునాయుడు

**విజయవాడ. జులై 4,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం



వర్చువల్ సమావేశంలోసిఎం చంద్రబాబు

అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్న పీ4 విధానంపై కీలక అడుగులు పడ్డాయి. స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ తొలి జనరల్ బాడీ సమావేశం శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగింది. రాష్ట్ర సచివాలయం నుంచి నిర్వహించిన ఈ జనరల్ బాడీ సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. పీ4 పథకం సమర్థవంతంగా అమలుకు రెండు కమిటీలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో ఎగ్జిక్యూటివ్ కమిటీ, అడ్వైజరీ కమిటీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే జిల్లా, నియోజకవర్గం స్థాయిలో పీ4 ఛాప్టర్లు ఏర్పాటుకు జనరల్ బాడీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఆయా కమిటీల్లో స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ సహా ఇన్చార్జ్ మంత్రులు, ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి అధికారులు సభ్యులుగా ఉంటారు. పీ4 స్ఫూర్తిని చాటేలా రూపొందించిన లోగోను ముఖ్యమంత్రి ఖరారు చేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. "పేదల బతుకుల్లో వెలుగును నింపేలా పీ4 విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. పీ4 స్ఫూర్తిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. పేదలు, ధనికుల మధ్య అంతరాలు తగ్గించేలా పీ4 విధానం అమలు చేస్తున్నాం. గతంలో జన్మభూమి అని పిలుపు ఇస్తే మంచి స్పందన వచ్చింది. ఇప్పుడు పీ4 అంటున్నాం.. మంచి స్పందన వస్తోంది. ఆగస్టు 15వ తేదీ నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను, లక్ష మంది మార్గదర్శులను గుర్తించేలా లక్ష్యంగా పెట్టుకుని పని చేయాలి. ఇక పీ4 బంగారు కుటుంబాలకు చేయూతనిచ్చే మార్గదర్శులు పాత్రపై మరింత క్లారిటీకి రావాలి. బంగారు కుటుంబాలు అన్ని అంశాల్లో సాధికారత సాధించేలా.. వారి కాళ్ల మీద వాళ్లు నిలబడేలా మార్గదర్శులు గైడ్ చేస్తూ ఉండాలి. అవసరమైన సమయంలో సాయంతోపాటు.. నిరంతర మార్గనిర్దేశనం చేసేలా మార్గదర్శులు ఉండాలి. కొందరు మార్గదర్శులు.. ఒక్కసారి ఆర్థిక సాయం చేస్తే సరిపోతుందేమోనని భావిస్తున్నారు. ఇలాంటి వారి సాయాన్ని పీ4 వేదికగా పేదలకు అందించేందుకు ప్రభుత్వం సిద్ధమే. కానీ దత్తత తీసుకున్న పేద కుటుంబాలకు నిరంతరం గైడెన్స్ ఇచ్చే మార్గదర్శులను గుర్తించండి. వివిధ నియోజకవర్గాల పరిధిలో ఉండే ఎన్ఆర్ఐలు.. వివిధ పరిశ్రమలు.. ధనవంతులు ఎవరో గమనించాలి. వివిధ రూపాల్లో పేదలకు సేవలు అందించే వారిని గుర్తించండి. ఇలాంటి వారిని పీ4 వేదిక మీదకు తీసుకురావాలి." అని ముఖ్యమంత్రి చెప్పారు.

# దుర్గమ్మ ఆలయంలో విఐపి దర్శనాలు రద్దు

**ఇంద్రకీలాద్రి, జూలై 4, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయానికి సోలార్ పవర్ పనుల్లో పురోగతి పై ఇఓ వికె శీనా నాయక్ చర్యలు చేపట్టారు. గత జూన్ 25న సోలార్‌ప్లాంట్‌ను సందర్శించి అక్కడ మిగులు విద్యుత్‌కు సంబంధించిన మీటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం నాడు రాష్ట్ర ఏపిసిపి డిసిఎల్ చైర్మన్ , ఎండి పొగాకు పుల్లారెడ్డి దుర్గమ్మవారి ఆలయానికి రాగా ఆయనకు వివరాలు తెలిపారు.

దీంతో ఆయన వెంటనే స్పందించి సోమవారం నెట్‌మీటర్ల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని ఇఓకు హామీ ఇచ్చారు. చాలాకాలంగా ఈ విషయంలో జరుగుతున్న జాప్యానికి ఇఓ చర్యలతో ఫుల్‌స్టాప్ పడనుంది. దీంతో ఆలయానికి సోలార్ పవర్ ద్వారా ఆదాయం సమకూరే అవకాశముంది. ఈ సందర్భంగా పొగాకు పుల్లారెడ్డి దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనకు ఇఓ దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు.



సారె అందుకుని అనుగ్రహిస్తున్న దుర్గమ్మ

వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ వారికి పలువురు భక్తబృందాల వారు పెద్ద ఎత్తున తరలివచ్చి శుక్రవారం ఆషాడం సారెను సమర్పించారు. మేళతాళాలు, డప్పువాయిద్యాల నడుమ పలు ప్రాంతాలకు చెందిన బృందాలు తమ ఇంటి ఆడపడుచుగా భావించి దుర్గమ్మవారికి సారె సమర్పించారు. ఆషాడం సారె సమర్పించిన భక్తుల బృందాలకు దుర్గమ్మవారి దర్శనంఏర్పాటు చేసిన అధికారులు అన్నప్రసాదాలు అందించారు. శుక్రవారం మధ్యాహ్న సమయంలో విఐపి దర్శనాల రద్దు చేశారు. దుర్గమ్మవారిని శుక్రవారం నేషనల్ ట్రైబల్ వెల్ఫేర్ కు చెందిన కేంద్ర అధికారుల బృందం, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం ఎం నాయక్ దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం లో ఇఓ వికె శీనా నాయక్ పలు ప్రదేశాలను పరిశీలించారు.

భక్తులతో స్వయంగా ముచ్చటించి వారికందుతున్న సౌకర్యాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇఓ పొంగల్‌షెడ్డు, క్లోక్‌రూం, చెప్పులస్టాండ్, తాగునీటి సౌకర్యం పరిశీలించారు. మెరుగుఅయిన సౌకర్యాలపై భక్తులకు అధికారులకు సూచనలు, సలహాలు చేయడానికి వీలుగా ఏర్పాట్లు చేశారు.

5-7Pg5.qxd:5-7Pg5.qxd 1/1/02 5:47 AM Page 1



# చర్చలూ ఆగలేదు..యుద్ధమూ ఆపలేదు

## ట్రంప్-పుతిన్ మధ్య మరో దఫా చర్చలు

## కాల్పుల విరమణకు సుముఖంగాలేని పుతిన్



**వాషింగ్టన్, జూలై 4:** అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ అధికారం చేపట్టిన నాటి నుంచి రష్యాతో యుద్ధ విరమణ చేయించడానికి నానా తంటాలు పడుతున్నారు. ఈ క్రమంలో పుతిన్‌ను ఆకాశానికి ఎత్తేస్తున్నారు. కానీ, గతంలో గూఢచర్య సంస్థలో పనిచేసిన నేపథ్యం ఉన్న రష్యా అధినేత వద్ద ట్రంప్ ఎత్తులు పారడం లేదు. అమెరికా అధ్యక్షుడికి గౌరవం ఇస్తూనే ఉక్రెయిన్ విషయంలో పట్టువిడవడం లేదు. తాజాగా అలాంటి ఘటనే చోటుచేసుకుంది. రష్యా అధినేత పుతిన్ గురువారం ఏజెన్సీ ఫర్‌స్ట్రాటజిక్ ఇనీషియేటివ్స్ అనే సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే సమయంలో అమెరికా అధ్యక్షుడితో ఫోన్‌కాల్ మాట్లాడాలని షెడ్యూల్ ఫిక్స్ అయింది. ఈ క్రమంలో ఆయన సదస్సు మధ్యలోనే తాను అమెరికా అధ్యక్షుడితో మాట్లాడాల్సి ఉందంటూ అర్ధంతరంగా వేదికపై నుంచి లేచివెళ్లిపోయారు. 'దయచేసి మీరు కోప్పడొద్దు. మనం చాలా అంశాలపై మాట్లాడుకోవాలని నాకు తెలుసు. కానీ, ఆయన్ను వెయిట్ చేయించడం ఇబ్బందికరం. ఆయన బాధపడొచ్చు కూడా' అంటూ బహిరంగ వేదికపై మైకులో పుతిన్ చెప్పారు. ఇప్పుడు ఆ విడియో ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారింది. ట్రంప్ అంటే విపరీతమైన గౌరవం ఉన్నట్లు ఈ సంఘటన కనిపిస్తుండగా వాస్తవానికి చర్చల్లో మాత్రం పుతిన్ ఒక్క అంగుళం కూడా వెనక్కి తగ్గలేదు. అమెరికా కాలమానం ప్రకారం గురువారం ఉదయం 10గంటలకు ఉక్రెయిన్ యుద్ధం తదితర అంశాలపై పుతిన్-ట్రంప్ సుమారు గంటసేపు చర్చలు జరిపారు. ఇంత చేసినా వారు ఏ నిర్ణయానికి రాలేదు. ఈ విషయాన్ని స్వయంగా ట్రంప్ ఆతర్వాత అంగీకరించారు. ఈ విషయమై జర్నలిస్టులతో ఆయన చెబుతూనే 'మేము ఈరోజు ఎటువంటి పురోగతి సాధించలేదు. ఫోన్‌కాల్‌లో సుదీర్ఘంగా మాట్లాడుకొన్నాం. ఇరాన్ విషయం సహా పలు అంశాలపై మాట్లాడుకొన్నాం. మీకు తెలుసు కదా ఉక్రెయిన్ అంశం చర్చకు వచ్చింది. ఆ విషయంలో నేను ఏమాత్రం సంతృప్తిగా లేను. ఏమాత్రం పురోగతి సాధించలేదు' అని ట్రంప్ నిరాశ వ్యక్తం చేశారు.

**రష్యా వెనక్కి తగ్గదు: క్రెమ్లిన్**

ఇక పుతిన్ సహాయకుడు యూరీ ఉషాకోవ్ మాట్లాడుతూ ఇరువురు నాయకులు సూటిగా చర్చించు కొన్నారు. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టాలని ట్రంప్ సూచించినా పుతిన్ తిరస్కరించారు. ఈ యుద్ధానికి కారణమైన మూల సమస్యల విషయం రష్యా లక్ష్యాలను సాధించడానికి కట్టుబడి ఉన్నట్లు తేల్చిచెప్పారు. అదే సమయంలో దౌత్య మార్గంలో అంతిమంగా పరిష్కరించుకొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. యుద్ధవిరమణ కోసం ట్రంప్-పుతిన్ చర్చించుకోవడం ఇది ఆరోసారి.


**సమావేశం ముగిసింది.. దాడి మొదలైంది..**

ట్రంప్ బాధ పడతారు అంటూ పుతిన్ హడావుడిగా వెళ్లినా ఉక్రెయిన్‌పై కఠినవైఖరిలో ఏమాత్రం సడలింపు లేదు. అమెరికా అధ్యక్షుడితో సమావేశం ముగిసిన కొద్దిసేపటికే ఉక్రెయిన్ రాజధాని కీవ్‌సహా 13 ప్రదేశాలను లక్ష్యంగా చేసుకొని మాస్కో భారీగా క్షిపణులు, డ్రోన్లతో దాడి చేసింది. దీనిలో 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. కింజాల్ హైపర్‌సోనిక్ క్షిపణులను రష్యా వాడినట్లు ఉక్రెయిన్ వాయుసేన పేర్కొంది. వీటితోపాటు బాలిస్టిక్ క్షిపణులు కూడా ప్రయోగించినట్లు వెల్లడించింది. మొత్తం రెండు విడతల్లో ఈ దాడి జరిగింది.



## నౌకాదళ ఏవియేషన్ పైలట్‌గా
# తొలి మహిళ ఆస్తాపూనియా

**న్యూఢిల్లీ, జూలై 4:** భారత నావికాదళంలోనికి మొట్టమొదటిసారిగా ఫైటర్ బృందంలోనికి శిక్షణ పొందిన సబ్ లెఫ్టినెంట్ ఆస్తా పూనియా నియమితులయ్యారు. భారత యుద్ధనౌకల ఏవియేషన్ విభాగంలోనికి మొట్టమొదటి మహిళా పైలట్‌గా ఆమెను నియమిస్తున్నట్లు నౌకాదళ చీఫ్‌ప్రకటించారు. అంతేకాకుండా పూనియాతో పాటే లెఫ్టినెట్ అతుల్‌కుమార్‌దుల్ ప్రతిష్టాత్మకమైన వింగ్స్ ఆఫ్ గోల్డ్ ధృవపత్రాన్ని అందుకున్నారు. నావికాదళ సిబ్బంది అసిస్టెంట్ చీఫ్‌నుంచి ఆమె ఈ పురస్కారం అందుకున్నారు. ఆస్తాపూనియా నియామకంతో భారత నౌకాదళం యుద్ధనౌకలపైకి కూడా మహిళా పైలట్లు తొలిసారిగా నియమితులయినట్లు అసిస్టెంట్ చీఫ్ జనక్ బేవ్లీ ప్రశంసించారు. పూనియా ఇటీవలే సెకండ్ బేసిక్ హాక్ కన్వర్షన్ కోర్సును విశాఖపట్టణంలోని ఐఎన్ఎస్ డేగాలో పూర్తిచేసారు. ఇప్పటికే మహిళలు నావికాదళం ఎయిర్‌ఫోర్స్ ఆపరేషన్లలోను, ఎంఆర్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, హెలికాప్టర్లు వంటివాటిలో మహిళలను నియమించారు. ఆస్తాపూనియా ఫైటర్ పైలట్ బృందంలోకి రావడంతో నావికాదళ ఏవియేషన్ విభాగంలో నారిశక్తిని ప్రతిబింబిస్తోందని అంతేకాకుండా ఎలాంటి వివక్ష లేకుండా సమానత్వం, సంస్కృతి సాంప్రదాయాలు, మహిళలకు లభించే అవకాశాలను ప్రోత్సహిస్తున్నట్లు భారత నౌకాదళం ఒక ప్రకటన విడుదలచేసింది. 2016లోనే భారతీయ వైమానికశాఖ ముగ్గురు మహిళా అధికారులను నియమించింది. అవని చతుర్వేది, భావనా కాంత్, మోహనాసింగ్‌లు యుద్ధవిమానాల పైలట్లుగా నియమించింది. ఆ తర్వాత ఇపుడు నౌకాదళం ఎయిర్‌ఫోర్స్ ఆపరేషన్లలో కూడా నియమించిన తర్వాత యుద్ధనౌకల్లోకి ఫైటర్ పైలట్లుగా మహిళలు రావడం ఇదే తొలిసారి అని నౌకాదళ విభాగం ప్రకటించింది.



## దలైలామా ఎంపిక విషయంలోకి రాకండి
### భారత్‌కు చైనా హెచ్చరిక

**బీజింగ్, జూలై 4:** టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామా వారసుడి ఎంపికపై నిర్ణయం తీసుకునే హక్కు ఆయనకే ఉందని భారత్ ఇటీవల స్పష్టం చేసిన విషయం తెలిసిందే. తాజాగా దీనిపై స్పందించిన చైనా టిబెట్ విషయల్లో భారత్ జోక్యం చేసుకోవడంతగదని, ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతినకుండా చూసుకోవాలని పరోక్ష హెచ్చరికలు చేసింది. అంతకుముందు ఇదే అంశంపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ దలైలామా వారసుడిని నిర్ణయించే అధికారం, అందులో జోక్యం చేసుకొనే హక్కు ఎవరికీ లేదని లేదన్నారు. ఆ నిర్ణయం పూర్తిగా ఆయన చేతుల్లోనో లేదా ఆ సంస్థ పరిధిలోనో ఉందన్నారు. దీనిపై తాజాగా చైనా విదేశాంగ శాఖ స్పందిస్తూ అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడానికి టిబెట్ అంశాన్ని వాడుకోవడం భారత్ ఆపివేయాలని ఆశిస్తున్నామని పేర్కొంది. దలైలామా వారసుడిని ఆమోదించే హక్కు తమకు వారసత్వంగా కొనసాగుతోందని తెలిపింది. మరోవైపు తన వారసత్వంపై లామా టెంజిన్ గ్యాట్సో (14వ దలైలామా) ఇటీవల స్పందిస్తూ తన మరణాంతరం ఇది కొనసాగుతుందని ప్రకటించారు. భవిష్యత్తు గురువును (పునర్జన్మ పొందిన బాలుడిని) గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్టు మాత్రమే గుర్తిస్తుందని, మరెవరికీ ఈ విషయంలో జోక్యం చేసుకునే అధికారం లేదని పరోక్షంగా చైనాకు తేల్చి చెప్పారు. అయినా చైనా మాత్రం తన మొండి వాదనను కొనసాగిస్తూనే ఉంది.

# దేవభూమిలో ప్రకృతి విలయం
## 69 మంది మృతి, రూ.400 కోట్ల నష్టం



**సిమ్లా, జూలై 4:** దేవభూమిగా పేరొందిన హిమాచల్‌ప్రదేశ్‌ను భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు అతలాకుతలం చేస్తున్నాయి గత రెండు వారాలుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వానలకు రాష్ట్రం చిగురుటాకులా వణికిపోతోంది. ఈ ప్రకృతి విపత్తు కారణంగా జూన్ 20 నుంచి జూలై 3 మధ్యకాలంలో సుమారు 69 మంది ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 400 కోట్లకు పైగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. వరదల తీవ్రతకు మండీ జిల్లా అత్యధికంగా ప్రభావితమైంది. ఇక్కడ ఆకస్మిక వరదలకు అనేక ఇళ్లు పేకమేడల్లా కూలిపోగా, వందలాది వాహనాలు నీటి ప్రవాహంలో కొట్టుకుపోయాయి. "క్లౌడ్ బరస్ట్ (కుండపోత) తర్వాత సర్వం కోల్పోయామని ఓ స్థానికుడు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆర్మీ, స్థానిక పోలీసులు, విపత్తు ప్రతిస్పందన దళాలు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ అథారిటీ ప్రత్యేక కార్యదర్శి డీసీ రాణా మాట్లాడుతూ, "ప్రస్తుతం మా ప్రధాన దృష్టి సహాయక చర్యలు, పునరుద్ధరణ పనులపైనే ఉంది. నష్టం అంచనాకు మరింత సమయం పడుతుందని తెలిపారు. మండీ జిల్లాలో కూలిపోయిన మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు సీనియర్ ఇంజనీర్లు, అధికారులను పంపినట్లు ఆయన వివరించారు. ఈ విపత్తుల వెనుక వాతావరణ మార్పుల ప్రభావం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పుల పర్యవసానమే ఈ ఘటనలు. దీని ప్రభావం హిమాచల్‌పైనా పడిందని రాణా అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.400 కోట్లకు పైగా ఆస్తి నష్టం వాటిల్లినట్టు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ ప్రాథమికంగా అంచనా వేసింది. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తునాగ్ సబ్‌డివిజన్‌లో రోడ్లు కొట్టుకుపోయి రాకపోకలు పూర్తిగా నిలిచిపో యాయి. విద్యుత్, తాగునీటి సరఫరా వ్యవస్థలు దెబ్బతిన్నాయి. ఒక్క మండి జిల్లాలోనే సుమారు 40 మంది గల్లంతైనట్లు సమాచారం. అక్కడి ఒక గ్రామం పూర్తిగా నాశనమైందని అధికారులు తెలిపారు. బాధితుల కోసం సహాయక శిబిరాలను ఏర్పాటు చేసి, భారత వైమానిక దళం హెలికాప్టర్ల ద్వారా ఆహార ప్యాకెట్లను జారవిడుస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 250కి పైగా రోడ్లు మూసుకుపోగా, 500కు పైగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, సుమారు 700 తాగునీటి పథకాలు దెబ్బతిన్నాయి. మరోవైపు, సిమ్లాలోనూ వర్షాల కారణంగా తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. భారీగా వర్షం కురుస్తోంది. మా తరగతి గదుల్లోకి నీళ్లు వస్తున్నాయి. బట్టలు, పుస్తకాలు తడిసిపోతున్నాయి. ఇళ్ల దగ్గరే ఉండమని మా టీచర్లు చెబుతున్నారు. పాఠశాల చుట్టూ ఉన్న చెట్లు ఎప్పుడు కూలిపోతాయోనని భయంగా ఉందని సిమ్లాకు చెందిన తనుజా ఠాకూర్ అనే విద్యార్థిని తన ఆవేదనను వ్యక్తం చేసింది. రాష్ట్ర, కేంద్ర బలగాలు ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, పోలీసులు, హోంగార్డులు సమన్వయంతో సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. 7వ తేదీ వరకు రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించడంతో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు.

## ముస్లింలను ఓటు బ్యాంకుగా చూస్తోన్న కాంగ్రెస్: కేంద్ర మంత్రి కిరణ్‌రిజిజు



**న్యూఢిల్లీ, జులై 4:** భారత్‌లో మైనారిటీలు అనుభవిస్తున్న వసతులు ప్రపంచంలో ఏ దేశ ప్రజలూ అనుభవించడం లేదని కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. గత 75 ఏళ్లుగా ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఓ ఓటు బ్యాంకుగా చూస్తోందని విమర్శించారు. దీనివల్ల వారికి నష్టం చేకూరుతోందని కాంగ్రెస్ మాత్రం లబ్ధి కలుగుతోందని అన్నారు. శుక్రవారం ఆయన హజ్ యాత్రపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ మైనారిటీల్లో చాలా మంది ఇప్పటికీ పేదవారిగానే ఉండిపోవడానికి కాంగ్రెస్ కారణమన్నారు. ఇందుకు స్వస్తి పలకాల్సిన అవసరముందని, ఇప్పటికైనా కాంగ్రెస్ తీరు మార్చుకోవాలని హితవు పలికారు. మరోవైపు బీహార్ ఎన్నికలపైనా రిజిజు స్పందించారు. ఎఐఎంఐఎం రాష్ట్ర అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్ ఇటీవల ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌కు లేఖ రాసిన సంగతి తెలిసిందే. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎఐఎంఐఎంను మహాఘట్‌బంధన్‌లో చేర్చుకోవాలని ఆ లేఖ సారాంశం. దీనిపై రిజిజు మాట్లాడుతూ మేం లౌకికవాదులం. కులం, మతం ఆధారంగా రాజకీయాలు చేయం. అలాంటి పార్టీలు మతపరమైనవి. భారత్‌లో అన్ని మతాల ప్రజలు సురక్షితంగా, సమాన హక్కులతో జీవిస్తున్నారు. ఆ కూటమిలో ఎఐఎంఐఎం చేరినా పెద్ద ప్రభావం ఉండబోదు. కానీ మతాల ఆధారంగా రాజకీయాలు చేయడం సరికాదు అని అన్నారు.



## సిఎం కావాలన్న కోరిక అలాగే ఉంది
### కర్ణాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్!

**బెంగళూరు, జులై 4:**కర్ణాటక రాజకీయాల్లో సిఎం మార్పుపై ఇటీవల తీవ్ర చర్చ జరిగింది. కాంగ్రెస్ అధిష్ఠానం బుజ్జగింపులతో డిప్యూటీ సిఎంగా ఉన్న డికె శివకుమార్ సర్దుకుపోవడంతో ప్రస్తుతానికి సమస్య తీరిపోయింది. అయితే సిఎం కావాలన్న తన కోరిక అలాగే ఉందనే అర్థంలో డికె తాజాగా వ్యాఖ్యలు చేశారు. తన రాజకీయ ఆకాంక్షలపై మీడియా అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. ప్రయత్నాలు ఫలించకపోయినా , నేను బలంగా కోరుకున్న దాని కోసం చేసిన ప్రార్థనలకు సమాధానం దొరక్కుండాపోదు. అయితే రాజకీయాల గురించి చర్చించే సందర్భం ఇది కాదు. రాష్ట్రానికి మంచి జరగాలి అంటూ తన ఆకాంక్షలను నేరుగా బయటపెట్టకుండా సమాధానం చెప్పారు. డికె. మల్లికార్జున ఖర్గే తమకు జాతీయ అధ్యక్షుడని, ఆయన సూచనల ప్రకారం పార్టీ కోసం పనిచేస్తామన్నారు. ఇటీవల కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇక్బాల్ హుసేన్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ మరో రెండు, మూడు నెలల్లో ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ కర్ణాటక ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించే అవకాశముందన్నారు. ఆ వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. అయితే అయిదేళ్లు తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సిద్ధరామయ్య స్పష్టం చేయడంతో ఆ ఊహాగానాలకు చెక్ పడింది. ఆ సమయంలో డికె ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఆయనకు అండగా ఉండటం తప్ప నాకు ఇంకో ఆప్షన్ లేదు. నేను ఆయనకు మద్దతు ఇవ్వాలి. అధిష్టానం ఏది చెబితే అది చేయాలి అని మీడియాతో మాట్లాడిన సంగతి తెలిసిందే. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై రాష్ట్ర కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది.

## తమిళనాడు సిఎం అభ్యర్థిగా టివికె విజయ్!



**చెన్నై,జూలై 4:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల కోసం తమిళగ వెట్రి కజగం (టీవీకే) పార్టీ ఇప్పటి నుంచే సమాయత్తం అవుతోంది. ఇందులో భాగంగా ఆ పార్టీ శుక్రవారం అధికారికంగా నటుడు, తమ పార్టీ వ్యవస్థాపకుడైన విజయ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించింది. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ తమ పార్టీ ఎప్పుడూ బీజేపీతో పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు. బహిరంగంగానే కాదు, లోపాయికరంగా కూడా కాషాయ పార్టీతో పొత్తు పెటుకోమని ఆయన తేల్చిచెప్పారు. బీజేపీని సైద్ధాంతిక శత్రువుగా అభివర్ణించిన విజయ్, వారితో ఎప్పటికీ చేతులు కలపనని పేర్కొన్నారు. బీజేపీ మరెక్కడైనా విష బీజాలు నాటవచ్చు. కానీ తమిళనాడులో కాదు. మీరు తమిళనాడులో అన్నాదురై, పెరియార్‌లను వ్యతిరేకించలేరు, అవమానించలేరు. అసలు మీరు తమిళనాడులో గెలవలేరు. బీజేపీతో కలవడానికి టీవీకే పార్టీ డీఎంకే, ఏఐఏడీఎంకే కాదని విజయ్ అన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు పొత్తులపై నిర్ణయం తీసుకునే పూర్తి అధికారం విజయ్‌కు అప్పగిస్తూ టీవీకే పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. అంతేకాదు టీవీకే పార్టీ సభ్యులను, సభ్యత్వాన్ని మరింత విస్తరించాలని నిర్ణయించింది. రాష్ట్రంలో ఏకంగా 2 కోట్ల మందిని తమ పార్టీలో చేర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## ట్రంప్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లుకు ప్రతినిధుల సభ ఆమోదం




**వాషింగ్టన్,జూలై 4:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన రెండోసారి పదవీకాలంలో అత్యంత ప్రధాన రాజకీయ విజయాన్ని అందుకున్నారు. అమెరికా స్వాతంత్ర్య దినోత్సవానికి ఒక రోజు ముందు, ఆయన ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న పన్నులు, వ్యయాల బిల్లుకు కాంగ్రెస్‌లో స్వల్ప మెజారిటీతో ఆమోదం లభించింది. ప్రతినిధుల సభలో ఉత్కంఠభరిత ఓటింగ్‌లో ఈ బిగ్ బిల్లుకు అనుకూలంగా 218 ఓట్లు, వ్యతిరేకంగా 214 ఓట్లు పడ్డాయి. దీంతో ట్రంప్ తన అజెండాను ముందుకు తీసుకెళ్లేందుకు మార్గం సుగమమైంది. ఈ విజయంపై ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్ లో స్పందిస్తూ, ఇది అత్యంత ప్రభావవంతమైన బిల్లుల్లో ఒకటి. ప్రపంచంలోనే అమెరికా ఇప్పుడు హాటెస్ట్ దేశం అని వ్యాఖ్యానించారు. ఈ బిల్లుపై శుక్రవారం సాయంత్రం 5 గంటలకు అధ్యక్షుడు సంతకం చేస్తారని ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్ తెలిపారు. బిల్లులోని ప్రధానాంశాల పరంగాచూస్తే ఈ బిల్లు ద్వారా ట్రంప్ తన ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చుకోనున్నారు.

సైనిక వ్యయాన్ని పెంచడం, వలసదారులను వెనక్కి పంపే కార్యక్రమానికి నిధులు సమకూర్చడం, పన్నుల ఉపశమనాన్ని పొడిగించేందుకు 4.5 ట్రిలియన్ డాలర్లు కేటాయించడం వంటివి ఇందులో ప్రధానాంశాలు. అయితే, ఈ బిల్లు వల్ల దేశ జాతీయ అప్పు మరో 3.4 ట్రిలియన్ డాలర్లు పెరుగుతుందని అంచనా. అదే సమయంలో పేదల కోసం ఉద్దేశించిన ఫుడ్ అసిస్టెన్స్ కార్యక్రమం, మెడికేర్‌ఆరోగ్య బీమా పథకాలకు భారీగా కోతలు విధించనున్నారు. దీనివల్ల సుమారు 17 మిలియన్ల మంది బీమా కవరేజీనికోల్పోవచ్చని నిపుణులు భావిస్తున్నారు. బిల్లు ఆమోదం పొందకుండా అడ్డుకునేందుకు డెమొక్రాటిక్ పార్టీ నేత హకీమ్ జెఫ్రీస్ దాదాపు తొమ్మిది గంటలపాటు ప్రసంగించి సభా కార్యక్రమాలను ఆలస్యం చేసే ప్రయత్నం చేశారు.

ఈ బిల్లు అమెరికా ప్రజల జీవితాలను నాశనం చేస్తుంది. ఇది ఒక అసహ్యకరమైన, ప్రమాదకరమైన బిల్లు అని ఆయన తీవ్రంగా విమర్శించారు. రిపబ్లికన్ పార్టీలోనూ కొంత వ్యతిరేకత వ్యక్తమైనప్పటికీ, స్పీకర్ మైక్ జాన్సన్ చివరి నిమిషంలో అసమ్మతి నేతలను ఒప్పించి బిల్లు నెగ్గేలా చేయడంలో సఫలమయ్యారు.

## సరిహద్దుల్లో ఒక్కరుకాదు ముగ్గురు శత్రువులు
### డిప్యూటీ ఆర్మీ చీఫ్ రాహుల్ ఆర్.సింగ్



**న్యూఢిల్లీ, జూలై 4:** భారత్‌కు ఒక సరిహద్దులో ఏకంగా ముగ్గురు విరోధులు ఉన్నారని డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీస్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్.సింగ్ అన్నారు. బోర్డర్‌లో ఎదురుగా పాకిస్థాన్ కనిపిస్తున్నప్పటికీ, దాని వెనుక చైనా ఉందన్నారు. శుక్రవారం దిల్లీలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ ) ఆధ్వర్యంలో న్యూ ఏజ్ మిలిటరీ టెక్నాలజీస్ అనే అంశంపై నిర్వహించిన సదస్సులో రాహుల్ ఆర్.సింగ్ ప్రసంగించారు. పాక్ వినియోగిస్తున్న సైనిక ఉత్పత్తుల్లో 81 శాతం చైనావే అని రాహుల్ ఆర్.సింగ్ అన్నారు. భారత్‌తో సైనిక ఘర్షణ జరిగినప్పుడల్లా పాక్‌కు చైనా నుంచి అన్ని రకాల సాయం, సైనిక టెక్నాలజీ అందుతోందన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ అలాగే జరిగిందని ఆయన గుర్తుచేశారు. ఓ వైపు భారత్, పాక్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ)లు చర్చలు జరుపుతుంటే, మరోవైపు భారత్ క్షిపణులు ప్రయోగిస్తున్న లొకేషన్ల సమాచారం చైనా నుంచి పాక్‌కు చేరిందన్నారు. చైనాకు లైవ్ ల్యాబ్‌లా మారిన పాక్ చైనా తయారు చేస్తున్న కొత్తకొత్త ఆయుధాలు, నిఘా వ్యవస్థలకు లైవ్ ల్యాబ్‌లాగా పాక్ మారిందని రాహుల్ ఆర్.సింగ్ చెప్పారు. తమ ఆయుధాలను పాక్ గడ్డపై చైనా టెస్ట్ చేయిస్తోందని, ఇతర దేశాల ఆయుధాలతో పోల్చి చూసుకుంటోందని తెలిపారు. ఇటీవలే భారత్‌తో సైనిక ఘర్షణ వేళ తుర్కియే నుంచి కూడా పాక్‌కు కీలకమైన సైనిక సహాయం లభించిందని ఆయన పేర్కొన్నారు. యుద్ధాన్ని మొదలుపెట్టడం సులభమేనని, కానీ దాన్ని కంట్రోల్ చేయడం మాత్రం కష్టతరమైన అంశమని రాహుల్ ఆర్.సింగ్ వ్యాఖ్యానించారు. భారత్ పాక్ యుద్ధాన్ని ఆపేందుకు చాలాపెద్ద మాస్టర్ స్ట్రోక్‌లా డీజీఎంఓల స్థాయి చర్చలు పనిచేశాయన్నారు. ఆపరేషన్ సిందూర్ నుంచి కొన్ని పాఠాలను నేర్చుకోవాల్సిన అవసరం ఉందని డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ రాహుల్ ఆర్.సింగ్ అన్నారు. ఆపరేషన్ వేళ దేశ అత్యున్నత నాయకత్వం నుంచి స్పష్టమైన, వ్యూహాత్మక సందేశం అందరికీ అందిందని ఆయన చెప్పారు. కొన్నేళ్ల క్రితం వరకు ఉగ్రదాడులు జరిగితే భారత్ ఓర్చుకునేదని, ఇప్పుడు ఎప్పటికప్పుడు బలమైన సమాధానాన్ని ఇస్తోందన్నారు. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్ పీవోకేలలోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ అత్యంత కచ్చితత్వంతో దాడి చేసిందని తెలిపారు. ఈ ఆపరేషన్ కోసం మొత్తం 21 శత్రు టార్గెట్లను ఎంపిక చేయగా, వాటిలో 9 టార్గెట్లను అప్పటికప్పుడు ఫైనలైజ్ చేసి దాడులు మొదలుపెట్టామన్నారు. శత్రు టార్గెట్ల ఎంపిక, దాడి ఒకేరోజు జరిగాయని రాహుల్ ఆర్.సింగ్ చెప్పారు. భారత్‌లో మరింత విస్తారంగా గగనతల రక్షణ వ్యవస్థలను మోహరించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. ఈసారి ఆపరేషన్ సిందూర్ వేళ భారీ జనాభా ఉండే ప్రాంతాల్లో గగనతల రక్షణ వ్యవస్థలను అంతగా మోహరించలేకపోయామని, మరోసారి ఇలాంటి అంశంలో మనం సన్నద్ధంగా ఉండాలన్నారు.

## టెహ్రాన్‌లో దిగిన తొలి విదేశీ విమానం



**టెహ్రాన్, జూలై 4:** ఇరాన్, ఇజ్రాయెల్ పరస్పర దాడుల నేపథ్యంలో రణరంగంలా మారిన పశ్చిమాసియాలో పరిస్థితులు క్రమంగా సద్దుమణుగుతున్నాయి. టెలిఅవీవ్ దాడుల నేపథ్యంలో అంతర్జాతీయ వైమానిక సేవలను నిలిపివేసిన ఇరాన్ తాజాగా వాటిని పునరుద్ధరించింది. 20 రోజుల నిషేధం తర్వాత టెహ్రాన్‌లోని ఇమామ్ ఖొమేని అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలిసారిగా విదేశీ విమానం ల్యాండ్ అయ్యింది. ఈ మేరకు స్థానిక మీడియా వెల్లడించింది. అంతకుముందు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) నుంచి ఫ్లయింగ్ దుబాయ్ సంస్థకు చెందిన విమానం భారీ భద్రత నడుమ ల్యాండ్ అయినట్లు ఇరాన్ పౌర విమానయాన శాఖ వెల్లడించింది. ఇరాన్ వైమానిక రంగం స్థిరత్వం సాధించే దిశగా అడుగులు వేసేందుకు దోహదపడుతుందని పౌర విమానయాన శాఖ అధికార ప్రతినిధి మెహ్దీ రమేజానీ మీడియాకు వెల్లడించారు. అంతర్జాతీయ విమానాలు ఇరాన్‌లో సురక్షితంగా ల్యాండ్ అయ్యేలా అవసరమైన చర్యలు చేపడతామని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని క్రమంగా సర్వీసుల సంఖ్యను పెంచుతామని ఆయన తెలిపారు.

## విందు వినోదాల్లో మునిగిన మాల్యా, లలిత్‌మోడీ





**లండన్,జూలై 4:** భారత చట్టాల నుంచి తప్పించుకుని లండన్‌లో తలదాచుకుంటున్న వివాదాస్పద వ్యాపారవేత్తలు లలిత్ మోదీ, విజయ్ మాల్యా విందువినోదాలతో ఎంజాయ్ చేస్తున్నారు. తాజాగా లండన్‌లో జరిగిన ఓ విలాసవంతమైన పార్టీలో వీరంతా కలిసి పాటలు పాడుతూ ఎంజాయ్ చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. భారత్‌లో తీవ్రమైన ఆర్థిక నేరారోపణలు ఎదుర్కొంటున్న ఈ ఇద్దరూ ఇలా బహిరంగంగా సంబరాలు చేసుకోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఐపీఎల్ మాజీ కమిషనర్ లలిత్ మోదీ స్వయంగా ఏర్పాటు చేసిన ఈ పార్టీకి సుమారు 310 మందికి పైగా అతిథులు హాజరయ్యారు. ఈ వేడుకలో విజయ్ మాల్యాతో కలిసి లలిత్ మోదీ, ఫ్రాంక్ సినాత్రా పాడిన ప్రఖ్యాత ఖై డిడ్ ఇట్ మై వేఖ (నేను నా పద్ధతిలోనే చేశాను) అనే పాటను ఆలపించారు. వెస్టిండీస్ మాజీ క్రికెటర్ క్రిస్ గేల్ కూడా ఈ పార్టీలో పాల్గొని లలిత్ మోదీ, మాల్యాతో దిగిన ఫోటోను సోషల్ మీడియాలో పంచుకున్నాడు. ఈ వీడియోను స్వయంగా లలిత్ మోదీనే తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయడం గమనార్హం. ఈ వీడియో ఇంటర్నెట్‌ను బ్రేక్ చేయదని ఆశిస్తున్నా. కచ్చితంగా ఇది వివాదాస్పదమే. కానీ నేను చేసేది అదే" అంటూ ఆయన పెట్టిన క్యాప్షన్ వారి ధిక్కార వైఖరిని స్పష్టం చేస్తోంది. లలిత్ మోదీ మనీ లాండరింగ్ సహా పలు ఆర్థిక అవకతవకల ఆరోపణలతో 2010 నుంచి లండన్‌లోనే ఉంటున్నారు. మరోవైపు, కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ అధినేత విజయ్ మాల్యా భారత బ్యాంకులకు సుమారు 9,000 కోట్ల రూపాయల రుణాలు ఎగ్గొట్టి లండన్‌కు పారిపోయారు. ఆయనపై కూడా మోసం, మనీలాండరింగ్ కేసులు ఉన్నాయి. వీరిని భారత్‌కు రప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతుండగా, వారు మాత్రం ఇలా విలాసవంతమైన జీవితం గడుపుతూ కనిపించడం చర్చనీయాంశంగా మారింది.

## కంచరపాలెం సిఐ చంద్రశేఖర్ పై బదిలీ వేటు..!

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



కంచరపాలెం లా అండ్ ఆర్డర్ సిఐ చంద్రశేఖర్ పై బదిలీ వేటు పడింది. ఈయన స్థానంలో సీఐగా కే రవికుమార్ ని నియమిస్తూ పోలీస్ కమిషనర్ ఉత్తరులు జారీ చేయడంతో శుక్రవారం కంచరపాలెం సిఐగా రవికుమార్ బాధ్యతలు స్వీకరించారు.. ఇదిలా ఉండగా...ఇప్పటి వరకు కంచరపాలెం పోలీస్ స్టేషన్లో లాండ్ ఆర్డర్ సిఐగా విధులు నిర్వహించిన చంద్రశేఖర్ అనేక విమర్శలను ఎదుర్కొన్నారు. ముఖ్యంగా గంజాయి మూకల ఆగడాలను, రౌడీ షీటర్లను నియంత్రణ చేయడంలో విఫలం అయ్యారని ప్రజాప్రతినిధులు కామెంట్ చేస్తున్నారు. అంతే కాకుండా సిబ్బందితో విజిబుల్ పోలీసింగ్ చేయించడంలో సిఐ నిర్లక్ష్యంగా వ్యవహరించారనే విమర్శలు ఉన్నాయి. పోలీస్ సిబ్బందిని కూడా సీఐ వేధింపులు గురి చేయడం, అది సిపి దృష్టికి వెళ్లినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా పాలు తాగే పసికందును తాత అమ్మి వేయడం, పసికందు తల్లి పోలీసులను ఆశ్రయించి నెల రోజులు గడిచిన పట్టించుకోకపోవడం, ఈ తరుణంలో విషయం సిపి దృష్టికి రావడం, ఇన్చార్జి సిఐ రవికుమార్ మూడు గంటల్లో పసికందును తల్లికి అప్పగించడం జరిగింది. పై విషయాలు అన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్ ఎట్టకేలకు చంద్రశేఖర్ ను బదిలీ చేసి ప్రస్తుత ఇంచార్జ్ సీఐ కే రవికుమార్ ను పర్మినెంట్ చేస్తూ పోస్టింగ్ ఇచ్చారు. సీఐ చంద్రశేఖర్ కి సీసీఎస్ కు కమిషనర్ బదిలీ చేశారు. (విశాఖ క్రైమ్ (ప్రభాత్ వార్త) : కంచరపాలెం లా అండ్ ఆర్డర్ సిఐ చంద్రశేఖర్ పై బదిలీ వేటు పడింది. ఈయన స్థానంలో సీఐగా కే రవికుమార్ ని నియమిస్తూ పోలీస్ కమిషనర్ ఉత్తరులు జారీ చేశారు. ఈ మేరకు కంచరపాలెం పోలీస్ స్టేషన్ నూతన సిఐగా రవికుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.. ఇదిలా ఉండగా ఇప్పటివరకు కంచరపాలెం పోలీస్ స్టేషన్లో లాండ్ ఆర్డర్ సిఐగా విధులు నిర్వహించిన చంద్రశేఖర్ అనేక విమర్శలను ఎదుర్కొన్నారు. ముఖ్యంగా గంజాయి మూకల ఆగడాలను, రౌడీ షీటర్లను నియంత్రణ చేయడంలో విఫలం అయ్యారని ప్రజాప్రతినిధులు కామెంట్ చేస్తున్నారు. అంతే కాకుండా సిబ్బందితో విజిబుల్ పోలీసింగ్ చేయించడంలో సిఐ నిర్లక్ష్యంగా వ్యవహరించారనే విమర్శలు లేకపోలేదు. పోలీస్ సిబ్బందిని కూడా సీఐ వేధింపులు గురి చేయడం, అది సిపి దృష్టికి వెళ్లినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా పాలు తాగే పసికందును తాత అమ్మి వేయడం, పసికందు తల్లి పోలీసులను ఆశ్రయించి నెల రోజులు గడిచిన పట్టించుకోకపోవడం, ఈ తరుణంలో విషయం సిపి దృష్టికి రావడం, ఇన్చార్జి సిఐ రవికుమార్ మూడు గంటల్లో పసికందును తల్లికి అప్పగించడం జరిగింది. పై విషయాలు అన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్ ఎట్టకేలకు చంద్రశేఖర్ పై బదిలీ చేసి ఇంచార్జ్ సీఐ కే రవికుమార్ ను పర్మినెంట్ చేస్తూ పోస్టింగ్ ఇచ్చారు. సీఐ చంద్రశేఖర్ కి సీసీఎస్ కు కమిషనర్ బదిలీ చేశారు.

## బి ఐ ఎస్ పై అవగాహన కార్యక్రమం

**విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త**




బి ఐ ఎస్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది" భారత జాతీయ ప్రమాణాల సంస్థ, విజయవాడ బ్రాంచ్ కార్యాలయం, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ శుక్రవారం ఒక హోటల్ లో జ్యువెలర్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. తప్పనిసరి హాల్‌మార్కింగ్ పథకం యొక్క నియంత్రణ అవసరాలు ప్రయోజనాల గురించి స్థానిక ఆభరణాల వ్యాపారులకు అవగాహన కల్పించడం తో పాటు బి ఐ ఎస్ చట్టం, 2016 ప్రకారం మెరుగైన సమ్మతిని నిర్ధారించడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ సెషన్‌కు ప్రవీణ్ ఖన్నా డిప్యూటీ డైరెక్టర్ జనరల్, బి ఐ ఎస్ దక్షిణ ప్రాంతం, బి. సంధ్య నాయకత్వం వహించారు, మాజీ డైరెక్టర్, బి ఐ ఎస్ విజయవాడ, డిప్యూటీ డైరెక్టర్ డి. వివేక్ వర్ధన్, అనేక ముఖ్యమైన అంశాలపై వివరించారు, బంగారం, వెండి ఆభరణాల కోసం తప్పనిసరి హాల్‌మార్కింగ్ పథకం యొక్క నిబంధనలు అమలు. ఆభరణాల వ్యాపారులు అనుసరించాల్సిన మార్గదర్శకం. బి ఐ ఎస్ చట్టం, 2016 ప్రకారం హాల్‌మార్కింగ్ ఆదేశాలను ఉల్లంఘించడం వల్ల కలిగే చట్టపరమైన చిక్కులు, ఇందులో లక్ష రూపాయల కంటే తక్కువ జరిమానాలు లేదా 1 సంవత్సరం జైలు శిక్ష లేదా రెండూ ఉంటాయి. లైసెన్స్/రిజిస్ట్రేషన్ రద్దు ప్రాసిక్యూషన్ ఉంటుందని చెప్పారు.

## శ్రీ వారాహి నవరాత్రి మహోత్సవములు

- శాకాంబరిదేవి అలంకరణలో వారాహి అమ్మవారు
- వారాహి అమ్మవారి ప్రాంగణంలో విశేష హోమాలు

**విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త**




విశాఖపట్టణం పాత నగరంలోని చిలకపేట ప్రాంతంలో పూర్వపు లక్ష్మీటాకీస్ ఆవరణలో జరుగుచున్న శ్రీ వారాహిదేవి నవరాత్రుల్లో చివరి రోజైన శుక్రవారం నాడు వారాహి అమ్మవారిని శాకంబరీ దేవి రూపంలో వివిధ రకాల కూరగాయలు పండ్లు ఆకుకూరలతో సుందరంగా అలంకరించి విశేష పూజాదికాలు నిర్వహించారు. ప్రాతఃకాల పూజాదికాలు, ప్రత్యేక అభిషేకం నిర్వహించిన పిమ్మట ప్రాంగణంలో ప్రత్యేకంగా ప్రతిష్ఠింపజేసిన వారాహి అమ్మవారి కి వివిధ రకాల ఆకుకూరలు, పండ్లు, కాయగూరలుతో శాకంబరీ దేవి రూపంలో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు, భువనేశ్వరి ట్రావెల్స్ అధినేత ఆర్ బి బి కుమార్ శర్మ మాట్లాడుతూ విశాఖపట్నం పాత నగరంలో మొట్టమొదటిసారిగా వారాహి దేవి నవరాత్రులు నిర్వహిస్తున్నామనీ చివరి రోజు అయిన శుక్రవారం నాడు అమ్మవారికి శాకాంబరీ దేవి రూపంలో భక్తులు సమర్పించిన కాయగూరలు ఆనపకాయలు, బెండకాయలు, క్యారెట్, బీట్రూట్, ముల్లంగి, నిమ్మకాయలు తదితర కాయగూరలు, ఆకుకూరలు, వివిధ రకాల పండ్లతో సుందరంగా అలంకరించినట్లు తెలిపారు. యావత్ కార్యక్రమాలు కొత్తలంక పల్లం రాజు చంద్రమౌళి ప్రభాకర సత్యనారాయణ శర్మ బ్రహ్మత్వంలో ముష్టి భీమశంకరరావు వేదాశీర్వచనములతో భువనేశ్వరి ట్రావెల్స్ అధినేత ఆర్ బి బి కుమార్ శర్మ, ఎం రాము, సి.హెచ్. మల్లేశ్వర శర్మ, ఆర్ షణ్ముఖ శర్మ కొత్తలంక పండు శ్రీనివాసరావు అనిల్ కుమార్ శర్మ రాంబాబు శివ కామేశ్వరరావు ప్రసాదు మొదలగు ఋత్విక్కులతో నిర్వహించినట్లు తెలిపారు. శనివారం నవరాత్రి మహోత్సవాలు ముగింపు సందర్భంగా ఉదయం ఉద్వాసన కార్యక్రమం మధ్యాహ్నం సుమారు 2000 మందికి భక్తులకు మహాఅన్నప్రసాదం వినియోగం సాయంత్రం మేళతాళములతో, భాజా భజంత్రీలతో అమ్మవారి ఊరేగింపు, నిమజ్జనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపా కటాక్షములు తీర్థ ప్రసాదములు తీసుకోవాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో పరిసర ప్రాంత భక్తులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణకు, నమ్మకానికి మారుపేరు మాధవ్ ..

- ఏపీ బీజేపీ అధ్యక్షుడికి ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకరి రమణమూర్తి అభినందనలు ..


**విశాఖపట్నం, జ్యూలై 4 ప్రభాతవార్త**



క్రమశిక్షణకు, నమ్మకానికి దక్కిన గౌరవమే పీవీఎన్ మాధవ్ అని ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకరి రమణమూర్తి పేర్కొన్నారు. ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా మాధవ్‌ను నియమించడంపై ఆ పార్టీ నేతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. సింహాద్రి నాథుడి దర్శనానికి శుక్రవారం విచ్చేసిన మాధవ్‌ను రమణమూర్తి మర్యాద పూర్వకంగా కలుసుకుని అభినందనలు తెలియజేశారు. దుశ్శాలువా కప్పి మాధవ్ సేవల్ని కొనియాడారు. పదిమందికీ సాయం చేసే వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్న మాధవ్ భవిష్యత్తులో మరిన్ని పదవుల్ని అధిరోహించాలని రమణమూర్తి ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## అల్లూరి ఆశయ సాధనకు కృషి

**గాజువాక,జులై 4,ప్రభాతవార్త**



మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమం జీవీఎంసీ 65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెల్లదొరల గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన మహోన్నత వ్యక్తి అల్లూరి అని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. భావితరాలకు అల్లూరి జీవితం ఆదర్శం కావాలన్నారు. కార్యక్రమంలో శివంగి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## హర్యానా వర్క్ షాప్ లో పాల్గొన్న నగర మేయర్

**విశాఖపట్నం, జూలై 4 ప్రభాతవార్త**



రాజ్యాంగ ప్రజాస్వామ్యాన్ని మరియు దేశ నిర్మాణంలో పట్టణ స్థానిక సంస్థల పాత్ర పై నిర్వహించిన వర్క్ షాప్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం లోక్ సభ పార్లమెంటు కార్యక్రమంలో నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పాల్గొని జీవీఎంసీ అభివృద్ధి కార్యక్రమాలను సభలో వివరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ హర్యానా లో జరిగిన రెండవ రోజు కార్యక్రమంలో గవర్నర్ బండారు దత్తాత్రేయ ,డిప్యూటీ స్పీకర్ కృష్ణ లాల్ మిడ్డా ,రాజ్యసభ ఉపాధ్యక్షులు హరి వంశ,కేంద్ర పట్టణ గృహ శాఖామాత్యులు మనోహర్ లాల్,హర్యానా శాసనసభ స్పీకర్ హర్విందర్ కళ్యాణ్,రాజ్యసభ సెక్రటరీ జనరల్ ప్రమోద్ చంద్ర మోడీ పాల్గొన్న కార్యక్రమంలో నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ అభివృద్ధి కార్యక్రమాల కు సంబంధించిన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వివరించడం జరిగిందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ పాలన, రాజ్యాంగ ఆదేశాన్ని నెరవేర్చడంలో దాని ప్రభావాన్ని మెరుగుపరచడం , అనేక కీలక రంగాలను బలోపేతం చేసి సంబంధిత బాధ్యతలను స్పష్టం చేయడం, ఆర్థిక నిర్వహణను మెరుగుపరచడం, పౌరుల భాగస్వామ్యాన్ని పెంచడం , పారదర్శకత ,జవాబుదారీతనాన్ని నిర్ధారించడం అలాగే చట్టపరమైన మరియు సంస్థాగత చట్టాన్ని బలోపేతం చేయడం లో వివిధ స్థాయిల ప్రభుత్వాల (రాష్ట్ర మరియు స్థానిక) మధ్య విధులను స్పష్టంగా గుర్తించడం ,స్థానిక అవసరాలను సమర్థవంతంగా తీర్చడానికి మునిసిపాలిటీలకు ఎక్కువ స్వయంప్రతిపత్తి పై నిర్ణయం తీసుకోవడం, ఆర్థిక నిర్వహణను మెరుగుపరచడం,ఆదాయ వనరుల వైవిధ్యం,ఆర్థిక అధికారాలను బలోపేతం చేయడం, రాష్ట్ర ఆర్థిక కమిషన్లు , ఆర్థిక వికేంద్రీకరణ ద్వారా ఆర్థిక అధికారాలకు సంబంధించి అలాగే పౌరుల భాగస్వామ్యం, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం వంటి విషయాల పై జరిగిన కార్యక్రమంలో జీవీఎంసీ తరఫున మేయర్ చర్చలలో పాల్గొన్నారు. అనంతరం పార్లమెంట్ భవనం సందర్శించి గౌరవ లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, హర్యానా స్పీకర్, ఉప సభాపతి సమక్షంలో పార్లమెంట్ భవనములో జరిగిన చర్చా కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని మేయర్ తెలిపారుఈ కార్యక్రమంలో జీవీఎంసీ కార్యదర్శి బి.వి.రమణ,యు ఎన్ డి పి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాస రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన ఎమ్మార్పేట పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది.. పోలీసుల సమాచార మేరకు ద్వారకా బస్ స్టేషన్, రిజర్వేషన్ కౌంటర్ సమీపంలో ఓ వ్యక్తి మృతి చెందినట్లు ఎమ్మార్పేట పోలీసులకు సమాచారం అందింది.. ఈ మేరకు ఎమ్మార్పేట ఎస్సై రాము, హెడ్ కానిస్టేబుల్ కన్నారావు లు ఘటనా స్థలానికి చేరుకొని ఘటనకు గల కారణాలపై ఆరా తీశారు.. మృతదేహాన్ని పరిశీలించగా ఎటువంటి ఆధారాలు లభ్యం కాలేదు.. దీంతో మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీకి తరలించారు.. మృతుని ముక్కు నుండి రక్తం కారినట్లు గుర్తించామని శరీరంపై ఎటువంటి గాయాలు లేనట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

## నగర ట్రాఫిక్ నియంత్రణకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నిర్వహణ అవసరం: కమిషనర్ కేతన్ గార్గ్

**విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త**




విశాఖ నగర పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నిర్వహణ చాలా అవసరమని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన తన చాంబర్లో ట్రాఫిక్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రామరాజు, ట్రాఫిక్ పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ విశాఖపట్నం నగర పరిధిలో ట్రాఫిక్ ను సమర్థవంతంగా నిర్వహించుటకు గాను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత రోడ్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ను అమలుపరుచుటకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని కమిషనర్ అన్నారు. అందుకుగాను దేశంలోని ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీలను ఆహ్వానించడం జరిగినదని, నోయిడా నుండి , నెక్, బెంగళూరు నుండి ముంబై నుండి సి ఎం ఎస్ కంప్యూటర్స్, హైదరాబాద్ నుండి మొదలగు కంపెనీలు ముందుకు వచ్చి విశాఖపట్నం నగరంలో పైలట్ ప్రాజెక్టు లను చేపట్టాయని,ఈ కంపెనీలు ఈరోజు విశాఖపట్నం కలెక్టరేట్లో గౌరవ విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం భరత్ విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎమ్ ఎన్.హరేంధిర ప్రసాద్, విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాక్చి , తనకు వారి వారి ప్రజెంటేషన్ లను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ట్రాఫిక్ వ్యవస్థ ద్వారా వాహనాలు అతివేగంగా నడపడం పరిమితికి మించి వేగంగా వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, రెడ్ సిగ్నల్ ను ధిక్కరించి ప్రయాణం చేయడం, రాంగ్ పార్కింగ్, వ్యతిరేక మార్గాల్లో ప్రయాణించడం వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలను కనిపెట్టి ఆటోమేటిక్గా ట్రాఫిక్ చలానా జారీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే ముఖాదారిత గుర్తింపు అనే కొత్త సాంకేతికతను నగరంలో ప్రవేశ పెట్టడం జరుగుతుందని,ఈ సాంకేతికత ఆధారంగా నేరచరిత్ర గల వ్యక్తులను, అనుమానిత వ్యక్తులను రియల్ టైమ్ లో నగరంలో సంచరించినప్పుడు గుర్తించి కమాండ్ కంట్రోల్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్కు సమాచారాన్ని చేరవేయడం జరుగుతుందన్నారు .అలాగే నగరంలో ట్రాఫిక్ జంక్షన్ లలో సిగ్నల్ వ్యవస్థలో ను తీసుకువచ్చి ట్రాఫిక్ జామ్ సమస్యను తగ్గించడం జరుగుతుందని, ట్రాఫిక్ రద్దీని బట్టి కూడా ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ పనిచేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని,మొత్తంగా విశాఖపట్నం ట్రాఫిక్ సిస్టమ్ ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా సరికొత్తగా నవీకరించడం జరుగుతుందన్నారు. విశాఖపట్నం ప్రజలకు ట్రాఫిక్ పరంగా ఇబ్బందులు తొలగించడం కోసం ఈ నూతన ఆవిష్కరణను తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రామరాజు, ట్రాఫిక్ పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరుకమాంబ ఆలయ జూనియర్ అసిస్టెంట్ అదృశ్యం

### అప్పులు బాధ తాళలేకే..! ఎమ్మార్ పేట పోలీసుల దర్యాప్తు

**విశాఖ క్రైమ్ ప్రభాతవార్త**



నగరంలోని ఎరుకమాంబ ఆలయ జూనియర్ అసిస్టెంట్ అదృశ్యమైన ఘటన ఎమ్మార్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. విజయనగరానికి చెందిన పెనుగుదురు మణికంఠ (33) విశాఖ నగరంలోని దొండపర్తి లో గల ఇరుకుమాంబ ఆలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నాడు.. రోజు విజయనగరం నుండి విశాఖకు అప్ అండ్ డౌన్ చేస్తూ ఉంటాడు.. ఈ మేరకు ఈ నెల ఒకటో తేదీన మణికంఠ అతని భార్యతో కలిసి విశాఖ కు వచ్చాడు.. పని పూర్తి చేసుకున్న తర్వాత సాయంత్రం 4:00 సమయంలో భార్యను విజయనగరం వెళ్ళమని తాను స్నేహితుని కలిసి వస్తానని చెప్పి భార్యను పంపాడు.. అనంతరం మణికంఠ ద్వారకా నగర్ లోని తన బంధువుని కలిసి తన సెల్ ఫోన్ ను రూ. 5 వేలకు విక్రయించాడు.. తర్వాత స్నేహితుని కలిసి ఇంటికి వెళ్తానని తనను ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దకు డ్రాప్ చేయమని బంధువుని కోరాడు.. ఈ మేరకు అతను మణికంఠను ఆర్టీసీ కాంప్లెక్స్ కు డ్రాప్ చేశాడు.. తర్వాత మణికంఠ ఇంటికి చేరుకోలేదు.. అతని కోసం అన్నిచోట్ల వెతికినప్పటికీ ఆచూకీ తెలియకపోవడంతో అతని భార్య శుక్రవారం పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ను ఆశ్రయించింది.. ఎంతో ఎమ్మార్పేట పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు... అదృశ్యమైన మణికంఠకు ఎక్కువగా అప్పులు ఉండడం ఉన్నట్లు అతని భార్య పోలీసులకు చెప్పింది..ఆ కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు..

## శ్రీ కృష్ణ అవతారంలో జగన్నాథ స్వామి

**కసింకోట, జూలై 4, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కసింకోట వడ్డీ వీధిలో గల శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో జగన్నాధుని రథోత్సవాలలో భాగంగా స్వామివారు శుక్రవారం శ్రీ కృష్ణ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పాల్గొని స్వామి వారికి పూజలు, భజనలు, పారాయణాలు జరిపారు. రేజేటి రామాచార్యులు పర్యవేక్షణలో రేజేటి మారుతి, రేజేటి చక్రవర్తి, రేజిటి కన్నబాబు ఆధ్వర్యంలో స్వామివారికి పూజలు జరిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## యువతి న్యూడ్ వీడియో కాల్ రికార్డ్ చేసి.. ఆపై వేధింపులు నిందితుడు అరెస్టు

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, స్నాప్ చాట్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా యువతులను పరిచయం చేసుకొని న్యూడ్ వీడియోలు చిత్రీకరించి వేధింపులకు పాల్పడుతున్న వారు రోజు రోజుకి ఎక్కువైపోతున్నారు... ఇదే తరహాలో విశాఖలోని ఇన్స్టాగ్రామ్ వేదికగా వేధింపులకు పాల్పడిన నేరస్తుడిని విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు..కేసు వివరాలోకి వెళితే: నగరం చెందిన ఒక మహిళకు గుర్తు తెలియని ఒక వాట్సాప్ నెంబర్ నుంచి వాళ్ళ అమ్మాయికి సంబంధించిన న్యూడ్ ఫోటోస్ వచ్చాయి అవి చూసి భయానికి లోనైనా ఆమెకు, నేను అడిగిన డబ్బులు ఇవ్వకపోతే ఈ ఫోటోలు అందరికీ పంపిస్తానని బెదిరింపు మెసేజ్లు వచ్చాయి, దాంతో బాధితురాలు భయానికి గురి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ కంప్లైంట్ ఇచ్చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు బాధితురాలు కూతురు పెళ్లికి ముందు తనకి ఒక తెలియని ఇన్స్టాగ్రామ్ ఎకౌంటు నుంచి రిక్వెస్ట్ వచ్చి పరచియం అయి మాటలతో మబ్య పెట్టి న్యూడ్ వీడియో కాల్ చేయించుకొని ఆ ఫోటోలను స్క్రీన్ షాట్ తీసుకొని ఉంచి తరువత బాధితురాలికి పెళ్లైన విషయం తెలుసుకొని, వాళ్ళ అమ్మ నెంబర్ కి డబ్బులు కోసం అ ఫోటోస్ పంపించి బెదిరించినట్టు పోలీసులు దర్యాప్తులో తేల్చారు.. నిందితుడు కర్నూలుకు చెందిన వ్యక్తిగా గుర్తించి సదరు వ్యక్తిని గత నెల 30వ తారీఖున అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు. అపరిచిత వ్యక్తుల నుంచి సోషల్ మీడియాలో ముఖ్యంగా టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, వాట్సప్ నందు రిక్వెస్ట్ వచ్చిన యాక్సెప్ట్ చేయకుండా ఉండాలని, అలానే మన సోషల్ మీడియా ఎకౌంటు లను ప్రైవేటు లో పెట్టుకోవాలి అని మరియు అపరిచిత వ్యక్తులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులతో సాంగత్యం పనికి రాదని, తెలియని లింక్ పై క్లిక్ చేయవద్దని సైబర్ క్రైమ్ పోలీసువారు పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ పిర్యాదుల కొరకు సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్: 1930 లేదా కమిషనర్ ఆఫ్ పోలీస్ 7995095799 నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగా 78వ జయంతి

**ఎలమంచిలి, జూలై 04, ప్రభాతవార్త**



మాజీ ఎమ్మెల్యే, కాపు ఉద్యమ నాయకుడు స్వర్గీయ వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలు పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు బొద్దపు శ్రీను, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు నానాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో జనసేన, టీడీపీ, బిజెపి, నాయకులు ముఖ్య అతిథిగా హాజరై రంగాకు ఘనంగా నివాళు లర్పించారు. పట్టణములో ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో రంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బొద్దపు శ్రీను మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యేగా, కాపు ఉద్యమ రధసారధిగా రంగా చేసిన సేవలు మరవరానివన్నారు. రంగా లేని లోటు తీరదని తెలిపారు. రంగా ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కాపు నాయకులకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కరణం రవి, ఆకుల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పోటీలు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



త్వరలో నిర్వహించనున్న మెగా టీచర్స్, పేరెంట్స్ సమావేశం నిర్వహణలో భాగంగా విద్యార్థులకు ,తల్లిదండ్రులకు అందిస్తున్న తల్లికి వందనం,విద్యార్థి మిత్ర, వంటి పథకాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో మండలంలో పెదబోదుగల్లం, నక్కపల్లి హైస్కూలులో శుక్రవారం ఉదయం హెచ్.ఎమ్. ఎస్.జయశ్రీ పి విజయ ల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు వ్యాసరచన,చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. మంచి విద్యను అందిస్తే ఉత్తమ భావి భారత పౌరులుగా తయారవుతారని, విద్యార్థులకు అందించే బహుమతి ఏదైనా ఉంటే అది కేవలం విద్య మాత్రమే నని ఆమె అన్నారు. పేదరికం కారణంగా ఏ పిల్లవాడూ దూరంకాకూడదని ప్రతీ ఒక్కరూ చదువుకుని ఉన్నతంగా ఎదగాలనే ఉద్దేశ్యంతో ఈ పథకాలను అమలుచేయడం జరుగుతుందన్నారు. పోటీలలో విజేతలు గా ఎంపికయిన వారికి త్వరలో జరిగే మెగా పేరెంట్స్,టీచర్స్ సమావేశంలో బహుమతులను తల్లిదండ్రులు,గ్రామపెద్దల చేతులమీదుగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రగడ రమణ, ఎన్ వి ఎస్ ఆచార్యులు పాల్గొన్నారు.

## అల్లూరి స్ఫూర్తితో బిఎన్‌రోడ్డు కోసం ప్రజా ఉద్యమం

**చోడవరం, జూలై 4, ప్రభాతవార్త**




అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి సందర్భంగా చోడవరం లో ప్రజాసంఘాలు సిపిఎం అద్వర్యంలో అల్లూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యస్వినాయుడు మాట్లాడారు. బ్రిటిష్ సమ్రాజ్యాన్ని గడగడలాడించి నిత్యం ప్రజా ఉద్యమాలు చేసిన తెలుగు తేజం అల్లూరి సీతారామరాజని తెలిపారు .అయన స్ఫూర్తితో మరిన్ని ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సితారామారాజు ఉద్యమ స్ఫూర్తితో చోడవరం నుండి నర్సీపట్నం వరకు రోడ్డు నిర్మాణం పనులు పూర్తి అయ్యేంత వరకు ఉద్యమం నిర్వహిస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వ అదికారం లోకి వస్తే రోడ్లు అన్ని పూర్తి చేస్తామని 2025 జనవరి 15 నాటికి కోత్త అళ్ళుళ్ళు అత్తారింటికి వెళ్ళెసరికి గతకలుఉన్న రోడ్లు ఉండటానికి విలులేదని రాష్ట్ర ముఖ్యమంత్రె స్వాయాన ప్రకటన చేశారని తెలిపారు, కేంద్రంలో పలుకుబడి ఉందని ప్రభుత్వ మెడలు వంచి నిదులు తీసుకు వచ్చి రోడ్డు రీపేర్లు చేస్తామన్నారు. పార్లమెంటు సభ్యులు సిఎం రమేష్ హమిలు గాని నెర వేర లెదన్నారు, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయక పోగ కూటమి నాయకులు కుమ్ములాటలతో అదికారులు బలైపోతున్నారని తెలిపారు. విజయరామాజుపెట వద్దాది బ్రిడ్జిలు కూలి పోయిన కనీసం పట్టించు కోలె దన్నారు చోడవరం నుండి గందవరం వరకు చోడవరం నుండి బెన్నవరం రోడ్లు అత్యంత దుర్మార్గ ఉన్నాయన్నారు. రోజు ప్రజలు స్వచ్ఛందంగా అందోళనలు చేస్తున్న కనీసం చీమకుట్టినట్టు అయిన లెదన్నారు. పైగా స్తానిక ఎమ్మెల్యే బురద గోతుల్లో దిగి ఫోటోలు తీసి ప్రజలకు చూపించడం ఆర్ బి అధికారులను వెంటనే రోడ్లు వేయాలని అదేశిస్తున్నట్లు ప్రకటనలు చేయడం ప్రజలు నమ్మడం లెదన్నారు,జిల్లాలోని ఉపాధి హమి కపౌండ్ నిదులతో చేసిన పనులకు 147 కోట్లు భకాయిలు ఉన్నాయని తెలిపారు. కాంట్రాక్టర్లు ప్రభుత్వను చూస్తె భయపడి పోతున్నారని తెలిపారు. అటువంటి అప్పుడు ఈరోడ్లుకు నిదులు మంజూరు చేయకుండా అదికారులను చేయమంటే ఎలా! చేస్తారని ఇప్పటికైనా ఒట్టిమాటలు కట్ట పెట్టి వెంటనే రోడ్లు బ్రిడ్జిలకు నిదులు కేటాయించి పనులు పూర్తి చేయాలని వారు డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయుకులు ఇర్లేనాయుడుబాబు గీతకార్మికసంఘం జిల్లా కార్యదర్శి యర్రాదేముడు కెవిపియస్ జిల్లా అధ్యక్షులు జి ప్రసాద్ బి అప్పారావు రాజులు తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ ప్రశంసలు అందుకున్న ఎస్ఐ తారకేశ్వరరావు

**గొలుగొండ జూలై 4,ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకల్లో శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రశంసాలను అందుకున్న ఎస్ఐ తారకేశ్వరరావు. కృష్ణదేవిపేట పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న తారకేశ్వరరావును రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రశంశాలతో ముంచేత్తారు. అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమానికి హాజరైన పలువురు మంత్రులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీల సమక్షంలో శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఎస్సై తారకేశ్వరరావును పొగడ్తలతో ముంచెత్తారు. ఎస్ఐ తారకేశ్వరరావు ఈ ప్రాంతంలోని విద్యార్థులు, నిరుద్యోగుల యువత కోసం ప్రత్యేక చర్యలను తీసుకుంటూ వారి మునుగోడకు దోహదపడుతున్నారని విషయం తెలుసుకొని ప్రత్యేక అభినందనలు వ్యక్తం చేశారు.



# సింహాద్రినాధుని దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు

సింహాచలం, జూలై 4, ప్రభాతవార్త

శ్రీ వరాహ లక్ష్మి నరసింహ స్వామివారిని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్ దర్శించుకున్నారు. ఆలయ ఈ.ఓ.త్రినాథరావు అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. కప్పస్థంభం ఆలింగనం చేసుకొని అంతర ఆలయంలో మాధవ్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద ఆశీర్వచనం చేసి స్వామివారి జ్ఞాపిక, ప్రసాదం అందించారు. అనంతరం మాధవ్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడుగా ఇచ్చాక, మా కులాదైవం సింహాద్రి అప్పన్న దర్శించుకోవడానికి వచ్చాను అని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ప్రజలంతా శుభిక్షంగా ఉన్నారు. సింహాద్రి అప్పన్న ఆలయ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 54 కోట్ల రూపాయల నిధులను ప్రసాద్ స్కీమ్ క్రింద మంజూరు చేసింది. ఇప్పటికే ఆలయంలో 50 శాతం అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయి. మాధవ్.. ఇంకా ఇక్కడ దేవాలయంలో వరాహ పుష్కరిణి, పూలతోట వంటి వాటిని అభివృద్ధి చెయ్యాలనేది మా కోరిక.. మాధవ్అని అన్నారు. అప్పన్న ఉపదేవాలయం భైరవవాకకు సంబంధించిన రహదారిని కూటమి నాయకుల తో కలిసి భక్తుల దర్శనానికి మార్గం సులభతరం చేస్తాం అని అన్నారు.

# హైదరాబాద్‌లో ఘనంగా అల్లూరి జయంతి ఉత్సవాలు




విశాఖపట్నం ప్రతినిధి, జూలై 4, ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప విప్లవకారుడు అల్లూరి సీతారామ రాజు 128వ జయంతి ఉత్సవాలు హైదరాబాద్‌లోని శిల్పకళా వేదిక వద్ద శుక్రవారం ఘనంగా జరిగాయి. గిరిజన సముదాయాలలో దేశభక్తిని రగిలించి, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ధీరోదాత్తంగా పోరాడిన సీతారామ రాజు కి ఈ కార్యక్రమం నివాళిగా నిర్వహించబడింది. ఈ ఉత్సవానికి ముఖ్య అతిథిగా కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరై, అల్లూరి సీతారామ రాజు త్యాగం, పోరాట స్ఫూర్తి గురించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "అల్లూరి సీతారామ రాజు బ్రిటిష్ సైనికుల చేతిలో చనిపోకుండా, తన జీవితాన్ని తానే అంతం చేసుకున్నారని, అలాంటి గొప్ప త్యాగం మరచిపోలేనిదని, సత్యం కోసం నిలబడినప్పుడు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు," అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర రాష్ట్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతి రాజు, ఎ.ఎస్.ఎన్. రాజు మరియు ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన క్షత్రియ సమాజ పెద్దలు, ఇతర గణ్యులు హాజరయ్యారు. విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే, బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణు కుమార్ రాజు ని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శాలువాతో సత్కరించడం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, "తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు గిరిజన 8వ పేజీలో

# బానిస శృంఖాలపై బాణం ఎక్కుపెట్టిన నిప్పు కణిక అల్లూరి..



ఉద్యమ ఖ్యాతి వంద తరాలకు స్ఫూర్తి.. అల్లూరి 128వ జయంతి వేడుకల్లో పాల్గొన్న స్పీకర్ అయ్యన్న, మంత్రులు

8లో

# గుడివాడ పంచాయితీలో హెూం మంత్రి అనితకు అపూర్వ స్వాగతం..



హారతులు పట్టిన మహిళలు!
-గ్రామాల అభివృద్ధే ఎన్డియే ధ్యేయం : హెూం మంత్రి అనిత
-కొత్తపోలవరంలో అల్లూరి విగ్రహాన్ని ఆవిష్కరించిన హెూం మంత్రి అనిత

# పేదరికం లేని రాష్ట్రాన్ని సాకారం చేయడమే పి.4 లక్ష్యం

## ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర




అనకాపల్లి, జూలై 4, ప్రభాతవార్త

పేదరికం లేని రాష్ట్రాన్ని సాకారం చేయడమే విజన్ 2047-పీ4 కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శుక్రవారం సాయంత్రం కలక్టరేట్ సమావేశ మందిరంలో స్వర్ణంధ్ర 2047 కార్యక్రమంలో భాగంగా జిల్లా దార్శనికత కార్యాచరణ ప్రణాళికపై జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, సీఎస్ఆర్ ప్రతినిధులతో జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర ఎక్సయిజ్, భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి అనకాపల్లి లోకసభ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, యలమంచిలి, మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, సుందరాపు విజయ్ కుమార్, జిల్లా అధికారులు హాజరయ్యారు. ముందుగా జిల్లా ప్రణాళికాధికారి జి.రామారావు ప్రభుత్వ ప్రవేటు ప్రజల భాగస్వామ్యం (పి 4)పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఇంచార్జ్ మంత్రి, కలక్టర్, ఎంపి, శాసనసభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర, జిల్లా, నియోజక వర్గం, మండల స్థాయిలో విజన్ డాక్యుమెంట్స్ తయారు చేసుకోవాలని సూచించారు. జిల్లా, నియోజకవర్గాల వారీగా బంగారు కుటుంబాలను, మార్గదర్శులను గుర్తించాలని ముఖ్యమంత్రి 8వ పేజీలో

# హెచ్.డి.ఎఫ్.సి. నూతన బ్రాంచ్ ప్రారంభం





విశాఖపట్నం ప్రతినిధి, జూలై 4, ప్రభాతవార్త

హెచ్.డి.ఎఫ్.సి. సెక్యూరిటీస్ సంస్థ నూతన బ్రాంచ్‌ను శుక్రవారం ప్రారంభించారు. టీఎస్ఆర్ కాంప్లెక్స్ ఎదురుగా 2వ అంతస్తులో నూతనంగా ప్రారంభించిన బ్రాంచ్‌ను సిమ్ బయోసిస్ టెక్నాలజీస్ సీఈఓ, ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ డైరెక్టర్ ఒ.నరేష్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన ఈ బ్రాంచ్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్ డీఎఫ్‌సీ జోనల్ హెడ్ ప్రవీణ్ మంగిశెట్టి, హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీ.బి.ఒ. ముఫద్దాల్ మచ్చేశ్వల్, సిబ్బంది పాల్గొన్నారు.

# అవినీతి ఖాకీలకు దడ పుట్టిస్తున్న సీపీ

విశాఖ పోలీసు శాఖలో కొనసాగుతున్న "బాగ్చి" ఫీవర్! -అవినీతికి పాల్పడిన ఇద్దరు కానిస్టేబుల్స్, హెూం గార్డుల సస్పెండ్ వేటు -ఉత్తర్వులు జారీ చేసిన పోలీస్ కమిషనర్ విశాఖ పోలీస్ శాఖలో సీపీ కమిషనర్ శంఖబ్రత బాగ్చి




8లో

# విశాఖలో పదేళ్ల బాలికపై అత్యాచారం



8లో

నేరస్థుడు స్విగ్గీలో డెలివరీ బాయ్
-అరెస్టు..రిమాండ్‌కు తరలింపు

## పద్మనాభం మండలాన్ని పర్యాటక హబ్‌గా అభివృద్ధికి ప్రణాళికలు

పద్మనాభం, జూలై 4, (ప్రభాతవార్త)



పద్మనాభం మండలంలో పలు చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలను రూపొందించినట్లు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శుక్రవారం సాయంత్రం అల్లూరి జన్మస్థలమైన పాండ్రంగి గ్రామంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అల్లూరి 128వ జయంతి వేడుకలను నాయకులు, అధికారులు ఘనంగా నిర్వహించారు. ముందుగా అల్లూరి విగ్రహానికి,తల్లి సూర్యనారాయణమ్మ విగ్రహానికి మంత్రి దుర్గేష్, గంటా శ్రీనివాసరావు, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం అభివృద్ధి చేసిన అల్లూరి జనన గృహాన్ని మంత్రి దుర్గేష్ ప్రారంభించారు.

అనంతరం అల్లూరి సామాజిక వేదిక వద్ద ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ పద్మనాభం మండలంలో ఉన్న అల్లూరి జన్మస్థలం పాండ్రంగిని, పద్మనాభంలో జరిగిన పద్మనాభం యుద్ధ స్థలంను, అనంతపద్మనాభస్వామి ఆలయంను, పొట్నూరులో ఉన్న శ్రీకృష్ణదేవరాయల విజయస్థూపాన్ని పర్యాటకంగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని అన్నారు. అలాగే ఎమ్మెల్యే గంటా చెప్పిన మేరకు భీమిలి ప్రాంతంలో సినీపరిశ్రమను నెలకొల్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు మాధవ్ మాట్లాడుతూ పద్మనాభం మండలాన్ని జాతీయ స్ఫూర్తి కేంద్రంగా తీర్చిదిద్దుతారని అన్నారు. కార్యక్రమంను విజయవంత చేసిన రామరాజును గంటా అభినందించారు. అలాగే పాండ్రంగి బుద్దిని కోనేరు వద్ద నిర్మించనున్న భారతమాత గుడికి మాధవ్ శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ రామస్వామినాయుడు, జనసేన ఇనచార్జి సందీప్, పర్యాటక మేనేజరు మాదవి నాయకులు రమణ, దాము, రవికుమార్, బార్నాల శ్రీను, మహంతి, పాల్గొన్నారు.


### డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ - విశాఖపట్నం
గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, శ్రీ నారాయణ భవన్, సాయిబాబా వీధి, డాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530 020. ఆంధ్రప్రదేశ్

ఓ.ఎ.నెం.282/2025

దిగువ వారి మధ్యన :
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జెఎస్‌పిసి పరవాడ బ్రాంచ్, విశాఖపట్నం, ప్రాతినిధ్యం వహిస్తున్న వారు చీఫ్ మేనేజర్ ... దరఖాస్తుదారు

మరియు

1. శ్రీమతి బర్ల దైవ గీత, 2. శ్రీ బర్ల దీన కుమార్ ... ప్రతివాదులు

వీరికి,
1. శ్రీమతి బర్ల దైవ గీత, భర్త : బర్ల దీన కుమార్, నివాసం : డి.నెం.9-6-26, జోగవానిపాలెం, గాజువాక హై స్కూల్ రోడ్డు, గాజువాక, విశాఖపట్నం – 530026, ఆంధ్రప్రదేశ్.
2. శ్రీ బర్ల దీన కుమార్, తండ్రి : బి. సాంబశివ రావు, నివాసం : డి.నెం.9-6-26, జోగవానిపాలెం, గాజువాక హై స్కూల్ రోడ్డు, గాజువాక, విశాఖపట్నం – 530026, ఆంధ్రప్రదేశ్.

పేపరు ప్రచురణ ద్వారా సమన్లు

1. ప్రస్తుత మరియు భవిష్యత్తు వడ్డీ మరియు ఇతర రిలీఫ్స్‌తో కలిపి మొత్తం రికవరీ కోసం దరఖాస్తుదారు బ్యాంక్ మీకు వ్యతిరేకంగా బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 ప్రకారం ఋణాల రికవరీ యొక్క 19 సెక్షన్ ప్రకారం అప్లికేషన్‌ను ఏర్పాటు చేసింది. క్లెయిమ్‌కు సమాధానం ఇవ్వడానికి ట్రిబ్యునల్ సౌలభ్యం ప్రకారం 21-07-2025న ట్రిబ్యునల్ సౌలభ్యం కొరకు 10.30కి లేదా ఆ తర్వాత వెంటనే ఈ ట్రిబ్యునల్ ముందు హాజరుకావాలని మరియు వ్రాతపూర్వకంగా స్టేట్‌మెంట్‌ను ఫైల్ చేయమని మీకు ఇందుమూలంగా సమన్లు పంపబడ్డాయి.
2. మీరు ట్రిబ్యునల్ ముందు హాజరైన తర్వాత ఓ.ఎ. కాపీ మరియు అనుబంధాన్ని సేకరించాలని మీకు నిర్దేశించబడినది.
3. మీరు ఏవైన డాక్యుమెంట్లు దాఖలు చేయదలచినచో, వాటిని ఒక జాబితాగా లిఖిత వివరణ (స్టేట్‌మెంట్)తో పాటు జతచేసి దాఖలు చేయాలి.
4. మీ రిజిస్టర్డ్ చిరునామాను దాఖలు చేయాలి మరియు మీరు ట్రిబ్యునల్ సమక్షంనకు స్వయంగా లేదా ప్లీడరు/అడ్వకేటు ద్వారా హాజరయ్యే అంశం తెలియపరచాలి.
5. ఇందులో సూచించిన తేదీన మీరు ట్రిబ్యునల్ సమక్షం నకు హాజరు కానిచో, మీ పరోక్షమున తీర్మానములు విచారించి నిర్ణయించబడునని గమనించగలరు.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 26వ రోజు జూన్ 2025న జారీచేయబడినది).

సం/- అధీకృత అధికారి వారి సంతకం
సమన్లు జారీ చేయు వారు



కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం-I, విశాఖపట్నం
9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. శ్రీ బలిరెడ్డి వెంకట రమణ, తండ్రి: బలిరెడ్డి అప్పారావు, 12-134/ఎ, సత్య నగర్, సాయి గణేష్ అపార్ట్‌మెంట్, పెందుర్తి మండలం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.
2. శ్రీ జి. జనార్ధన రాజు, శ్రీ చైతన్య ట్రావెల్స్, 43-20-44, దొండపర్తి, టియస్‌ఎన్ కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530060.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధలనలతో చదవబడు సర్ఫేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ 30 రోజుల ప్రకటన.

కెనరా బ్యాంక్, చినవాల్తేర్ బ్రాంచ్ (13582) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

లోను అకౌంట్ బలిరెడ్డి వెంకట రమణ, జి. జనార్ధన రాజు వారిని బకాయి రూ. 9,41,539.58 (అక్షరాల తొమ్మిది లక్షల నలభై ఒక వేల ఐదు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మరియు యాభై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ అధీకృత అధికారి 03.02.2025 తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 09.04.2025 న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం స్వాధీనత నోటీసును వార్త (తెలుగు) & ది హన్స్ ఇండియా (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.12.04.2025న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 03.02.2025 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి రూ. 9,41,539.58 (అక్షరాల తొమ్మిది లక్షల నలభై ఒక వేల ఐదు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మరియు యాభై ఎనిమిది పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి ...

... సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.చట్టం/ అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 02-07-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం-I, విశాఖపట్నం
9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. శ్రీ చెట్టి శ్రీనివాసరావు, తండ్రి : సిహెచ్. సూర్యారావు, డి నెం.22-12-5/1, ద్వారంవారి వీధి, పంజాజంక్షన్, టౌన్ కొత్త రోడ్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.
2. శ్రీమతి చెట్టి విజయ లక్ష్మి, భర్త : సిహెచ్. శ్రీనివాసరావు, డి నెం.22-12-5/1, ద్వారంవారి వీధి, పంజాజంక్షన్, టౌన్ కొత్త రోడ్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధలనలతో చదవబడు సర్ఫేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ 30 రోజుల ప్రకటన.

కెనరా బ్యాంక్, పెదగంట్యాడ బ్రాంచ్ (2958) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

లోను అకౌంట్ 1) శ్రీ చెట్టి శ్రీనివాసరావు మరియు 2) శ్రీమతి చెట్టి విజయ లక్ష్మి వారిని బకాయి రూ. 5,02,427/- (అక్షరాల ఐదు లక్షల రెండు వేల నాలుగు వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ అధీకృత అధికారి 21.04.2025 తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 24.06.2025 న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం స్వాధీనత నోటీసును వార్త (తెలుగు) & డెక్కన్ క్రానికల్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది. 28.06.2025 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 21.04.2025 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి రూ. 5,02,427/- (అక్షరాల ఐదు లక్షల రెండు వేల నాలుగు వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి ...

తేది: 02-07-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


## బానిస శృంఖలాలపై బాణం ఎక్కుపెట్టిన...

గొలుగొండ, జూలై 4, ప్రభాతవార్త

మన్యంలో విప్లవజ్వాలను రగిలించి బ్రిటీష్ వారి బానిస శృంఖలాలకు నిప్పు కణికగా మారి తెల్లదొర గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరిపిన వేడుకల్లో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్, ఎంపీలు సీఎం రమేష్, కలిశెట్టి అప్పలనాయుడుతో పాటు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా తో కలిసి అల్లూరి, గంటం దొర సమాధులపై పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా స్మరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో అయ్యన్న అధ్యక్షతన పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ మన్యంలో గిరిజనులను హింసిస్తున్న బ్రిటీష్ వారిపై పోరాటం స్ఫూర్తిని నింపి అగ్నిశిఖగా నిలిచారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో అల్లూరి నడియాడిన ప్రదేశాలన్నీ పర్యాటక క్షేత్రాలుగా ఆధునీకరిస్తామని అన్నారు. అల్లూరి పార్కును పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని పర్యాటక శాఖ మంత్రికి కోరినట్టు వెల్లడించారు. పార్కు అభివృద్ధికి గతంలో మాజీ ఎంపీ మేరీ విజయ్ కుమారి నాంది పలికినట్లు గుర్తు చేశారు. అప్పట్లో రూ.20 లక్షలతో అభివృద్ధి చేసినా, అనంతకాలంలో అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు. దాతల సహకారంతో ఇప్పటివరకు అభివృద్ధి చేశామని, ఈ సారి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని సంకల్పించామని స్పీకర్ అన్నారు. సందర్భంగా, రాజ్యసభ సభ్యులు మస్తాన్‌రావు యాదవ్ రూ.10 లక్షలు, లోక్‌సభ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు రూ.10 లక్షలు, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ రూ.30 లక్షలు పార్క్ అభివృద్ధికి నిధులు ప్రకటించడంతో వారికి స్పీకర్ కృతజ్ఞతలు తెలిపారు. సోలార్ వ్యవస్థ ద్వారా విద్యుత్ సరఫరా జరిగేలా ఏర్పాటు చేస్తామన్నారు. స్మార్ట్ భవనం స్టైల్ మరమ్మతులు, ప్రహరీ గోడ నిర్మాణం వంటి అంశాలపై సూచనలు చేశారు. ఇక్కడ పనిచేస్తున్న వారికి అధికారికంగా సత్కరించారు. వారికి పర్యటకశాఖ తరుపున జీతాలు అందేలా చూడాలని స్పీకర్ కోరారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ, పార్కు అభివృద్ధికి తన ఎంపీ నిధుల నుంచి రూ.30 లక్షలు కేటాయించామని, అవసరమైతే మరిన్ని నిధులు సమీకరించి సహాయం చేస్తానని తెలిపారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, అల్లూరి పోరాటం యువతకు స్ఫూర్తిగా నిలవాలని, పార్కు అభివృద్ధికి తన వంతుగా ఇచ్చిన రూ.10 లక్షలు అభివృద్ధికి వినియోగించాలన్నారు. కలెక్టర్ విజయ్ కృష్ణన్ మాట్లాడుతూ, అల్లూరి బ్రిటిష్ అధికారులకు ఎదిరించిన మహోన్నత యోధుడని పేర్కొన్నారు. సీఎం ప్రవేశపెట్టిన పీ4 కార్యక్రమం పేదలకు అండగా నిలుస్తుందని అన్నారు. హోం మినిస్టర్ వంగలపూడి అనిత మాట్లాడుతూ, అల్లూరి పోరాట స్ఫూర్తిని యువతకు నంది పుచ్చుకోవాలని బాధ్యత మనందరిదన్నారు. గంజాయి వినియోగాన్ని ప్రోత్సహించేవారికి పథకాలు నిరాకరించే అంశం పరిశీలనలో ఉందన్నారు. పార్కు అభివృద్ధికి తన నిధుల నుంచి రూ.5 లక్షలు ప్రకటించారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, అల్లూరి వంటి ధీరులైన యువతకు ఆదర్శమని, స్పీకర్ అయ్యన్నపాత్రుడు నాయకత్వంలో అభివృద్ధి పథంలో జిల్లా పయనిస్తున్నదన్నారు. అల్లూరు వర్ధంతి సందర్భంగా కొయ్యూరు గొలుగొండ ప్రాంతాల్లో నిర్వహించిన పలు పోటీల్లో విజయాతులైన విద్యార్థులకు జయంతి ఉత్సవాల్లో మంత్రులు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సర్పంచ్ లోచుల సుజాత, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ రాజన సూర్య చంద్ర, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడిగర్ల నాని బాబు, మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్, మండల స్థాయి అధికారులు సహాయ సిబ్బంది గ్రామ స్థాయి నాయకులు అభిమానులు, విద్యార్థిని విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.



## విశాఖలో పదేళ్ల బాలికపై ..

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

వరుస అత్యాచార ఘటనల పరంపర పలు ప్రాంతాల్లో కొనసాగుతోంది. ఓ ఘటన మరువక ముందే మరో ఘటన చోటు చేసుకుంటోంది. ఎన్ని కేసులు పెట్టినా.. శిక్షలు వేసినా మార్పు రావడంలేదు. తాజాగా విశాఖపట్నం లోని మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై అత్యాచారం జరిగింది. ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి బాలికను స్విగ్గి బాయ్ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. త్రీటౌన్ సీఐ పైడయ్య తెలిపిన వివరాలు ప్రకారం రణస్థలం ప్రాంతానికి చెందిన పిన్నింటి చంద్రశేఖర్ (26) నగరంలోని రేసపువానిపాలెం,వినాయక నగర్ వద్ద రూమ్ అద్దెకు తీసుకొని నివాసం ఉంటూ, స్విగ్గీలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఈ మేరకు గురువారం ఎవరూ లేని సమయం చూసి తన ఇంటి కింద ఉండే ఏడవ తరగతి చదువుతున్న పదేళ్ల బాలికను తన గదికి రప్పించాడు. మాయమాటలు చెప్పి బాలికపై బలవంతంగా అత్యాచారానికి పాల్పడ్డాడు. జరిగిన విషయాన్ని బాధిత బాలిక తల్లిదండ్రులకు చెప్పడంతో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాలికను వైద్య పరీక్షలకు కేజీహెచ్‌కు తరలించారు. నిందితుడు చంద్రశేఖర్‌ను అదుపులోనికి తీసుకొని పోక్సో నమోదు చేశారు. శుక్రవారం అరెస్టు చేసే రిమాండ్‌కు తరలించారు. ఈస్ట్ ఏసిపి లక్ష్మణమూర్తి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# పేదరికం లేని రాష్ట్రాన్ని..

7వ తరువాయి ..

సూచించారు. రాష్ట్ర ఆదాయం, కుటుంబ ఆదాయాల ఆధారంగా అభివృద్ధి ప్రణాళికలపై చర్చించుకున్నామన్నారు. ప్రత్యేకంగా వ్యవసాయం, సర్వీసు, ఇండస్ట్రీ రంగాల వారిగా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నామన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాల్సిందిగా సీఎం చంద్రబాబు సూచించారని ఆయన పేర్కొన్నారు. విశాఖ జిల్లా తలసరి ఆదాయ. రూ.4లక్షలుగా ఉంటే.. అనకాపల్లి తలసరి ఆదాయం కేవలం రూ.2లక్షలకు పరిమితం కావడం బాధాకరమని, ఇంత వ్యత్యాసం ఉండటం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి, ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పి 4 కార్యక్రమం ద్వారా పేదరికంలో ఉండే వారికి ప్రభుత్వం, ప్రైవేట్ భాగస్వామ్యంతో సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు చర్యలు తీసుకోబోతున్నామన్నారు. అనకాపల్లి జిల్లాలో 64,518 మంది కుటుంబాలను గుర్తించగా, లక్ష మందికి పైగా కుటుంబ సభ్యులు ఉన్నారన్నారు. ప్రభుత్వ పథకాలతో పాటుగా ప్రైవేట్ వ్యక్తుల ప్రోత్సాహం ద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటు అందించాల్సిన అవసరం ఉందన్నారు. విద్య, ఉద్యోగం, ఉపాధి రంగాల్లో తోడ్పాటు అందించడం ద్వారా మాత్రమే పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుందన్నారు. అనకాపల్లి జిల్లాలో ఇప్పటి వరకు 2104 బంగారు కుటుంబాలు గుర్తించి 1700 కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందని తెలిపారు. చదువుతో పాటుగా ఆర్థిక తోడ్పాటు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రపంచంలో ఎవరూ తీసుకొని వినూత్న కార్యక్రమం మన రాష్ట్రంలో రూపొందించామన్నారు. గతంలో జన్మ భూమి కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల కోసం దేశ విదేశాల నుండి వచ్చారని, ఇప్పుడు కూడా అదే స్ఫూర్తితో ఎన్ఆర్ఐ లను గుర్తించి పేదరికం పట్ల పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. శాసనసభ్యుల ఆధ్వర్యంలో నియోజకవర్గాల వారీగా విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేయాలని అధికారులను ఇంచార్జ్ మంత్రి ఆదేశించారు. అనంతరం ఈ అంశంపై కలక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇంచార్జ్ మంత్రి మాట్లాడారు. ఈ సమావేశంలో వివిధ రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మన్లు మల్లా సురేంద్ర బాబు, ప్రగాఢ నాగేశ్వరావు, పి వి జి కుమార్, పీలా గోవిందా రావు, బత్తుల తాతయ్య, డి అర్వో వై. సత్యనారాయణ రావు, జిల్లా అదనపు ఎస్పీ అనకాపల్లి ఆర్డీఓ షేక్ అయిషా, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామ రావు, జిల్లా ఎక్సయిజ్ శాఖ అధికారి వి. సుదీర్, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఘనంగా అల్లూరి జయంతి ఉత్సవాలు


7వ తరువాయి ..

సముదాయాల సాధికారతకు ఒక ఉదాహరణగా నిలవాలని" అన్నారు. "అల్లూరి సీతారామ రాజు వీరోచిత కథనాన్ని తెలుసుకున్నప్పుడు, ఆయన గొప్పతనానికి ఆశ్చర్యపోయానని, ఆయన వారసత్వం తెలుగు ప్రజలందరికీ గర్వకారణం," అని పేర్కొన్నారు. అల్లూరి సీతారామ రాజు తో సంబంధం ఉన్న చారిత్రక ప్రదేశాలను పునరుద్ధరించడం, ఆయన కుటుంబానికి గృహాలను అందించడం, ఆయన జీవన యాత్రను జాతీయ స్ఫూర్తిగా మార్చడం వంటి కార్యక్రమాల ద్వారా భారత ప్రభుత్వం ఆయన వారసత్వాన్ని సంరక్షిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమం క్షత్రియ సేవా సమితి (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) మరియు భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.

## గుడివాడ పంచాయితీలో హెూం మంత్రి అనితకు అపూర్వ స్వాగతం..

(నక్కపల్లి,ప్రభాతవార్త)

అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం గుడివాడ పంచాయతీలో హెూం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. ముందుగా గ్రామాలకు వచ్చిన ఆమెకు మహిళలు, గ్రామస్తులు, పార్టీ నాయకులు అపూర్వక స్వాగతం పలికారు. మహిళల హారతి పత్తి ఆహ్వానించారు. ముందుగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. లక్ష్మిపతిరాజు పేటలోని రామాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, అదే గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.2.10 లక్షల నిధులతో నిర్మించిన గోకులం షెడ్‌ను మంత్రి ప్రారంభించారు. ఆపై "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా, ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మహిళలు అడుగడుగునా హారతులతో ఘన స్వాగతం పలికారు. లక్ష్మిపతిరాజు పేటలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.11 లక్షల సమగ్ర శిక్షా నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదిని ప్రారంభించారు. విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేసి, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హెూం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ గుడివాడ గ్రామస్తులు అపూర్వంగా స్వాగతం పలికారని, ఎన్డీఏ ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని చెబుతున్నారని అన్నారు. ప్రజల చిన్న చిన్న సమస్యలను మా దృష్టికి తీసుకువస్తున్నారని,చాలా వరకు తక్షణమే పరిష్కరిస్తున్నామన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం ఉద్దేశం కూడా ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడమని, గ్రామాల అభివృద్ధే మా ధ్యేయమన్నారు. ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా రూ.7.5 లక్షల నిధులతో నిర్మించిన మూడు రోడ్లను ప్రారంభించిన మంత్రి అనంతరం కొత్తపోలవరం గ్రామానికి చేరుకున్నారు. అక్కడ అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన మంత్రి "అల్లూరి జోహార్" అంటూ నినాదాలు చేశారు. తర్వాత పోలవరపు కిట్టారావు ఇంటికి వెళ్లి టీ తాగి, వారి కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు అమలు కంటి అబద్ధం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, రాష్ట్ర యువ నాయకులు గుర్రం రామకృష్ణ, మాజీ మండల ఉపాధ్యక్షులు నల్ల వెంకటరాజు, అల్లు నరసింహమూర్తి, పినపాత్రుని గణేష్, నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, కోన నరసింహమూర్తి ,మండల మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి, పెద్దిరెడ్డి శ్రీనివాసరావు ,పలువురు నాయకులు ఉన్నారు.



## అవినీతి ఖాకీలకు దడ పుట్టిస్తున్న సీపీ ..

***అవినీతి ఖాకీల భరతం పడుతున్నారు..దీంతో కలెక్షన్ కింగ్స్ గుండెల్లో దడ కలుగుతోంది. కాసులకు కక్కుర్తి పడే వారిలో వణుకు పుడుతోంది. చేతివాటం ప్రదర్శించాలంటేనే... భయమేస్తోంది. విశాఖ నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ఎప్పుడు, ఎటునుంచి వచ్చి వేటు వేస్తారోననే ఆందోళన.. కంటికి నిద్ర లేకుండా చేస్తోంది..రెండు రోజుల క్రితం అవినీతికి పాల్పడిన పీఎంపాలెం పోలీస్ స్టేషన్ బీచ్ మొబైల్ కానిస్టేబుల్ పై సస్పెండ్ వెయిట్ వేసిన సంగతి తెలిసిందే.. తాజాగా సీపీ మరో ముగ్గురిపై సస్పెండ్ వేటు వేశారు.. వీరిలో సస్పెండ్ చేసిన వారిలో ఇద్దరు కానిస్టేబుళ్లు ఒక హెూంగార్డు ఉన్నారు.***

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విధి నిర్వహణలో అవినీతికి పాల్పడిన పోలీసు సిబ్బందిపై నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి వేటు వేస్తున్నారు. అలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని ఆయన చెబుతున్నారు. వేలకు వేలు ప్రభుత్వం నుంచి జీతాలు తీసుకుంటూ కాసులకు కక్కుర్తి పడితే సహించేది లేదని హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ కొందరు అవినీతి పోలీసులలో మాత్రం మార్పు రావడం లేదు.. దీంతో అవినీతి ఖాకీల పై ఫుల్ ఫోకస్ పెట్టారు.. రెండు రోజుల క్రితం అవినీతికి పాల్పడిన పీఎంపాలెం పోలీస్ స్టేషన్ బీచ్ మొబైల్ కానిస్టేబుల్ జి బాబురావు ను సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే.. తాజాగా కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు కానిస్టేబుళ్ళు, ఒక హెూమ్ గార్డులను సస్పెండ్ చేశారు.కంచరపాలెం పోలీసు స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తూ మే 13వ తేదీ నైట్ బీట్‌గా విధులకు కేటాయించబడి, సదరు విధులు నిర్వహించిన కానిస్టేబుల్ వి.సన్నిబాబు అలాగే జూన్ 10న విధులకు కేటాయించబడి సదరు విధులు నిర్వహించిన కానిస్టేబుల్ ఎస్.రామకృష్ణ వారితో విధులు నిర్వహించిన హెూమ్ గార్డు కే.ఎన్.ఎస్ నాయుడు లు కలిసి లారీ డ్రైవర్ ను బలవంతంగా ఆపి, నగదు వసూలు చేసిన విషయం ప్రత్యేక నిఘా ద్వారా సిపి దృష్టికి వెళ్ళింది.. ఈ మేరకు ప్రాథమిక విచారణలో నిర్ధారణ జరిగిందిదీంతో పోలీసు కమీషనర్ శంఖబ్రత బాగ్చి సిబ్బంది అవినీతికి పాల్పడిన ఘటనపై తీవ్రంగా స్పందించారి. కానిస్టేబుళ్ళు వి.సన్నిబాబు, ఎస్.రామకృష్ణ, హెూమ్ గార్డు కే.ఎన్.ఎస్ నాయుడు లను తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేశారు.నగర పోలీసు శాఖలో పని చేసే అధికారులు, సిబ్బంది పూర్తి పారదర్శకముగా తమ విధులు నిర్వర్తించాలనీ ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సూచించారు. విధులలో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, అధికార దుర్వినియోగానికి పాల్పడినా, అవినీతికి పాల్పడినా తక్షణమే వారిపై కఠిన చర్యలు ఉంటాయనీ తెలిపారు.నగర పోలీసు శాఖలో ఎవరైనా లంచం అడిగినా , తీసుకున్నా వెంటనే సిపి ఇచ్చిన 7995095799 నంబరుకు తెలియజేయమన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందనీ సిపి తెలియజేశారు.

## రామకృష్ణాపురంలో విప్లవ వీరుడు అల్లూరికి ఘన నివాళి

ఆరిలోవ జూలై 4, ప్రభాతవార్త



మన్యం వీరుడు, విప్లవ యోధుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని పురస్కరించుకొని తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డు రామకృష్ణాపురంలో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి వినమ్రంగా ఘన నివాళులర్పించారు. మన్యం ప్రజల హక్కుల కోసం అల్లూరి సీతారామరాజు చేసిన సాయుధ పోరాటం భారత స్వాతంత్ర్య చరిత్రలో అద్భుతమైన అధ్యాయమని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం-I, విశాఖపట్నం
9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1) శ్రీ వెంపల జై ప్రశాంత్, తండ్రి : వెంపల శ్రీనివాసరావు, డి నెం.9-2-155, పెంటయ్య నగర్, కొత్త గాజువాక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530026.
2) శ్రీ వెంపల శ్రీనివాసరావు, తండ్రి : వి. రంగ నాయకులు, డి నెం.9-2-155, పెంటయ్య నగర్, గాజువాక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530026.
3) శ్రీ వెంపల ఆదిత్య రంగనాథ్, తండ్రి : వి. శ్రీనివాసరావు, డి నెం.9-2-155, హై స్కూల్ రోడ్, పెంటయ్య నగర్, గాజువాక, ఆంధ్రప్రదేశ్-530026 (హామీదారు).

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధలనలతో చదవబడు సర్ఫేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ 30 రోజుల ప్రకటన.

కెనరా బ్యాంక్, చెట్టివానిపాలెం బ్రాంచ్ (0894) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

లోను అకౌంట్ 1) శ్రీ వెంపల జై ప్రశాంత్ మరియు 2) శ్రీ వెంపల శ్రీనివాసరావు మరియు 3) శ్రీ వెంపల ఆదిత్య రంగనాథ్ వారిని బకాయి రూ. 15,05,636.60 (అక్షరాల పదిహేను లక్షల ఐదు వేల ఆరు వందల ముప్పై ఆరు రూపాయలు మరియు అరవై పైసలు) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్, చెట్టివానిపాలెం బ్రాంచ్ అధీకృత అధికారి 22-10-2024 తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ ...

... అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.చట్టం/ అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 02-07-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం.9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. M/s ESPEE అసోసియేట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ అరసాడ ఆదిశేఖర్, ESPEE హైట్స్, ఫ్లాట్ నెం.304, మూడవ అంతస్తు, ప్లాట్ నెం. 6.7.9, భాగం & 10, సుభద్రగార్డెన్స్, చినముషిడివాడ, సుజాతనగర్ ఏరియా, పెందుర్తి మండలం, విశాఖపట్నం.
2. శ్రీ అరసాడ ఆది శేఖర్, తండ్రి: ఎవిడి ప్రసాద రావు, డి.నెం.45-54-9/3/1/7, శ్రీ ప్రశాంతి నిలయం, పిజిలెస్స్ ఆఫీస్ రోడ్డు, బియస్ లేఅవుట్, విశాఖపట్నం – 530 013.
3. శ్రీమతి అరసాడ నాగజ్యోతి, భర్త: శ్రీ ఎ ఆదిశేఖర్, డి.నెం.45-54-9/3/1/7, శ్రీ ప్రశాంతి నిలయం, పిజిలెస్స్ ఆఫీస్ రోడ్డు, బియస్ లేఅవుట్, విశాఖపట్నం – 530 013.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, దాబాగార్డెన్స్ బ్రాంచ్ (0620) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

లోను అకౌంట్ ఋణగ్రహీత/సంస్థ 1) M/s ESPEE అసోసియేట్స్, 2) శ్రీ అరసాడ ఆది శేఖర్, తండ్రి: ఎవిడి ప్రసాద రావు, 3) శ్రీమతి అరసాడ నాగజ్యోతి, భర్త: శ్రీ ఎ ఆదిశేఖర్ ఋణగ్రహీత, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలుపబడిన పేర్లు) వారిని బకాయి రూ.1,52,15,751.84/- (అక్షరాల ఒక కోటి యాభై రెండు లక్షల పదిహేను వేల ఏడు వందల యాభై ఒక్క రూపాయలు ఎనభై నాలుగు పైసలు మాత్రమే) మరియు వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో ...

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు చెల్లించవలిసిన బకాయి రూ.1,52,15,751.84/- (అక్షరాల ఒక కోటి యాభై రెండు లక్షల పదిహేను వేల ఏడు వందల యాభై ఒక్క రూపాయల ఎనభై నాలుగు పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 02-07-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం. 9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
M/s శారదా ఎలక్ట్రిక్ ఆటోమోటివ్ & ఎంటర్‌ప్రైజెస్ ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ శ్రీ బొబ్బిలి దిలీప్ కుమార్, తండ్రి: బొబ్బిలి భూషణం, డి.నెం. 9-586, SC ST కాలనీ, విశాలాక్షి నగర్, దయాళ్‌నగర్, విశాఖపట్నం-530043. (1) శ్రీ బొబ్బిలి దిలీప్ కుమార్, తండ్రి: భూషణం బొబ్బిలి, క్వార్టర్ నెం. 516/A, సెక్టార్-11, ఉక్కునగరం, ఐడియా టవర్ ప్రక్కన, స్టీల్ ప్లాంట్, పెద గంట్యాడ, విశాఖపట్నం-530032. (2) శ్రీ కల్లెంపూడి భార్గవ్ కుమార్, తండ్రి: కల్లెంపూడి రామకృష్ణ, డి.నెం. 9-586, SC ST కాలనీ, విశాలాక్షి నగర్, దయాళ్‌నగర్, విశాఖపట్నం-530043. (3) శ్రీమతి శారదా బొబ్బిలి, భర్త: భూషణం బొబ్బిలి, క్వార్టర్ నెం. 516/A, సెక్టార్-11, ఉక్కునగరం, ఐడియా టవర్ ప్రక్కన, స్టీల్ ప్లాంట్, పెద గంట్యాడ, విశాఖపట్నం-530032. (4) బొబ్బిలి భూషణం, క్వార్టర్ నెం. 516/A, సెక్టార్-11, ఉక్కునగరం, ఐడియా టవర్ ప్రక్కన, స్టీల్ ప్లాంట్, పెద గంట్యాడ, విశాఖపట్నం-530032. (5) శ్రీమతి బొబ్బిలి శిరీష, తండ్రి: భూషణం బొబ్బిలి, క్వార్టర్ నెం. 516/A, సెక్టార్-11, ఉక్కునగరం, ఐడియా టవర్ ప్రక్కన, స్టీల్ ప్లాంట్, పెద గంట్యాడ, విశాఖపట్నం-530032.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధలనలతో చదవబడు సర్ఫేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ 30 రోజుల ప్రకటన.

కెనరా బ్యాంక్, ద్వారకానగర్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

... రూ.17,60,205.14/- ... 13(2) క్రింద కెనరా బ్యాంక్ అధీకృత అధికారి తేది. 17.03.2023 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 25.05.2023 న ... స్వాధీనత నోటీసును ఈనాడు (తెలుగు) & డెక్కన్ క్రానికల్ (ఇంగ్లీష్) ...

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 17.03.2023 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి రూ.17,60,205.14/- ...

తేది: 02-07-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# గ్రూప్-2 గ్రేడ్-2 ఉద్యోగులకు నేడు సీపీటీ పరీక్ష

## ఏర్పాట్లపై సమీక్షించిన డీఆర్వో బీహెచ్ భవానీ శంకర్



విశాఖపట్నం, జూలై4, ప్రభాతవార్త

వివిధ నోటిఫికేషన్ల ద్వారా నియమితులైన ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డులోని గ్రేడ్ 2 ద్వారా ఎంపికైన ఉద్యోగులకు శనివారం మూడు సెక్షన్లలో సీపీటీ పరీక్ష జరుగుతుందని ఈమేరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్ ఆదేశించారు. ఎగ్జామ్ సెక్షన్ లైజనింగ్ అధికారులతో శుక్రవారం ఉదయం తన ఛాంబర్లో సమీక్షించిన ఆయన వివిధ అంశాలపై సూచనలు చేశారు. మొదటి సెక్షన్ పరీక్ష ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు, రెండో సెక్షన్ 1.00 నుంచి 2.00వరకు మూడోది 4.30 నుంచి 5.30 వరకు ఉంటుందని వివరించారు. గాజువాకలోని ఎస్ఎస్ సొల్యూషన్స్ కేంద్రంలో జరిగే పరీక్షకు 186 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. కావున అధికారులు అప్రమత్తంగా ఉండాలని పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. అభ్యర్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని గుర్తింపు కలిగిన ధృవీకరణ కార్డు తీసుకురావాలని చెప్పారు. ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదని హితవు పలికారు. ఎగ్జామ్ సెక్షన్ సూపరింటెండెంట్ శ్యామ్ ప్రసాద్, లైజనింగ్ అధికారి సూర్యకళ ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# కూటమి హయంలో సర్వతో ముఖాభివృద్ధి : భీమిలి ఎమ్మెల్యే గంటా




విశాఖపట్నం, జూలై4, ప్రభాతవార్త

ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పరితపించే కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో సర్వతోముఖాభివృద్ది చెందుతుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పరదేశిపాలెంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు మిగిల్చిందని దుయ్యపట్టారు. ఆ అప్పుల ఊబి నుంచి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు తీయిస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే.దక్కుతుందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పేదరికం లేని సమాజం కోసం కలలు కంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబూ నాయుడు పీ 4పేరుతో ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.విధ్వంసం అరాచకాల పునాదులపై వైసీపీ నిర్మాణం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు హామీ ఇచ్చిన విధంగానే రూ.3వేల పెన్షన్ రూ. 4వేలకు పెంచామని అన్నారు. టీచర్ల కొరత తీర్చడానికి 16.347 టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ ప్రకటించామని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి అన్నా క్యాంటిన్ల పునరుద్ధరించామని మహిళలకు గ్యాస్ సిలిండర్లు తల్లికి వందనం తదితర పథకాలను అందిస్తున్నామని వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని, రైతులకు రూ.20వేల సాయాన్ని వచ్చే నెల నుంచి అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు మొఉల్లి హేమలత, గాడు చిన్నికుమారి, లక్ష్మీ, లొడగల అప్పారావు, బోయి రమాదేవి, మొల్లి లక్ష్మణరావు, అప్పలరాజు, ఎం.సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించిన కె కె రాజు

విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియెఆజకవర్గం వైసీపీ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని వైసీపీ జిల్లా అధ్యక్షుడు, ఉత్తర నియెఆజకవర్గం సమన్వయకర్త కె.కె.రాజు అధ్యక్షతన జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులలో విప్లవ జ్యోతిని రగిల్చిన స్వాతంత్ర్య సమరయెఆధుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. ముందుగా అల్లూరి సీతారామరాజు సీతమ్మధారలో వున్న సీతారామరాజు విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సమన్వయ కర్త మొఉల్లి అప్పారావు, పర్యవేక్షకులు రవిరెడ్డి, రాష్ట్ర అనుబంధ కమిటీ అధ్యక్షులు జాన్ వెస్లీ, పేర్ల విజయచంద్ర, జివిఎంసి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ పార్టీ ముఖ్యనాయకులు నండిపల్లి కృష్ణారావు (దోబలింగం) శ్రీవత్స, నటేష్‌వర్మ, ఫరూక్, అల్లం పల్లి రాజబాబు, కార్పొరేటర్లు అనిల్‌రాజు, బిపిన్ కుమార్ జైన్, ముమ్మల లక్ష్మీ సురేష్, ఎండి షరీఫ్, అనుబంధ విభాగం అధ్యక్షులు అంబటి శైలేష్, పేడాడ రమణికుమారి బోని శివరామకృష్ణ పులగం కొండారెడ్డి బొండా ఉమా మహేష్ పిలా ప్రేమ జిల్లా విభాగ ప్రతినిధి, పళ్ళ దుర్గ, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పాండ్రంగిలో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

## పద్మనాభం సందర్శనీయ ప్రాంతాలతో టూరిజం సర్క్యూట్ : మంత్రి దుర్గేష్

విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జన్మస్థలం పాండ్రంగిలో ఆయన 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా టూరిజం మంత్రి కందుల దుర్గేష్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ అల్లూరి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలోనే మానవ హక్కుల కోసం అల్లూరి పోరాడారని గుర్తు చేశారు. అల్లూరి మ్యూజియం.. అనంత పద్మనాభస్వామి ఆలయం.. పొట్నూరులోని శ్రీ కృష్ణ దేవరాయల విజయ స్థూపం.. బ్రిటిషర్లతో పోరాడిన చిన్న విజయరామరాజు సమాధి.. గుడిలోవ ఆలయం.. అయిదు ప్రాంతాలను టూరిజం సర్క్యూట్‌గా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. కేంద్ర, రాష్ట్ర ప్రాజెక్టులను తీసుకు రావడం ద్వారా విశాఖను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు.

### తెలంగాణను మించి ఏపీలో చిత్ర పరిశ్రమ అభివృద్ధి

తెలంగాణను మించి ఏపీలో చిత్ర పరిశ్రమ అభివృద్ధి చేసుకునే అవకాశముందని సినిమాటోగ్రఫీ మంత్రి దుర్గేష్ అన్నారు. సినిమా ఆదాయం కూడా ఏపీ నుంచే ఎక్కువగా వస్తుందని తెలిపారు. విశాఖలో స్టూడియోలు.. రికార్డింగ్, రీ రికార్డింగ్ థియేటర్లు.. వస్తే పరిశ్రమ అభివృద్ధి చెందుతుందన్నారు. చిత్ర పరిశ్రమను ప్రోత్సహించే ప్రయత్నంలో భాగంగా ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్‌కు 5 ఎకరాలు భూమిని కేటాయించే దిశగా చేశామని, ఈనెల 9న జరిగే కేబినెట్ లో సాధ్యమైనంత ఎక్కువ కాలానికి లీజు నిర్ణయిస్తామని పేర్కొన్నారు.

### డిసెంబరులో విశాఖ ఉత్సవ్ : గంటా

తక్కువ పెట్టుబడితో ఎక్కువ మందికి ఉపాధి అందించే పరిశ్రమ టూరిజం ఒక్కటేనని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. డిసెంబరులో విశాఖ ఉత్సవ్.. సమాంతరంగా భీమిలి ఉత్సవ్ నిర్వహిస్తామని ఆయన చెప్పారు. ఈ ప్రాంత ప్రజల ఎన్నో ఏళ్ల కల పాండ్రంగి బ్రిడ్జి త్వరలోనే పూర్తి చేస్తామన్నారు.

### ప్రతి ఏటా భరతమాత పండుగ: పి.వి.ఎన్. మాధవ్


పాండ్రంగిలో భరతమాతకు ఆలయం నిర్మించి విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ చెప్పారు. గ్రామంలో ప్రతి ఏటా జరిగే జాతరల మాదిరిగానే భరతమాత ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ప్రజల కోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యజించిన అల్లూరి సదా స్మరణీయుడని పేర్కొన్నారు.

### చెరువు అభివృద్ధికి శంకుస్థాపన

అల్లూరి మ్యూజియం సమీపంలోని చెరువు అభివృద్ధికి మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ఆర్.వి.ఎస్. డి.పి.అప్పల నరసింహరాజు, జనసేన భీమిలి ఇంచార్జ్ పంచకర్ల సందీప్, ఆర్డీఓ కె.సంగీత్ మాధుర్, టూరిజం అధికారులు జగదీష్, మాధవి, బసంత్, కూటమి నాయకులు పరశురామరాజు, కోరాడ రమణ, కె.దామోదరరావు, కర్రి సతీష్ కుమార్, కురుమిని రామస్వామి నాయుడు, రామరాజు, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, శాఖారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 57 బస్తాలు రేషన్ బియ్యం పట్టివేత

ఆరిలోవ, జూలై 4, ప్రభాతవార్త



ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో టాస్క్ ఫోర్స్ పోలీసులు నిర్వహించిన సోదాల్లో పేదలకు అందవలసిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిని పట్టుకొని ఆరిలోవ పోలీసులకు అప్పగించారు. ఆరిలోవ శాంతి భద్రతల ఎస్సై వై.కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం గురువారం రాత్రి ఆదర్శనగర్ గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద ఏపీ 39 యుజెడ్ 4979 నెంబర్ గల బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ రైస్‌ను టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకొని 57 బస్తాల పీడీఎస్ రైస్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు చెల్లబోయిన సోమేశ్వరరావు, జంగల మురళి శేఖర్ అనే ఇద్దరు వ్యక్తులను అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి బొలెరో వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్సై కృష్ణ తెలిపారు.

# ఉత్తర నియోజకవర్గంలో సీతారామరాజు జయంతి కార్యక్రమాలు.. ఘన నివాళులు

విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. శుక్రవారం సీతారామరాజు జయంత్రి కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియెఆజకవర్గం కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో బీజేపీ యువ నాయకులు సునీల్ అగర్వాల్ శ్యామల దీపిక, రాంబాబు, అరుణ్ బాబు, జమి శ్రీనివాస్, దుర్గరావు, సౌజన్య తదితర బీజేపీ నాయకులు, అలాగే జనసేన, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అల్లూరి సీతారామరాజు త్యాగం, దేశభక్తి, గిరిజనుల హక్కుల కోసం ఆయన చేసిన అవిశ్రాంత పోరాటాన్ని స్మరించుకున్నారు. ఆయన ఆదర్శాలు ఈరోజు కూడా యువతకు స్ఫూర్తిగా నిలుస్తామని, దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన కృషి చిరస్థాయిగా గుర్తుండిపోతుందని కొనియాడారు.

# మన్యం వీరుడు, విప్లవ కారుడు అల్లూరి సీతారామరాజు నేటి యువతకు ఆదర్శం

## వీఎంఆర్‌డిఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్



విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త

మన్యం వీరుడు, విప్లవ కారుడు అల్లూరి సీతా రామరాజు, నేటి యువతకు ఆదర్శమని వీఎం ఆర్‌డిఏ చైర్మన్ ఎంవి ప్రణవ్‌గోపాల్ కొనియాడారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన అల్లూరి సీతారామ రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వీఎంఆర్‌డిఏ కార్యాలయంలో చైర్మన్ ఎంవీ ప్రణవ్‌గోపాల్, కమిషనర్ కెఎస్ విశ్వనాథన్, జాయింట్ కమిషనర్ కె రమేష్, కార్యదర్శి మురళీకృష్ణ తదితరులు అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు తదుపరి మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్ మాట్లాడుతూ బ్రిటిష్ వారు మన్యం లో గిరిజనులను రెవెన్యూ యాక్ట్, రెంట్ యాక్ట్ల ద్వారా వారి ఆస్తులను కొల్లగొడుతుంటే వారికి అండగా బ్రిటీష్ వారికి ఎదురొడ్డి నిలిచి తొట్టతొలుత స్వాత్రంత్యోద్యమనికి తెరతీసిన మహనీయుడని కొనియాడారు. ఈనేపథ్యంలో చైర్మన్ ప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజుకు భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని పేర్కొన్నారు. బ్రిటీష్ వలన పాలనకు వ్యతిరేకంగా గిరిజనులను సమీకరించి సాయుధపోరాటం చేశారన్నారు. నిరక్షరాస్యులైన గిరిజనులను ఐక్యం చేసి పరిమితి వనరులతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడిరచిన వ్యక్తి అల్లూరి సీతా రామరాజు అని అన్నారు. ఆయన త్యాగం, ధైర్యం భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచిందన్నారు. ఆయన జీవితం నేటి తరం యువతకు స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వీఎంఆర్‌డిఏ ప్రధాన ఇంజనీర్ వినయ్‌కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్ బలరామరాజు, ఉన్నతాధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు..



## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై ఎన్ఎజె హర్షం

విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయింపుకు సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం పట్ల జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం మూడు సెంట్లు స్థలం కేటాయించేందుకు జర్నలిస్ట్ల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అయితే ఆ ప్రక్రియ పూర్తి కాలేదన్నారు. ఇటీవల నగరానికి యోగాంధ్ర కోసం వచ్చిన ముఖ్యమంత్రిని తాను రెండు పర్యాయాలు కలిసి 11అంశాలతో కూడిన వినతిపత్రం అందజేయడం జరిగిందని అందులో జర్నలిస్టులకు సంబంధించిన పెండిరగ్ అన్ని విషయాలు పొందుపరిచామన్నరు. అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులుకు ఎన్నో సార్లు వినతులు అందజేశామన్నారు. ఇప్పుడు ముగ్గురు మంత్రులతో ముఖ్యమంత్రి కమిటీ ఏర్పాటు చేయడం వల్ల త్వరలోనే ఇళ్ల స్థలాల కేటాయింపుకు సంబంధించి సానుకూల పరిణామన్నారు. ఇందుకు జతీయ జర్నలిస్టుల సంఘం (ఎన్ఎజె) ఏపీ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ బ్రాడ్ కాస్ట్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్లు తరపున ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. తక్షణమే ఈ పక్రియ పూర్తి అయితే చాలా మంది సీనియర్ జర్నలిస్ట్ లకు ఇంటి పరముగా భరోసా కలుగుతుంది అన్నారు.

# జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 16 వినతులు

## -జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు

విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త


మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కి సంబంధించి 16 వినతులు ప్రజల నుండి వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చీఫ్ సిటీ ప్లానరు అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 16 వినతులు వచ్చాయని, అందులో ముఖ్యంగా 1వ జోన్‌కు 01, 2వ జోన్‌కు 02, 3వ జోన్‌కు 07, 4వ జోన్‌కు 01, 5వ జోన్‌కు 01, 6వ జోన్‌కు 03, 8వ జోన్‌కు 01 వినతులు వచ్చాయని తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ప్రజలు పట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం నమోదు చేసుకోవచ్చునన్నారు. స్వీకరించిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు

# 5న పద్మనాభం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

పద్మనాభం, జూలై 4, ప్రభాతవార్త

పద్మనాభం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంను ఈనెల ఐదువ తేదీన ఎంపీపీ కె.రాంబాబు అధ్యక్షతన నూతన మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్విహించనున్నట్లు ఎంపీడిఒ ఎం.విజయ కుమార్ చెప్పారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచలు, పలు శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు.

# అల్లూరి సీతారామరాజు ఆశయాలను ప్రజలలోకి తీసుకెళతాం



పద్మనాభం, జూలై 4, ప్రభాతవార్త

విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు ఆశయాలను ప్రజలలోకి తీసుకెళతామని భీమిలి నియోజకవర్గ వైసీపీ ఇనచార్జి మజ్జి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఎంపీపీ కె.రాంబాబు ఆధ్వర్యంలో అల్లూరి జన్మస్థలమైన పాండ్రంగి గ్రామంలో అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి కార్యక్రమంను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అల్లూరికి, తల్లి సూర్యనారాయణమ్మ విగ్రహాలకి వారితో పాటు నాయకులు పెదబాబు, గిరిబాబు, అప్పారావు, మహేష, ఈశ్వరరావు, సన్యాసినాయుడు, ఎం.అప్పారావులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ అల్లూరి పోరాటపటిమ ఉత్తరాంధ్ర వాసులకు స్పూర్తి దాయకమని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయామాలో రెండున్నర కోట్ల రూపాయలతో నిర్మించిన అల్లూరి మ్యూజియంను పూర్తి చేయాలని ఆయన ప్రస్తుత ప్రభుత్వంను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారప్పడు, బోని అప్పలనాయుడు, అప్పలరాజు, చైతన్య, గోవింద, సర్పంచలు మురళీరాజు, చందక శ్రీను పాల్గొన్నారు.

# ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి

గాజువాక, జూలై 4,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు 128వ జయంతోత్సవాలను జయప్రదం చేయాలని పశ్చిమ నియోజకవర్గం కార్యదర్శి కాండ్రేగుల అత్యాంజనేయ పిలుపు నిచ్చారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా 62వ వార్డులో ఉన్న అల్లూరి కాండ్రేగుల అత్యాంజనేయ శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలు మరువలేనిది స్వాతంత్ర సమరయోధుడు మన్యం వీరుడు అల్లూరి అల్లూరి ఆశయ సాధనకు పోరాడుదామని పిలుపునిచ్చారు. బ్రిటిష్ వారిని అదరగొట్టిన మన్యం వీరుడు అల్లూరి అల్లూరి ఆశయ సాధనకై పోరాడుదాం ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులు గుడాల రాంబాబు,ఎన్ వి త్రినాథ్,డి గోపాల్ రావు, వై.కనకేశ్వరరావు, టీ కామేశ్వరరావు, మహిళా సమైక్య నాయకురాలు గుడాల జయ, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ 71వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు



గాజువాక, జూలై 4, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాదిపూర్తయిన సందర్బంగా జీవీఎంసీ 71వ వార్డు శ్రీరాంనగర్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని శుక్రవారం వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఇంటింటి సర్వే లో పలు వీధుల్లో కొండల మీద నివసిస్తున్న ప్రజలు వద్దకు వెళ్ళి ప్రభుత్వం అందచేసిన పథకాలను ప్రజలకు వివరించారు.అధిక సంఖ్యలో ప్రజలు ప్రభుత్వం పరిపాలన పై హర్షం వ్యక్తం చేసినట్లు కూటమి నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పప్పు రాజారావు,వార్డు క్లస్టర్ ఇంచార్జ్ ప్రతాపరావు శ్రీనివాసరావు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరి ప్రదక్షణ కోసం విస్తృత ఏర్పాట్లు

సింహాచలం, జూలై 4, ప్రభాతవార్త



జూలై 9న జరగబోయే గిరి ప్రదక్షణ సందర్భంగా భక్తులకు అవసరమైన ఏర్పాట్లపై ఆలయ కార్య నిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు ఆధ్వర్యంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి రమణమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ, రమణ,రాంబాబు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డివిఎస్ రామరాజు, ఇంజనీరింగ్ సిబ్బందితో కొండపైన పర్యవేక్షించారు. గిరి ప్రదక్షణ సందర్భంగా భక్తుల దర్శనములు త్వరితగతిన ఇచ్చే విధంగా క్యూలైన్లు, స్వామివారి ఆలయం జరిగే కార్యక్రమాలు, విద్యుత్ దీపాలంకరణ, భక్తులకు మంచినీటి సరఫరా, సీసీ కెమెరాలు ఏర్పాటులు, బార్కేడింగ్, క్యూలైన్లు ఏర్పాటు, ప్రధానంగా కొండపైన, కొండ క్రింద ట్రాఫిక్ నియంత్రణ పోలీస్ బందోబస్తు, క్యూ లైన్ల నిర్వహణ అన్న ప్రసాద విభాగం ద్వారా భక్తులకు ఫలహారాలు ఏర్పాట్లు,పారిశుధ్య నిర్వహణ, వివిధ అంశాలపై చర్చించారు.

# అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడిన గొప్ప వ్యక్తి వంగవీటి మోహన్ రంగా



గాజువాక, జూలై 4, ప్రభాతవార్త

కాపు సామాజిక వర్గంలో పుట్టినా నిరంతరం అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడిన గొప్ప వ్యక్తి వంగవీటి మోహన్ రంగా అని రంగా కుటుంబ సభ్యుడు వంగవీటి మేఘనాధ్ అన్నారు. విశాఖ జిల్లా, గాజువాక సమీపం, 72వ వార్డు సంద్రానివానిపాలెంలో రంగా అభిమాని కొసిరెడ్డి గణేష్ (చెర్రీ గణేష్) ఆధ్వర్యంలో రంగా జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంగా మరణానంతరం ఆయన వారసుడు రాధాకృష్ణ ప్రజల్లో ఉంటూ ప్రజాభిమానం పొందారని, ఇటీవల కూటమి విజయంలో కూడా ఎనలేని పాత్ర పోషించారని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాదైనా నేటికీ రాధాకృష్ణకు తగిన గుర్తింపు ఇవ్వలేదని అన్నారు.రంగ ఆశయ సాధనే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. అనంతరం కేక్ కట్ చేసి, పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్ రెడ్డి, 71వ వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు, భాజపా నేత కరణంరెడ్డి నరసింగరావు, జనసేన నాయకులు కరణం కనకారావు,సాలాపు రామారావు, గూటూరు శంకరరావు, సత్తిబాబు, లక్ష్మణరావు, గోవింద్, పృథ్వి, కొసిరెడ్డి లక్ష్మి పాల్గొన్నారు.

# మన్యం వీరుడికి ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు ఘన నివాళి

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా కైలాసగిరి ఆర్మ్డ్ రిజర్వ్ కార్యాలయంలో ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, అధికారులు, సిబ్బందితో కలిసి అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ “మన్యం వీరుడు అల్లూరి జయంతిని జరుపుకోవడం తెలుగు జాతికే కాకుండా దేశానికి గర్వకారణం. అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా, మన్యం ప్రజల హక్కుల కోసం సాయుధ పోరాటం సాగించిన విప్లవ వీరుడు. బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా పోరాడుతూ వారికి కంటిమీద కునుకు లేకుండా చేశారు.” అని తెలిపారు. విప్లవాన్ని అణచివేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం మన్యం ప్రజలను హింసించగా, అల్లూరి సీతారామరాజు ప్రాణత్యాగానికి సిద్దమై 1924, మే 7న విశాఖపట్నం జిల్లా మంప గ్రామ సమీపంలో ఆంగ్లేయుల తూటాలకు తుదిశ్వాస విడిచారని, ఆయన పోరాటం శాశ్వతంగా నిలిచిపోతుందని డీఎస్పీ పేర్కొన్నారు. డీఎస్పీతో పాటు రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు బి.రామకృష్ణ, అరవింద్ కిషోర్, సంజీవరావు, ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కంచరపాలెం సిఐగా కవిటి రవికుమార్ బాధ్యతల స్వీకరణ



(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)

కంచరపాలెం లా అండ్ ఆర్డర్ సిఐగా కవిటి రవికుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమేరకు స్టేషన్‌లో పలువురు సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియజేశారు. 2009 బ్యాచ్‌కు చెందిన రవికుమార్ విజయనగరం, గరివిడి, సీతానగరం, కొత్తవలస, ఎస్ కోట, జీఆర్‌పిఎఫ్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించారు. అనంతరం 2021లో సిఐగా పదోన్నతి పొందిన ఆయన విశాఖ సిటీ స్పెషల్ బ్రాంచ్, రాజం టౌన్, పార్వతిపురం సర్కిల్, ఎస్ కోట సర్కిల్‌లో విధులు నిర్వహించారు. ప్రస్తుతం సిసి ఎస్‌లో వీధిలో నిర్వహిస్తున్న ఆయన ఇటీవలే కంచరపాలెం ఇంచార్జ్ సిఐగా విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం సిపీ ఆదేశాల మేరకు కంచరపాలెం లా అండ్ ఆర్డర్ సిఐగా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం కంచరపాలెం సిఐగా విధులు నిర్వహించిన చంద్రశేఖర్ సిసి ఎస్-వి 1కి బదిలీపై వెళ్లారు. సిఐ రవికుమార్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్ కేసుల పరిష్కారంపై దృష్టి సారించారని సిబ్బందికి సూచించారు.

# విద్యార్థులు ఈవ్ టీజింగ్ నేర చర్యలకు దూరంగా ఉండాలి

## గంజాయి, ధూమపానం, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వలన భవిష్యత్తు పాడవుతుంది -విద్యార్థి భద్రత - అవగాహన సదస్సులో పెందుర్తి సీఐ సతీష్ కుమార్

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



విద్యార్థులు ఈవ్ టీజింగ్ నేర చర్యలకు దూరంగా ఉండాలని, గంజాయి, ధూమపానం, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వలన భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని పెందుర్తి సీఐ సతీష్ కుమార్ అన్నారు.. శుక్రవారం పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గల చినముసిడివాడ ప్రభుత్వ జెడ్పీ హై స్కూల్ లో 9,10వ తరగతి విద్యార్థులతో “విద్యార్థి భద్రత- అవగాహన సదస్సు” నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఈవ్‌టీజింగ్, మాదకద్రవ్యాల వినియోగం వంటి జాగ్రత్తలు తీసుకోవలసిన విషయాలపై విద్యార్థులకు విపులంగా అవగాహన కలిగించారు. బాలికలు ఎలాంటి భయాందోళన లేకుండా, ఏవైనా వేధింపులు జరిగినపుడు నేరుగా పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వగలిగితే, వారి గోప్యతను రక్షిస్తూ చట్టబద్ధంగా చర్యలు తీసుకుని వారికి పూర్తి మద్దతు ఇవ్వబడుతుందని నమ్మకం కలిగేలా వివరించారు. ఈవ్‌టీజింగ్ చేసినవారు భారత న్యాయవ్యవస్థ ప్రకారం ఎలా శిక్షల పాలవుతారో స్పష్టంగా వివరించారు. విద్యార్థులు మాదకద్రవ్యాల వంటి వ్యసనాలకు లోనైతే వారు భయపడకుండా, ముందుగానే తమ టీచర్లు లేదా తల్లిదండ్రులకు తెలియజేసి, పోలీసులు ఏర్పాటు చేసిన కౌన్సిలింగ్ సెంటర్ల ద్వారా సకాలంలో చికిత్స అందించుకోవచ్చని తెలిపారు. అలాంటి బాధితుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని, ఇది వారి భవిష్యత్తును రక్షించడానికి తీసుకుంటున్న చర్యలలో భాగమని వివరించారు. ఈ అవగాహన సదస్సు అనంతరం స్కూల్ టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఇన్స్పెక్టర్‌ని ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో విద్యార్థుల భద్రత కోసం తీసుకుంటున్న చర్యలపట్ల ప్రశంసించారు.

# జూలై 10న 4వ జోన్‌లో బహిరంగ వేలం నిర్వహణ

విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 4వ జోన్‌లో పలు వాణిజ్య సముదాయాల దుకాణాలకు, ఒక కళ్యాణ మండపం, ఒక మార్కెట్, మెయిన్ ఆఫీ కాంటీన్‌నకు జూలై 10వ తేది ఉ.గం.11.00లకు బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగునని 4వ జోన్ జోనల్ కమిషనర్ ఎమ్.మల్లయ్య నాయుడు శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జివిఎంసి 4వ జోన్ (సూర్యబాగ్) పరిధిలో గల డైక్స్ ట్యాంక్ వాణిజ్య సముదాయం, జగదాంబ వాణిజ్య సముదాయం, పాత బస్‌స్టాండ్ దుకాణాములు, పద్మనగర్ వాణిజ్య సముదాయం, సూర్యబాగ్ వాణిజ్య సముదాయం, టి.ఎస్.ఆర్ వాణిజ్య సముదాయం, కనకలదిబ్బ వాణిజ్య సముదాయం, రెల్లివీధి వాణిజ్య సముదాయం, అంగడిదిబ్బ వాణిజ్య సముదాయంలలోని మిగిలిన దుకాణాలకు, జివిఎంసి మెయిన్ ఆఫీస్ కాంటీన్, అంబేద్కర్ కళ్యాణ మండపం, రెల్లివీధి రోడ్ సైడ్ ఫిష్ మార్కెట్లును 3 సంవత్సరముల కాల పరిమితికి గుత్తకు ఇచ్చేందుకు ఈనెల 10వ తారీఖు తేదీన ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ తెలిపారు. సదరు వేలంపాటలో పాల్గొనదలచిన వారు దరావత్తు సొమ్ము తదితర పూర్తి వివరాలకు 4వ జోనల్ కార్యాలయం పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్లు తెలిపారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 7/4/2025 11:58 PM Page 1






## నర్సీపట్నంలో అల్లూరి కాంస్య విగ్రహం ఆవిష్కరణ

**నర్సీపట్నం,జూలై 4,ప్రభాతవార్త**



క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో నర్సీపట్నం పెదబొడ్డేపల్లి మదుం వద్ద ఏర్పాటు చేసిన 9 అడుగుల అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రులు కందుల దుర్గేష్, కొల్లు రవీంద్ర, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆవిష్కరించారు. అనంతరం స్పీకర్ మాట్లాడుతూ అల్లూరి విగ్రహానికి ఎదురుగా వాటర్ ఫౌంటెన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. విగ్రహం వెనుక భాగంలో 50 అడుగుల ఎత్తులో జాతీయ జెండాను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ ప్రాంతాన్ని ఇకనుంచి అల్లూరి సీతారామరాజు సెంటర్ పిలవాలని, ప్రజలు తమ అడ్రెస్ కూడా అల్లూరి సీతారామరాజు సెంటర్గా పేర్కొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ పరిషత్ చెందిన ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.

## అల్లూరిని యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

**అనకాపల్లి, జూలై 4, ప్రభాత వార్త**



బ్రిటిష్ పాలకులను ఎదిరించి సాయుధ పోరాటం చేసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ను యువత ఆదర్శంగా తీసుకోవాలని మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్ అన్నారు. గూడ్స్ రోడ్డు జంక్షన్ లో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ స్వతంత్ర చరిత్రలో అతిపిన్న వయసులో ఒక మహోజ్వల శక్తిగా, సీతారామరాజు జరిపిన సాయుధ పోరాటం బ్రిటిష్ వారి గుండెల్లో దడ పుట్టించిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని స్వాతన్త్రం వస్తుందని నమ్మి దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కోట్ని రామకృష్ణ కాండ్రేగుల సత్యనారాయణ కుప్పిలి జగన్ బోడి వెంకటరావు కోట్ని రాంబాబు పిల్లా తారకేసు విల్లూరి రమణబాబు మల్ల గణేష్ పొలిమేర నాయుడు యలమంచిలి బంగారు రాజు కాండ్రేగుల జగదీష్ సూరిశెట్టి బల్లమ్మ కూరాకుల భారతి శ్రీకాకుళం గణపతి కాండ్రేగుల రవీంద్ర కాండ్రేగుల వెంకట సూరి జనసేన నాయకులు దాడి బుజ్జి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పలు సచివాలయాలను పరిశీలించిన ఎండిఓ దెందుకూరు సీతారామరాజు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని సిహెచ్ఎల్ పురం ఉపమాక సచివాలయాలను ఎండిఓ దెందుకూరి సీతారామరాజు శుక్రవారం పరిశీలించారు. ముందుగా సిహెచ్ఎల్ పురంలో శానిటేషన్ పనులను పరిశీలించిన ఆయన గ్రామంలో శుభ్రత పరిశుభ్రత పాటించాలని, ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఉపమాక అమలాపురం సచివాలయాన్ని తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించిన ఆయన పలు సూచనా చేశారు.

## ఎక్సైజ్ అధికారులను గుప్పెట్లో పెట్టుకున్న లిక్కర్ డాన్‌పరవాడ

**అనకాపల్లి, జూలై 4, ప్రభాతవార్త**



ఎక్సైజ్ అధికారులను గుప్పెట్లో పెట్టుకుని పరవాడలో నకిలీ మద్యం దందా చేస్తున్న లిక్కర్ డాన్ పై లోతైన విచారణ చేయాలని పరవాడ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వర్రి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వంలోనే పరవాడ కేంద్రంగా నకిలీ మద్యం దందా సాగుతూ వస్తుందని అన్నారు. ఇపుడు వెలుగులోకి వచ్చిన వ్యవహారాన్ని చల్లార్చే ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలిసింది అని అన్నారు. కీలక సూత్రధారుని తప్పించేందుకు ఎక్సైజ్ అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే నాణ్యమైన మద్యాన్ని తయారుచేసి ప్రజలకు అందిస్తుందని, ఇపుడు నకిలీ మద్యం తయారు తో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత వైసిపి ప్రభుత్వం లో గవర్నమెంట్ వైన్ షాపులకి లిక్కర్ డాన్ గా వ్యవహరించి పెద్ద బెల్ట్ షాపులు దందానే నడిపారని, ఎక్కడో బయట నుంచి వచ్చి పరవాడ గ్రామంలో తిష్ట వేసి స్థానిక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ కోట్లకు పడగలెత్తారని అన్నారు. బెల్ట్ షాపులకి 50 వేల నుంచి లక్ష రూపాయలు వరకూ అరువులు ఇస్తూ నా దగ్గర మద్యం తీసుకోకపోతే నా బాకీ నాకు చెల్లించండి అని బెదిరించడం, అలాగే వాళ్ళు ఎక్కడైనా మద్యం తెచ్చుకొని అమ్మితే ఎక్సైజ్ అధికారులతో దాడి చేయించి పట్టించడం చేస్తున్నారని అన్నారు. ఈ విధంగా బెల్ట్ షాపు నిర్వాహకులను గుప్పెట్లో పెట్టుకుని ఈ కల్తీ మద్యం దందా చేస్తున్నారని అన్నారు. ఎక్సైజ్ అధికారులతో ఈ డాన్ కు బంధువులు ఉండడం, కొంతమంది కి ముడుపులు చెల్లించడం చేస్తున్నారని, ఈ విషయాలపై పూర్తి స్థాయి లో దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## ముగిసిన వారాహి దీక్షలు

**నక్కపల్లి,(ప్రభాతవార్త**



నక్కపల్లి మండలం ఉపమాక శివాలయంలో ఆషాఢమాసం ప్రారంభం నుంచి ప్రారంభమైన వారాహి నవరాత్రి దీక్షలు శుక్రవారం రాత్రి తో ముగిశాయి. ఆలయ అర్చకులు వెలవలపల్లి మహేష్, సంతోష్ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. వారాహి అమ్మవారి అష్టోత్తర శతనామార్చన పూజలు చేశారు. మంత్రం అమ్మవారికి ప్రత్యేక హారతులు ఇచ్చారు. భక్తుల గోత్రనామాలతో ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మరమ్మతులకు గురైన వాటర్ ట్యాంకును పరిశీలించిన ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి, జూలై 4, ప్రభాతవార్త**

నియోజకవర్గం అచ్యుతాపురం మండలం దోసూరు ఎస్సీ కాలనీలో మరమతులకు గురైన వాటర్ ట్యాంకును ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా వాటర్ ట్యాంక్ కోసం అంచనా వేసి వెంటనే నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో పారిశుద్ధ్యం పరిశుభ్రతపై అధికారులు దృష్టి సారించాలని అన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## వంగవీటి రంగాకు ఘనంగా నివాళులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ప్రజా సేవకుడు, కాపు ఉద్యమ నేత స్వర్గీయ వంగవీటి రంగా 78వ జన్మదినోత్సవ సందర్భంగా మండలంలోని ఉద్దండపురం గ్రామంలో ఉన్న రంగా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కాపు ఉద్యమాల్లో తనకంటూ ఒక చరిత్ర కలిగిన వ్యక్తిని సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు అన్నారు. నివాళులర్పించిన వారిలో మాజీ సర్పంచ్ పొడగట్ల వెంకటరమణ, పేకేటి రాజు, బొడ్డ రాజు, తుమ్మల సత్యనారాయణ, తూము రాజు బాబు, తుమ్మల వెంకటరమణ, శ్యామ్ కిషోర్, ట్రాక్టర్ రాజు తదితరులు ఉన్నారు.

## స్ఫూర్తి, పోరాటపటిమకు అల్లూరి ఆదర్శం

**మాకవరపాలెం, జూలై 4, ప్రభాతవార్త**



విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పట్టుదల పోరాటపటిమ నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తారని శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు అన్నారు. ఈ మేరకు శుక్రవారం తాసిల్దార్ కార్యాలయ సమీపంలో మండల టిడిపి అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి 128వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. సందర్భంగా సర్పంచ్ రామునాయుడు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు నుంచి, పట్టుదల కార్యదీక్షత, పని పట్ల అంకితభావం నేటితరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మరి ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో బ్రిటిష్ వారి దాస్యశృంకాలు నుంచి విముక్తి కలిగించేందుకు గిరి పుత్రుడు తరఫున అలుపెరగని పోరాటం చేసిన యోధుడిగా అల్లూరి సీతారామరాజు స్థిరస్థాయిగా ప్రజల హృదయాలలో నిలిచిపోతారన్నారు. కార్యక్రమంలో ఆర్ వై పాత్రుడు మాట్లాడుతూ అల్లూరులోని ధైర్య సాహసాలు, అనుకున్నది సాధించాలన్న పట్టుదల నేటి తరానికి ఎంతో అవసరం అన్నారు. అదేవిధంగా డిప్యూటీ తాసిల్దార్ నూకరాజు రెవెన్యూ సిబ్బందితో కలిసి అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ సి. మోహన్ రావు ఆధ్వర్యంలో అల్లూరి జన్మదిన వేడుకలు ఇంజనీరింగ్ విద్యార్థులతో కలిసి జరుపుకున్నారు. తామరంలో గ్రామ పెద్దలు గొంతెన హరిబాబు ఆధ్వర్యంలో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి అల్లూరి స్ఫూర్తిని ఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రుత్తల జోగి పాత్రుడు, దుబాసి వెంకటగిరి, లాలం రాము, సిద్ధ బత్తుల శ్రీను,రుత్తల నాని, పైల విక్రమ్, పైల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరికి ఘనంగా నివాళులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని వేంపాడు గ్రామంలో క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నివాళులర్పించిన వారిలో గ్రామ పెద్దలు అయినంపూడి చిన పేర్రాజు (బాబు), మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు మణి రాజు ,ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, విజయరాజు, క్షత్రియ యూత్ సభ్యులు కల్లేపల్లి వెంకటపతి రాజు, అయినంపూడి సురేష్ రాజు, శ్రీను రాజు ,రవిరాజు, టీఎస్ ఎన్ రాజు, కల్లేపల్లి రామరాజు, చంద్రం, ఏపీ రాజు బాబ్జి ,క్షత్రియ యూత్ సభ్యులు డియల్ పురం క్షత్రియ యువజన సేవా సంఘం సభ్యులు , వేంపాడు పంచాయతీ కార్యదర్శి మజ్జి శ్రీను తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు

**కశింకోట,జూలై 4, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన కశింకోటలో గల ఆర్ ఈ సి ఎస్ లో ఏపీ ఈపీడీసీఎల్ ఈ ఈ ఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా రామకృష్ణ అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఇ సి ఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు

## గోవాడలో అల్లూరి జయంతి వేడుకలుపేదలకు వస్త్ర పంపిణీ

**చోడవరం, జూలై 4, ప్రభాతవార్త**



చోడవరం మండలం గోవాడ గ్రామంలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు శుక్రవారం వైసీపీ నాయకుడు ఏడువాక సత్య రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గోవాడ చక్కర కర్మాగారం మేనేజింగ్ డైరెక్టర్ ఎం వెంకటేశ్వరావు అల్లూరి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఏడువాక సత్యరావు గ్రామ ప్రజలు నివాళులర్పించారు.

## అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళులు..

**ఎలమంచిలి జూలై 04 ప్రభాతవార్త**



నియోజకవర్గ అచ్యుతాపురం మండలం మల్లవరం గ్రామంలో అల్లూరి సీతారామ రాజు 128వ జయంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు తెలుగు జాతిలో పుట్టడం మన అందరి పూర్వజన్మ సుకృతం అని అన్నారు. అల్లూరి పేరు చెబితే తెలుగు జాతి పులకరిస్తుందని, బ్రిటిషర్ల గుండెల్లో రైళ్లు పెరుగెత్తించిన వీర పుత్రుడు గిరిజనులకు పోడు వ్యవసాయం కోసం పోరాటం చేశారు. స్వేచ్ఛ కోసం పోరాటం చేశారు. యువత అల్లూరి సీతారామ రాజును ఆదర్శంగా తీసుకోవాలని 27 సంవత్సరాల వయసులో ప్రజల కోసం ప్రాణాలు త్యాగం చేశారని అని అన్నారు. కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద క్షత్రియ సేవా సంఘం తోపాటు మండల పరిషత్ అభివృద్ధి అధికారి దెందుకూరు సీతారామరాజుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. మండలంలో ఉన్న క్షత్రియ సేవా సంఘం సభ్యులతోపాటు ప్రముఖులు ఎండిఓ కార్యాలయం వద్ద ఉన్న అల్లూరి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ ,రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ ,మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి ,మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణి రాజు, పేర్రాజు( బాబు),అయినంపూడి అప్పలరాజు, విజయబాబు, అల్లూరి సీతారామరాజు,ఎంపీటీసీ కొండ్ర కాసులు తదితరులు మాట్లాడుతూ దేశానికి అల్లూరి సీతారామరాజు అందించిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన పాత్రను గుర్తు చేసుకున్నారు. ఆయన పోరాట పటిమ, దేశభక్తి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన బాటలో అందరూ నడిచి ఉత్తమ సమాజ స్థాపనలో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. అనంతరం తాసిల్దార్ ఆర్. నరసింహామూర్తి, దెందుకూరి సీతారామరాజు, గునుపూడి సర్పంచ్ అయినంపూడి చిన్న పేర్రాజు (బాబు),విశ్రాంత ఉపాధ్యాయులు బుద్ధరాజు దశరథరాజులను రామకృష్ణతో పాటు పలువురు సత్కరించారు.ఈ కార్యక్రమంలో గింజల లక్ష్మణరావు, అయినంపూడి సురేష్ రాజు, కొలుకులూరి సురేష్ వర్మ,ఎంపీటీసీ కుంచె మధు, పళ్ళ రాంబాబు, గింజల శ్రీనివాసరావు, టీఎస్ ఎన్ రాజు, గొర్ల గోవిందు, గంటా తిరుపతిరావు, సురకాసులు గోవిందు ,తల్లా భార్గవ్, సాదిరెడ్డి శ్రీను ,వెలగా శ్రీనివాసరావు, పొడగట్ల వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## వైభవంగా అల్లూరి128వ జయంతి వేడుకలు

**రాంబిల్లి ప్రభాతవార్త**



విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలను శుక్రవారం రాంబిల్లిలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటు భాజపా కార్యదర్శి బివిఎస్ వర్మ ముందుగా అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు అతి చిన్న వయసులోనే విప్లవ వీరుడు గిరిజన మన్య ప్రాంతంలో విప్లవ సైన్యాన్ని ఏర్పాటు చేసి పోరాటయోధుడిగా నిరంతరం బ్రిటిష్ వాళ్లను కంటిమీద కునుకు లేకుండా చేసి అదే గిరిజన మన్య ప్రాంతంలో ప్రాణాలు విడిచారు, అప్పుడు తను తిరిగిన ఈ ప్రాంతాన్ని అల్లూరి సీతారామరాజు(తిళీళి) జిల్లా అని కూడా నామకరణం చేసినారు, అలాంటి విప్లవకారుని ఆశయాలు కి అనుగుణంగా మనమందరం పాటుపడాలని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి పిన్నమరాజు కిషోర్ రాజు, బి వర్మ రాజు, గొట్టుముక్కల హుజూర్ చరణ్ రాజు, పిన్నమరాజు వెంకట వరహాల రాజు (బాబు )సిపిఎం జిల్లా ఉపాధ్యక్షుడు జి దేవుడు నాయుడు పాల్గొన్నారు.

## 80 వ వార్డులో తొలి అడుగు కార్యక్రమం

**అనకాపల్లి, జూలై 4, ప్రభాతవార్త**



ఏడాది పాలనలో సంక్షోభంలో కూడా సంక్షేమం అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వందేనని శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం చైర్మన్,బూత్ కన్వీనర్ బొడ్డేడ మురళి అన్నారు. పట్టణంలోని జీవీఎంసీ 80వ వార్డు 232 బూత్ కర్రివారి వీధి, వేపచెట్టు ప్రాంతంలో సువరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి వెళ్లి ఈఏడాది పాలనలో జరిగిన సంక్షేమం ప్రజలందరకు వివరించడం జరిగిందని మురళి అన్నారు. ఈ ప్రాంత ప్రజలందరూ కూటమి ప్రభుత్వం చాలా బాగుందని సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ కర్రి మల్లేశ్వరరావు, కర్రి నూకరాజు, కర్రి గంగాధర్,కర్రి సన్యాసి అప్పారావు, కర్రి సీత అప్పలనాయుడు, కర్రి శివాజీ జంగం అశోక్ పాల్గొన్నారు.

## తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న బుద్ద

**అనకాపల్లి, జూలై 4, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం తొలి సంవత్సరంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించడానికి మాజీ శాసన మండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు శుక్రవారం 84వ వార్డు చేపల బజారులో మత్స్యకారులు యోగ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాపారం ఎలా సాగుతుంది, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందుతున్నాయా, మీ పిల్లలు ఎంతమంది చదువుకుంటున్నారు వివరాలు అడిగి తెలుసుకుని తల్లికి వందనం స్కీములో 15000 రూపాయలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సముద్రంలో వేట నిషేధం సమయంలో మీ కుటుంబాల జీవన మృతికి 20000 రూపాయలు గతంలో కంటే పెంచి ఇస్తున్న విషయం మీకు తెలుసా అడిగిన సందర్భంగా మా ఖాతాలో ఇప్పటికే జమ అయ్యాయని, ముఖ్యమంత్రి చల్లగా ఉండాలని, అమ్మోరు తల్లికి మొక్కుతున్నామని తెలిపారు. మీ మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని చంద్రబాబు పవన్ కళ్యాణ్ లోకేష్ మీకు భరోసా కల్పిస్తారని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో బోడి వెంకటరావు కుప్పిలి జగన్ పిల్లా తారకేసు కాండ్రేగుల జగదీష్ శ్రీకాకుళం గణపతి రేబాక లోవరాజు రేబాక ఈశ్వర అప్పారావు సూరిశెట్టి బల్లమ్మ కాండ్రేగుల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కక్కిరాల, కె.విల జన్మదిన వేడుక

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ప్రముఖ వ్యాపారవేత్త ఆర్యవైశ్య పెద్దలు కక్కిరాల అప్పారావు ,మండల టిడిపి మాజీ అధికార ప్రతినిధి కర్రి వెంకట సత్యనారాయణ (కేవీ) ల జన్మదినోత్సవ సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు అభిమానులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో దేవవరపు కొండలరావు, మేడేటి శంకర్ ,పెద్దిరెడ్డి రమేష్, దేవర వెంకట సత్తయ్య, అల్లాడ సన్యాసిరావు ,మెకానిక్ లోవరాజు, దేవరపు లోవరాజు, కక్కిరాల సురేష్ సి హెచ్ ఆర్ ఎస్ ఎన్ .రామరాజు, నడిగట్ల అప్పన్న, నరేష్, సత్తిబాబు, సత్తికొండ బీసీ నాయకుడు కోసూరి శ్రీను తదితరులు ఉన్నారు.

## వంగవీటి రంగాకు ఘనంగా నివాళులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ప్రజా సేవకుడు, కాపు ఉద్యమ నేత స్వర్గీయ వంగవీటి రంగా 78వ జన్మదినోత్సవ సందర్భంగా మండలంలోని ఉపమాక లో ఉన్న రంగా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కాపుల్లో చైతన్యం తీసుకు వచ్చిన వ్యక్తి వంగవీటి రంగా అని మాజీ జడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు, కొప్పిశెట్టి బుజ్జి అన్నారు. నివాళులర్పించిన వారిలో సర్పంచ్ ప్రగడ వీరబాబు, కొప్పిశెట్టి వెంకటరమణ, జగదీష్ , దొరబాబు కొప్పిశెట్టి వాసు తదితరులు ఉన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని డి ఎల్ పురం గ్రామానికి చెందిన ఒక కుటుంబానికి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మ చొరవతో నాలుగు లక్షల ఇరవై వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు కావడంతో ఆ చెక్కును మాజీ మార్కెట్ డైరెక్టర్ గింజల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. గింజల రాము క్యాన్సర్ వ్యాధితో బాధపడి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసినదే ఆ మేరకు యువ నాయకులు గింజాల శ్రీనివాసరావు ప్రయత్నంతో రాము కుటుంబ సభ్యులను పరామర్శించి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా రాము కుటుంబ సభ్యులు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు అనితమ్మ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కొండ్ర కనకారావు, గ్రామ శాఖ అధ్యక్షులు గింజాల తాతలు, మత్స్యకార నాయకులు గరికిన సింహాద్రి, ఏడిద సత్యనారాయణ, కొల్లు గోవిందు, ధూళి హరిప్రసాద్ ,గంటుపల్లి చిన్నకాసులు, అల్లు సత్తిబాబు, తదితరులు ఉన్నారు .

## రాష్ట్రంలో చరిత్ర గలిగిన నాయకుడు వంగవీటి రంగా: "వీసం"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్రంలో తనకంటూ ఒక చరిత్రను సంపాదించుకున్న కాపు ఉద్యమనేత వంగవీటి మోహనరంగా అని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. స్వర్గీయ వంగవీటి రంగా 78వ జన్మదిన సందర్భంగా ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఈనాటికి ,ఏనాటికి రంగాన్ని ఏ ఒక్కరు మర్చిపోలేరని అటు రాజకీయ రంగంలోని ఇటు కాపు ఉద్యమంలోని తనకు ఒక చరిత్ర ఉందని, పేద వర్గాల్లో దేవుడని అన్నారు. ఆయనతో పాటు నివాళులర్పించిన వారిలో జడ్పిటిసి గోసలకాసులమ్మ, మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణి రాజు, సర్పంచ్ కొలుకులూరి సురేష్ వర్మ, తల్లా భార్గవ్, ఎంపిటిసి కొలనాటి బుజ్జి ,సాది రెడ్డి శ్రీను, గంట తిరుపతిరావు, పొడగట్ల వెంకటేశ్వరరావు , సూరకాసులు గోవిందు ,రావి చిన్ని, పక్కుర్తి రమణ, వార్డు అల్లాడ కొండబాబు, కొల్నాటి నానాజీ తదితరులు ఉన్నారు.




## బ్రిటిష్ పాలకుల గుండెల్లో సింహ స్వప్నం మన్యం వీరుడు అల్లూరి

**- రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**

**హుకుంపేట, జూలై 4, (ప్రభాతవార్త)**



బ్రిటిష్ పాలకుల గుండెల్లో సింహ స్వప్నమై స్వాతంత్ర పోరాటంలో తనకంటూ ప్రత్యేక స్థానం పొందిన మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు, తన మాతృభూమి కోసం ప్రాణాల సైతం అర్పించిన గొప్ప వీరుడని, రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గల అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల గుండెల్లో రైలు పరిగెత్తించి వారి గుండెల్లో సింహ స్వప్నంగా నిలిచిన గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతారామరాజని గిరిజన ప్రజల హక్కుల పక్షాన గిరిజనుల హక్కులకై పోరాడి మాతృభూమి స్వేచ్ఛ కోసం తన ప్రాణాన్ని అర్పించిన గొప్ప యోధుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు . స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలు సైతం అర్పించిన మహావీరుడు అల్లూరిని ఎప్పుడు మరువరాదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు,మండల ప్రధాన కార్యదర్శి సిర్గం సూర్యకాంతం,దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, అండిభ సర్పంచ్ తమర్ల సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ శశి భూషణం నాయుడు, టీడీపీ నాయకులు నరంజి ప్రసాద్, అప్పిబాబు,బత్తిరి రామారావు క్లస్టర్ ఇంచార్జి త్రినాథ్,మురళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అల్లూరి జయంతి వేడుక

**అరకు రూరల్, జూలై 4, (ప్రభాతవార్త)**



అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి వేడుక కళాశాల ప్రిన్సిపాల్ పట్నాసి చలపతిరావు ఆదేశాలమేరకు ఎన్ఎస్ఎస్ విభాగం మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ హిస్టరీ మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ తెలుగు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు, కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది అల్లూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పట్నాసి చలపతిరావు మాట్లాడుతూ విప్లవ వీరుడుగా ప్రసిద్ధిగాంచిన అల్లూరి సీతారామరాజుగారు 1897 జులై 4న జన్మించారని, భారత స్వతంత్ర చరిత్రలో అల్లూరి ఒక మహోజ్వల శక్తి అని, సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు అని అన్నారు. విద్యార్థులు అల్లూరి సీతారామరాజు ను స్ఫూర్తిగా తీసుకొని, యవ్వనాన్ని వృధా చేయకుండా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన అరకువేలి తహసీల్దార్ ఎం.వి.వి.ప్రసాద్ మాట్లాడుతూ సీతారామరాజు సొంత ఊరు మొగల్లు గ్రామం పాలకోడేరు మండలం పశ్చిమ గోదావరి జిల్లాలో ఉందని తెలియజేశారు, తల్లి నారాయణమ్మ , తండ్రి వెంకటరామరాజు అని, మన్యం కోసం బ్రిటిష్ వారితో పోరాడం వలన ఈయనను మన్యం వీరుడు అనే పేరు వచ్చిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి.పి.డి.సి సభ్యులు, దండకారణ్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీను బాబు,ఎంటరిత పట్నాసి శంకర్రావు, రెవెన్యూ సిబ్బంది మహదేవ్, పవన్ కళ్యాణ్, అల్లూరి సీతారామరాజు ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో భాగంగా అల్లూరి సీతారామరాజు వేషధారణ లో విద్యార్థి ప్రీతి అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె శశి కుమార్, సీనియర్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## మీకోసం పిజిఆర్ఎస్కు 121 వినతులు

**పాడేరు, జూలై 4, (ప్రభాతవార్త)**



మీకోసం పి జి ఆర్ ఎస్కు 121 వినతులు వచ్చాయి. సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, ట్రైనీ కలెక్టర్ సాహిత్, డి ఆర్ ఓ కె. పద్మలతలతో కలిసి మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు అందించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలల మరమ్మతులకు ప్రతిపాదనలు సమర్పించాలని ఇంజనీరింగ్, విద్యాశాఖ అధికారులకు సూచించారు. తల్లికి వందనం, బెడ్ డ్యాం మరమ్మతులు, తాగునీటి సదుపాయాలు, రహదారుల నిర్మాణం, ఉద్యోగ అవకాశాల కోసం వినతులు సమర్పించారు. రాజ వొమ్మంగి మండలం కొండపల్లి గ్రామానికి చెందిన కె. శ్రీవల్లి తల్లికి వందనం పథకాన్ని వర్తింప చేయాలని వినతిపత్రం సమర్పించారు. పాడేరు మండలం గుత్తులపుట్టు గ్రామానికి చెందిన కూడా వెంకట రమణ కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగానికి దరఖాస్తు చేసారు. హుకుంపేట మండలం ఒల్లా పంచాయతీ నిమ్మల పాడు గ్రామంలో ఖాళీగా ఉన్న ఆశా వర్కరు పోస్టులో నియమించాలని దరఖాస్తును అందజేసారు. పాడేరు మండలం సలుగు పంచాయతీ ఈదుల పాలెం ఎంపిపి పాఠశాలలో 43 మంది పిల్లలు ఉన్నారని పై కప్పు లీకేజ్ అవుతోందని మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు బి.రమణమ్మ, ఎం. రాజారావు వినతి పత్రం అందజేసారు. అనంతగిరి మండలం టోకూరు పంచాయతీ బిల్లి కంబవలస, జాకర వలస గ్రామాల చెక్ డ్యాం మరమ్మతులు చేపట్టి సాగునీరందించాలని కిల్లో టోకూరు సర్పంచ్ మోహన వినతిపత్రం సమర్పించారు. హుకుంపేట మండలం కామయ్యపేట గ్రామానికి చెందిన కిల్లో బిట్టిబాబు తన ఇద్దరు పిల్లలకు తల్లికి వందన మంజూరు చేయాలని కోరారు. హుకుంపేట మండలం బూరా మసి పంచాయతీ సీలంపుట్టు గ్రామానికి చెందిన పలువురు గిరిజనులు బి. పుష్పాలమ్మ, పి.పుష్పాంజలి, పి. పూర్ణమ్మ తదితరులు అటవీ హక్కు పత్రాల మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఎస్ డి సి ఎం వి ఎస్ . లోకేశ్వరరావు, జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీరావు, ట్రాన్స్కో ఎస్ ఇ ప్రసాద్, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందర బాబు, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ కె. వేణు గోపాల్, ఐటిడిఎ పరిపాలనాధికారి ఎం. హేమలత, వివిధ ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు కె. కవిత, ఎల్ డి ఎం మాతునాయుడు, ఎస్ ఎం ఐ డి ఇ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరికి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఘన నివాళి

**పాడేరు,జూలై4, (ప్రభాతవార్త)**



అల్లూరి సీతారామ రాజు జిల్లా పోలీసు కార్యాలయంలో అల్లూరి సీతారామ రాజు 128వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్.పి అమిత్ బర్దర్ అల్లూరి సీతారామ రాజు విగ్రహానికి పూలమాల వేసి హృదయ పూర్వక జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అల్లూరి చేసిన పోరాటాలను గురించి తెలియజేసి, సదరు పోరాటంలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడని, ఆయన ఆశయాలను కొనియాడారు, ఈ కార్యక్రమానికి పాడేరు డి.ఎస్.పి షేక్. షహబాజ్ మహ్మద్, ఇన్స్పెక్టర్లు బి.అప్పలనాయుడు, జి.సంజీవరావు, కె.రాము మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పోరాటయోధుడు అల్లూరి

- అల్లూరి స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి కృషి
- తెలుగు బిడ్డ..మన్యం ప్రజల గుండె చప్పుడు అల్లూరి
- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్

**పాడేరు,జూలై4, (ప్రభాతవార్త)**



అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు, మన్యం వీరుడు, బ్రిటిష్ పాలకులను ఎదిరించి సాయుధ పోరాటానికి ఆదివాసి ప్రజలను సంసిద్ధం చేసిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ అన్నారు. జూలై 04వ తేదీ శుక్రవారం విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరితో కలసి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లాకి అటువంటి మహనీయుని పేరు పెట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అల్లూరి సీతారామరాజు ఒక గొప్ప విప్లవయోధుడు, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. ప్రకృతిని కాపాడుకొని ఆ ప్రకృతిలో జీవించడం అలవాటు చేసుకున్న వారు గిరిజనులు అన్నారు. సమాజంలో జరుగుతున్న ప్రతిదీ అవగాహన కల్పించుకున్నారన్నారు. భావితరాలు పిల్లలకు అల్లూరి సీతారామ రాజు జీవిత చరిత్ర తెలియజేయడంతో పిల్లలు భవితరాల్లో ఒక నాయకుడుగా ఎదుగుతారన్నారు. పిల్లల్లో స్ఫూర్తి నింపాలన్నారు. అటువంటి మహనీయుని అడుగుజాడల్లో ముందుకు సాగుదామన్నారు. అల్లూరి తన జీవితం ద్వారా, ప్రజలకు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనేందుకు ఒక గొప్ప స్ఫూర్తిని అందించి, వారి హక్కుల కోసం, స్వాతంత్ర్య కోసం తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ మాట్లాడుతూ అల్లూరి సీతారామ రాజు ఒక వ్యక్తికాదు మహోన్నత శక్తి అన్నారు. అలాగే సహాయ కలెక్టర్ కె.చిరంజీవి నాగ వెంకట సాహిత్ మాట్లాడుతూ మన్యం వీరుడు పేరు వినగానే మనలో ఒక శక్తి పుడుతుందన్నారు. అతను ఒక వ్యక్తి కాదు ఒక ఆయుధం అన్నారు.మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి ప్రసంగించారు. వద్దే భాస్కర రావు మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజుపై గీతాలను అలాపించారు. అలాగే పాడేరు వివిధ పాఠశాలల్లో విద్యార్థి, విద్యార్థులు ఏకపాత్రాభినయం, సందేశం అందరిని అలరించింది. వీరికి జిల్లా కలెక్టర్, మాజీ శాసన సభ్యులు దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె పద్మలత, డ్వామా పిడి విద్యాసాగర్, పాడేరు మండల అధ్యక్షులు సోనారి రత్నకుమారి వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డుంబ్రిగుడలో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

**- బాలింతలు, చూలింతలకు పండ్లు, పంపిణీ**

**డుంబ్రిగుడరూరల్, జూలై 4, (ప్రభాతవార్త)**



బ్రిటిష్ వారిని గడగడ లాడించి బ్రిటిష్ గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన మన్యం వీరుడు అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను మండల కేంద్రంలో అల్లూరి యువజన సేవా సంఘం మండల అధ్యక్షుడు కే. సూర్య ప్రకాష్, కార్యదర్శి నవ సూర్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటాలపై తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎం. స్వామి కొనియాడారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలింతలు, చూలింతలకు, రోగులకు ఆరోగ్య అధికారి రాంబాబు చేతుల మీదగా అల్లూరి యువజన సేవా సంఘం పండ్లు పాలు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అల్లూరి మండల యువజన సేవా సంఘం సభ్యులు అరుణ్ రాజ్, ఉదయ్ స్వరం, బాలరాజు, సురేంద్ర, అభిషేక్, అభి, వికాస్ రాజ్, అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల చేతుల మీదుగా క్రికెట్ విజేతలకు నగదు బహుమతి

**- కొయ్యూరులో ఎంవివి స్మారక, అల్లూరి వర్ధంతి టోర్నమెంట్**

**కొయ్యూరు, జూలై 4, (ప్రభాతవార్త)**



దివంగత మాజీ ఎమ్మెల్యే ఎం వి వి సత్యనారాయణ జ్ఞాపకార్థం, మరియు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రథమ ద్వితీయ విజేతలకు శుక్రవారం జిసిసి మాజీ చైర్మన్ ఎం వి వి ప్రసాద్ సహకారంతో అసెంబ్లీ స్పీకర్, రాష్ట్ర మంత్రుల చేతుల మీదుగా నగదు బహుమతి అందించారు. ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్ మే 7న అల్లూరి సీతా రామరాజు వర్ధంతి రోజున ప్రారంభించగా, జూన్ 22న ముగిసింది. ఈ టోర్నమెంట్ జిసిసి మాజీ చైర్మన్ ఎం వి ప్రసాద్, మరియు అల్లూరి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో భాగంగా 42 టీములు పాల్గొనగా, అందులో రన్నర్స్ గా ఎంసీసీ పాడేరు, విన్నర్స్ గా సామర్ల కోట సచిన్ లెవెన్ జట్లు విజేతలుగా నిలిచారు. మొదటి బహుమతిగా రూ.50వేలు, రెండవ బహుమతిగా రూ.30వేలు నగదు బహుమతి నందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, వంగపూడి అనిత, కందుల దుర్గేష్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితర ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.

## అల్లూరి జయంతి వేడుకలు

**రాజవొమ్మంగి, జూలై 4, (ప్రభాతవార్త)**



మండల పరిషత్ లో అల్లూరి జయంతి వేడుకలను నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి ఎంపిపి గోము వెంకటలక్ష్మి పూలమాలలను వేశారు. గిరిజన ప్రజల స్వాతంత్రం అల్లూరి సీతారామరాజు పోరాటాలను ఎంపిపి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సమైక్య అధ్యక్షుడు మురళీ, ఎంపిటిసి కనిగిరి గంగదుర్గ, కనిగిరి వీరబాబు, వైస్సార్సీపీ అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ, ఆఫీసు సూపరిడెంట్ రత్నరాజు, మండల కో ఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సర్పంచ్ సవిరాల చంద్రుడు, మంతెన ముసలయ్య, కానెం బాబ్జీ, దుర్గా ప్రసాద్, సర్పంచ్ బుసరి సత్తిబాబు, ఈక శ్రీను పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ లో .మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ వాళ్ళ గుండెల్లో రైళ్లు పరిగట్టించి తెలుగుజాతి పౌరుష ప్రతాపాలను ప్రపంచానికి చాటిచెప్పిన అల్లూరి సీతారామరాజు ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని రాజువొమ్మంగి సీఐ ఎస్ సన్యాసినాయుడు,ఎస్ఐ ఈ నరసింహమూర్తి, టిడిపి జిల్లా నాయకులు డి శివరామరాజు చంద్రరాజు, పాత్రికేయులు టి వీర్రాజు, పి వెంకటేశ్వరరావు,పి రామరాజు,ఏ సూరిబాబు, పాల్గొన్నారు. అల్లూరి128వ జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో అల్లూరి విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులను అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హెచ్ఎం ఆదిలక్ష్మి పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు శివాజీ, బి రాజు,కృష్ణ వర్మ, స్థానిక పాత్రికేయులు ఎస్ రాజు, బద్రి, లక్ష్మణ్, అప్పారావు, బ్రహ్మాజీ, సతీష్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు

**చింతపల్లి జూలై 4 (ప్రభాతవార్త)**



స్వాతంత్ర్య ఉద్యమంలో అల్లూరి సీతారామరాజు పోరాట పటిమ చిరస్మరణీయమని స్థానిక ఎంపీపీ కోరాబు అనుషదేవి అన్నారు. శుక్రవారం మండలంలోని వివిధ పార్టీలు, సంఘాల నాయకులు, ఉద్యోగులు, విద్యార్థులు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో ఏడీఆర్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి, శాస్త్రవేత్తలు, పాత బస్ స్టాండ్లో తహసీల్దార్ టి. రామకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. వినోద్ బాబు, ఎస్సై వెంకటేశ్వరరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ, మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత, ఆదర్శ ప్రాదమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు యూపి నరసింహారావు, సీని యర్ ఉపాధ్యాయుడు చింతర్ల విద్యాసాగర్, వ్యవసాయ కార్యాలయం ఆవరణలో గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్, జిల్లా నాయకుడు పాంగి ధనుంజయ్, మండల కార్యదర్శి సాగిన చిరంజీవి అల్లూరి చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ కె. బయ్యపురెడ్డి, డాక్టర్ బాలహుస్సేన్రెడ్డి,డాక్టర్ వెంకటేశ్ బాబు, బీఎన్ సందీప్ నాయక్, జోగారావు, డిప్యూటీ ఎంపీడీ వో సీతామహాలక్ష్మి, వైసీపీనాయకులు జల్లి సుధాకర్, కంకిపాటి రామారావు, బూసరి కృష్ణ పాల్గొన్నారు.

## శతశాతం హాజరు తప్పనిసరి

**- జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు**

**డుంబ్రిగుడ రూరల్, జూలై 4, (ప్రభాతవార్త)**

ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శతశాతం నమోదయ్యేలా చూసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు అన్నారు. మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. ఉదయం 9:30లోపు ఖచ్చితంగా ముఖ ఆధారిత హాజరు నమోదు కావాలన్నారు. బడి బయట పిల్లలు, అయిదేళ్ల పిల్లలను శతశాతం బడిలో చేర్పించాలన్నారు. ఆధార్ అప్లోడ్ తప్పక చేయాలని ఆయన ఆదేశించారు. మండల విద్యాశాఖ అధికారి సుందర్రావు, సీఆర్పీలు నాగేంద్ర, ఎంఐసీ నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

**పాడేరు, జూలై 4, (ప్రభాతవార్త)**



విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి వేడుకలు ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానికి ఐటీడీఏ ఆవరణలో అల్లూరి పార్క్ వద్ద ఏర్పాటు చేసిన అల్లూరి విగ్రహనికి పూలమాలవేసి ఘనంగా నివాలులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మత్స్యరాస మణికుమారి,మాజీ జిల్లా చైర్మన్ వంజంగి కాంతమ్మ,తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్,సీనియర్ నాయకులు శోభ శ్రీను,పాడేరు మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ఉల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కడుపులో శిశువు మృతి

**రాజవొమ్మంగి, జూలై 04, (ప్రభాతవార్త)**

కడుపులో శిశువు మృతి చెందగా అపురేషన్ చేసి ఆమగశిశువును బయటకు వైద్యులు తీశారు. అమీనాబాద్ పంచాయితీ వనకరాయి గ్రామానికి చెందిన పసుపులేటి రాజ్యలక్ష్మి మూడో కాన్పు నిమిత్తం అమ్మగారింటికి వచ్చింది. ప్రసవ నొప్పులు రావ డంతో జడ్డంగి వైద్యాధికారి డా. నాగార్జున, స్టాఫనర్స్ నాగలక్ష్మి ప్రాథమిక వైద్యసేవలు చేసి నర్సీపట్నం ఆసుపత్రికి రిఫర్ చేయగా మార్గమధ్యంలో శిశువు అవయవాలు బయటకు రావడం జరిగిందని పిన్ని రాజ్యలక్ష్మి తెలిపారు. నర్సీపట్నం ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా అక్కడ ఆపు రేషన్ చేసి శిశువును బయటకు తీశారని పిన్ని తెలిపారు. ఆశ వర్కర్ ఉష వెంట ఉన్నారు.

## యంయల్ఏ ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి టీడిపి

**- జెకెసిటీ ఆధ్వర్యంలో బోర్ల డ్రిల్లింగును ప్రారంబించిన యం యల్ ఏ.**

**చింతూరు, జులై 4. (ప్రభాతవార్త)**



రంపచోడవరం యం యల్ ఏ మీరియాల శిరీష దేవి ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటి ఇంటికి టీ డి పి కార్యక్రమం నిర్వహించారు. అడ్డా తీగల, వై రామవరం మండలాల్లోని మారుమూల గ్రామాల్లో ఈ కార్యక్రమములో ఆమె పాల్గొన్నారు. టీ డి పి ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రంపచోడవరం నియోజకవర్గం లోని మారు మూల గ్రామాల్లో మంచి నీటి సమస్యలు ఉన్నాయని తెలుసుకున్న యం యల్ ఏ చింతూరుకు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, టీ డి పి నాయకులు డా :జమాల్ ఖాన్ సహకారం కోరారు. దాంతో స్పందించిన జమాల్ ఖాన్,జె కె సి టీ ట్రస్ట్ ద్వారా 15బోర్లు వేయటానికి హామీ ఇచ్చారు. శుక్రవారం యం యల్ ఏ చేతుల మీదుగా అడ్డాతీగల మండలం బొమ్మ పేట ఎస్ టీ కాలనీ లో బోరు నిర్మాణాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జమాల్ ఖాన్ వైద్యం, సేవ కార్యక్రమాల గురించి కొనియాడారు. ప్రజలు కూడా జమాల్ ఖాన్ సేవలు ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమములో తెలుగు యూవత అధ్యక్షులు మఠం భాస్కర్, డా :జమాల్ ఖాన్, యం డి జహంగీర్, ఎస్ కె యం జానీ, సా ల్మాన్ రాజు, జావీడ్, రసూల్ పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్లో పాడేరు ఎంసిసి క్రికెట్ క్లబ్ రెండో స్థానం

**- స్పీకర్ చేతుల మీదుగా 30 వేలు బహుమతి**

**పాడేరు,జూలై4, (ప్రభాతవార్త)**



అల్లూరి సీతారామరాజు 128వ జయంతి పురస్కరించుకొని కొయ్యూరు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో పాడేరు ఎం సి సి క్రికెట్ క్లబ్ రెండో స్థానంలో గెలుపొంది. మొదటి స్థానంలో శృంగవరపుకోట, ఈస్ట్ గోదావరి గెలుపొందారు. ఆంధ్ర రాష్ట్రం అసెంబ్లీ స్పీకర్ సిహెచ్అయ్య న్నపాత్రుడు, హోం మంత్రి అనిత,అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్,పర్యాటక శాఖ మంత్రి దుర్గేశ్, జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ చేతుల మీదగా 30,000 రూపాయలు నగదు బహుమతి టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు, కెప్టెన్ కే.నాగేంద్రబాబు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో వైస్ కెప్టెన్ కోటపాడు శేషు, సునీల్, మోనిక, సురేష్, కిరణ్, దీపక్, బాబి, సింహ క్రీడాకారులు పాల్గొన్నారు.

## గిరిజన సంఘం ఆధ్వర్యంలో అల్లురికి జయంతి వేడుకలు

**పాడేరు, జూలై 4, (ప్రభాతవార్త)**



అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేకంగా ఆదివాసి యువత ఉద్యమాలు నిర్వహించాలని ఆదివాసి గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి అప్పలనరస పిలుపునిచ్చారు. పాడేరు ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి పి. బల్ దేవ్ అధ్యకత ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల లేసి నవల అర్పించారు. ఈ కార్యక్రమం ఎస్. ఎఫ్. ఐ జిల్లా అధ్యక్షులు కార్తీక్, చిన్నరావు, కొర్ర బాలయ్య, కొర్ర నర్సయ్య శ్రీను కిల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరులో ఘనంగా అల్లూరి 128 వ జయంతి వేడుకలు

**కొయ్యూరు, జూలై 4, (ప్రభాతవార్త)**



మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండలంలోని మంప, రాజేంద్రపాలెం, మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర పోరాటంలో ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ సభలు విప్లవ గీతాలతో కార్యక్రమం కొనసాగించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు వక్తలు మాట్లాడుతూ... అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ పాలనలో గిరిజన హక్కుల కోసం పోరాడి గొప్ప యోధుడని అంతేకాకుండా గిరిజన హృదయాల్లో స్వాతంత్ర కాంక్షను నింపారని ఆయన త్యాగం యువతకు ఆదర్శం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిసిసి చైర్మన్ ఎం వివి ప్రసాద్, సిపిఎం నేత సూరిబాబు, రాజేంద్రపాలెం సర్పంచ్ పీట సింహాచలం, సాగిన సంజీవ్, బాచి, ఖాన్, మంప మాజీ ఎంపీటీసీ శివరామరాజు, కొయ్యూరు ఎంపీడీవో ప్రసాద్ రావు, పలువురు పంచాయతీ కార్యదర్శులు, మర్రిపాలెం మహిళ డిగ్రీ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొని 128 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

విజయనగరం వార్త
పార్వతీపురం మన్యం

# 'ఫసల్ బీమాయోజన'ను రైతులు వినియోగించుకోవాలి

**-మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**కోటబొమ్మాళి, జూలై 4, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్నందున ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపు నిచ్చారు. నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో సంబంధిత గోడపత్రికను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ప్రధాన ఉద్దేశం తుఫాను, కరువు, అకాల వర్షాల వంటి ప్రకృతి వైపరీత్యాల కారణం వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించేందుకు ఈ పంట బీమా పథకం ద్వారా నష్టాన్ని అంచనా వేసి సాగు చేసిన రైతులకు ఇన్సూరెన్స్ సౌకర్యం వర్తింపజేసి పరిహారం అందించనున్నట్లు తెలిపారు. ప్రధానంగా జిల్లాలో వరి(ధాన్యం), మొక్క జొన్న (మక్క) పంటల బీమా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ పథకం కింద రైతులకు సహజ ఉత్పత్తుల నుండి రక్షణ కల్పించేందుకు రైతులకు ఆర్థిక భరోసా అందివ్వనున్నట్లు తెలిపారు. రైతులు తక్కువ ప్రీమియం చెల్లించి అధిక బీమా రక్షణ పొందవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు గోవిందరావు, జగన్మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలను గుర్తించండి: రెవెన్యూ అధికారులను అచ్చెన్నాయుడు ఆదేశం

**కోటబొమ్మాళి, జూలై 4, ప్రభాతవార్త:** టెక్కలి నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలను గుర్తించి నివేదిక తమకు సమర్పించాలని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులకు సూచించారు. ఆయన శుక్రవారం నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రెవెన్యూ స్థలాలను గుర్తించాలని, ఆయా గ్రామాల్లో ఇల్లు స్థలం లేని నిరుపేదలకు పట్టాలు ఇచ్చేందుకు నివేదికలు తయారు చేయాలని ఆయన అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిధిలో గల తహసీల్దార్లు, ఆర్ఐలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన శాఖ మంత్రి దృష్టికి 'జిందాల్' భూనిర్వాసితుల సమస్యలు

**శృంగవరపుకోట, జూలై 4 ప్రభాతవార్త:** తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని బొడ్డవర ప్రాంతంలో ఉన్న జిందాల్ భూనిర్వాసితులు శుక్రవారం జిల్లా కేంద్రంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణికి ఒక వినతిపత్రం అందజేశారు.అల్యూమినియం పరిశ్రమ నిర్మిస్తామని 2007లో జిందాల్ సంస్థ తమ దగ్గర వేలాది ఎకరాలు తీసుకుని పరిశ్రమ ఏర్పాటు చేయకుండా మోసం చేసిందన్నారు.తమ సమస్యలు పరిష్కరించకుండా ఇప్పుడు తమ భూములలో ఎంఎస్ఎంఇ పార్కులను ఏర్పాటు చేస్తామని చెప్పడం సరికాదన్నారు.గతంలో పరిశ్రమ కోసం ఇచ్చిన భూములలో దాదాపు 80శాతం గిరిజన కుటుంబాలకు చెందినవేనని వివరించారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనువాసరావుకు కూడా భూనిర్వాసితులు సమస్యలు పరిష్కారం కోసం మద్దతుగా ఉండాలని కోరుతూ భూనిర్వాసితులు ఒక వినతిపత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరరావు, భూనిర్వాసితులు డి.శ్రీరాములు,టి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సింహాచల క్షేత్రంలో 'భజగోవిందం-800'

### నిర్విఘ్నంగా 15 సంవత్సరాల సుదీర్ఘప్రయాణం

**గజపతినగరం,జూలై 4, ప్రభాతవార్త:** గజపతినగరం పట్టణంలో 15 సంవత్సరాల క్రితం ఏర్పడిన భజగోవిందం కార్యక్రమ ఎపిసోడ్ ఈనెల 5వ తేదీ సోమవారం నాటికి 800 ఎపిసోడ్ కు చేరుకుంటుందని, ఈ కార్యక్రమాన్ని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింహాచలంలో నిర్వహించనున్నట్లు



నిర్వాహకులు వదలి శ్రీనివాస్, శ్రీరామ్, వేదుల భువనేశ్వర శర్మ తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ, తమ సుదీర్ఘ ప్రయాణాన్ని వివరించారు. 2010 మార్చి 16 శనివారం గజపతినగరం లో ఏర్పడిన భజగోవిందం బృందం నాటి నుంచి నేటి వరకు వివిధ గ్రామ, మండల, జిల్లా కేంద్రాల్లోని దేవాలయాల్లో విజయవంతంగా ప్రతి శనివారం భజగోవిందం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. స్వర్గీయ డాక్టర్ వదలి సూర్యనారాయణ, కామేశ్వరి దంపతులు చొరవతో ఏర్పడిన భజగోవిందం నిర్విఘ్నంగా ముందుకు సాగుతుందని, ఈనెల ఐదో తేదీన సింహాచల క్షేత్రంలో భజగోవిందం కార్యక్రమం నిర్వహించడం మహదానందమూగా ఉందని తెలిపారు. ఇప్పటివరకు 799 కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. నాడు 30 మంది సభ్యులతో ప్రారంభమైన ఈ బృందం ప్రస్తుతం 200 మందితో కొనసాగుతుందన్నారు. శ్రీ లలితా సమాజం, వాసవి సమాజం, సాయి సిద్ధార్థ కళాశాల యాజమాన్యం, భజగోవిందం సభ్యులు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ భజగోవిందం లో విష్ణు సహస్రనామాలు, లక్ష్మీ అష్టోత్తరాలు, గోవింద నామాలు, హరే రామ హరే కృష్ణ నామాలు, శ్రీరామ జయరామ నామాలు, ఆది కృత శ్రీరామ స్తుతి వంటి నామాలతో భజనలు నిర్వహిస్తున్నామన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధైన తిరుమల క్షేత్రంలో తదుపరి భజగోవిందం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ రెడ్డి చంద్రశేఖర్, లెంక రామారావు, తాళ్లపూడి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 'కూటమి' ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి: టిడిపి నేత రవిశేఖర్

**నెల్లిమర్ల, జూలై 4, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిశీలకుడు సువ్వాడ రవి శేఖర్ అన్నారు. మండలంలోని బొప్పడం, ఆలుగోలు గ్రామాల్లో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకుడు రవి శేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులతో మాట్లాడారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లదేనని ఆయన పేర్కొన్నారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, పార్టీ నాయకులు బొంతు వెంకటరమణ, నల్లం శ్రీనివాసరావు, బొంతు పరశురాం, కురిమినేని దివాకర్, కెల్ల నారాయణప్పల నాయుడు, బొమ్మిడి రాము, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జ్యూవెలరీ షాపు యజమాని కోలగట్ల గోపి అరెస్ట్

**సాలూరు,జూలై 4, ప్రభాతవార్త:** సాలూరు పట్టణంలో ప్రముఖ ఉపాధ్యాయుడు రంభ రజనీకాంత్ పై తప్పుడు కేసు పెట్టినందుకు కల్కి జూనియర్ షాప్ ఓనర్ కోలగట్ల. గోపాలరావు( గోపి)ని 41 నోటీసు ఇచ్చి పోలీసులు అరెస్టు చేశారు.అనంతరం అతని అల్లుడు మాదిటి సుధీర్ పూచికత్తుపై స్టేషన్ బెయిల్ మంజూరు చేసినట్లు పోలీసులు స్థానిక విలేక రులకు తెలిపారు. వివరాల్లోకి వెళితే సాలూరు పట్టణం లో ఎందరో పేద విద్యార్థులకు చదివిస్తూ అలాగే సంఘ సేవ చేస్తున్న మాస్టారు రంభ రజినీకాంత్ పై గతంలో కోలగట్ల గోపి టౌన్ పోలీసులను తప్పుదోవ పట్టిస్తూ కేసు పెట్టారు. అనంతరం రంభ రజనీకాంత్ పై తప్పుడు కేసు అని సాలూరు కోర్టులో తీర్పు రావడంతో ఆయన పై కేసు పెట్టిన గోపి పై ఐపీఎస్ 177 క్రింద చర్యలు తీసుకోవాలని కోర్టును ఆశ్రయించారు.దీంతో కోర్టువారి ఆదేశాల ప్రకారం 67/2025 నెంబర్ తో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.అలాగే ప్రాథమిక విచారణ అనంతరం కోలగట్ల గోపాలరావు (గోపి) ని అరెస్ట్ చేశారు.కాగా ఇలాగే తప్పుడు కేసులు పెట్టిన వారికి తగిన శిక్ష పడుతుందని ఈ కేసుతో రుజువైంది.

## విద్యార్థులకు స్కూలు కిట్లు పంపిణీ



**చీపురుపల్లి, జూలై 4, ప్రభాతవార్త:** చీపురుపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన స్కూలు కిట్లు యూనిఫాములను స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పంపిణీ చేశారు. నీటి సంఘం అధ్యక్షులు ఎలకల అప్పారావు, పాఠశాల ప్రధానో పాధ్యాయిని సుధారాణి సారధ్యంలో పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు మీసాల శ్రీనివాసరావు, ప్రసాద్ మాస్టర్, ఎంపీటీసీ కరణం చిన్నమనాయుడు, తెలుగుదేశం నాయకులు మోపాడు తేజ కోటి ఎలకల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 'క్రమ శిక్షణతో విద్య నభ్యసించాలి'

**రామభద్రపురం, జూలై 4, ప్రభాతవార్త:** విద్యార్థులు క్రమశిక్షణతో విద్యసభ్యసించాలని నాయుడువలస సర్పంచ్ నిడగంటి లక్ష్మి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం పాఠ శాలలో ప్రభుత్వం సరఫరాచేసిన ఏకరూప దుస్తులు, షూస్ లను పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు వేణు ఆంగ్లభాషా పాఠశాల సహా యకులు జె రాజు ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు జగదీశ్వరి ,రాజమ్మ, కృష్ణం నాయుడు పాల్గొన్నారు



## జూట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి: వెంకటేశ్వర్లు

**నెల్లిమర్ల,జూలై 4, ప్రభాతవార్త:** నెల్లిమర్ల జ్యూట్ మిల్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి ఐ యఫ్ టి యు నాయకత్వం కృషి చేసేందుకు సిద్ధంగా ఉందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు అన్నారు. నెల్లిమర్ల కార్మిక సంఘ (ఇఫ్టూ) కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు నామాల తిరుపతిరావు అధ్యక్షతన శుక్రవారం సదస్సు జరిగింది. ఐ ఎఫ్ టి యు మహిళా నాయకురాలు బి,గీత, సంఘం ప్రధాన కార్యదర్శి మద్దిల అప్పలనాయుడు, కార్మికులు పాల్గొన్నారు.

## 'తప్పుడు తడకలతో పాఠశాల వర్గీకరణ'

**కురుపాం,జూలై 4, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ,పదోన్నతులు ,బదిలీలు ,పాఠశాల వర్గీకరణ తప్పుల తడకలుగా జరిగాయని ఏ. పి. టి. ఎఫ్ పార్వతీపురం, విజయనగరం జిల్లాల గౌరవాధ్యక్షుడు బంకురు జోగినాయుడు ఆరోపించారు.శుక్రవారం శివన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించిన జోగినాయుడు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పాఠశాలను 9 రకాలుగా వర్గీకరించడం విద్యా హక్కు చట్టానికి వ్యతిరేకం అన్నారు.అంతేకాకుండా కొత్తగా సృష్టించిన 4693 పీ.స్ హెడ్మాస్టర్ పోస్టులలో 30 డిఎస్సీకి 70 పదోన్నతుల ద్వారా నింపాలన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు తగ్గుదలపై శాస్త్రీయ విశ్లేషణ

**-తాటిపూడి నీటిపై ఆందోళన అవసరం లేదు**
**-జడ్పీ సర్వ సభ్య సమావేశంలో మంత్రి కొండపల్లి**
**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గకుండా చర్యలు తీసుకోవాలి : జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు**

**విజయనగరం, జూలై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** గత ఏడాది కన్నా ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తగ్గుదలపై శాస్త్రీయంగా విశ్లేషణ జరగాలని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు, నాణ్యమైన ఆహారం, మెరుగైన సదుపాయాలతో పాటు నాణ్యమైన విద్యను ప్రభుత్వం అందిస్తోందని, ప్రతి విద్యార్థిపైన సుమారు 70వేల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేస్తోందని, అయినప్పటికీ నమోదు తగ్గడానికి గల కారణాలను విశ్లేషించుకోవాలని తెలిపారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో గత ఏడాది కన్నా ఈ ఏడాది సుమారు 8 వేల మంది తక్కువగా నమోదయ్యారని అయితే ఇంకా ఆఫ్ లైన్ అడ్మిషన్స్ ఉన్నాయని, వీటిని కలిపినా నమోదు తగ్గితే అందుకు గల కారణాలను గుర్తించాలని డీఈఓకు సూచించారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తగ్గడం ఆందోళన కలిగించే విషయమని, సంఖ్య తగ్గకుండా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందో తెలియజేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ స్పందిస్తూ అడ్మిషన్స్‌పై ఒక స్పెషల్ డ్రైవ్ తీసుకోనున్నామని, 5 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్క బాల బాలిక ఏదో ఒక పాఠశాలలో



ఉండేలా చూస్తున్నామని, బడి బయట పిల్లలు లేకుండా తగు చర్యలు తీసుకున్నామని, ఇప్పటికే ఐ.సి.డి.ఎస్ నుండి అంగన్వాడీ నుండి విడుదలైన వారి జాబితాలను సమర్పించాలని కోరడం జరిగిందని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ గత ప్రభుత్వం లో జి.ఓ వచ్చిందని, అయితే జిందాల్ సంస్థే స్వయంగా నీటిని సమకూర్చుకోవాలని, ప్రభుత్వం నీరందించాల్సి ఉంది కానీ తాటిపూడి నుండే అందించాలని స్పష్టంగా లేదని తెలిపారు. తాటిపూడి కేవలం రైతులకు నీరందించడానికే ఉద్దేశించిందని అన్నారు. బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన మాట్లాడుతూ ఏనుగుల దాడికి పంట పొలాలు పాడయ్యాయని, రైతుల బోరు బావులు, పైప్ లైన్లు దెబ్బ తిన్నాయని, వారికీ పరిహారం ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. కుంకి ఏనుగులు తెచ్చి ఏనుగుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపినందుకు డిప్యూటీ సి.ఎం. పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలను తెలిపారు. వ్యవసాయశాఖ చర్చలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం క్రింద 40 శాతం మంది లబ్ధిదారులకు అందడం లేదని, మ్యుటేషన్ జరగకపోవడం, 1 బి ఆధార్‌తో లింక్ కాకపోవడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పలువురు సభ్యులు తెలిపారు. చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎరువులు, విత్తనాలు ప్రభుత్వమే సరఫరా చేయాలని, రైతులకు సకాలంలో అందేలా చూడాలని కోరారు. వైద్యశాఖ చర్చలో భాగంగా మెడికల్ కళాశాల వద్దకు ఆసుపత్రిని తరలిస్తే ప్రజలకు దూరం అవుతుందని, అలాగే అటువైపు వెళ్లేందుకు రవాణా సౌకర్యం కూడా లేదని, కొన్ని విభాగాలను బోధనాసుపత్రి వద్ద ఏర్పాటు చేసి, పాత ఆసుపత్రినే అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి కొండపల్లి తెలిపారు. తొలుత జిల్లా పరిషత్ ఆవరణలో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్, పలువురు ప్రజా ప్రతినిధులు, రెండు జిల్లాల కలెక్టర్‌లు డా.బి.ఆర్.అంబేద్కర్, శ్యాం ప్రసాద్ తదితరులు నివాళుల ర్పించారు.ప్రభుత్వ విప్ తోయిక జగదీశ్వరి, శాసన సభ్యులు బోనేల రవిచంద్ర, లోకం నాగమధవి, డిసిసిబి, డీసీఎంఎస్, కాపు కార్పొరేషన్ చైర్మన్‌లు కిమిడి నాగార్జున, గొంప కృష్ణ, పాలవలస యశస్వి, రెండు జిల్లాల జెడ్పీటీసీలు, ఎంపీపీలు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం కృషి: ఎమ్మెల్యే లలితకుమారి



**శృంగవరపుకోట, జూలై 4, ప్రభాతవార్త:** రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు.శుక్రవారం ఎస్.కోట ఎంపీడీవో కార్యాలయంలో విజన్ 2047 కార్యక్రమం నిర్వహించారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో నడుస్తుందని పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలంగా ఉందన్నారు.అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరుతున్నామన్నారు.ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తదితరులు పాల్గొన్నారు.

## గోపాలరాజుకు ఎమ్మెల్యే బేబీనాయన సత్కారం

**గజపతినగరం,జూలై 4, ప్రభాతవార్త:** ఇటీవల ఏఎంసి చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పి.వి.వి గోపాలరాజును బొబ్బిలి శాసనసభ్యులు బేబీ నాయన శుక్రవారం సత్కరించారు. ప్రమాణ స్వీకార సమయంలో స్థానికంగా లేకపోవడంతో హాజరు కాలేకపోయిన ఎమ్మెల్యే బేబీ నాయన శుక్రవారం నేరుగా గోపాల రాజు ఇంటికి వచ్చి అభినందనలు తెలియజేస్తూ, దుస్సాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. టిడిపి నాయకులు శ్రీనరెడ్డి రాంకుమార్, వైకుంఠం ప్రదీప్ కుమార్, కోడి సతీష్, గేదెల ఈశ్వరరావు, బూడి మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదేశానుసారం విధులు నిర్వహించాలి

**గజపతినగరం,జూలై 4, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆదేశాలకు లోబడి ప్రతి ఒక్కరు విధులు సక్రమంగా నిర్వహించాలని మండల విద్యాశాఖ అధికారులు ఎస్. విమలమ్మ, బి.సాయి చక్రధర్ అన్నారు. శుక్రవారం ఎంఈఓ కార్యాలయంలో మండలంలో గల ప్రాథమిక ,ప్రాథమి కోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానో పాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. హాజరు విషయంలో విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలను వివరించారు. ఈనెల 10వ తేదీన నిర్వహించనున్న మెగా పేరెంట్స్ డే నిర్వహించాలని సూచించారు.ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యా యులు సిహెచ్ రమేష్ కుమార్, సన్యాసినాయుడు, నాగమణి,బంగారురాజు, ప్రధానో పాధ్యాయులు పాల్గొన్నారు.

## 'పారిశుద్ధ్య వ్యవస్థను పటిష్టం చేయాలి'

**నెల్లిమర్ల, జూలై 4, ప్రభాతవార్త:** గ్రామాల్లో పారిశుధ్య వ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి బివి సత్యనారాయణ సూచించారు. మండలంలోని కొండగుంపాం గ్రామంలో శుక్రవారం ఉదయం ఆయన పర్యటించారు. సర్పంచ్ పతివాడ అప్పన్న, ఎంపీడీవో రామకృష్ణారాజు, డిప్యూటీ ఎంపీడీవో జి శంకర్ జగన్నాథం, పంచాయతీ కార్యదర్శి తౌడు, సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులను నిలదీసిన ప్రజా ప్రతినిధులు

**పాచిపెంట,జూలై 4, ప్రభాతవార్త:** అర్హులైన, విద్యార్థులకు, తల్లికి వందనం పథకం వర్తింప చేయకపోవడంతో పలువురు ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులను సమావేశంలో ప్రశ్నలు వర్షం కురిపించారు.మండల కేంద్రమైన పాచిపెంట మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ బి ప్రమీల ఆధ్వర్యంలో జరిగింది. తొలుత వ్యవసాయ శాఖ అధికారి కొల్లి తిరుపతిరావు మాట్లాడారు. పలువురు ఏజెన్సీ గిరిజన ప్రజా ప్రతినిధులు ఎరువులు తమ రైతు భరోసా కేంద్రాల్లో సక్రమంగా అందడం లేదని వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఆయన స్పందిస్తూ, రైతు భరోసా కేంద్రాల్లో ప్రభుత్వం నుండి వచ్చిన వారి కోట ప్రకారం ఎరువులు భరోసా కేంద్రాలకు వచ్చినట్లు, బదులు ఇచ్చారు. ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఎంపీడీవో పాత్రో వైస్ ఎంపీపీలు కోరిపల్లి రవీంద్ర మీసాల నారాయణ, పాంచాలి సర్పంచ్ జి యుగంధర్, పాచిపెంట ఎంపీటీసీ సభ్యులు దండి ఏడుకొండలు, పి.ఉమామ హేశ్వరరావు, వైద్యాధికారులు శివకుమార్, సురేష్ చంద్రదేవ్, ఉద్యోగులు, పాల్గొన్నారు.



## 'విమానాశ్రయం పరిసర గ్రామాలకు తారురోడ్లు నిర్మించాలి'

**భోగాపురం, జూలై 4, ప్రభాతవార్త:** భోగాపురం మండలం కవులు వాడ, తుడెం గ్రామపంచాయతీ పరిధిలోని జమ్మయ్యపేట, చిన్న కవులు వాడ, పెద్ద కవులు వాడ, తూడెం గ్రామాలకు తక్షణమే తారు రోడ్లు నిర్మించాలని ఎంపీపీ ఉప్పాడ అనూష రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావును కోరారు. శుక్రవారం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ అనూష రెడ్డి మాట్లాడారు. పలు సమస్యలను సభ దృష్టికి తీసుకు వచ్చారు. దీనిపై స్పందించిన జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు రోడ్లను తారు రోడ్లగా మార్చేందుకు పంచా యతీరాజ్ ఇంజనీరింగ్ ఎస్ఇ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



## విద్యుత్ విజిలెన్స్ అధికారుల విచారణ

**మక్కువ,జూలై 4, ప్రభాతవార్త:** మండలంలోని వ్యవసాయ పంపుసెట్ల మంజూరు పై వచ్చిన ఫిర్యాదు మేరకు విద్యుత్ విజిలెన్స్ అధికారులు శుక్రవారం విచారణ చేపట్టారు. విజిలెన్స్ సిఐ కృష్ణ ఆధ్వర్యంలో తన విజిలెన్స్ బృందంతో కవిరిపల్లి, మార్కొండ పుట్టి, దెబ్బగడ్డ, కోన, బట్టి వలస తదితర గ్రామాలలో విచారణ చేపట్టారు.అవకతవకలు ఏమీ లేనట్లు సిఐ తెలిపారు. ముందస్తుగా ఆయా విద్యుత్ శాఖ ఎనర్జీ అసిస్టెంట్ ల ద్వారా రైతుల సమాచారం విజిలెన్స్ అధికారులు సేకరించడంతో ఏ విధమైన అక్రమాలు దొరికే ఆస్కారం లేకుండా సిబ్బంది రైతులు ద్వారా దిద్దుబాటు చర్యలు చేపట్టినట్లు ఎక్కడ అక్రమాలు బయటపడకుండా జాగ్రత్తలు పడినట్లు సమాచారం.

## 'క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి'

**గరివిడి, జూలై 4, ప్రభాతవార్త:** విద్యార్థులు క్రమశిక్షణ తో విద్యార్జన చేయాలని మాజీ ఎంపిపి కొనిసి కృష్ణం నాయు డు,గెడ్డపు వలస సర్పంచ్ తుమ్మగుంట సూరి నాయుడు అన్నా రు. గెడ్డపు వలస లో పాఠశాల విద్యార్థులకు కిట్స్‌ను పంపిణీ చేశారు.ఎస్ ఎం.సి చైర్మన్ శిరీష, కుమరాపు రమణ పాల్గొన్నారు.



## 15లోగా 'విజన్-2047 కాన్సెప్ట్ యాక్షన్ ప్లాన్'ను సిద్ధం చేయండి' : ఎమ్మెల్యే రంగారావు



**బొబ్బిలి, జూలై 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి 2047 కాన్సె ప్ట్ ప్రతి అధికారి తూచా తప్పకుండా పాటించాలని ఎమ్మెల్యే ఆర్‌విఎస్ కే కె రంగారావు అధికారులకు ఆదేశించారు .ఔత్సాహికులు ఎన్నారైలు కు ఈ కాన్సెప్ట్ తెలియజేసి వారి నుండి సహాయం తీసుకుని అభివృద్ధి విద్య వైద్యం తదితర అంశాలు ను దృష్టిలో పెట్టుకుని ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేసి 15 నాటికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు అనంతరం నియోజకవర్గంలో ఉన్న అగ్రికల్చర్ అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్ తహసిల్దార్ శ్రీను మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి, నాలుగు మండలాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు

### కేంద్ర మంత్రి, ఎమ్మెల్యే అసమర్ధత కారణంగానే..

## ఆమదాలవలస రైల్వే గూడ్స్‌షెడ్ తరలింపు: వైకాపా నేత 'చింతాడ' ఆరోపణ

**ఆమదాలవలస,జూలై 4, ప్రభాతవార్త ;** కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్వార్ధం అలాగే ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ చేతకానితనం ఫలితంగా ఆమదాలవలస రైల్వే గూడ్స్ షెడ్ హరిశ్చంద్రపురం కి తరలివెళ్ళిపోబోతోందని ఆమదాలవలస నియోజకవర్గ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చింతాడ రవికుమార్ ఆరోపించారు. ఆమదాలవలస వైసీపీ నియోజకవర్గ కార్యాలయంలో రవికుమార్ మాట్లాడుతూ రైల్వే గూడ్స్ షెడ్ పై ఆధారపడి 11 గ్రామాలకు చెందిన దాదాపు వెయ్యి కుటుంబాలు తరాలుగా జీవనం సాగిస్తున్నారని, ఆమదాలవలస లో మిగిలిన ఏకైక జీవనోపాధిని కూడా ఇప్పుడు కేంద్రమంత్రి తన కుటుంబ స్వార్ధం కోసం తరలించుకుపోతుంటే, ఎమ్మెల్యే కూన రవికుమార్ చోద్యం చూస్తూ ఇసుక అమ్ముకుంటున్నారని ఆరోపించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు పొడుగు శ్రీనివాసరావు, పొందూరు వైస్ ఎంపీపీ ప్రతినిధి వందాన సురపునాయుడు, వైసీపీ జిల్లా కార్యదర్శి పొన్నాడ చిన్నారావు, కొత్తవలస పంచాయతీ వైస్ సర్పంచ్ గురుగుబెల్లి అప్పలనాయుడు, సీర హరి,రాము, శ్రీరామ్, చిన్నబాబు, శ్రీను, గిరి పాల్గొన్నారు.



## తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**మెరకముడిదాం, జూలై 4, ప్రభాతవార్త:** మండలంలో రౌతు పేట మీదగా పెదబంటుపల్లి నుండి పతివాడపేట వరకు ఎం జీ ఆర్ ఈ జీ ఎస్. పథకంలో భాగంగా ఒక కోటి 65 లక్షల అంచనా విలువ కలిగిన తారు రోడ్డు నిర్మాణానికి చీపురుపల్లి శాసనసభ్యుడు కిమిడి కళా వెంకట్రావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. సభలో ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మేరకు సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా శత శాతం అమలపరుస్తున్న ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ సారధ్యంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ ఒక్కొక్కటి నెరవేర్చడం జరుగుతుందని అన్నారు.మండల పార్టీ అధ్యక్షులు తాడ్డి సన్యాసి నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోట్ల మోతిలాల్ నాయుడు, మండల అభివృద్ధి అధికారి జి భాస్కరరావు, మండల రెవెన్యూ తహసిల్దార్ సులోచన రాణి, పంచాయతీరాజ్ ఏఈ హరికృష్ణ, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి అందజేత



**బలిజిపేట, జూలై 4, ప్రభాతవార్త:** మండలంలో అరసాడ గ్రామానికి చెందిన అరసాడ లక్ష్మి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా విజయ్ చంద్ర స్పందించి సీఎం చంద్రబాబు నాయుడుకి వివరించారు. ఈమేరకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన 47 వేల రూపాయల చెక్కును శుక్రవారం అందజేశారు లబ్ధిదారులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి, బోనెలకు కృతజ్ఞతలు తెలిపారు. గుల్ల జనార్ధన్ రావు పాల్గొన్నారు.

## 'ఏఎన్ఎంలు స్థానికంగా నివాసం ఉండాలి'

**వేపాడ,జూలై 4, ప్రభాతవార్త:** నీలకంఠరాజపురం సచివాలయం ఏఎన్ఎం స్థానికంగా నివాసం ఉంటూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని గ్రామస్తులు కోరారు. శుక్రవారం సచివాలయం ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. స్థానిక ఏఎన్ఎం ఉదయం 9 నుండి సాయంత్రం ఐదు వరకు ఉంటూ వెళ్లిపోతున్నారని దీంతో రోగులు ఏ చిన్న అవసరం వచ్చినా తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఫిర్యాదు చేశారు.గ్రామ ఉపసర్పంచ్ కండిపల్లి పెదనాయుడు స్పందిస్తూ వైద్య సిబ్బంది రోగులను దృష్టిలో పెట్టుకుని సేవలు అందించాలని, సమయం చూస్తూ పనిచేయడం సరికాదని,పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు.గ్రామంలో సమస్యలను ప్రజల అవసరాల మేరకు నిధులు మంజూరు చేసి, పరిష్కరిస్తామని కార్యదర్శి కన్నంనాయుడు తెలిపారు. డిసిసిబి మాజీ చైర్మన్ వి వి చినరామునాయుడు, సర్పంచ్ గొటివాడ దేవి, మాజీ ఎంపీటీసీ వేచలపు జగ్గుబాబు, సచివాలయం సిబ్బంది, వార్డు మెంబర్లు పాల్గొన్నారు



## 'కార్పొరేట్ సంస్థలకు అమ్ముడుపోతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు'

**బొబ్బిలి, జూలై 4 ప్రభాతవార్త ;** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు అమ్ముడుపోయాయని గంట ప్రసాదం 12వ వర్ధంతి సభలో ఈటు రాష్ట్ర అధ్యక్షుడు పి ప్రసాద్ ఆరోపించారు. అప్పలనాయుడు,అన్నపూర్ణ పికేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ కొండారెడ్డి పీకేఎస్ మెరిగాను గోపాలరావు, లక్ష్మణరావు, గంటి ప్రసాదం కుటుంబ స్నేహ శ్రీలి రంప రాఘవరావు ,రిటైర్డ్ రైల్వే ఉన్నత అధికారి తదితరులు పాల్గొన్నారు.

## 'ఆ పాఠశాలపై దర్యాప్తు చేపట్టాలి'

**మక్కువ,జూలై 4, ప్రభాతవార్త:** విశ్వభారతి స్కూల్‌పై దర్యాప్తు నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవికుమార్ అన్నారు. స్మార్ట్ క్లాస్, ఐ సి ఎస్ ఈ, సీబీఎస్సీ స్టేట్ బోర్డ్ కరికులం అని బ్యానర్ లో ప్రచారం చేసుకుంటు న్నారని అన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి హరి కృష్ణ,దుర్గ ప్రసాద్,వికాస్,చరణ్,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

05-07Pg7exHMNWJQE.qxd:05-07Pg7exHMNWJQE.qxd 1/1/02 6:47 AM Page 1



# గొప్ప రాజనీతిజ్ఞుడు రోశయ్య

## రోశయ్య 92వ జయంతి సభలో శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి

## యువ రాజకీయ నాయకులు రోశయ్యను ఆదర్శంగా తీసుకోవాలి: స్పీకర్ ప్రసాద్‌కుమార్

## పాలనలో ఆరితేరిన నేత : చాగంటి




చాగంటి కోటేశ్వరరావును సన్మానిస్తున్న సుఖేందర్‌రెడ్డి, ప్రసాద్‌కుమార్, శ్రీధర్‌బాబు, కృష్ణారావు, పొన్నం, కెవిపి, మామిడి హరికృష్ణ, శివసుబ్బారావు, దామోదర్‌గుప్తా తదితరులు




రోశయ్యకు ఘన నివాళులర్పిస్తున్న సుఖేందర్‌రెడ్డి, ప్రసాద్‌కుమార్, శ్రీధర్‌బాబు, కృష్ణారావు, పొన్నం, కెవిపి, విజయలక్ష్మి, మామిడి హరికృష్ణ, సుజాత, శివసుబ్బారావు తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జూలై 4, ప్రభాతవార్త :** రోశయ్య మాట్లాడితే ఇంకా వినాలన్న భాషాప్రావీణ్యం, చెప్పే విషయాల్లో గొప్ప రాజకీయ చతురత ప్రస్ఫుటమౌతుందని, ఆయన ప్రసంగాలు నేటితరానికి స్ఫూర్తిదాయకమని తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రాలు విడిపోయినా తెలుగుజాతంతా ఒక్కటే... అన్నదమ్ముల్లా కలిసే ఉందామని పిలుపునిచ్చారని తెలిపారు. రోశయ్య జయంతిని అధికారికంగా నిర్వ హించ డమంటే విధానాలు సిద్ధాంతాలు వేర్వేరైనా మనిషిని మనిషి గౌర వించుకోవాలని, తెలంగాణ ప్రజల మనోభావాలు, ప్రేమాభిమానాలను, ఇచ్చే గౌరవాన్ని అర్థం చేసుకోవాలన్నారు. చివరిగా రోశయ్య ఆంతర్యాన్ని ఆవిష్క రించారు. అస్థవ్యస్థమైపోతున్న నేటి రాజకీయాల్లో యువ రాజకీయ నాయకులు రోశయ్యను ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన వద్దనుండి తానెన్నో విషయాలు నేర్చుకున్నానని తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, కొణిజేటి రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ నిర్వహణలో శుక్రవారం రవీంద్ర భారతిలో ప్రభుత్వపరంగా కొణిజేటి రోశయ్య 92 జయంతి, ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు ఘనసత్కార కార్యక్రమాలు వైభ వోపేతంగా జరి గాయి. ప్రభుత్వం అధికారికంగా తొలిసారి నిర్వహించిన కొణిజేటి రోశయ్య 92వ జయంతికి ముఖ్యఅతిథులుగా గుత్తా సుఖేందర్‌రెడ్డి, గడ్డం ప్రసాద్‌కుమార్‌లు, విశిష్ట అతిథులు రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు వివేక్, కెవిపి.రామచంద్రరావు, డా. సముద్రాల వేణు గోపాలాచారి, ఆత్మీయ అతిథులు డా. అలేఖ్య పుంజాల, జి.వి.వెన్నెల, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, కోలేటి దామోదర్‌గుప్తా, ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, కల్వ సుజాత, ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు, ట్రస్టీలు కొణిజేటి శివసుబ్బారావు, కొణిజేటి శ్రీమన్నారాయణమూర్తి, పైడా కృష్ణప్రసాద్, సభ్యులు కొణిజేటి అనిరుధ్, అమరవాది లక్ష్మీనారాయణ, కొణిజేటి హర్ష, సీల్‌వెల్ సీఎండి బండారు సుబ్బారావు తదితరులు పాల్గొని రోశయ్య ఫోటోగ్యాలరీని దర్శించిన రోశయ్య చిత్రపటానికి పుష్పాంజలితో ఘననివాళులర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రోశయ్య జీవితం అందరికీ ఆదర్శనీయమని, సహమంత్రులుగా ప్రజల కోసం బాగా పనిచేయాలని ప్రోత్సహిస్తూ ముందుకు నడిపేవారని, ఆ బాటలోనే తాము నడుస్తున్నాం... నడుస్తామని, యువతరం కూడా ఆయన చూపిన బాటలో నడవాలని సూచించారు. ముందుగా డా. మామిడి హరికృష్ణ స్వాగతోపన్యాసంలో రోశయ్య స్ఫూర్తి మన గుండెల్లో మనస్సులో నిలుపుకొని ఆయన ఏ విలువలు, లక్ష్యాల కోసం, ప్రభుత్వాలు అమలుచేసే అన్ని ఆర్థిక విధానాల అంతిమలక్ష్యం మానవాభివృద్ధియే కావాలని పరితపించారో దాన్ని సఫలీకృతం చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రతీఒక్కరి రోశయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, రాజకీయాల్లో విభిన్న అత్యున్నత పదవులను నిర్వహించి వాటికే వన్నెతెచ్చిన రాజకీయ చతురుడు, పరిపాల నాదక్షుడని ఆర్థికశాఖ మంత్రిగా ఆయన 16 పర్యాయాలు రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ప్రభుత్వానికి ధర్మకర్తగా, భవిష్యత్ తరాలకు మార్గదర్శకుడుగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ ప్రజాప్రభుత్వం రోశయ్యను సముచి తంగా గౌరవించుకొనే విధంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సూచనలమేరకు ప్రముఖ లకిడీకాపూల్ కూడలిలో రోశయ్య కాంస్య విగ్రహం ఆవిష్కరించడం, ఆయన్ను ఆదర్శంగా తీసుకోవడం, ఇకనుండి ఆయన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం జరుగు తుందని స్పష్టం చేశారు. రోశయ్య కుమారుడు శివసుబ్బారావు అతిస్వల్పం కాలంలో లకిడీకాపూల్ కూడలిలో రోశయ్య కాంస్య విగ్రహం ఏర్పాటు, ప్రభుత్వ ప్రకృతి వైద్యలయానికి రోశయ్య పేరుపెట్టడం, ప్రతీ సంవత్స రం ఆయన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించి రోశయ్య తెలుగుజాతి గుండెల్లో కలకాలం నిలిచిపోయేలా కృషిచేసినందుకు కృతజ్ఞతాభినందనలు తెలిపారు. చివరిగా చాగంటి కోట శ్వరరావును అతిథులంతా కలిసి ఘనంగా సత్కరించారు. తదుపరి చాగంటి కోటేశ్వరరావు తన స్పందనలో ఆజ న్మాంతం తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ముఖ్య మంత్రిగా, గవర్నరుగా, గొప్ప రాజకీయ దురంధరుడిగా కొణిజేటి రోశయ్య వన్నెకెక్కారని అన్నారు.



# స్వామివారి సేవలో సుప్రీంకోర్టు జడ్జి సూర్యకాంత్

## పూర్ణకుంభ స్వాగతం పలికిన అర్చక స్వాములు

## లక్ష్మీనరసింహాస్వామివారిని దర్శించుకోవడం అదృష్టం :సుప్రీంకోర్టు న్యాయమూర్తి సూర్యకాంత్

**యాదగిరిగుట్ట, జూలై 4, ప్రభాతవార్త:** అత్యంత శక్తివంతమైన దైవిక క్షేత్రంలో ఒకటైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి క్షేత్రంలో దర్శించి పాంచనారసింహస్వామి వారి ఆశీస్సులు పొందడం తన అదృష్టమని సుప్రీంకోర్టు న్యాయమూర్తి సూర్యకాంత్ అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని ఆయన దర్శించుకున్న అనంతరం మాట్లాడారు. ఆలయ నిర్మాణము సాంప్రదాయంలో నిర్వహణ పారిశుభ్రత అద్భుతంగా ఉందని ప్రశంసించారు. శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన కోరుకుంటున్నట్టు చెప్పారు. అంతకుముందు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారిని శుక్రవారం సుప్రీంకోర్టు జడ్జీ జస్టిస్ సూర్యకాంత్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జడ్జిని ఆలయ ఈవో, కమిషనర్ ఎస్. వెంకట్రావ్ ఆధ్వర్యములో దర్శన, ఆశీర్వచన ఏర్పాట్లు గావించారు. పూర్ణకుంభం స్వాగతం పలికిన ఆలయ అర్చకులు ఆలయంలోకి సాంప్రదాయంగా అర్చకులు మంత్రోచ్చారణలు చేయగా అధికారులు స్వాగతం పలికారు. మొదటగా ధ్వజస్తంభం వద్ద దర్శనం చేసుకున్న జడ్జి, ప్రధాన ఆలయంలోని స్వయంభుల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు గోత్రనామార్చనలు సువర్ణ పుష్పార్చనలతో జడ్జికి ప్రత్యేక పూజలు జరిపారు. శ్రీ స్వామివారి విశేష శాలువా పూలదండతో సత్కరించారు. ఆలయముఖ మంటపంలో వేదాశీర్వచనం చేసిన వేద పండితులు తీర్థ ప్రసాదాలు అందజేయగా, స్వామి వారి చిత్రపటం,లడ్డు ప్రసాదం ఆలయ ఈఓ వెంకట్రావు అందజేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి తో పాటు నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ భరత్ పరషార్, తెలంగాణ లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు పంచాక్షరి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జయరాజు, పిసిపి ఆకాంక్ష, జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి మాధవి లత యాదగిరిగుట్ట జూనియర్ సివిల్ జడ్జి చండీశ్వరి అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆర్డిఓ కృష్ణారెడ్డి దేవస్థాన డీఈవో దోర్బల భాస్కరశర్మ పాల్గొన్నారు.

# ఖనిజాల ఉత్పత్తిలో అత్యాధునిక సాంకేతికత

## సింగిల్ విండో ద్వారా లీజు రెన్యువల్స్

## ప్రపంచ మైనింగ్ సదస్సులో కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జూలై 4, ప్రభాతవార్త :** అత్యాధునిక సాంకేతి కత వినియోగించి ఖనిజాలు ఉత్పత్తి చేయబోతున్నామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు ఈ ఖనిజాల ఉత్పత్తిలో కోల్ ఇండియా కీలక పోషి స్తోందని చెప్పారు. హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వ హించిన ప్రపంచ మైనింగ్ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ అంతర్జాతీయ సదస్సులో మంత్రి కాపర్ విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశారు. అనంతరం ఉత్తమ మైన్ క్లోజర్ పద్ధతుల ద్వారా స్థిరమైన మరియు బాధ్యతాయుతమైన మైనింగ్‌పై ఈ సదస్సులో చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆత్మ నిర్భర్ భారత్ కింద ఖనిజ ఉత్పత్తికి కోల్ ఇండియా అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. స్థానికుల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా కోల్ ఇండియా చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఖనిజాల తవ్వకంలో పారదర్శంగా వ్యవహరిస్తోందని తెలిపారు. 500 మినరల్ బ్లాక్స్‌కు సంబంధించిన లీజ్ రెన్యువల్ సులభతరం అవుతోందని చెప్పారు. ఈ లీజ్ రెన్యూవల్స్ నిమిత్తం సింగిల్ విండో సిస్టం అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. దీంతో అరుదైన ఖనిజాల ఉత్పత్తిలోకి కూడా కోల్ ఇండియా అడుగుపెట్టిందని చెప్పారు. భారతదేశ ఇంధన పరివర్తన, మౌలిక సదు పాయాల వృద్ధి మరియు విద్యుత్ వాహనాలు, సౌరశక్తి వంటి పర్యావరణ అనుకూల సాంకేతికతలకు అవసరమైన రాగి తదితర గనులపై దృష్టిసారించినట్లు పేర్కొన్నారు. ముడి పదార్థాల భద్రతను నిర్ధారిస్తూ పెరుగుతున్న దేశీయ డిమాండ్‌ను తీర్చడానికి విజన్ డాక్యుమెంట్ దీర్ఘకాలిక వ్యూహాన్ని అందిస్తుందని ఆయన వెల్లడించారు. హిందూస్తాన్ కాపర్ లిమిటెడ్, హిందాలకో ఇండస్ట్రీస్ లిమిటెడ్, కచ్ కాపర్ లిమిటెడ్, వేదాంత



లిమిటెడ్, ఇండో ఆసియా కాపర్ లిమిటెడ్, లోహమ్ వంటి కీలక వాటాదారులతో పాటు, ఇండియన్ ప్రైమరీ కాపర్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ మరియు ఇంటర్నేషనల్ కాపర్ అసోసియేషన్ వంటి పరిశ్రమ సంఘాలతో విస్తృత శ్రేణి సంప్రదింపుల ద్వారా ఈ డాక్యుమెంట్ అభివృద్ధి చేయబడిందని వివరించారు. 2047 నాటికి డిమాండ్ ఆరు రెట్లు పెరుగుతుందని కాపర్ విజన్ డాక్యుమెంట్ అంచనా వేస్తుందన్నారు. అలాగే 2030 నాటికి సంవత్సరానికి 5 మిలియన్ టన్నుల కరిగించే మరియు శుద్ధి చేసే సామర్థ్యాన్ని జోడించే ప్రణాళికలకు రూపకల్పన జరుగుతోందని వివరించారు. ఇది ప్రపంచ భాగస్వామ్యాల ద్వారా విదేశీ ఖనిజ ఆస్తులను భద్రపరచడం ద్వారా ద్వితీయ శుద్ధిని పెంచడం, దేశీయ రీసైక్లింగ్‌ను మెరుగుపరచడం, బహిరంగ మార్కెట్ దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడంపై దృష్టి పెడుతునట్లు వెల్లడించారు.

# డాక్టర్‌డే నాడు జరిగిన దాడిని ఖండించిన జూనియర్ వైద్యులు

**హైదరాబాద్ (గోషామహల్), జూలై 4, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలో చల్మెడ ఆనందరావుపై మెడికల్ కాలేజ్‌లో మెడికోలపై జరిగిన దాడిని తెలంగాణ జూనియర్ డాక్టర్ అసోసియేషన్స్ ఖండించింది. తమకు రావాల్సిన స్టైఫండ్ కోసం శాంతియుతంగా నిరసన చేస్తున్న హౌస్ సర్జన్‌లపై కళాశాల యాజమాన్యం పోలీసులతో దౌర్జన్యం చేయిందని తెలంగాణ జూనియర్ డాక్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అజయ్‌కుమార్‌గౌడ్ అన్నారు.

హైదరాబాద్ కోఠి మెడికల్ కళాశాల ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెడికోలు, చేసిన సర్వీస్‌కు చెల్లించాల్సిన స్టైపండ్‌ను కళాశాల యాజమాన్యం ఇవ్వకపోవడం వల్లే వాళ్లు ఆందో ళనకు దిగినట్లు చెప్పారు. పోలీసులు మెడికోలపై దుర్భాషలు ఆడుతూ,లాఠీచార్జ్ చేసేందుకు యత్నించారన్నారు. స్టైఫండ్ కోసం ప్రశ్నించిన 64మందిన్ని సస్పెండ్ చేశారని పేర్కొన్నారు.వారి హక్కుల కోసం పోరాడితేప్రైవేట్ మెడికల్ కళాశాల యాజమాన్యాలు పోలీసులను పెట్టించి జూనియర్ డాక్టర్స్‌పై దాడులు చేయించడం ఎంత వరకు సమంజసమన్ని ప్రశ్నించారు. త్వరలోనే ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి సమస్యను వివరిస్తామన్నారు. ఈసమావేశంలో జూడా అధ్యక్షులు ఐజాక్‌న్యూటన్,ఉపాధ్యక్షులు గిరిప్రసాద్,డాక్టర్ సందీప్, ఉస్మానియా మెడికల్ కళాశాల అధ్యక్షులు డాక్టర్ అవినాష్‌రెడ్డి,వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ సిఎం రోశయ్య వివాదరహితుడు

## ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే

## గాంధీభవన్‌లో రోశయ్య చిత్రపటానికి నివాళులు

**హైదరాబాద్, జూలై 4, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి రోశయ్య వివాద రహితుడు ప్రాంతీయ సరిహద్దులు లేని గొప్పవ్యక్తి అని ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్, రాష్ట్ర వ్యవ హారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాజీముఖ్యమంత్రి రోశయ్య జయంతి ఘనంగా జరిపారు. మాజీ ముఖ్యమంత్రి రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిం చారు. రోశయ్య గొప్ప రాజకీయవేత్త అని కొనియాడారు.

# బిసి రిజర్వేషన్లు పెంచాకే స్థానిక ఎన్నిక నిర్వహించాలి

## బిసి రిజర్వేషన్ల పెంపు కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచాలి

## మల్లికార్జునఖర్గేతో బిసి సంఘాల భేటీ

**హైదరాబాద్, జూలై 4, ప్రభాతవార్త:** బిసి రిజర్వేషన్ కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచుతామని ఐఎసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే తెలిపారు. శుక్రవారం బిసిసంఘాల నేత జాజుల శ్రీనివాస్‌గౌడ్‌తో ఎఐసిసి చీఫ్ ఖర్గే సమావేశమైనారు. ఈ సంద ర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం బిసి రిజర్వేషన్లు 42 పెంచుతూ కేంద్రానికి పంపించిన బిల్లును చట్ట రూపంలో దాల్చడానికి జాతీయస్థాయిలో కేంద్రం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని సూచించారు. బిసి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచిన తర్వాతనే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని శ్రీనివాస్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు. అఖిలపక్షాన్ని కేంద్రంకు తీసుకొని వెళ్ళేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వంలో జనాభా ప్రకారం నామినేటెడ్ పోస్టులు, ప్రభుత్వ కీలక పదవులలో, బిసిలకు జనాభా ప్రకారం కేటాయించాలన్నారు బిసిలకు ఉపముఖ్యమంత్రి తో పాటు మరో ఇద్దరు బిసిలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించాల న్నారు. దేశవ్యాప్తంగా కులగనన కేంద్ర ప్రభుత్వం నిర్వ హించిన తర్వాత జనాభా దామస్ ప్రకారం బిసి రిజర్వేషన్లు పెంచాలని, దేశంలోని సామాజిక రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని ఎత్తివేయాలని, మహిళా బిల్లులో బిసి మహిళలకు సపోర్టు కల్పించాలని,బిసిలకు చట్టసభలో రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, ఇందుకోసం దేశవ్యాప్తంగా యుపిఎ పార్టీల పక్షాన పోరాడాలని మల్లికార్జున ఖర్గేను జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, మాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్, ప్రొఫెసర్ బాగయ్యా, కుల్కచర్ల శ్రీనివాస్, తాటికొండ విక్రమ్ గౌడ్, కనకాల శ్యాంకుర్మా, గొడుగు మహేష్ యాదవ్,ఈడిగ శ్రీనివాస్ గౌడ్, నరేష్ ప్రజాపతి, జాజుల లింగ గౌడ్, సంధ్య, సమతా యాదవ్, గూడూరు భాస్కర్, గంగిరెద్దుల నరసింహా, పాను గంటి విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు

# 2 కేసుల్లో నాలుగు కిలోలకుపైగా గంజాయిని పట్టుకున్న ఎక్సైజ్ సిబ్బంది

**హైదరాబాద్, జూలై 4, ప్రభాతవార్త:** సరూర్‌నగర్ ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో హల్మ్‌స్‌గూడ ప్రాంతంలో సాబావత్ హనుమ అనే వ్యక్తి గంజాయి అమ్మ కాలు జరుపుతుండగా ఎస్‌టిఎఫ్‌సి టీం ఎస్సై శోభారాణి సిబ్బంది 3 కేజీల గంజాయిని పట్టుకున్నారు. నిందితుడు నల్లగొండ జిల్లా పిఏపల్లి మండలం చింతతాండ ప్రాంతానికి చెందినవాడిగా గుర్తించారు. ఈ ప్రాంతంలో నివాస ముంటూ గంజాయి అమ్మకాలు జరుపుతున్నట్లు విచారణలో వెల్లడించారని ఎస్‌టిఎఫ్‌సి టీం సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. నిందితుడిని, గంజాయిని సరూర్‌నగర్ స్టేషన్‌లో అప్పగించామన్నారు. అదేవిధంగా ధూల్‌పేటలోని 13 1514/25 నివాసగృహంలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయనే సమా చారం మేరకు ఎస్‌టిఎఫ్ ఎ టీమ్ సిబ్బంది దాడి నిర్వహించి 1.126 కేజీల గంజాయిని పట్టుకున్నారు. ఈ కేసులో మాయబాయి అనే మహిళను అరెస్టు చేసినట్లు టీమ్‌లీడర్ అంజిరెడ్డి తెలిపారు. బల్‌దేవ్‌సింగ్‌పై కూడ ఈ కేసుతో సంబంధం ఉండడంతో ఆయ నపై కూడ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నింది తురాలిని ధూల్‌పేటలోని ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.

# వైద్య ఆరోగ్యశాఖలో 2,363 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఆర్థిక శాఖ

**హైదరాబాద్, జూలై 4, ప్రభాతవార్త:** తెలంగాణలోని నిరుద్యోగులకు ఆర్థికశాఖ శుభవార్త చెప్పింది.వైద్య,ఆరోగ్య శాఖలో దాదాపు 2,363 పోస్టు భర్తీకి ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఈ పోస్టుల భర్తీ కోసం వచ్చిన ప్రతిపాదనలకు స్టేట్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ శుక్రవారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ పోస్టులను కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిపై భర్తీ చేయనున్నారు. ఇప్పటికే గతంలోని ఉద్యోగులను కొనసాగిస్తూ జీవో ఇవ్వగా తాజాగా కొత్త నియామకానికి సంబంధించి ఆర్థిక శాఖ ఆమోదం లభించడంతో నిరుద్యో గుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

# 50 యేళ్లలో ఒక్క బిసినైనా సిఎం చేశారా?

## కాంగ్రెస్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై 4:** కాంగ్రెస్ పార్టీ నిర్వహించ తలపెట్టిన సభపై కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ సభ పేరును 'సామాజిక అన్యాయ సమరభేరి'గా మార్చుకోవాలని ఎద్దేవా చేశారు. ఏ అర్హతతో కాంగ్రెస్ పార్టీ సమరభేరి నిర్వహిస్తోందని ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ప్రశ్నిం చారు. '50 ఏళ్లకు పైగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒక్క బీసీ నేతకైనా ప్రధాని పదవి ఇచ్చిందా? కనీసం ఒక్క బీసీనైనా ముఖ్య మంత్రిని చేసిందా?' అని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో జనాభాలో సగభాగం ఉన్న బీసీలకు కేబినెట్‌లో ఎన్ని మంత్రి పదవులు కేటాయించారని ఆయన నిలదీశారు. పొన్నం ప్రభాకర్‌కు మంత్రి పదవి ఇవ్వడంతో బీసీల గొంతు వినిపిస్తోందని, అలాంటప్పుడు మిగతా బీసీలకు ఎందుకు అవకాశ మివ్వలేదని అన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలను కూడా అమలు చేయడంలో విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరత అంశంపై కూడా బండి సంజయ్ స్పందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని, ఇది చూసి ఓర్వలేకే



కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా కొరత పేరుతో డ్రామాలు ఆడుతోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకే ఈ తరహా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రం అడిగిన దానికంటే అదనంగా యూరియా సరఫరా చేసేందుకు కేంద్రం సానుకూలంగా ఉందని, ఈ వాస్త వాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ముందు ఉంచాలని ఆయన కోరారు.

# స్థానిక సంస్థల్లో 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయకపోతే యుద్ధమే: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జూలై 4, ప్రభాతవార్త:** స్థానిక సంస్థలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోతే రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధంగా ఉండాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య బీసీలకు పిలుపు నిచ్చారు.శుక్రవారం విద్యా నగర్‌లోని బిసిభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు."కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టింది కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ చేశారు. కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ రాష్ట్రంలోని ప్రతి సభలో జనాభా ప్రకారం రిజర్వే షన్లు పెంచుతామని ప్రకటించారు. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు. అసెంబ్లీలో చట్టం చేశారు. జీవో తీయకుండా కోర్టు కొట్టి వేస్తుందని ఊహాగానాలతో పెండింగ్‌లో పెట్టారు. స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. 73,74వ రాజ్యాంగ సవరణ చేసినప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 246 డి6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఇచ్చింది.ఈ నేపథ్యంలో అసెంబ్లీ చట్టం చేశారు. జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు. అయితే న్యాయ నిపుణులతో చర్చించి ఏమైనా న్యాయమైన సమస్యలు భావిస్తే సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీలు కేసులు గెలిచే అవకాశం ఉంది. ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి. అసెంబ్లీ చట్టం చేశారు. అలాగే సుప్రీంకోర్టు ఈడబ్ల్యూ కేసులో 50 సీలింగ్ ఎత్తివేసింది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారమైన న్యాయప్రకారములను రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు. కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది. వెంటనే జీవో తీసి ఎన్నికలు జరపాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఒకవేళ కేసు గెలవకపోతే పార్టీ బాధ్యత లోపాలు ప్రజలు కూడా చూసుకుంటారు. బీసీ సంఘాలు చూసుకుంటారు. ప్రజా ఉద్యమాల ద్వారా తాడోపేడో తేలుస్తాం".వెంటనే ప్రభుత్వం జీవో తీసి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు.

# రఘునందన్‌రావును పరామర్శించిన ఎంపి ధర్మపురి అరవింద్

**హైదరాబాద్ జూలై 4 ప్రభాతవార్త:** మెదక్ ఎంపీ రఘునందన్‌రావు కాలికిగాయం కావడంతో శస్త్రచికిత్స చేయించుకుంటున్న సంగతితెలిసిందే. శుక్రవారం ఆయ నను నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పరామర్శించారు. రఘు నందన్‌రావు ఇంటికి వెళ్లి ఆయనతో మాట్లాడారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో ఫోటో షేర్ చేసి అరవింద్ ఇంట్రెస్టింగ్ పోస్టు పెట్టారు. రఘు నందన్ రావును పరామర్శించి, వారి గురించి అడిగి తెలుసుకున్నానని అన్నారు. ఫోటోలో ధర్మపురి అరవింద్ స్టైలిష్ లుక్‌లో కనిపించడంతో స్వాగ్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఇక గురువారం బండి సంజయ్ సైతం రఘునందన్‌రావును పరామర్శించారు. ఇదిలా ఉంటే తెలంగాణ బిజెపిలో ఇటీవల ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. రఘునందన్‌రావు, ధర్మపురి అరవింద్, ఈటల రాజేందర్, రాజాసింగ్ బిజెపి చీఫ్ పదవిని ఆశిం చారు. కానీ ఆ పదవి రామచందర్‌రావుకు దక్కడంతో రాజాసింగ్ రాజీనామా చేస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు అరవింద్.. రామచందర్ రావు అధ్యక్ష పదవిబాధ్యతలు స్వీకరించే కార్యక్రమానికి దూరంగా ఉన్నారు.

# సమరభేరి సక్సెస్‌తో కాంగ్రెస్ కేడర్‌లో నయా జోష్

## 50 వేలకుపైగా పాల్గొన్న గ్రామ కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్, జూలై 4, ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ నేతృత్వంలో ఎల్‌బి స్టేడియంలో శుక్ర వారం మధ్యాహ్నం మూడుగంటలకు నిర్వహించిన సామాజిక న్యాయ సమరభేరి సభ విజయ వంతంగా ముగిసింది. టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు వేలాదిగా గ్రామ స్థాయి నాయ కులు, కార్యకర్తలు హాజరై ప్రాంగణాన్ని జనసంద్రంగా మార్చారు.ఈ సభకు ఎఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు రాష్ట్ర మంత్రులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని, నైతిక బలాన్ని ఈ సభ మరోసారి రుజువు చేసినట్లైంది. గ్రామీణ స్థాయి నుండి వందలాది బస్సులు, వాహనాల్లో కార్యకర్తలు సభకు తరలివచ్చారు. ప్రతి నియోజకవర్గం నుండి బండి వెనుక బండి కట్టి తరలివచ్చిన తీరుతో సభకు విశేష ఆకర్షణగా నిలిచింది.సభ సక్సెస్ చేసేందుకు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముందుగానే ఉపాధ్యక్షులను, ప్రధాన కార్యదర్శులను నియోజక వర్గాలకు బాద్యులుగా నియమించి క్షేత్రస్థాయి పరిశీలన చేయడంతో విజయవంతం అయిన సభ ఈ సభ విజయవంతం కావడంలో టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పాత్ర ముఖ్యమైంది. అధ్యక్ష హోదాలో తొలి భారీ సభను ఘనంగా నిర్వహించి తన నాయకత్వ ప్రతిభను చాటారు. సభలో మల్లికార్జున్ ఖర్గే, రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, మహేష్ గౌడ్ ప్రసంగాలు హైలెట్‌గా నిలిచాయి. ప్రజల సమస్యలు, సామాజిక న్యాయం పట్ల కాంగ్రెస్ నిబద్ధతను వారు స్పష్టంగా వ్యక్తీకరించారు. మొత్తం మీద సామాజిక న్యాయభేరి గ్రాండ్ సక్సెస్ తో హస్తం పార్టీ నేతల్లో జోష్ నెలకొంది.

# వయసుకు తగ్గ సమాధానం చెప్పాలి



తల్లులకు చిన్న పిల్లలు అమ్మా నేనెక్కడి నుంచి వచ్చాను నీ పొట్టలో ఎందుకు ఉన్నానంటూ అడుగుతారు. ఊహించని ఈ ప్రశ్నలకు ఏం చెప్పాలో అర్థం కాదు. ఈ సందర్భం దాదాపు ప్రతి తల్లికీ ఎదురవుతుంది. ఇబ్బందిగా ఉన్నా వారి వయసుకు తగ్గ సమాధానం చెప్పాల్సిందే అంటున్నారు నిపుణులు.

పిల్లలకు తమకెదురయ్యే ప్రతీదీ కొత్తగా, వింతగా కనిపిస్తుంది. సందేహాలెన్నో వస్తుంటాయి. వారడిగే ప్రతి ప్రశ్నకూ సమాధానం తెలిస్తేనే తృప్తి పడతారు. లేదంటే వారికి సమాధానం చెప్పాల్సిందే.. ఆ ప్రశ్నకు మరో ప్రశ్న వారి మెదడులో చేరి అయోమయానికి గురవుతారు. అందుకే ఎప్పటికప్పుడు వారి సందేహాలను తీర్చాల్సిందే. అవి వారి పాఠ్యాంశాలు, కథలు, వాటిలోని పాత్రలు, అంతరిక్షం, ఆహారం, ఆటలువంటివి మాత్రమే అయితే ఇబ్బంది లేదు. మరికొంత ముందుకుకెళ్లి వారి పుట్టుక గురించి, గర్భధారణ వంటివి ప్రశ్నిస్తే మాత్రం ఇబ్బంది అవుతుంది. ఆ వయసులో వారికి అవసరంలేనివి అడుగుతున్నరని కోప్పడి వాళ్ల నోరు మూయించొచ్చు. అయితే ఆ సందేహం వారి మనసు నుంచి దూరం కాదు. అది పెరిగి పెద్దదవుతుంది.

**ఎలా చెప్పాలంటే...** ఏడెనిమిదేళ్లలోపు చిన్నారులకైతే ఏదైనా కథ రూపంలో సమాధానమివ్వాలి. మరొకసారి మరింత సమాచారం చెబుతానని అక్కడితో సంభాషణను పూర్తిచేయొచ్చు. ఎనిమిదేళ్లు దాటిని ఆడప్లిలకు సమాధానం తప్పనిసరి. కొన్ని విషయాలు అర్థం చేసుకోగలుగుతారు. విసుక్కోకుండా మృదువుగా వారికి కావాల్సినంత మేరకు సమాచారాన్నివ్వొచ్చు. అమ్మ గర్భంలో బిడ్డ ఎదుగుదల గురించి వివరించాలి. మరింత అవగాహన తెచ్చుకొనే వయసైతే ప్రసవం గురించీ వివరించొచ్చు.

**చనిపోవడమంటే చెప్పాలి..** అమ్మమ్మ, నాయినమ్మ, జేజమ్మ ఎందుకు చనిపోయారని, వారెక్కడికి వెళ్లారని కొందరు పిల్లలకు సందేహాలొస్తుంటాయి. పదేళ్లవారికైతే జీవితంలో చివరగా వచ్చేమృతువు గురించి మృదువుగా వివరించాలి. అంతకన్నా చిన్నపిల్లలను దేవుడి దగ్గరకెళ్లారని చెప్పి మరిపించొచ్చు. అలానే, అన్నయ్యకన్నా నేనెందుకు భిన్నంగా ఉన్నాననే సందేహం ఆడపిల్లలకొస్తుంది. ప్రతి ఒక్కరి శరీరానికి ప్రత్యేకత ఉందని చెప్పాలి. ఆడపిల్లల్లో ఆయా వయసుకు తగినట్లు శారీరకపరమైన మార్పులెలా వస్తాయో అవగాహన కలిగించాలి. పరిశుభ్రత ప్రాముఖ్యతనూ చెప్పి పాటించేలా చేయాలి. ఇవన్నీ పిల్లల్లో శారీరకంగా ఆరోగ్యాన్నే కాకుండా మానసిక పరిపక్వతనూ పెంచుతాయి. □

## తెలుసుకుందాం..

మగవారితో పోలిస్తే ఆడవాళ్ల బ్రెయిన్ హెల్త్ మీద తక్కువ పరిశోధనలు జరుగుతున్నాయట. దానివల్లే మహిళల్లో వచ్చే న్యూరలాజికల్, సైకలాజికల్



సమస్యలను గుర్తించడం ఆలస్యమవుతోందని అధ్యయనాలు చెబుతున్నాయి. □

# వైద్యంతో పాటు చదువు చెపుతూ..

అదో ప్రాంగణం.. వరుసగా కుర్చీల్లో కూర్చొని శ్రద్ధగా పుస్తకాలు చదువుతున్నారంతా అలాగని అదేమీ విద్యాలయం కాదు, లైబ్రరీ అంతకన్నాకాదు. ఆసుపత్రి! పాఠకులంతా వైద్యం కోసం వచ్చినవాళ్లు! ఇదంతా ఏంటంటే డాక్టర్ సయ్యద్ రుబీనా గురించి తెలుసుకోవాల్సిందే !

అది హనుమకొండ జిల్లా, భీమదేవరపల్లి మండలం, వంగరలోని ప్రభుత్వాసుపత్రి మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు స్వగ్రామం అక్కడే సేవలందిస్తున్నారు. నాన్న అబ్దుల్ వహీద్‌ఖాన్, అమ్మ బదురున్నీసా బేగం... సాంఘిక సంక్షేమ శాఖలో వార్డెన్లుగా చేసి ఉద్యోగ విరమణ చేశారు. వాళ్ల ఉద్యోగరీత్యా కొన్నాళ్లు ఆదిలాబాద్ జిల్లా బోథ్‌లో ఉన్నాం. నా బాల్యం, ప్రాథమిక విద్యాభ్యాసం అక్కడే గడిచింది. వసతిగృహాల్లో విద్యార్థులను చేర్చుకోవడానికి అమ్మానాన్నలు ఆదివాసీ తండాలకు వెళ్లినప్పుడు నన్ను వెంట తీసుకెళ్లేవారు. అక్కడ ఆదివాసీల జీవన స్థితిగతులు చూస్తేబాధేస్తుంది. ఇలాంటి వారికి సేవ చేయడానికే డాక్టర్ అవ్వాలనుకున్నా'నంటారు. రుబీనా. ఖమ్మంలో ఎంబీబీఎస్ పూర్తిచేసి, వరంగల్‌లోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ఒప్పంద వైద్యురాలుగా చేరారు. అక్కడ పరిచయమైన రెహమాన్‌ని పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకున్నారు. 'పట్టణ ప్రజలకు వైద్యం సేవలందిస్తున్నా సంతృప్తి లేదు. పల్లెలకు వెళ్లాలన్న కల ఆరేళ్ల తరవాత తీరింది. రెగ్యులర్ వైద్యురాలుగా వంగర్ ఆసుపత్రిలోఅడుగుపెట్టా. కానీ పెద్దగా వచ్చేవారు కాదు. దీనితో వేరుగా వారి వద్దకే వెళ్లి వైద్య సేవలందించాలని నిర్ణయించుకున్నాను. నా భర్త, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లతో కలిసి పల్లెల్లో తిరిగేదాన్ని మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబమంతా సురక్షితంగా ఉంటుంది. అందుకే వారిపై దృష్టిసారించి క్యాన్సర్, టీబీ, హెచ్ఐవీ, బాలికల వ్యక్తిగత పరిశుభ్రత, దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన సదస్సులు నిర్వహించబడతాయి. ఆరోగ్య శిబిరాలూ ఏర్పాటుచేశాం. క్రమంగా ఆసుపత్రికి వచ్చే సంఖ్య పెరిగింది. దాతల సాయంతో బాలికలకు శానిటరీ నాప్కిన్లనీ అందించేవాళ్లం. ఇటుక బట్టి కార్మికులు, గ్రామ శివార్లలో ఉండే వారి వద్దకే వెళ్లి చికిత్స అందిస్తున్నాం. పిల్లలు కలగట్లేదని బాధపడుతున్న 10మంది దంపతులకు కౌన్సెలింగ్ చేసి, చికిత్స అందిస్తే, ఆరుగురు మాతృత్వం పొందడం మరచిపోలేని సంఘటనగా చెబుతారు రుబీనా. ఆమె ప్రయాణంలో ఇలాంటి సంఘటనలు ఎన్నో.





**వైద్యాలయమే గ్రంథాలుయంగా...**

సరైన వైద్యం దొరుకుతుందన్న ఆశ కలిగాక రోగుల సంఖ్య పెరిగింది. అయితే వైద్యులను కలవడానికి వేచి ఉండే సమయాన్ని వృథా పోనివ్వడం ఎందుకని ఆలోచించారీమె. ఆ సమయంలో సామాజిక అవగాహన పెంచాలనుకున్నారు. ఆరోగ్య విద్య అందించాలనే లక్ష్యంతో పుస్తక నిధిని ఏర్పాటు చేశారు. రోగి, వాళ్లతో వచ్చిన సహాయకులకు ఈ పుస్తకాలను ఇచ్చి చదివిస్తున్నారు. 'ఆరోగ్యం యోగాపై అవగాహన కలిగించే పుస్తకాలు, కథల పుస్తకాలు అందుబాటులో ఉంచాం. పుస్తక ప్రదర్శనలు, హైదరాబాద్ లోని కోఠి, ఇతర ప్రాంతాల నుంచి ఈ పుస్తకాలు కొని తీసుకొస్తున్నాం. ప్రస్తుతం 80 ఉన్నాయి. వీటిని 200 వరకు పెంచాలన్నది నా ప్రయత్నం. కానీ వైద్య సంబంధిత పుస్తకాలు తెలుగులో దొరకడం లేదు. అదే పెద్ద ఇబ్బంది అనే ప్రభుత్వం అందజేస్తున్న ఆరోగ్య సేవపై సందేశాత్మక లఘుచిత్రాలను తీసి, సామాజిక మాధ్యమాల్లో అందుబాటులో ఉంచారు: ఎయిడ్స్ గంజాయి, గుట్కా, టీబీ, బాలికల అక్రమ రవాణా వంటి వాటిపై అవగాహన కల్పిస్తున్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవం నాడు జిల్లా. అక్కడ జరిగిన వేడుకల్లో 'సుఖప్రసవం ప్రభుత్వ సేవలు'పై ఇచ్చిన ప్రదర్శనకు జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతిని అందుకున్నారు. ఈమె సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి .. వైద్యారోగ్యశాఖ మంత్రి ఆమె సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రశంసించారు. 'వైద్యురాలిగా సేవలందిస్తూనే సామాజిక చైతన్యం కోసమూ కృషి చేస్తున్న రుబీనా ఎందరికో మార్గదర్శి' అంటూ అభినందించారు. ఆమె భర్త సిబ్బంది అండతోనే ఇదంతా సాధ్యమైందంటారు. స్త్రీ వైద్య నిపుణురాలిగా మరింత మందికి సేవచేయడం తన లక్ష్యమంటారు. □

# చినుకుల్లో ఫ్యాబ్రిక్ డ్రెస్



ఎండల నుంచి ఉపశమనంగా లేత రంగులూ, కాటన్ దుస్తులూ వేసుకుంటాం. చలిని తట్టుకునేందుకు ముదురు వర్ణాలు, లేయర్‌న డ్రెస్‌లు, ఉన్ని కోట్లు వంటివాటికి ప్రాధాన్యం ఇస్తాం. వానాకాలం వచ్చే సరికి మాత్రం చినుకులకు భయపడి పక్కన పెట్టేస్తాం. ఫ్యాషన్లనీ రంగుల్నీ పట్టించుకోం. గొడుగో, రెయిన్‌కోటో వేసుకుని కాలేజీలకు, ఆఫీసులకు వెళ్లాల్సిందే. అలాంటివారికి స్టైల్‌తో పాటు సౌకర్యాన్నీ అందించే చిట్కాలివి.

ఈ కాలంలో వర్షంలో తడిసినా త్వరగా ఆరిపోయే ఫ్యాబ్రిక్ డ్రెస్‌లను ఎంచుకోవాలి. ఖాదీ, క్రేప్ సిల్క్, షిఫాన్, సింథటిక్ వస్త్రంతో తయారుచేసిన దుస్తులను వాడటం మంచిది. అలానే, లేయర్డ్ ప్యాటర్న్‌వి కాకుండా కాస్త తేలిగ్గా ఉండేవాటికి ప్రాధాన్యం ఇవ్వాలి. వర్షాకాలంలో సౌకర్యంగా ఉండటమే కాదు. సింపుల్‌గా, స్టైలిష్‌గా కనిపించేలా వాటిల్లో ట్రెంచ్ కోట్ ఒకటి. దీనినజీన్స్ మీదకు జత చేసుకుంటే మీ లుక్కే మారిపోతుంది. అలానే ఫుల్ లెంత్ జీన్స్, లాంగ్ గౌన్‌లు వంటివాటిని వేసుకోకపోవడమే మంచిది. బదులుగా కాఫ్‌లెంత్, నీలెంత్ స్కర్టులు, ప్యాంటులు ఎంచుకుంటే మేలు. ఎంత గొడుగు పట్టుకెళ్లినా చినుకులకు ఎంతో కొంత తడవాల్సి వస్తుంది. ఇలాంటప్పుడు ఒంటికి అతుక్కుపోయే దుస్తులను ధరిస్తే.. ఆ తేమ కారణంగా బ్యాక్టీరియల్, ఫంగల్ ఇన్ఫెక్షన్లు ఇబ్బంది పెట్టొచ్చు. అలానే, కాటన్ వస్త్రాలు తడిస్తే ఒపట్టాన ఆరవు. దుస్తులూ వాసన వస్తాయి. కాబట్టి వాటికి దూరంగా ఉండాలి. ప్యాంటుల్లో చుడీ, పటియాలా వంటివి అసౌకర్యంగా ఉంటాయి. బదులుగా కాఫ్‌లెంత్ పలాజో, లెగ్గింగ్స్ వంటివి చక్కటి ఎంపిక. ట్రెంచ్ కోట్లు, వైడ్ లెడ్ ట్రౌజర్లు, మిడీస్, మ్యాక్సీ, కోఆర్డ్ సెట్స్ వంటివీ వేసుకోవచ్చు. అయితే, ఏవి ఎంచుకున్నా పారదర్శకంగా ఉండేవి మాత్రం వాడొద్దు.

**కంటి కింపుగా...**

వర్షాకాలంలో మబ్బులూ, చిరుజల్లులతో వాతావరణం కాస్త డల్‌గా ఉంటుంది. అందుకు తగ్గట్లే మనలోనూ కాస్త చురుకుదనం తగ్గుతుంది. ఆ ప్రభావం మనపై పడకుండా ఉండాలంటే వేసుకునే దుస్తులు కాస్త కలర్‌ఫుల్‌గా ఉండేలా చూసుకోండి. ఇవి మనసును ఉల్లాసంగా ఉంచుతాయి. వేసవిలో లేత రంగులు వాడేశాం కాబట్టి మరీ ముదురు ఛాయల జోలికి పోకుండా కాస్త కాంతివంతంగా ఉండే వాటికి ప్రాధాన్యం ఇవ్వండి. మోనోక్రోమ్ కలర్స్ వాడండి. పసుపు, ఆరెంజ్, ఎరుపు, గులాబీ, ఆకాశ నీలం, మట్టి, ఇసుక వర్ణాలు బాగుంటాయి. మోనోక్రోమ్ కలర్స్ వాడండి. పసుపు, ఆరెంజ్, ఎరుపు, గులాబీ, ఆకాశ నీలం, మట్టి, ఇసుక వర్ణాలు బాగుంటాయి. ఆకుపచ్చ విషయానికి వస్తే మింటీ పేస్టల్స్ నుంచి ముదురు ఆకుపచ్చ వరకూ అన్ని టోన్‌లూ ఈ కాలానికి చక్కటి ఎంపిక. □



## గుమ్మడికాయ పుడ్డింగ్



**కావలసినవి :** గుమ్మడికాయ ముక్కలు-4 కప్పులు, నెయ్యి-4 టేబుల్ స్పూన్లు, చిక్కటి పాలు, పంచదార-ముప్పావు కప్పు చొప్పున, యాలకుల పొడి-పావు చెంచా, కుంకుమ పువ్వు-కొద్దిగా, బాదం, పిస్తా, కిస్‌మిస్, జీడిపప్పులు- అన్నీ కలిపి అర కప్పు.

**తయారీ :** బాదం, పిస్తా కిస్‌మిస్, జీడిపప్పులను నేతిలో వేయించి పక్కన ఉంచాలి. అడుగు భాగం మందంగా ఉన్న గిన్నెలో రెండు టేబుల్ స్పూన్ల నెయ్యి వేసి, గుమ్మడికాయ ముక్కలను మూడు నిమిషాలు వేయించాలి. పచ్చి వాసన పోయాక.. పాలు పోసి ఉడికించాలి. ఆరేడు నిమిషాల తర్వాత ముక్కలను పప్పుగుత్తితో మెత్తగా మెదపాలి. అందులో పంచదార వేసి, రెండు నిమిషాల పాటు కలియ తిప్పుతూనే ఉండాలి. దగ్గరగా అయ్యాక మిగిలిన నెయ్యి, యాలకుల పొడి, డ్రైఫ్రూట్స్, కుంకుమ పువ్వు వేసి ఇంకో నిమిషం ఉంచి దించేయాలి. అంతే..రుచికరమైన గుమ్మడికాయ పుడ్డింగ్ రెడీ. దీన్ని గిల్ఫ్ ఫిర్‌దౌస్ అని కూడా అంటారు. అంటే స్వర్గంలో చిన్న తునక అని అర్థం. □

# ఆకుకూరల ప్రయోజనాలు

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

శరీరం సరిగ్గా పనిచేయడానికి సమతుల్య ఆహారంలో ముఖ్యమైన భాగంగా అవసరమైన అన్ని పోషకాలుండడంతో వీటిని కూరాకులు అని అంటారు. ప్రకృతి మనకు ఇచ్చిన వరం ఆకుకూరలు అని చెప్పవచ్చు. ఆకు కూరలు కొన్ని సీజన్స్‌లో ప్రత్యేకంగా పెరుగుతాయి. ఎక్కువగా వర్షాకాలంలో, తేమవాతావరణంలో, వేసవిలో పెరిగే ఆకుకూరల్ని కాలానుగుణంగా తీసుకోవాలిలి. చిన్నవి, పెద్దవి, లేత, ముదురు ఆకులు వివిధ సైజ్‌లో ఉండేవి తీసుకోవచ్చు. సాధారణంగా ఏడాది పొడవునా అందరికి అందుబాటులో ఉండే ఆకుకూరలు కొన్ని, స్థానికంగా దొరికే ఆకుకూరలు కొన్ని వారానికి 3 రోజులు తీసుకోవడం వల్ల చాలా వరకు వ్యాధులు తగ్గి ఆరోగ్యపరంగా అనేక అద్భుతాలు కల్గుతాయి. ఎందుకంటే ఇవి ఆరోగ్యానికి వరంలాంటివి. ప్రాంతం, సీజన్ ఆధారంగా 80 వివిధ రకాల ఆకుకూరలు వినియోగింపబడుతున్నాయని చెప్పవచ్చు.

100 గ్రాముల వివిధ ఆకుకూరల్లో ఉండే రమారమి పోషకాలు: తేమ:70-80, సోడియం : 79 మిగ్రా, ప్రోటీన్స్ : 2.9 గ్రా, కాల్షియం : 99మి.గ్రా. పీచు: 2.2 గ్రా. కేలరీలు : 23 కేలరీలు పొటాషియం : 558 మి.గ్రా.

కార్బొహైడ్రేట్స్ : 3.6 గ్రా. మెగ్నీషియం : 79 మిగ్రా ఐరన్: 2.7 మి.గ్రా ఉంటాయి. ఇవి పోషకాల పవర్ హౌస్‌లాంటివి అని చెప్పవచ్చు. ఆకుకూరలు రోజువారీ ఆహారంలో పిల్లలు: 50 గ్రా రోజుకి 1/2 1 కప్పు ఆకుకూరలు మితంగా తీసుకుంటే మంచిది.

ఆకుకూరల్లోని పోషక ప్రయోజనాలు : ఆకుకూరల్లోని మినరల్స్ విటమిన్స్ పోషణకు జీవక్రియలకి శరీర అవయవాల ఎదుగుదలకి, పనితీరుకి అవసరం. దీని వల్ల పోషణ లోపం, విటమిన్ల లోపాలు ఏర్పడవు. కాబట్టి పిల్లలు, పెద్దలు రోజూ ఆకుకూరల్ని మితంగా తీనడం మంచిది. ఆకుకూరల్లోని ఎసెన్షియల్ మైక్రోన్యూట్రిమెంట్స్ అయిన బీటా కెరోటిన్, ట్యాటిన్, జియాంకినసతిన్, బయోటిన్ మొదలైన వాటివల్ల కణాల డ్యామేజిని ఆరికట్టి కన్ను, జుట్టు, చర్మం ఆరోగ్యాన్ని కాపాడుతుంది. కెరోటినాయిడ్స్ రక్షణ కవచాలుగా పని చేసి నీలికాంతి యు.వి. కిరణాల ద్వారా కలిగే నష్టాన్ని తగ్గిస్తాయి. దాంతో ఇవి నేచురల్ సన్‌స్క్రీన్స్‌గా పనిచేస్తాయి. ఆకుకూరల్లోని పీచుపదార్థం ఐరన్ ఎక్కువగా ఉండడం వల్ల ఆకలికి, ఆహారం అరుగుదలకి, జీర్ణక్రియ కార్యకలాపాలకి పోషణకి ఉపయోగపడతాయి. దీనివల్ల ఇవి జీర్ణకోశవ్యాధుల నివారణకి, మలబద్ధకం లేకుండా విరేచనం సాఫీగా జరిగేలా చేస్తాయి. ఇది హెల్త్‌కి మంచిది. ఇవి మంచి చెడు బ్యాక్టీరియాని బ్యాలెన్స్ చేస్తాయి. ఇవి ఎర్రరక్తకణాల తయారీకి, శరీరం అంతటా అవసరమైన పోషకాల్ని రవాణా చేయడంలో సహాయపడతాయి. ఆకుకూరల్లో తక్కువ కేలరీలుండి అవసరమైన అనేక విటమిన్స్ (పోలేట్, ఐరన్), మినరల్స్ వల్ల స్త్రీలలో రక్తహీనతని తగ్గించి, గర్భధారణ అవకాశాల్ని పెంచుతాయి. అండోత్పత్తిని పెంపొందిస్తాయి. ఇవి గర్భిణీల ఆరోగ్యానికి మంచివి. ఇవి శిశువుల్లో పుట్టుకతో వచ్చే లోపాల్ని నివారిస్తాయి. దీంతో ఇవి తల్లిబిడ్డల ఆరోగ్యానికి, బాలింతలకి పథ్యంగా, పాలుపడానిక సహాయపడతాయి.

ఆకుకూరల్లోని కేలరీలు మనలో అలసట, నీరసం, తరచు అంటువ్యాధులు రావడం, సీక్‌కావడం ఉంటే ఎనర్జీ బూస్టర్స్‌గా పనిచేస్తూ మీ శక్తి స్థాయిల్ని పెంపొందించుతాయి. స్ట్రెస్‌ని తగ్గించి, ఏకాగ్రత, జ్ఞపకశక్తిని పెంచి మెదడు పనీతీరుని, నరాల పని తీరుని మెరుగుపరుస్తాయి. ఎందు కంటే వీటలో హ్యాపీ హార్మోన్స్‌ని పెంచే ఫోలేట్స్, మెగ్నీషియం, కాపర్, బికాంప్లెక్స్ విటమిన్లు, ఖనిజాలుంటాయి. ఆకుకూరల్లోని కాల్షియం, ఫాస్పరస్, మెగ్నీషియం, మాంగనీస్‌లు ఖనిజాలు దంతాలు గోర్లు, ఎముకల పెరుగుదలకి, ఆరోగ్యానికి ఉపయోగపడ తాయి. వీటిలో ఎముకల బలాన్ని పెంచి, ఎముకల సాంద్రతని మెరుగుపర్చడానికి అవ సరమైన ఆస్టియోకాల్సిన్ ఉత్పత్తికి అవసరమైన విటమిన్ కె, పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఆకుకూరల్లో రోగనిరోధకశక్తిని పెంచే టి కణాల్ని పెంపొందించే విటమిన్ సి, ఆంటీ ఆక్సిడెంట్స్ ఉండడం వల్ల మనల్ని అంటువ్యాధుల బారిన పడకుండా, ఆటోఇమ్యూన్ వ్యాధుల్ని తగ్గించి వేసే శక్తి ఉంది. ఆకుకూరల్లోని ఆంటి ఆక్సిడెంట్స్, కెరోటినాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్ వల్ల ఇండోల్స్, సల్ఫోరాఫెన్ ఐసోథియోసైనేట్స్ వంటి కేన్సర్ పోరాట సమ్మేళనాలు ఆంటికేన్సర్ ఏజెంట్స్‌గా కడుపు, ప్రేవులు, చర్మం, రొమ్ము కేన్సర్లతో పోరాడు తాయి. ఆకుకూరల్లోని గ్లూకోథయినిన్ వంటి రసాయనిక సమ్మేళనాల వల్ల డీటా క్సిఫైర్‌గా రక్తంలోని టాక్సిన్స్‌ని, ఫ్రీరాడికల్స్‌ని తగ్గించి కాలేయం, రక్తశుద్ధికి ఉపయోగపడుతుంది.

# కొన్ని జ్ఞాపకాలు వదిలేయాలి.!

ఉదయం లేచింది మొదలు... మళ్లీ నిద్రపోయే వరకూ ఎన్ని విషయాలు తారస పడతాయో. అన్నింటితోనూ ఎమోషనల్‌గా కనెక్ట్ అయి ఉంటారు అమ్మాయిలు అవి వస్తువులైనా, మనుషులైనా మరి ఇష్టాన్ని పెంచుకోవడం మాత్రమే తెలుసుకుంటే ఎలా? అవసరం అయినప్పుడు వాటిని వదిలేయడమూ తెలియాలి... అప్పుడే మానసిక సమస్యలు దరిచేరవు. దీన్నే ఇప్పుడు పూప్ రూల్ గా చెబుతున్నారు.



+ జ్ఞాపకాలను పదిలం చేసుకోవడంలో మనకు మనమే సాటి. ఊహ తెలిశాక జడకు వేసుకున్న రిబ్బన్ నుంచీ నిన్న మొన్న మనకు నచ్చిన రబ్బర్ బ్యాండ్ అంతా మనకు అపురూపమే... ఇవేనా... గ్రీటింగ్ కార్డులు, బొమ్మలు, నచ్చిన బట్టలు, బాక్సులు, పుస్తకాలు తరచి చూస్తే... ఒక్కో దానితో ఒక్కో అనుభవం... అవే జ్ఞాపకాలుగా దాచుకుంటాం. కానీ వీటన్నింటి వల్లా వార్డ్‌రోబ్ నిండిపోతుంది. రూమ్ సర్దిన ప్రతిసారి వాటిని పంపించి అనుకుంటాం అవి ఇచ్చిన అనుభూతులు గుర్తొచ్చి పడేయలేం. అవన్నీ బాగుంటే పర్లేదు. కానీ, వాటిల్లో కొన్ని చెదలు పడుతుంటాయి. అయినా వాటిని పడేయడానికి మనసు రాదు మనకు. మిగిలినవి పాడవకూడదు అంటే ఈ కొన్నింటిని తీసేయాల్సిందే.

+ కొందరమ్మాయిలు తొందరగా ఎవ్వరినీ నమ్మలేరు. స్నేహమైనా, ప్రేమైనా ఒకసారి నమ్మిన జీవితాంతం కొనసాగించాలనుకుంటారు. అవతలి వ్యక్తి అదే ఉద్దేశంతో ఉంటే ఫర్వాలేదు. కానీ, అలా లేకుంటేనే సమస్యంతా. వాళ్ల నడవడిక, మాటతీరు అన్నింట్లోనూ తేడా వస్తుంది. అన్నీ తట్టుకుని నిలబడటం ఆషామాషీ కాదు. అయినా నెమ్మదిగా అలవాటు చేసుకుని అలాంటి వారిని దూరం పెట్టమంటోంది.

+ రోజూ మనం వాడే షూ, చెప్పులు, ఇంట్లో వస్తువులు ఇలా అవసరమైనవి చాలానే ఉంటాయి. వాటివల్ల మిగిలినవి పాడవుతున్నాయి అనిపిస్తే వాటిని వదిలేయడమే మేలంటోంది 'పూప్ రూల్'. □

# వాల్మీకి మదిలో..

వాల్మీకి మహర్షికి తన ఆరాధ్య దైవమైన శ్రీరామచంద్రుడిపై ఎంత పూజ్యభావమో ఆ అవతారపురుషుడు ఆవిర్భవించిన అయోధ్య అంటే కూడా అంతే ఆరాధనా భావం. అందుకే తన రామాయణ బాలకాండలో ఆ నగరాన్ని అమోఘంగా కీర్తించాడు. ప్రజారంజకరమైన పాలనకే కాదు పారమార్థిక చింతనకు కూడా నెలవైన ఆ నగరం సనాతన భారతీయ సాంస్కృతిక సందపకు పెట్టని కోటలాంటిది. ఆ భావనతోనే వాల్మీకి మహర్షి 'యోద్ధుం అశక్యా ఇతి అయోధ్య.. జయించటానికి వీలు కానిది అయోధ్య' అని శ్లాఘించాడు. అంతేకాదు తన అంతరంగాన్నే అయోధ్యగా చేసుకుని ఆ ఆజ్ఞాను బాహుణ్ణి అందులో ప్రాణప్రతిష్ఠ చేసుకున్నాడు. రామాయణ కాలం ప్రకారం అయోధ్య పొడవు 12, వెడల్పు 3 యోజనాలు. అప్పట్లో దాదాపు 7 వేల కిలోమీటర్లు. వాల్మీకి అయోధ్యను రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, ఇలా అన్ని రంగాల్లోనూ ఆదర్శప్రాయం అంటూ అభివర్ణించాడు. కేవలం శ్రీరాముణ్ణి, ఆయన అవతరించిన అయోధ్యను ఆరాధించటమే కాదు.. ఆ గుణగణాలను అనుసరించటం ప్రధానమని చెప్పకనే చెప్పాడు. భౌగోళికంగా కాదు భక్తిభావంతో అయోధ్యను అర్థం చేసుకునేందుకు ప్రయత్నించాలి. అప్పుడే దర్శనభాగ్యం లభిస్తుందంటారు తాత్త్వికులు. □



ఆధ్యాత్మికం

# ఇంటి కాలుష్య నివారణ కోసం..

కాలుష్యం ఇప్పుడు బయట కాదు. ఇంట్లోనే తిష్ఠ వేస్తుందంటున్నారు శాస్త్రవేత్తలు. గ్యాస్ స్టవ్, ఫర్నిచర్, కార్పెట్, ఎయిర్ కండిషనర్, ఫ్రిజ్, పెయింట్లు.. ఇవన్నీ కాలుష్యాన్ని వెద జల్లుతున్నాయని చెబుతున్నాయి. కొన్ని నగరాల్లోనైతే బయటికన్నా ఇంట్లో ఐదురెట్లు ఎక్కువగా కలుష్యం ఉంటోందట. జలుబూ దగ్గుల నుంచీ ఉబ్బసం దాకా పలు సమస్యలకి ఇది దారితీస్తోందట. వీటికి విరుగుడుగా కొందరు ఇళ్లలోనే ఎయిర్ ప్యూరిఫయర్‌లుకొంటున్నారుకానీ. ఓ చిన్న మొక్కనే అలా ఎయిర్ ప్యూరిఫయర్‌గా మారిస్తే ఎలా ఉంటుందన్న ఆలోచన వచ్చింది. యూనివర్సిటీ ఆఫ్ ప్యారిస్‌కి చెందిన పరిశోధకులకి. ఇందుకోసం ఓ మనీప్లాంట్‌ని ఎంచుకుని దానికి జన్యుమార్పు చేశారు. మనకి మంచి చేసే బ్యాక్టీరియాకి ఆశ్రయమిచ్చేలా ఆ మొక్కని మార్చారు. ఆ బ్యాక్టీరియా గాలిని కాలుష్య కారకాల్ని తింటూనే బతుకుతాయట. అలా మామూలు మొక్కకన్నా వెయ్యిరెట్లు ఎక్కువగా కాలుష్యాన్ని పీల్చి గాలిని శుభ్రం చేస్తాయన్నమాట.



ప్యారిస్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ఈ మొక్కని ఆవిష్కరించడంతోనే ఊరుకోలేదు. దానితో నియోప్లాంట్స్ అనే స్టార్టప్‌ని పెట్టి అలాంటి మొక్కల్ని విక్రయిస్తున్నారు కూడా ! □

# చరిత్ర సృష్టించిన 'హరి హర వీరమల్లు' ట్రైలర్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమా వస్తుందంటే.. తెలుగు సినీ పరిశ్రమలో సరికొత్త రికార్డులు నమోదవ్వడం సహజం. తాజాగా హరి హర వీరమల్లు ట్రైలర్‌తో ఈ విషయం మరోసారి రుజువైంది. ట్రైలర్ విడుదలైన క్షణం నుండి అభిమానులు, ప్రేక్షకులు బ్రహ్మ రథం పడుతున్నారు. పవన్ కళ్యాణ్ మును పెన్నడూ చూడని చారిత్రక యోధుడు పాత్రలో కనిపించడం అందరినీ ఆకర్షించింది. ట్రైలర్‌లో ప్రతి ఫ్రేమ్ అద్భుతంగా ఉందంటూ సినీ ప్రముఖులు సైతం ప్రశంసిస్తున్నారు. పవన్ కళ్యాణ్ కట్టిపడేసే లుక్స్, స్క్రీన్ ప్రజెన్స్‌తో, ఇటీవల కాలంలో వచ్చిన అత్యుత్తమమైన వాటిలో ఒకటిగా హరి హర వీరమల్లు ట్రైలర్ ప్రశంసలు అందుకుంటోంది. హరి హర వీరమల్లు చిత్రం ట్రైలర్ నుంచే ఇండస్ట్రీ రికార్డులను బద్దలు కొట్టడం ప్రారంభిస్తుందని దర్శకుడు జ్యోతి కృష్ణ చెప్పారు. ఆయన మాటే నిజమైంది. హరి హర వీరమల్లు ట్రైలర్ తెలుగులో కేవలం 24 గంటల్లోనే 48 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి, తెలుగు సినిమాల పరంగా సరికొత్త రికార్డును నెలకొల్పింది. అన్ని భాషల్లో కలిపి దాదాపు 62 మిలియన్ల వ్యూస్ సాధించింది. దర్శకుడు జ్యోతి కృష్ణ ట్రైలర్‌ను రూపొందించిన తీరు అందరినీ మంత్రం ముగ్దుల్ని చేసింది. ట్రైలర్ అందరి అంచనాలకు మించేలా ఉంది. వీరమల్లును ఆయన ఒక పాత్రగా కాకుండా, సినిమాటిక్ శక్తిగా మలిచారు. బలమైన భావోద్వేగాలు, అద్భుతమైన యుద్ధ సన్నివేశాల మేళవింపుతో ట్రైలర్‌ను మలిచిన తీరు మెప్పించింది. దీని ప్రభావం అన్ని వర్గాల ప్రేక్షకులలో ప్రతిధ్వనిస్తోంది. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి తన నేపథ్య సంగీతంతో ట్రైలర్‌ను మరో స్థాయికి తీసుకెళ్ళారు. విజువల్స్‌కు ప్రాణం పోశారని చెప్పవచ్చు. తన సంగీతంతో అటు భావోద్వేగ సన్నివేశాలు, ఇటు యుద్ధ సన్నివేశాల గాఢతను పెంచారు. చారిత్రక కథకు తగ్గట్టుగా కీరవాణి అందించిన సంగీతం.. ప్రేక్షకులను కథలో లీనమయ్యేలా చేస్తోంది. ఛాయాగ్రాహకులు జ్ఞాన శేఖర్ వి.ఎస్., మనోజ్ పరమహంస సన్నివేశాలను ఎంతో అందంగా చిత్రీకరించారు. ప్రతి ఫ్రేమ్ ఒక పెయింటింగ్ లా ఉంది. చారిత్రక కథకు తగ్గట్టు భారీతనాన్ని చూపిస్తుంటే.. కథలోని భావోద్వేగాన్ని, వీరమల్లులోని ఆవేశాన్ని చక్కగా కెమెరాలో బంధించారు. ఇక ప్రముఖ కళా దర్శకుడు తోట తరణి తన అద్భుతమైన సెట్‌లతో ప్రేక్షకులను మొఘల్‌యుగంలోకి తీసుకువెళ్లారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.ఎం. రత్నం సమర్పణలో ఎ.దయాకర్ రావు నిర్మించిన ఈ చిత్ర నిర్మాణ విలువలు అద్భుతంగా ఉన్నాయి.

## యాక్షన్, అమేజింగ్ విజువల్స్ మూవీ 'తమ్ముడు'

సంక్రాంతికి వస్తున్నాం బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ తమ్ముడు. దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. తమ్ముడు సినిమా ఈ నెల 4న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్‌తో పాటు చిత్ర క్యారెక్టర్‌లో నటించిన తన ఎక్స్‌పీరియన్స్ తెలిపారు హీరోయిన్ వర్ష బొల్లమ్మ. నేను గతంలో ఎస్వీసీ సంస్థలో జాను అనే మూవీలో నటించాను. తమ్ముడు కోసం పిలవగానే వచ్చి ఆడిషన్ ఇచ్చాను. లుక్ టెస్ట్‌లో వెంటనే ఓకే అయ్యాను. దర్శకుడు వేణు ఈ మూవీ గురించి చెబుతూ అడవిలో షూటింగ్ చేయాల్సి ఉంటుంది. మీకు ఇబ్బంది ఉంటే ఇప్పుడే చెప్పండి అన్నారు. నేను ఛాలెంజింగ్‌గా తీసుకుని చేస్తాను అని చెప్పాను. అలా చిత్ర క్యారెక్టర్‌కు నేను సెలెక్ట్ అయ్యాను. హీరో నితిన్ క్యారెక్టర్ జై కు చిత్ర డ్రైవింగ్ ఫోర్స్‌లా ఉంటుంది. జై కు అన్ కండిషనల్‌గా సపోర్ట్ చేస్తుంది చిత్ర. వారి మధ్య ఉన్న రిలేషన్ చాలా బాగుంటుంది. ఈ సినిమా కోసం నేను మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నా. రియల్ లైఫ్‌లో కూడా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని ఉండేది. అది ఈ సినిమాతో కుదిరింది. మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడాన్ని ఎంజాయ్ చేశాను. ఏదైనా చేయాలనుకుంటే వెంటనే అడుగువేసే క్యారెక్టర్ చిత్రది. నా రియల్ లైఫ్‌లో నేను అలా కాదు. తమ్ముడు మూవీ టైటిల్ ఈ కథకు యాప్ట్. పవన్ ఒక సూపర్ హిట్ మూవీ ఈ టైటిల్‌తో ఉండటం మేము హ్యాపీగా ఫీలయ్యే విషయం. నా క్యారెక్టర్‌కు తమ్ముడు కథలో మంచి ప్రాధాన్యత ఉంటుంది. బిగిల్ మూవీ తర్వాత ఫిజికల్‌గా శ్రమించిన చిత్రమిదే. ఈ చిత్రంలో లయ మరో కీ రోల్ చేస్తున్నారు. ఆమె జర్నీ మా అందరికీ ఇన్స్‌పిరేషన్. హీరోయిన్‌గా ఒక కెరీర్ చూసిన ఆమె పర్సనల్ లైఫ్ లోకి వెళ్లడం, మళ్లీ ఇప్పుడు రీ ఎంట్రీ ఇవ్వడం స్ఫూర్తిగా తీసుకోవచ్చు. ఆమె కెరీర్ లో జరిగిన విశేషాలు మాతో షేర్ చేసుకునే వారు. తమ్ముడు మూవీని ఏదైనా స్టూడియోలో ఉన్న చిన్న అడవిలో కూడా షూట్ చేయొచ్చు కానీ సహజంగా ఉండేలా మారేడుమిల్లి అడవిలో చిత్రీకరించాం. అది దట్టమైన అడవి. వర్షాకాలంలో పాములు, తేళ్లు కనిపించేవి. రాత్రిపూట షూటింగ్‌లో కేవలం కాగడాలు పట్టుకుని నటించాం. షూటింగ్ లో పెద్దవాళ్లు ఉన్నారు, పిల్లలు ఉన్నారు. వాళ్లు కూడా ఇబ్బందిపడ్డారు. లయగారు అమెరికా నుంచి వచ్చారు. అక్కడ సుకుమారంగా ఉండి ఈ అడవిలో చెప్పులు లేకుండా నటించారు. రోజూ ఏదో ఒక గాయం అయ్యేది. అయినా ఉత్సాహంగా షూటింగ్ లో పాల్గొనేవారు. నాకు నితిన్ క్యారెక్టర్స్‌కు షూస్ ఉంటాయి. ఎస్వీసీ సంస్థలో మరోసారి నటించడం హ్యాపీగా ఉంది. జాను మూవీ చేసినప్పుడు నేను కొత్త నటిని. అయినా నాకు మంచి రెస్పెక్ట్ ఇచ్చారు. ఇప్పుడు కూడా అలా గౌరవంగానే చూసుకున్నారు. నేను హీరోయిన్‌గా పలు చిత్రాలు చేశా. హీరోయిన్, క్యారెక్టర్ ఆర్టిస్టు... ఇలాంటి తేడాలు చూడాలని అనుకోవడం లేదు. వర్ష బాగా పర్ ఫార్మ్ చేసింది అనే పేరు తెచ్చుకుంటే చాలు. తమ్ముడు కథ విన్నప్పుడు ఇది కొత్తగా ఉంది ఛాలెంజింగ్‌గా ఉంది అనిపించింది. అందుకే నటించాను. నిత్యామీనన్‌ను ఎగ్జాంపుల్‌గా తీసుకుంటే తనకు పర్ ఫార్మర్‌గా పేరుంది. నేనూ అలాగే పేరు తెచ్చుకోవాలని ఆశిస్తున్నా. హీరో నితిన్ చాలా కామ్‌గా ఉంటారని ఒకఇంప్రెషన్ ఉంది. కానీ ఆయన చాలా ఫన్ పర్సన్. అడవిలో షూటింగ్ చేస్తున్నప్పుడు ఫోన్స్ అవీ ఏమీ లేవు. మేము సరదాగా మాట్లాడుకునేవాళ్లం. చిన్నా, పెద్దా ప్రతి ఆర్టిస్టుకు ఆయన గౌరవం ఇచ్చేవారు. నేను జోక్స్ చెప్పి ఆయనను విసిగించా. నాకు అనిపించింది సోషల్ మీడియా ద్వారా వ్యక్తం చేస్తుంటా. ఈ చిత్రంలో నా క్యారెక్టర్ పర్ ఫార్మ్ చేసేప్పుడు అప్పటికప్పుడు ఏదైనా అనిపిస్తే చెప్పాను. కానీ డైరెక్టర్ డైలాగ్‌లో ఉన్నది ఉన్నట్లు స్ట్రిక్ట్‌గా చెప్పమనేవారు. నేను మిడిల్ క్లాస్ మెలోడీస్ చేసినప్పుడు స్పాంటేనియస్‌గా చాలా ఇంప్రూవ్ చేసి డైలాగ్స్ చెప్పాం. ఆ మూవీకి అలా కుదిరింది.



హీరోయిన్ వర్ష బొల్లమ్మ

## 'మిస్టీరియస్'లో నాగభూషణం మనవడు

అలనాటి రక్త కన్నీరు నాగభూషణం మనవడు అబిద్ భూషణ్ హీరోగా బిగ్ బాస్ ఫేమ్ రోహిత్ సహాని జంటగా వస్తున్న చిత్రం మిస్టీరియస్. ఆష్లీ క్రియేషన్స్ బ్యానర్‌పై ఉషా మరియు శివాని నిర్మించిన ఈ చిత్రానికి మహి కోమటిరెడ్డి దర్శకత్వం వహించారు. రియా కపూర్ మరియు మేఘనా రాజ్‌పుత్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఈ చిత్రం నుండి ఇప్పటికే రిలీజ్ చేసిన రెండు పాటలతో సినిమా మీద అంచనాలు పెరిగాయి. ఇక తాజాగా ఈ చిత్ర టీజర్‌ను ఘనంగా లాంచ్ చేసింది మూవీ టీమ్ ఈ సందర్భంగా డైరెక్టర్ మహి కోమటిరెడ్డి మాట్లాడుతూ, సస్పెన్స్ జానర్‌లో వస్తున్న ఈ సినిమా ఆడియన్స్‌కి సరికొత్త ఎక్స్పీరియన్స్ ఇస్తుందని, తాజాగా టీజర్‌కి వచ్చిన రెస్పాన్స్‌తో సినిమా సక్సెస్‌పై మరింత కాన్ఫిడెన్స్ పెరిగిందని చెప్పుకొచ్చారు. ఇక నిర్మాతలు ఉషా మరియు శివాని మాట్లాడుతూ, సినిమాని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించామని, టీజర్ అందరికీ నచ్చడం సంతోషమని, ఫ్యూచర్లో మరిన్ని మంచి సినిమాలతో ఆడియన్స్‌ని ఎంటర్ టైన్ చేస్తామని తెలిపారు. ఇక సినిమాలో జంటగా నటించిన అబిద్ భూషణ్, రోహిత్ సహాని మాట్లాడుతూ, ఇంతమంచి అవకాశాన్ని ఇచ్చిన డైరెక్టర్ ,ప్రొడ్యూసర్స్‌కి చాలా థాంక్స్ అని ,ఇప్పటికే రిలీజ్ అయిన రెండు పాటలు మంచి టాక్ తెచ్చుకోవడంతో పాటు రిలీజ్ అయిన టీజర్ కి కూడా మంచి అప్లాజ్ రావడం ఆనందంగా ఉందన్ని తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఇక ఈ టీజర్ లాంచ్ ఈవెంట్లో సినిమా నటీనటులు, యూనిట్ అంతా పాల్గొని సందడి చేయడం విశేషం. నటీనటులు: ప్రధాన తారాగణం, రోహిత్ సహాని (బిగ్ బాస్ ఫేమ్), అబిద్ భూషణ్ (ప్రముఖ నటుడు రక్త కన్నీరు నాగభూషణ్ మనవడు), రియా కపూర్ (హీరోయిన్), మేఘనా రాజపుత్(హీరోయిన్), బలరాజ్ వాడి (కన్నడ నటుడు).



## 'రామాయణ: ది ఇంట్రడక్షన్' గ్రౌండ్ బ్రేకింగ్ ఈస్ట్-వెస్ట్ కొలాబరేషన్

5000 సంవత్సరాల క్రితం జరిగిన గొప్ప ఇతిహాసం ప్రపంచ వ్యాప్తంగా 2.5 బిలియన్ల మంది భక్తికి ప్రతీక నమిత్ మల్హోత్రా రామాయణ రెండు భాగాల లైవ్‌ఆక్షన్ సినిమాటిక్ యూనివర్స్‌గా, ఇప్పటివరకు రూపొందిన అతి పెద్ద టెంట్‌పోల్ సినిమాల స్థాయిని రీఇమాజిన్ చేయనుంది. ఈ చిత్రం హాలీవుడ్, భారతదేశానికి చెందిన ప్రతిభావంతులను ఒకే వేదికపైకి తీసుకొచ్చే, ఇప్పటివరకు ఎప్పుడూ చూడని గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్‌ని అందించబోతోంది. నితేశ్ తివారీ దర్శకత్వంలో, నమిత్ మల్హోత్రా ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, 8 సార్లు ఆస్కార్ అందుకున్న విఎఫ్ ఎక్స్ స్టూడియో డిఎన్ఇజి సంయుక్తంగా, యాష్ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్‌తో కలిసి నిర్మిస్తున్న రామాయణ, ఐఎంఎక్స్ కోసం చిత్రీకరించబడుతోంది. ఈ చిత్రం పార్ట్ 1 - దీపావళి 2026లో, పార్ట్ 2 - దీపావళి 2027లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న సినీ ఈవెంట్‌కి నాంది పలికేలా మేకర్స్ రామాయణ: ది ఇంట్రడక్షన్ పేరిట ఈ ఎపిక్ మూవీని గ్లోబల్‌గా ఆవిష్కరించారు. ఇది పురాణాలలోని రెండు అత్యంత ప్రసిద్ధ శక్తులైన రాముడు వర్సెస్ రావణ మధ్య కాలాతీత యుద్ధానికి వేదికగా నిలిచింది. ఈ ప్రయోగం ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది ఈ లాంచ్ భారతదేశంలోని తొమ్మిది ప్రధాన నగరాలలో ఫ్యాన్ స్క్రీనింగ్స్ ద్వారా, అలాగే న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ లో భారీ బిల్బోర్డ్ టేకోవర్ ద్వారా వరల్డ్ వైడ్‌గా జరిగింది. విజనరీ దర్శక నిర్మాత నమిత్ మల్హోత్రా నేతృత్వంలో, యాష్ సహనిర్మాతగా రూపొందిస్తున్న ఈ రామాయణ.. ఆస్కార్ అవార్డు పొందిన సాంకేతిక నిపుణులు, హాలీవుడ్ నిపుణులు, భారతీయ నటీనటులు, కథా కళాకారులను ఒకే వేదికపైకి తీసుకొస్తోంది. ఇది మన నాగరికతలోని అత్యంత శక్తివంతమైన ఇతిహాసాన్ని ఆధునిక సాంకేతికతతో, భారతీయ సంస్కృతి మూలాలపై ఆధారపడిన ప్రపంచస్థాయి సినిమాటిక్‌యూనివర్స్‌గా రీడిఫైన్ చేయనుంది. కాలానికిఅతీతమైన యుగంలో, ఈబ్రహ్మాండం సమతుల్యంలో కొనసాగుతోంది. ఈ సమతుల్యాన్ని బ్రహ్మ (సృష్టికర్త), విష్ణు(రక్షకుడు), శివుడు(లయకారుడు) త్రిమూర్తులు కాపాడుతూ ఉంటారు. దేవతలు, ఋషులు, మనుషులు, రాక్షసుల మధ్య సమరసతను ఈ త్రిమూర్తులే నిలుపుతున్నారు. కానీ ఆ సమతుల్యం లోంచి, ఇప్పటివరకు ఎప్పుడూ లేనంతటి ఒక విపరీత శక్తి ఉద్భవిస్తుంది. ఒక రాక్షస శిశువు, సృష్టిలోనే అత్యంత భయంకరుడు, దుర్జేయుడుఅయిన రావణుడిగా మారతాడు. అతని గర్జన ఆకాశాలను కంపింపజేస్తుంది. అతని ఉద్దేశ్యం విష్ణువును నాశనం చేయడం. ఎందుకంటే అతను ఎప్పుడూ తన జాతికి విరోధంగా ఉన్నాడని అతడి నమ్మకం.



## 11న ఒటిటిలోకి 'నరివేట్ట'

రీసెంట్‌గా రిలీజ్ అయిన మలయాళ యాక్షన్‌డ్రామా నరివేట్టచిత్రానికి విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అలాంటి బ్లాక్ బస్టర్ ఇప్పుడు ఓటీటీలోకి రాబోతోంది. జూలై 11 నుంచి నరివేట్ట చిత్రం సోనీలివ్‌లోకి రాబోతోంది. ఇండియా సినిమా కంపెనీబ్యానర్‌పై టిప్పుషన్, షియాస్ హాసన్ నిర్మించిన ఈ చిత్రానికి అనురాజ్ మనోహర్ దర్శకత్వం వహించారు. ఈ నరివెట్ట చిత్రం లోటొవినో థామస్ ఇప్పటి వరకు పోషించిన ఓ పవర్ ఫుల్ పాత్రను పోషించారు. ఓ యంగ్ అండ్ హానెస్ట్ పోలీస్ కానిస్టేబుల్‌గా వర్గీస్ (టొవినో థామస్) నటించారు. వయనాడ్ ప్రాంతానికి వర్గీస్ ట్రాన్స్‌ఫర్ అవ్వడం, అక్కడి పరిస్థితులపై పోరాడటం అనే కాన్సెప్ట్‌ను అద్భుతంగా చూపించారు. ఆదివాసీ సంఘాలు తమకు భూమిని కేటాయిం చడంలో ప్రభుత్వం ఆల స్యం చేయడంపై తీవ్ర నిరసనలో వెల్లువె త్తుతాయి. ఈ పరిస్థితుల్ని ఆకానిస్టేబుల్ ఎలా చక్కబెట్టాడు అనేది కథ. ఈ చిత్రంలో టోవినో థామస్‌తో పాటు, సూరజ్ వెంజరమూడు, చేరన్, ఆర్య సలీం, ప్రియంవద కృష్ణన్, ప్రణవ్ టియోఫిన్ వంటి వారు నటించారు. ఎన్ ఎం బాదుషా ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా, జేక్స్ బెజోయ్ సంగీతం దర్శకుడిగా పని చేశారు. ఇది ఆలోచింప జేసే ఓ ఎంగేజింగ్ డ్రామా. అందరూ చూడవలసిన చిత్రం.



## బాలీవుడ్‌లోనూ శ్రీలీల పాగా

టాలీవుడ్ యంగ్ బ్యూటీ శ్రీలీల క్రేజ్ ప్రస్తుతం ఏ రేంజ్‌లో ఉందో అందరికీ తెలిసిందే. వరుసబెట్టి సినిమాలు చేస్తున్న ఈ బ్యూటీ చిన్నా, పెద్ద సినిమా తేడా లేకుండా సైన్ చేస్తోంది. ఇక కేవలం టాలీవుడ్‌లోనే కాకుండా బాలీవుడ్‌లోనూ పాగా వేసేందుకు ఈ అమ్మడు రెడీ అయింది. హీరో కార్తీక్ ఆర్యన్ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తూ బాలీవుడ్ గ్రాండ్ ఎంట్రీకి రెడీ అయింది. అయితే, శ్రీలీల పుష్ప2 సినిమా "కిస్సిక్" ఐటెం సాంగ్‌లో కనిపించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఆ పాట ఎంతటి పాపులారిటీని సంపాదించిందో మనం చూశాం. ఇక ఆ పాట తర్వాత అమ్మడికి అలాంటి ఆఫర్స్ చాలానే వచ్చాయట. కానీ, శ్రీలీల తనకున్న సినిమాల కారణంగా వాటిని రిజెక్ట్ చేసింది. అయితే, ఇప్పుడు మరో క్రేజీ ప్రాజెక్ట్ కోసం శ్రీలీల మరోసారి స్పెషల్ సాంగ్‌లో చిందులేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అక్కినేని నాగచైతన్య, విరూపాక్ష ఫేమ్ దర్శకుడు కార్తీక్ దండు కాంబినేషన్‌లో ఓ మిస్టిక్ థ్రిల్లర్ చిత్రం తెరకెక్కుతోంది. అత్యంత భారీ బడ్జెట్లో రూపొందుతున్న ఈ పాన్ ఇండియా చిత్రంలో ఓ స్పెషల్ సాంగ్ ఉండనుందట. అయితే, ఈ సాంగ్‌లో చిందులేసేందుకు శ్రీలీలను చిత్ర యూనిట్ అప్రోచ్ అయినట్లు తెలుస్తోంది. మరి ఈ సినిమాలోని స్పెషల్ సాంగ్‌కు శ్రీలీల ఓకే చెబుతుందా లేదా అనేది వేచి చూడాలి.



## '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్' డాలీ ధనుంజయ్ లుక్ సూపర్

సప్త సాగరాలు దాటి సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు హేమంత్ రావు, తాజాగా 666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్ అనే టైటిల్‌తో ఒక సినిమాను తెరకెక్కిస్తున్నారు, ఈ చిత్రంలో పుష్ప చిత్రంలో అలరించిన నటుడు డాలీ ధనుంజయ నటిస్తుండగా, కన్నడ చక్రవర్తి శివరాజ్ కుమార్ కీలక పాత్రలో నటిస్తున్నారు. జె.ఫిల్మ్స్ పతాకంపై వైశాక్ గౌడ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది, శరవేగంగా షూటింగ్ జరుపుకుం టున్న ఈ సినిమా నుండి డాలీ ధనుంజయ్ న్యూ లుక్‌ను విడుదల చేసారు చిత్ర యూనిట్. డిఫరెంట్‌గా మ్యాన్ లీ లుక్‌లో ఉన్న ధనుంజయ్ లుక్‌కు మంచి రెస్పాన్స్ లభిస్తోంది. పుష్ప 1,2 చిత్రాలతో పాపులర్ అయిన డాలీ ధనుంజర్ 666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్ చిత్రంలో డిఫరెంట్ రోల్‌లో నటించారు.



## 'యువి క్రియేషన్స్ వాళ్లమని తప్పుడు ప్రచారం'

ఒక అనామక వ్యక్తి తాను యువి క్రియేషన్స్‌కు చెందినవాడినంటూ నటీమణులను, వారి ప్రతినిధులను తప్పుడు ఆఫర్లతో కలిసేందుకు ప్రయత్నిస్తున్నాడని మా దృష్టికి వచ్చింది. ఈ వ్యక్తితో మా సంస్థకు ఎలాంటి సంబంధం లేదు. యువి క్రియేషన్స్ తరఫున వచ్చే అన్ని అధికారిక సమాచారం, కాస్టింగ్ ప్రక్రియలు నమ్మదగిన, సరైన మార్గాల ద్వారా మాత్రమే జరుగుతాయి. ఈ విషయాన్ని పరిశ్రమలో ఉన్న ప్రతి ఒక్కరు జాగ్రత్తగా గమనించాలని, ఎవ్వరైనా ఈ తరహా అనామక ప్రతినిధులతో ముందుకు వెళ్లేముందు తప్పకుండా నిజం తెలుసుకోవాలని మనవి. మాకు ఏ అవసరాలు ఉన్నా లేదా కాస్టింగ్ కాల్స్ ఉన్నా, అవి అధికారికంగా, నమ్మదగిన వనరుల ద్వారా మాత్రమే తెలియజేస్తాం.

**- టీమ్ యువి క్రియేషన్స్**

## 'కూలీ' నుంచి అమీర్‌ఖాన్ ఫస్ట్ లుక్

సూపర్ స్టార్ రజనీకాంత్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ కూలీకి లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ (ఎల్‌సియు)తో తన విజయాలని కొనసాగిస్తున్నారు. ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ నిర్మించిన కూలీలో రీసెంట్ కుబేరతో బ్లాక్ బస్టర్ అందుకున్న కింగ్ నాగార్జున పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. అలాగే బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్‌ఖాన్ మరో ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు.మేకర్స్ అమీర్‌ఖాన్‌ని దహాగా పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. గోల్డెన్ వాచ్, గోల్డ్ ఫ్రేం వున్న గ్లాసెస్ ధరించి సిగార్ తాగుతూ అమీర్‌ఖాన్ ఇంటెన్స్ లుక్‌లో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. డి.సురేష్ బాబు, దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ యాజమాన్యంలోని ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఏషియన్ మల్టీప్లెక్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కూలీ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకుంది. ఇది ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న మ్యాసివ్ హైప్‌ను సూచిస్తోంది. రజనీకాంత్, నాగార్జునలతో పాటు సత్యరాజ్, సౌబిన్ షాహిర్, ఉపేంద్ర, శ్రుతీ హాసన్, మహేంద్రన్ వంటి ప్రముఖులు కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ గ్రాండ్‌గా విడుదల చేయనుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్లు, టీజర్లు సినిమాపై భారీ క్రేజ్‌ను నెలకొల్పాయి. చికిటు సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. కలానిధి మారన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పనిచేస్తోంది.





పాయల్ రాజ్‌పుత్ న్యూ లుక్

5-7pg10.qxdo/p:5-7pg10.qxd 1/1/02 7:05 AM Page 1



# మళ్లీ టి20 ఛాంపియన్స్ లీగ్

## • టైటిల్ విన్నర్స్ జట్ల మధ్య బిగ్ ఫైట్ • రాయల్ ఛాలెంజర్స్‌కు మరో ఛాన్స్





**న్యూఢిల్లీ:** ఐపిఎల్ సక్సెస్ తరువాత దాదాపు ప్రతి దేశం ఈ లీగ్స్‌ని జరుపుతున్నాయి. ప్రస్తుతం ఇంటర్నేషనల్ లీగ్స్ ఏకంగా 25పైనే ఉన్నాయి. అయితే ఒక్కప్పుడు టి20 ఛాంపియన్స్ లీగ్ ఉండేది. అది కేవలం ఐపిఎల్, బిగ్‌బాష్ లీగ్, ఇంగ్లాండ్ కౌంటీల్లో టాప్ 2 టీమ్స్ అంటే విన్నర్, రన్నర్స్ మాత్రమే ఆడేవి. ఇలా టి20 లీగుల్లో టాప్ 2 టీమ్స్ ఆడేవి. మొదట 2009లో ప్రారంభమైన చాంపియన్స్ లీగ్, 2014 వరకు నడిచింది. అయితే 2015లో టెలివిజన్ రేటింగులు తక్కువగా ఉండటం, స్పాన్సర్షిప్ స్ట్రగుల్స్ కారణంగా ఈ లీగ్‌ను రద్దు చేశారు. ఇక ఈ లీగ్‌లో చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ రెండు టైటిళ్లతో అత్యంత విజయవంతమైన జట్లుగాకూడా నిలిచాయి. ఆ తర్వాత ఈలీగ్‌ను నిర్వహించటం ఆపేశారు. చివరగా ఈ లీగ్ 2014లో జరిగింది. అయితే ఇప్పుడు ఇదే లీగ్ మళ్లీ నిర్వహించటానికి ప్లాన్ చేస్తున్నారు. వరల్డ్ క్లబ్ టి20 ఛాంపియన్‌షిప్ పేరిట ఒకలీగ్‌ను 2026 నుంచి నిర్వహించబో తున్నారు. ఇందులో ఐపిఎల్, బిగ్ బాష్ లీగ్, పాకిస్థాన్ సూపర్ లీగ్, ది హండ్రెడ్, ఎస్ఎ టి20 లీగ్స్‌లో ఛాంపియన్స్‌గా నిలిచినజట్లు తలపడతాయి. ఇలా ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్ 20 లీగ్స్ నుంచి టైటిల్ విన్నర్ జట్లను తీసుకుంటారు. వారందరూ ఇక్కడ మరోసారి తలపడతారు. ఇంగ్లాండ్ ఇకపై హండ్రెడ్ లీగ్‌లో విన్నర్‌గా నిలిచిన జట్టునే పంపనుంది. అంతకు ముందు ఛాంపియన్స్‌లీగ్ టైంలో టి20 బ్లాస్ట్ టైటిల్ విన్నర్ జట్టునే పంపేవారు. అయితే ఇప్పుడు ఆ జట్లను కాకుండా హండ్రెడ్ లీగ్ టైటిల్ విజేతను పంపనున్నట్లు తెలుస్తోంది. ఈ టోర్నీ ఖాయమైతే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు–పాకిస్థాన్ సూపర్ లీగ్ (పిఎస్ఎల్) విజేత లాహోర్ ఖలందర్స్ తలపడే ఛాన్స్ ఉంటుంది. ఐపిఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు మొదటిసారిగా ఛాంపియన్స్‌గా అవతరించగా, పిఎస్ఎల్ 2025 విజేతగా లాహోర్ ఖలందర్స్ నిలిచింది. ఈ క్రమంలో ఈ మ్యాచ్ సైతం భారత్ పాకిస్థాన్ లెవెల్‌లో క్రేజ్ సాధించే ఛాన్స్ ఉంది. రాయల్‌ఛాలెంజర్స్‌నుంచి విరాట్ కోహ్లీ, పెషవార్ నుంచి అజాం బాబర్ మధ్య తగ్గ పోటీ ఖాయం. ఈ మ్యాచ్‌తో టోర్నమెంట్ క్రేజ్, రెవెన్యూ, స్పాన్సర్లు కూడా అమాంతం పెరుగుతారు. మొత్తం టోర్నీలోనే అత్యధిక రెవెన్యూ జనరేట్ చేసే మ్యాచ్ ఇదే అవుతుందనడంలో సందేహం లేదు.




## సూపర్ యునైటెడ్ రాపిడ్ బ్లిట్జ్‌లో..
# గుకేష్ సంచలన విజయం
### వరల్డ్ నెంబర్ 1 కార్ల్‌సెన్ ఓటమి

**న్యూఢిల్లీ:** సూపర్ యునైటెడ్ రాపిడ్ బ్లిట్జ్–2025 టోర్నమెంట్‌లో భారత్ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేష్ ప్రపంచ నెంబర్ 1ను ఓడించి సంచలన విజయం సాధించాడు. రెండు రోజుల రాపిడ్ తర్వాత గుకేష్ వరుసగా ఐదు విజయాలు నమోదు చేసి పోటీలో ముందంజ వేశాడు. ఈ చెస్ టోర్నమెంట్ ఆరో రౌండ్‌లో ప్రపంచ ఛాంపియన్ గుకేష్ తన ప్రత్యర్థి ప్రపంచ నంబర్ 1 మరియు ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సెన్‌పై ఘన విజయం సాధించాడు. ఈ సంవత్సరం ప్రారంభంలో నార్వే చెస్‌లో క్లాసికల్ విజయం తర్వాత మాగ్నస్‌పై గుకేష్ సాధించిన రెండవ వరుస విజయం ఇది. ఈ విజయం ఆరు రాపిడ్ రౌండ్ల తర్వాత 10 పాయింట్లతో లీడర్‌బోర్డ్‌లో అగ్రస్థానానికి చేరుకుంది. ఈ ఈవెంట్‌లో గుకేష్ వరుసగా ఐదు మ్యాచ్‌ల విజయాల పరంపరను కొనసాగిస్తున్నాడు. రెండవ రోజు త్రీ ఫర్ త్రీ తో సహా, ఇది మూడు చివరి రౌండ్లతో ర్యాపిడ్ సెగ్మెంట్‌ను గెలుచుకునేందుకు తన స్థానాన్ని బలపరుస్తుంది. గుకేష్ తదుపరి చివరి మూడు రాపిడ్ మ్యాచ్‌లలో నెదర్లాండ్స్‌కు చెందిన అనిష్ గిరి, క్రొయేషియాకు చెందిన ఇవాన్ సారిక్, ఆపై అమెరికాకుచెందిన వెస్లీ సోతో తలపడతాడు. లీడర్ బోర్డ్‌లో తన 2 పాయింట్ల ఆధిక్యాన్ని కొనసాగించాలనే లక్ష్యంతో గుకేష్ వ్యూహాత్మకంగా ప్రత్యర్థులను ఇరుకున పెట్టాలని భావిస్తున్నాడు. మరోవైపు ఆర్ ప్రజ్ఞానంద డ్రా ల పరంపర కొనసాగుతోంది. ఆరు రౌండ్లలో ఐదు డ్రాలతో, ఐదవ రౌండ్‌లో మాగ్నస్ కార్ల్‌సెన్‌తో జరిగిన మ్యాచ్‌తో సహా, 5 పాయింట్లతో అతను ఏడవ స్థానంలోనిలిచాడు. అతను ఇంకా ఈటోర్నమెంట్‌లో తన తొలివిజయాన్ని నమోదు చేసుకోలేదు.

## ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో..
# మెక్సికో విజయం
### 1-0 తేడాతో హోండురాస్ ఓటమి

**న్యూఢిల్లీ:** ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో మెక్సికో సూపర్ విజయంసాధించింది. రౌల్ జిమెనెజ్ 50వ నిమిషంలో 16ఏళ్ల గిల్బర్టో మోరా సహాయంతో గోల్‌చేశాడు. దీంతో మెక్సికో శుక్రవారం హోండు రాస్‌పై 1-0 తేడాతో విజయం సాధించి 12వ గోల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకుంది. రెండవ అర్ధభాగం ప్రారంభంలో అలెక్సిస్‌వేగా బాక్స్ పైభాగంలో మోరాకు పాస్ ఇవ్వడంద్వారా ప్రారంభించిన ఆటతో మెక్సికో విజయం సాధించింది. అతను తన కెరీర్‌లో ఎడ్రిక్ మెంజివర్‌ను ఓడించి తన 42వ అంతర్జాతీయ గోల్‌ను నమోదు చేశాడు. కొన్ని నిమిషాల తర్వాత 17వ ర్యాంక్‌లో ఉన్నమెక్సికో ఆధిక్యాన్ని పెంచుకుంది, ఎడ్సన్ అల్వారెజ్ సెట్‌పీస్‌లో గోల్ కొట్టాడు, కానీ వీడియో రివ్యూలో అతను ఆఫ్‌సైడ్ అని తేలిన తర్వాత అది తిరస్కరించబడింది. గత రెండు ఆటల్లో గోల్ వైపు ఎటువంటి షాట్‌లను ఎదుర్కోకపోవడంతో, మెక్సికన్ గోలీ లూయిస్ మలగాన్ బాక్స్ వెలుపల నుండి డిక్సన్ రామిరెజ్ కొట్టినషాట్‌నుసులభంగా సేవ్‌చేశాడు. ఆట చివరిలో ఎల్ ట్రైస్‌కు రెండు మంచి ఛాన్స్ దక్కాయి.

## వెస్టిండీస్ రెండో టెస్టులో..
# ఆస్ట్రేలియా 286 రన్స్‌కు ఆలౌట్



**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో ప్రారంభమైన రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 286 పరుగులకు ఆలౌట్ అయింది. గ్రెనడాలోని నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన రెండో టెస్ట్‌లో మొదటిరోజు ఆస్ట్రేలియన్ టాప్‌ఆర్డర్‌ను వెస్టిండీస్ పేసర్లు చిత్తు చేశారు, కానీ లోయర్ ఆర్డర్ సహకారం పాట్ కమ్మిన్స్ జట్టును 286 పరుగులకు ఆలౌట్ చేయడంలో సహాయపడింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉన్న ఆస్ట్రేలియా, టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్లు సామ్ కాన్‌స్టాస్ మరియు ఉస్మాన్ ఖవాజా మొదటి 11 ఓవర్లలో 47 పరుగులు జోడించారు, కానీ వెస్టిండీస్ తిరిగి పుంజుకుని పర్యాటక జట్టును 50/3కి తగ్గించింది. ట్రావిస్ హెడ్ మరియు కామెరాన్ గ్రీన్ కలిసి జట్టును ఎదురుదాడి చేసి 61 బంతుల్లో 43 పరుగులు జోడించారు. అయితే, లంచ్ సమయానికి ట్రావిస్ హెడ్ 37బంతుల్లో 26 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. మొదటి సెషన్‌లో ఆస్ట్రేలియా నాలుగు కంటే ఎక్కువ పరుగుల రేటుతో స్కోరు చేసింది, కానీ నాలుగు వికెట్లు కూడా కోల్పోయింది. ఆస్ట్రేలియా జట్టులో 110 పరుగులకే కోల్పోయిన తర్వాత బ్యూ వెబ్‌స్టర్ మరియు అలెక్స్ కారీ 150 బంతుల్లో 112 పరుగుల కీలకమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ భాగస్వామ్యం కేవలం 150 బంతుల్లోనే 112 పరుగులు చేసింది. జస్టిన్ గ్రీవ్స్ కేవలం 81 బంతుల్లో 10 ఫోర్లు మరియు ఒకే ఒక సిక్సర్‌తో 63 పరుగులు చేశాడు. దీనితర్వాత, పాట్ కమ్మిన్స్ 20బంతుల్లో 17 పరుగులు చేసి వెస్టిండీస్ బౌలర్లను నిరాశపరిచాడు. విండీస్ ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌ను త్వరగా ముగించాలని చూస్తుండగా, మిచెల్ స్టార్క్ ఆరు పరుగులు చేసి నిష్క్రమించాడు. వెబ్‌స్టర్ 115 బంతుల్లో 60 పరుగులు చేసి ఘన విజయం సాధించి దురదృష్టవశాత్తు రనౌట్ అయ్యాడు. నాథన్ లియాన్ మరియు జోష్ హేజిల్‌వుడ్ మధ్య చివరి వికెట్ భాగస్వామ్యం 16 బంతుల్లో 19 పరుగులు జోడించింది, చివరికి ఆస్ట్రేలియా 66.5ఓవర్లలో 286 పరుగులకు ఆలౌట్ అయింది. వెస్టిండీస్ బౌలర్లలో అల్జారి జోసెఫ్ నాలుగు వికెట్లు పడగొట్టాడు.

# వింబుల్డన్ టోర్నీలో పావోలిని ఓటమి



**న్యూఢిల్లీ:** ఇప్పటికే రెండో సీడ్ కోకో గాఫ్, మూడో సెజ్సికా పెగూలా, ఐదో సీడ్ కిన్‌వెన్ జెంగ్, తొమ్మిదో సీడ్ పౌలా బదోసా తొలి రౌండ్‌లోనే నిష్క్రమించగా, తాజాగా వీరి సరసన గత ఏడాది రన్నరప్, నాలుగో సీడ్ జాస్మిన్ పావోలిని చేరింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో రష్యాకు చెందిన ప్రపంచ 80వ ర్యాంకర్, అన్‌సీడెడ్ కామిలా రఖీమోవా అద్భుత ఆటతో పావోలిని ఆటకట్టించి మూడో రౌండ్‌లోకి దూసుకెళ్లింది. కామిలా రఖీమోవా 4-6, 6-4, 6-4 తేడాతో ప్రపంచ ఐదో ర్యాంకర్, నాలుగో సీడ్ పావోలినిపై సంచలన విజయం సాధించింది. తద్వారా తన కెరీర్‌లో మూడోసారి ఓ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో మూడో రౌండ్‌కు చేరుకుంది. గత ఏడాది ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లో స్వియాటెక్ చేతిలో వింబుల్డన్ టోర్నీ ఫైనల్లో క్రెజికోవా చేతిలో ఓడిపోయి రన్నరప్‌గా నిలిచిన పావోలిని ఈ ఏడాది మాత్రం ఆవించిన స్థాయిలో రాణించలేకపోయింది. రఖీమోవాతో జరిగిన పోరులో తొలి సెట్‌ను నెగ్గిన పావోలిని ఆ తర్వాత తడబడింది. 2 గంటల 19 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో పావోలిని 40 అనవసర తప్పిదాలు చేసి, 23 విన్నర్స్ కొట్టింది. తన సర్వీస్‌ను మూడుసార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను రెండుసార్లు బ్రేక్ చేసింది. రఖీమోవా 26 విన్నర్స్ కొట్టింది. నెట్ వద్దకు 12 సార్లు దూసుకొచ్చి ఎనిమిదిసార్లు పాయింట్లు గెలిచింది. మరోవైపు డిఫెండింగ్ ఛాంపియన్ చెక్ రిపబ్లిక్‌కు చెందిన క్రెజికోవా మాజీ నంబర్ వన్, జపాన్‌కు చెందిన నయోమి ఒసాకా, ఏడో సీడ్, రష్యాకు చెందిన మిరా అంద్రీవా, ఎనిమిదో సీడ్, పోలెండ్‌కు చెందిన ఇగా స్వియాటెక్, మాజీ ఛాంపియన్, కజకిస్తాన్‌కు చెందిన రిబాకినా, పదో సీడ్, అమెరికాకు చెందిన ఎమ్మా నవారో మూడో రౌండ్‌లోకి అడుగు పెట్టారు.

# యుఎస్ సంస్థ జేన్‌స్ట్రీట్‌పై సెబి మార్కెట్ బ్యాన్!

## రూ.4844 కోట్లకు లెక్కలు చెప్పాలని ఉత్తర్వులు

**ముంబై,జూలై 4:** అమెరికా ట్రేడింగ్ సంస్థ జేన్‌స్ట్రీట్‌ను మార్కెట్లలో పాల్గొనేందుకు సెబి నిషేధం విధించింది. అమెరికా ట్రేడింగ్ సంస్థ అయిన జేన్‌స్ట్రీట్ అత్యాధునిక విశ్లేషణలు తీసుకుని దేశీయ సెక్యూరిటీ మార్కెట్లను తన పరిధిలోకి తీసుకుని మార్కెట్లలో అవకతవకలకు పాల్పడుతున్నట్లు గుర్తించిన సెబి తాత్కాలికంగా నిషేధించాలని ఆదేశాలు జారీచేసింది. చట్టవ్యతిరేకంగా 4844 కోట్ల మేర నిధులు దుర్వినియోగం చేసిందని సెబి ప్రకటించింది. అక్రమంగా సంపాదించినట్లుగా నిర్ధారణ అయిన ఈ సొమ్ముకు ఆధారాలు చూపించేంతవరకూ జేన్‌స్ట్రీట్‌పై నిషేధం కొనసాగుతుందని సెబీ ప్రకటించింది. ఇకపై స్టాక్ మార్కెట్లు కూడా జెఎస్‌గ్రూప్ లావాదేవీలు కార్యకలాపాలను నిశితంగా గమనించాలని ఉత్తర్వులు జారీచేసింది. ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ ఎలాంటి మార్కెట్ లావాదేవీల్లో జెఎస్‌గ్రూప్ పాల్గొనేందుకు వీలులేదని సెబి తన 105 పేజీల ఉత్తర్వుల్లో వెల్లడించింది. సెబి పూర్తికాలపు సభ్యులు అనంత్‌నారాయణ్ ఈ ఉత్తర్వులు జారీచేసారు. జెఎస్‌గ్రూప్ ఆప్షన్స్ విభాగంలో భారీ పొజిషన్లు తీసుకుంటున్నది. తర్వాత స్టాక్ మార్కెట్లను ప్రభావితంచేసేవిధంగా ఈ పొజిషన్లు తీసుకుంటున్నట్లు తేలింది. వారం సూచీ ఆప్షన్, పరిమితి ముగుసునతన్న రోజులను చూసి నగదు, ఫ్యూచర్ మార్కెట్లలో చెప్పుకోదగిన సంఖ్యలో ప్రభావితంచేసేవిధంగా లావాదేవీలున్నట్లు సెబి గుర్తించింది. స్టాక్‌సూచీల స్థాయిలను తారుమారు చేయడం ద్వారా భారీ లాభాలను ఆర్జించినట్లు సెబి తన విచారణ నివేదికలో పేర్కొంది. 12 బ్యాంకు నిఫ్టీ స్టాక్స్‌కొనుగోలు ద్వారా ఈ లావాదేవీలునిర్వహించింది. భారీ కొనుగోళ్లుచేసి ఈ స్టాక్‌పై ప్రభావం చూపించింది. తద్వారా ఇతర ట్రేడర్లు కూడా భారీ కొనుగోళ్లు చేయడంద్వారా లాభాలను ఆర్జించినట్లు తెలుస్తోంది.




జేన్‌స్ట్రీట్‌గ్రూప్ నిబంధనలకు విరుద్ధంగా అత్యధికసంఖ్యలో కొనుగోలు ఆర్డర్లు ఇచ్చింది. బ్యాంకు నిఫ్టీ సంబంధిత స్టాక్స్‌లోనగదు, ఫ్యూచర్ సెగ్మెంట్లలో కూడా ఇదేవిధంగా ఆర్డర్లు ఇచ్చినట్లు సెబి తన నివేదికలో వెల్లడించింది. దీనివల్ల స్టాక్‌ధరలు గణనీయంగా పెరిగిపోతాయన్నారు. పిఎఫ్‌యుటిపి నిబంధనలను ఉల్లంఘించి ట్రేడింగ్‌లో అవకతవకలకు పాల్పడిందని సెబి తన నివేదికలోప ఒందుపరిచింది. జనవరి 2023 నుంచి 2025 మార్చి మధ్యకాలంలోజేన్‌స్ట్రీట్ సుమారు 44,358 కోట్లు ఆర్జించింది. స్టాక్ ఫ్యూచర్స్‌లో 7208కోట్లు నష్టపోయింది. 191కోట్లుసూచీ ఫ్యూచర్స్‌లోను నగదు విభాగంలో 288 కోట్లు నష్టపోయి నట్లు తేలింది. మొత్తంగాచూస్తే 36,671 కోట్లు లాభపడిందని, ఇదంతా కూడా తన వద్ద ఉన్న అధునాతన టెక్నాలజీని ఉపయోగించి సూచీలను తన అధీనంలోకి తీసుకోవడం ద్వారా నియమవిరుద్ధంగా లావాదేవీలు సాగించి అనుచిత లబ్దిని పొందిందని సెబి ప్రస్తావించింది.

## నిధుల సమీకరణలో ఫిన్‌టెక్ స్టార్టప్‌లు టాప్!

**ముంబై, జూలై 4:** భారత్ ఆర్థికరంగంలో ఫిన్‌టెక్ స్టార్టప్ నిధులసమీకరణ ప్రపంచంలోనే మూడోస్థానంలో నిలిచింది. 2025 మొదటి ఆరునెలల్లో అమెరికా, బ్రిటన్‌ల తర్వాత భారత్ ఫిన్‌టెక్ స్టార్టప్‌లు భారీ నిధులు సమీకరించాయి. మొత్తం 889 మిలియన్ డాలర్ల నిధులు సమీకరించినట్లు ట్రాక్షన్ జియో సెమీ యాన్యువల్ ఇండియా ఫిన్‌టెక్ రిపోర్టు ప్రస్తావించింది. అయితే 2024 రెండో అర్థభాగంలో 1.2 బిలియన్ డాలర్లతో పోలిస్తే 26శాతం క్షీణించింది. గత ఏడాది ఆరునెలల కాలంతో చూసినా ఐదుశాతం తగ్గినట్లు సర్వేలో తేలింది. ఇతర దేశాల్లో కూడా అదే స్థాయిలో నిధుల సమీకరణ ఉండటంతో 2025 మొదటి అర్థభాగంలో భారత్ మూడో స్థానంలో నిలిచింది. 2024 రెండో అర్థభాగంలో 10శాతంపెరిగి 361 మిలియన్ డాలర్లకు చేరింది. అలాగే గత ఏడాది మొదటి అర్థభాగంతో పోలిస్తే 9శాతం పెరుగుదల నమోదు చేసినట్లు ట్రాక్షన్ జియో సర్వేలో తేలింది. సీడ్‌స్టేజ్ పెట్టుబడులపరంగా చూస్తే మందగించాయి. 91.2 మిలియన్ డాలర్లు మాత్రమే ఉన్నట్లు తేలింది. గత ఏడాది అర్థబాగంతోపోలిస్తే 27శాతం మందగించినట్లు తేలింది. ట్రాక్షన్ జియో సహవ్యవస్థాపకులు నేహా సింగ్ మాట్లాడుతూ ఇన్వెస్టర్ల సెంటిమెంట్ మాత్రం బలంగా ఉందని కొత్తకొత్త సృజనాత్మక ఆవిష్కరణలవైపు ఇన్వెస్టర్లు ఫోకస్ పెడుతున్నట్లు తేల్చారు. ఇక విలీనాలు, కొనుగోళ్ల (ఎంఅండ్ఎ) పరంగాచూస్తే మొదటి అర్థసంవత్సరంలో 16 డీల్స్ జరిగాయి. 2025 మొదటి ఆరునెలల్లో గత ఏడాదితోపోలిస్తే 45శాతం పెరిగాయి. కీలక లావాదేవీలు పరంగాచూస్తే గ్రోసంస్థ 150 మిలియన్ డాలర్ల ఫిస్‌డమ్, ఇన్‌క్రెడ్‌మనీ సంస్థలను 35 మిలియన్ డాలర్లతో స్టాకో డీల్ వంటివి ముఖ్యంగా చెప్పుకోవచ్చు. మొదటి అర్థభాగంలో కేవలం ఒకే ఒక్కయూనికార్న్ వచ్చింది. ఇక రెండో అర్థభాగంలో గత ఏడాది ఒక్క యూనికార్న్ కూడా నిధుల సమీకరణలో అంచనాలను అధిగమించలేకపోయింది.



## ఎన్ఎస్ఇ ఐపిఒ వస్తే దమానీకి రికార్డులే!

**ముంబై, జులై 4:** నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎస్ఈ) పబ్లిక్ ఇష్యూకు వస్తే.. ప్రముఖ మదుపరి, డీమార్ట్ అధినేత రాధా కిషన్ దమానీకి లాభాలపంటే!. ఎందుకంటే ఎన్ఎస్ఈలో దమానీకి 1.58శాతం (3.91 కోట్ల షేర్లు) వాటా ఉంది. 2020 జనవరి మార్చిలో విదేశీ పెట్టుబడిదారు నార్వెస్ట్ వెంచర్ పార్ట్‌నర్స్ నుంచి ఈ వాటాను దమానీ కొనుగోలు చేశారు. ఎన్ఎస్ఈ షేర్ల విలువ ఎం? ఎన్ఎస్ఈ షేరు ఎక్స్ఛేంజీల్లో నమోదు కాలేదు. అయితే అన్‌లిస్టెడ్ షేరు ధర ఒక్కోటి రూ.2,389 పలుకుతోంది. ఫలితంగా దమానీ దగ్గర ఉన్న ఎన్ఎస్ఈ షేర్ల నికర విలువే రూ.9,341 కోట్లు అవుతుంది. కాగా.. ఎంతో కాలంగా ఐపీఓకు వచ్చేందుకు, సెబీ అనుమతుల కోసం ఎన్ఎస్ఈ వేచిచూస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ కల నెరవేరుతుందని భావిస్తున్నారు. దమానీ వాటా విక్రయిస్తారా? సాధారణంగా పెద్ద సంస్థలు ఐపీఓ ద్వారా నిధులు సమీకరించేప్పుడు, ఆఫర్ ఫర్ సేల్ కింద ప్రమోటర్లు – ప్రస్తుత వాటాదార్లు కొంత వాటాలు విక్రయించి, ప్రయోజనం పొందుతారు. ఎన్ఎస్ఈ ఐపీఓలో దమానీ తన వాటా షేర్లను విక్రయిస్తారా? లేదంటే కొనసాగిస్తారా? అనే దానిపై స్పష్టత లేదు. విక్రయిస్తే మాత్రం, ఆయన తన పెట్టుబడిపై గణనీయ ప్రతిఫలాన్ని పొందుతారనేది మార్కెట్ వర్గాల విశ్లేషణ. పెద్ద కంపెనీలు ఐపీఓ సమయంలో ద్వారా ప్రమోటర్లు, వృద్ధి చెందిన వాటాదారులు షేర్లు విక్రయిస్తారు.




# వాణిజ్యం

## భారత్‌లో తొలి యుపిఐ బ్యాంకు

**ముంబై, జులై 4:** ఈ రోజుల్లో టెక్నాలజీ పెరిగిపోయింది. ఒకప్పుడు బ్యాంకులకు వెళ్లి పనులు చేసుకునే వారు నేడు ఇంట్లోనే ఉండి అన్ని పనులు చేసుకునే టెక్నాలజీ వచ్చేసింది. ఇక ప్రస్తుతం ఆన్‌లైన్ చెల్లింపుల పద్ధతుల్లో సులభమైన మార్గాలు వచ్చాయి. దేశంలో యూపీఐ వ్యవస్థ ఎంతగానో విస్తరించింది. ప్రతి రోజు కోట్లాది రూపాయలు యూపీఐ లావాదేవీలు జరుగుతున్నాయి. దేశంలో యూపీఐ సేవలు వచ్చిన తర్వాత మరింత సులభం అయిపోయింది. ఇక దేశంలోని ప్రతి ఒక్కరికీ బ్యాంకింగ్ సేవలను అందించాలనే ఉద్దేశంతో స్లైస్ బ్యాంక్ యుపిఐ ఆధారిత క్రెడిట్ కార్డును విడుదల చేసింది. దీని ద్వారా భారతదేశంలో బ్యాంకింగ్ విధానాన్ని మార్చాలని భావిస్తోంది. భారతదేశంలోనే మొట్టమొదటి యూపీఐతో పనిచేసే భౌతిక బ్యాంక్ శాఖను, ఎటిఎంను ప్రారంభించింది. వేగంగా బ్యాంకింగ్ సేవలు అందించడమే లక్ష్యంగా పెట్టుఉంది. స్లైస్ సూపర్ కార్డ్ పేరుతో విడుదల చేసిన ఈ యూపీఐ క్రెడిట్ కార్డు ద్వారా వినియోగదారులు సులభంగా క్రెడిట్ పొందవచ్చు. ఈ కంపెనీ ఇటీవలే ఎన్ఇఎస్ఎఫ్‌బితో విలీనం అయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బ్యాంకింగ్ సేవలను మరింత విస్తరించడంతో పాటు టెక్నాలజీ వినియోగాన్ని పెంచాలని భావిస్తోంది. ఈ స్లైస్ బ్యాంక్ బెంగళూరులోని కోరమంగళలో సరికొత్త యూపీఐ ఆధారిత బ్యాంక్ శాఖను ప్రారంభించింది. ఇది బ్యాంకింగ్ అనుభవాన్ని మరింత సులభతరం చేస్తుంది. వినియోగదారులు ఇప్పుడు డిజిటల్ బ్యాంక్ శాఖకు వెళ్లి, వేగవంతమైన సేవలను పొందవచ్చని స్లైస్ బ్యాంక్ తెలిపింది. ద్వారా డబ్బులు తీసుకోవచ్చు. డిపాజిట్ కూడా చేయవచ్చు. అంతే కాదండోయ్ దీని ద్వారా బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేయడం, ఇతర బ్యాంకింగ్ సేవలను కూడా ఈ యూపీఐ ఆధారిత బ్రాంచులో పొందే అవకాశం ఉందని బ్యాంకు తెలిపింది.





## ఈ బ్యాంకుల్లో మినిమమ్ బ్యాలెన్స్ ఛార్జీల్లేవ్!

**న్యూఢిల్లీ, జులై 4:** దేశంలోని కోట్లాది మంది బ్యాంకు ఖాతాదారులకు పలు ప్రభుత్వ రంగ బ్యాంకులు భారీ ఊరట అందించాయి. పొదుపు ఖాతాల్లో కనీస సగటు నిల్వ (మినిమమ్ బ్యాలెన్స్) లేకపోతే విధించే అపరాధ రుసుము (పెనాల్టీ) రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ), బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా బ్యాంక్‌తో పాటు తాజాగా ఇండియన్ బ్యాంక్ కూడా ఈ జాబితాలో చేరింది. తమ బ్యాంకు పరిధిలోని అన్ని సేవింగ్స్ ఖాతాలపై మినిమమ్ బ్యాలెన్స్ ఛార్జీలను ఎత్తివేస్తున్నట్లు పంజాబ్ నేషనల్ బ్యాంక్ ప్రకటించింది. ఈ నిర్ణయం జులై 1 నుంచే అమల్లోకి వచ్చిందని, ముఖ్యంగా మహిళలు, రైతులు, అల్పాదాయ వర్గాలకు మద్దతుగా ఈ చర్య తీసుకున్నామని బ్యాంకు ఎండీ, సీఈఓ అశోక్ చంద్ర తెలిపారు. ఇదే బాటలో కెనరా బ్యాంక్ కూడా మే నెలలోనే నిర్ణయం తీసుకోగా, జులై 1 నుంచి ఆ నిబంధనను అమలు చేస్తోంది. మరోవైపు బ్యాంక్ ఆఫ్ బరోడా కూడా తమ ఖాతాదారులకు ఊరట కల్పించింది. ఈ జాబితాలో తాజాగా ఇండియన్ బ్యాంక్ చేరింది. జులై 7వ తేదీ నుంచి అన్ని రకాల పొదుపు ఖాతాలపై ఈ ఛార్జీలను మినహాయిస్తున్నట్లు స్పష్టం చేసింది. దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఇప్పటికే ఈ సౌకర్యాన్ని తన ఖాతాదారులకు అందిస్తోంది. 2020లోనే ఎస్‌బీఐ తమ పొదుపు ఖాతాలపై మినిమమ్ బ్యాలెన్స్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేసింది. ఇప్పుడు ఇతర ప్రభుత్వ బ్యాంకులు కూడా అదే మార్గాన్ని అనుసరించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.




## ట్రేడ్ డీల్‌పై ఇన్వెస్టర్ల ఫోకస్.. సూచీలకు స్వల్ప లాభాలే..

**ముంబై, జులై 4:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈ వారాంతాన్ని స్వల్ప లాభాలతో ముగించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ.. భారత్–అమెరికా ట్రేడ్ డీల్ వార్తలపై దృష్టిపెట్టిన ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. దీంతో ట్రేడింగ్‌లో తీవ్ర ఊగిసలాటకు గురైన సూచీలు చివరకు స్వల్ప లాభాలను దక్కించుకున్నాయి. సెన్సెక్స్ దాదాపు 200 పాయింట్లు పెరగ్గా.. నిఫ్టీ 25,450 మార్క్ దాటింది. ఉదయం 83,306.81 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమైన సెన్సెక్స్.. కాసేపటికే ఒత్తిడికి గురైంది. ఒక దశలో 83,015.83 వద్ద ఇంట్రాడే కనిష్ఠానికి పడిపోయిన సూచీ చివర్లో కాస్త కోలుకుంది. మార్కెట్ ముగిసే సమయానికి 193.42 పాయింట్లు లాభపడి 83,432.89 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీ కూడా 25,331.65 25,470.25 మధ్య కదలాడింది. చివరకు 55.70 పాయింట్లు పెరిగి 25,461 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 17 పైసలు బలపడి 85.38గా స్థిరపడింది. ఆటో మొబైల్, టెలికాం, లోహ రంగాలు మినహా మిగతా అన్ని రంగాల సూచీలు లాభపడ్డాయి. బ్యాంకింగ్, ఫార్మా, చమురు, ఐటీ, రియల్టీ, మీడియా రంగ సూచీలు 0.4 నుంచి 1 శాతం మేర పెరిగాయి. నిఫ్టీలో బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, రెడ్డీస్ ల్యాబ్స్, ఐసీఐసీఐ బ్యాంక్, హిందుస్థాన్ యునిలివర్ షేర్లు రాణించగా, ట్రెంట్, టాటా స్టీల్, ఐషర్ మోటార్స్, టెక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లు స్వల్పంగా పెరిగాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.